సమావేశము - IV
వాల్యూము - III
నెం. 1

వెల : రూ. 43-50
27 మార్చి , 2016
ఆదివారం,
(శక సం. 1937,
చైత్రం - 7)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 01
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ... 17
3. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు ... 25
4. ప్రభుత్వ బిల్లు : ... 25
   తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (నవరణ) బిల్లు, 2016
   (ప్రతిపాదించబడినది)
5. సభా కార్యక్రమం : ... 26
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
6. 2016-2017 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు ... 26
7. కోత తీర్మానాలు ... 26
8. హోం శాఖా మంత్రి స్టేట్‌మెంట్ : ... 31
   వీణవంక రేప్ కేసుకి సంబంధించి హోం శాఖ మాత్యుల వివరణ
9. సభా కార్యక్రమం : ... 32
10. 2016-2017 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై - చర్చ ... 35

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	డా. ఎస్. రాజ సదారామ్
సంయుక్త కార్యదర్శి	:	డా. వి. నరసింహాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాల్గవ సమావేశము – పదమూడవ రోజు)

ఆదివారం, మార్చి 27, 2016

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR. SPEAKER: Question No. 1633

సంచార జాతుల సమాఖ్య

ప్రశ్న నెం. 71(1633) డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌరవనీయులైన అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) సంచార తెగల సమాఖ్యను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఆ) అయితే, ఆ వివరాలతో పాటుగా సదరు సమాఖ్య చేపడుతున్న నిధుల కేటాయింపు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర విషయాలను తెలియజేయండి?

అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న): అ) అవునండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జోగు రామన్నఃఅధ్యక్షా, ఈ ప్రశ్న బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు అడగటం జరిగింది. అందువల్ల అప్పటి వాస్తవ పరిస్థితుల దృష్ట్యా మొదటి ప్రశ్నకు లేదండీ అని సమాధానం ఇవ్వడం జరిగింది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా దానికి అవునండీ అని సమాధానం మార్చవలసి వచ్చింది.

డా.కె. లక్ష్మణ్ఃఅధ్యక్షా, క్వశ్చన్ బడ్జెట్ ముందు వేసినా బడ్జెట్ తరువాత సభలో క్వశ్చన్ వచ్చినప్పుడు కనీసం దానిని మార్చుకునే ప్రయత్నం చేయాలి. లేదంటే సభను మిస్‌లీడ్ చేసినట్లు అవుతుంది. ప్రభుత్వం సంచార జాతుల కొరకు ఫెడరేషన్‌లను ఏర్పాటు చేసినట్లుగా మొన్న బడ్జెట్‌లో ఉన్నది. ఏది ఏమైనప్పటికీ మంత్రిగారు చొరవ తీసుకొని ఫెడరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వాన్ని ఒప్పించి చేశారు. తెలంగాణ రాష్ట్రం వివక్ష లేని రాష్ట్రంగా తయారు చేసుకోవాలని చర్చ జరిగింది.

నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వివక్షకు తావులేని రాష్ట్రంగా నిర్మాణం చేయాలని చెప్పారు. ఈ రాష్ట్రంలోని సంచార జాతుల పరిస్థితి దాదాపు 10 శాతం జనాభా అంటే 30 నుంచి 40 లక్షల మంది దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు. ఈ వర్గం నుంచి వచ్చిన వ్యక్తే బాలకృష్ణ రేణుక అని జాతీయ స్థాయిలో ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసి నివేదికను కూడా ఇచ్చారు. దానిని మనందరం కలిసి పార్లమెంటులో ఆమోదింపజేసుకునేందుకు ఈ సభ కూడా ముందుకు రావాలి. మంత్రిగారు చెప్పిన ప్రకారం చూస్తే సంచార జాతుల్లో కూడా మన రాష్ట్రంలో ఈరోజుకు 94 శాతం ప్రజలు పేదరికానికి దిగువన ఉన్నారు. 98 శాతం ప్రజలకు కనీస భూమి లేదు. 81 శాతం ప్రజలు గుడిసెల్లో జీవిస్తున్నారు. 77 శాతం ప్రజలకు రేషన్ కార్డులు లేవు. 72 శాతం పిల్లలు పాఠశాలలకు వెళ్లడం లేదు. 62 శాతం ప్రజలకు వైద్య సదుపాయం లేదు. 29 శాతం ప్రజలకు స్మశానవాటికలు లేవు. 88 శాతం ప్రజలు కనీసం సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులలో లేరు. సగటున 7 సంవత్సరాల వయసులోనే బాల్య వివాహాలు జరుగుతున్నాయి. మొదటి బిడ్డ ప్రసవించే వయసు 14 సంవత్సరాలు. ఈ విధంగా దోపిడీకి గురవుతున్న వర్గాల వారికి ఆర్థిక సహాయం కోసం ప్రయత్నం చేయాలి. మన రాష్ట్రంలోనే 87 సంచార జాతులున్నాయి. బాలసంతు, గంగిరెద్దుల రకరకాలైన పేర్లతో మనం ఉచ్చరించడానికి కూడా ఆస్కారం లేని పేర్లతో ఈ సంచార జాతులు కొనసాగుతున్నాయి. వారు గ్రామాలలో రోడ్ల పక్కనే పూరిగుడిసెలలో జీవనం కొనసాగిస్తుంటారు. ఇలాంటి వారి గురించి

ఈ ప్రభుత్వం ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని నేను స్వాగతిస్తున్నాను. దాదాపు ఇంకా 16 కులాలు ఏ జాతికి చెందుతాయో కూడా తెలియని పరిస్థితి ఉన్నది.

భారత ప్రభుత్వం కూడా కులాన్ని గీటురాయిగా తీసుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. అందువల్ల ఇప్పటికైనా మన రాష్ట్రంలో సదరు జాతులకు న్యాయం జరగాలన్నా, గుర్తింపు రావాలన్నా బి.సి కమిషన్‌ను ఏర్పాటుచేసి వారి సామాజిక, విద్య, ఆర్థిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఇంకా వారిని కూడా జాబితాలో చేర్పించి న్యాయం చేయాలి. మంత్రిగారి జిల్లా అయిన ఆదిలాబాద్ జిల్లాలోనే కోతులు పట్టేవారు ప్రీమెట్రిక్ స్కూళ్లకే పరిమితమవుతున్నారు. కాబట్టి ఫెడరేషన్‌ల ద్వారా ఇలాంటి వారికి ఎన్ని కేటాయింపులు చేస్తున్నారు? గత సంవత్సరం ఫెడరేషన్‌లను ఏర్పాటుచేసి ఎన్ని నిధులు కేటాయించారు? ఖర్చు చేసింది ఎంత అంటే చాలా ఆశ్చర్యకరం.

గతంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు 17 ఫెడరేషన్‌లు ఉండేవి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని కుదించి 11 ఫెడరేషన్‌లను ఏర్పాటు చేశారు. 11 ఫెడరేషన్‌లకు 2016-17లో రజక సహకార సంఘానికి దాదాపు కోటి 15 లక్షల రూపాయలు కేటాయిస్తే ఖర్చు పెట్టింది సున్నా. నాయీ బ్రాహ్మణుల ఫెడరేషన్‌ను ఏర్పాటు చేశారు. వారికి కేటాయించింది సున్నా, ఖర్చు పెట్టింది సున్నా. వడ్డెర సహకార సంఘానికి కేటాయించింది రూ.465 లక్షలు, ఖర్చు పెట్టింది సున్నా. పూసల సంఘానికి ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.67 లక్షల 50 వేలు కేటాయిస్తే ఖర్చు పెట్టింది సున్నా. సవర సహకార సంఘానికి రూ.265 లుక్షలు కేటాయిస్తే ఖర్చు పెట్టింది సున్నా. బోయ సహకార సంఘానికి కూడా కేటాయించింది రూ.215 లక్షలు, ఖర్చు పెట్టింది సున్నా. భట్రాజులకు కేటాయించింది రూ.62 లక్షలు కేటాయిస్తే ఖర్చు పెట్టింది సున్నా. విశ్వ బ్రాహ్మణుల సంఘానికి రూ.45 లక్షలు కేటాయించారు, ఖర్చు పెట్టింది సున్నా. మేదర సంఘానికి పెడరేషన్‌ను ఏర్పాటుచేసి కేటాయించింది రూ.132 లక్షలు, ఖర్చు పెట్టింది రూ.29 వేలు మాత్రమే. కుమ్మరి సంఘానికి రూ.675 లక్షలు కేటాయించగా ఖర్చు పెట్టింది సున్నా. గీత కార్మికులకు కేటాయించింది రూ.450 లక్షలు, ఖర్చు పెట్టింది సున్నా. కాబట్టి ఫెడరేషన్‌లను ఏర్పాటు చేసినంత మాత్రాన సరిపోదు. ఏ రకంగా ఈ ప్రభుత్వం సంచార జాతుల అభివృద్ధికి, అభ్యున్నతికి దోహదపడుతున్నదనే విషయం మనం ఆలోచించుకోవాలి. మనం వివక్ష లేని సమాజాన్ని నిర్మాణం చేయాలనుకుంటున్నప్పుడు కనీస విద్యా సదుపాయాలు కల్పించి సంక్షేమంలో వారిని కూడా భాగస్వాములను చేస్తే బాగుంటుంది. అందువల్ల సంచార జాతుల వారికి కూడా కచ్చితంగా మౌలిక సదుపాయాలు కల్పించి వారి గుడారాలను, గుడిసెలను గుర్తించి వారికి కూడా శాశ్వత గృహాల నిర్మాణం చేయించాల్సిన అవసరమున్నది. వీరికి పది శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని బాలకృష్ణ రేనుక కమిషన్ స్పష్టంగా రెకమండ్ చేసింది. కాబట్టి దయచేసి ప్రభుత్వం సహృదయంతో ముందుకు రావాలి.

10.10 ఉ. ఇంత పెద్ద సమాజాన్ని విస్మరించి బంగారు తెలంగాణ, నవ తెలంగాణ ఏర్పాటు చేస్తామంటే అది మనకు సాధ్యం కాదు. ఏర్పాటు చేసిన ఫెడరేషన్‌లకు బడ్జెట్‌లో డబ్బులు కేటాయించి, ఖర్చు చేయకపోతే ఈ సంఘాలన్ని నిర్వీర్యం అవుతాయి. ఈ ఫెడరేషన్‌ల ద్వార మంత్రి గారు సంచార జాతుల వారికి ఏవిధంగా మేలు చేయదల్చుకున్నారనే విషయాన్ని దయచేసి స్పష్టంగా తెలియజేయాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన విధంగా, సంచార జాతుల విషయంలో ప్రభుత్వం స్పష్టంగా, ఎన్నడూ లేని విధంగా బీసి కులాల్లో దాదాపుగా 26 కులాలు ఉన్నప్పటికి కూడా, ఈ సంచార జాతుల విషయాన్ని గతంలో పట్టించుకోని మూలంగా ఇప్పటి వరకు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా, అన్ని రంగాల్లో కూడా వీరు వెనకబడిన మాట వాస్తవం. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆధ్వర్యంలో వారిని అన్ని రంగాల్లోకి ముందుకు తీసుకురావలని, వారి కోసం ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసుకొని రూ.5కోట్లను కేటాయించుకోవడం జరిగింది. గతంలోనూ మరియు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మంత్రిగా నేను అన్ని కూలల, సంచార జాతుల వారందరిని పిలిపించి వారి సమస్యల పట్ల మాట్లాడటం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వారికి సంబంధించిన ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యను అభ్యసించలేదని, అధికారుల నివేదికలో వెల్లడైంది. తెలంగాణ వచ్చిన తరువాత గత 2 సంవత్సరాల కాలంలో 1800 మంది విద్యార్థులకు పాఠశాలల్లో, హాస్టళ్లలో అడ్మిషన్స్ ఇప్పించడం జరిగింది. ఈ రోజు వారు ఎక్కడా నివాసం లేకుండా సంచారం చేస్తున్నందున, హౌసింగ్ స్కీములో వారికి ప్రత్యేకంగా జిల్లా లేదా మండల కేంద్రంలో నివాసం కల్పించి, ఆర్థికంగా లాభం చేస్తు, వాళ్ల పిల్లలందరూ విద్యను అభ్యసించే ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం ఒక ప్రత్యేకమైన ఎడ్యుకేషన్ ఫోకస్ ప్రోగ్రామ్‌ని చేపడుతున్నాము. అధికారుల ద్వారా అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి, వారిని అన్ని రంగాల్లో ముందుకు

తీసుకురావడానికి ప్రభుత్వం ఆల్‌రెడి కట్టుబడి ఉందని మనవి చేస్తున్నాను. బాలబాలికల వివాహం పట్ల, నిజంగా వారికి జరుగుతున్న అన్యాయాన్ని చూసిన తరువాతనే ఫెడరేషన్‌ను తీసుకోవడం జరిగింది. ఆర్థిక, సామాజిక, విద్యా రంగాల్లో వారిని ముందుకు తీసుకుపచ్చే విధంగా ముందుకు వెళ్తుంది. ఇంకా 16 జాతులకు గుర్తింపు లేదని గౌరవ సభ్యులు అడిగిన విషయం ప్రభుత్వ పరిశీలనలో గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గర ఉంది. బీసీ కమిషన్‌కి సంబంధించిన ఫైలు ఉన్నందున తొందర్లోనే బీసీ కమిషన్ ను ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను. బీసీ ఫెడరేషన్‌లు పెట్టి ఇప్పటివరకు నిధులు ఇవ్వలేదని గతంలో క్వశ్చన్ అవర్‌లో కూడా చెప్పారు. మేము ఎకానామికల్ సపోర్ట్ కింద సబ్ కమిటి వేసుకొన్న తరువాత కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. అన్ని ఫెడరేషన్‌లకు కలెక్టర్ల దగ్గర సెలక్షన్ చేసుకొని నిధులను శ్యాంక్షన్ చేయడం జరిగింది. వారికి బడ్జెట్‌ని కూడా రిలీజ్ కూడా చేయడం జరుగుతుంది. బడ్జెట్ కేటాయించని ఈ ఫెడరేషన్స్ అన్నింటికి ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం ముందు ఉన్నదని, తప్పకుండా చర్యలు తీసుకుంటామని సభ్యులకుతెలియజేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, యాధృచ్ఛికమో ఏమో, నిన్ననే భువనగిరిలో సంచార జాతికి చెందిన ఒకే కుటుంబంలోని ఐదుగురు వ్యక్తులు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. గత 22 సంవత్సరాలుగా, రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారు, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారనే సంఘటన పత్రికల్లో వచ్చిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వీరికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు లేవు. వీటిని లభ్యం చేయడంతోబాటుగా, దళితులకు మూడెకరాల భూమి పంపిణి అన్న విధంగానే సంచార జాతులకు కూడా ఆ విధంగా భూ పంపిణి చేసినట్లైతే వారికి స్థిరనివాసం తోబాటుగా ఉపాధి దొరికే అవకాశం ఉంది. బాల కృష్ణ రెడ్ డే కమిషన్ ఈ రోజుకే పార్లమెంట్‌కు వచ్చి ఉంది. ఈ సభ అంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి, దీనిని ఆమోదిస్తే దేశ వ్యాప్తంగా ఉన్న సంచార జాతులకు సామాజిక న్యాయం జరిగే అవకాశం ఉంది. మీరు అనుమతి ఇస్తే మంత్రి గారిని తీర్మానం పెట్టమని కోరుతాను. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా వివక్షత లేని రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉండాలి. కులం, మతం, వర్గం పేరు మీద వివక్ష లేకుండా అందరికి సామాజిక న్యాయం జరిగే విధంగా అందరికి దోహదపడే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి తీర్మానం పెడితే బాగుంటుందని మంత్రి గారికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు అన్నట్లుగా, ముఖ్యమంత్రి గారు నిన్న కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. గతంలో వారు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో కేంద్రంలో బీసీ శాఖ లేదని, ఆ విధంగా శాఖ ఉంటే బాగుంటుందని ఆరోజు చెప్పడం జరిగింది. ఎక్కడ కూడా వివక్ష లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతోనే, పూర్తిగా అన్ని వర్గాల ప్రజలను, వెనకబడిన కులాలన్నింటిని ముందుకు తీసుకువెళ్లాలని వారు శాసనసభలో కూడా స్పష్టంగా చెప్పడం కూడా మీకు తెలుసు. కేంద్రంలో బిజేపి పార్టీ ప్రభుత్వం, బీసి ప్రధానమంత్రిగా ఉన్నందున, కేంద్రంలో బిసి సంక్షేమానికి సంబంధించి గత సంవత్సర బడ్జెట్‌లో రూ.950 కోట్లు పెట్టడం జరిగింది. ఈసారి బీసిల కోసం రూ.1000కోట్ల బడ్జెట్‌ని పెట్టడం జరిగింది. సభలో వివక్షత లేకుండా ఏకగ్రీవ తీర్మానం చేయాలని చెప్పిన దానిని ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. పరిశీలించిన తరువాత మీకు వ్రాత పూర్వకంగా తెలియజేయడం జరుగుతుంది. ప్రస్తుత క్వశ్చన్‌కి సంపూర్ణంగా సమాధానం చెబుతున్నాము. మీరు సూచించిన అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలోని పాడి పరిశ్రమ

ప్రశ్న నెం.72(1576) సర్వశ్రీ రమేష్ చెన్నమనేని (వేములవాడ), చిలుముల మదన్ రెడ్డి (నర్సాపూర్), గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి), అంజయ్య యెల్గనమోని (షాద్‌నగర్), చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), సోలిపేట రామలింగా రెడ్డి (దుబ్బాక)- గౌరవ నీయులైన వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమలు, పశువైద్య విశ్వవిద్యాలయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో పాడి పరిశ్రమను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేన;

ఆ) విజయ డైరీ రైతులతో సమానంగా ఇతర డైరీ రైతులకు కూడా లీటరుకు రూ.4/-ల ప్రోత్సాహకాన్ని ఇచ్చే ప్రతిపాదన/ఏదైనా వున్నదా;

ఇ) అయితే, ఇందు నిమిత్తం రాష్ట్రఖజానాపై పడే అదనపు ఆర్థిక భారం ఎంత?

వ్యవసాయ శాఖ మంత్రి(శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి): అ) తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్రంలో పాడి పరిశ్రమ సమగ్ర అభివృద్ధి కోసం ప్రాధాన్యత అంశాలను అధ్యయనం చేయడానికి గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి

గారి అధ్యక్షతన ఒక మంత్రిమండలి ఉప సంఘాన్ని నియమించింది.

ఆ) ఈ విషయాన్ని కూడా గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారి అధ్యక్షతన గల మంత్రిమండలి ఉప సంఘానికి అప్పగించడమయింది. మంత్రిమండలి ఉప సంఘం నివేదిక ఆధారంగా, త్వరలోనే మంత్రి మండలి తగిన నిర్ణయాన్ని తీసుకుంటుంది.

ఇ) ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఆధారంగా రాష్ట్రఖజానాపై పడే అదనపు ఆర్థిక భారాన్ని మదింపు చేయడమవుతోంది.

శ్రీ సి.హెచ్. రమేష్: అధ్యక్షా, దీనిని చాలా ప్రధానమైన ప్రశ్నగా నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో పాల విధానాన్ని కొత్తగా రూపొందించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి, మంత్రి గార్ల నాయకత్వంలో కమిటి వేయడాన్ని సంపూర్ణంగా హర్షిస్తున్నాను. ఇప్పడున్న పరిస్థితుల్లో కొత్త విధానం వస్తేనే, రానున్న కాలంలో సన్న, చిన్న కారు రైతులకు ఆదాయ వనరుగా ఈ పాల ఉత్పత్తి ఉపయోగపడుతుంది. కరవు కాలంలో సన్న, చిన్నకారు రైతులు పాల ఉత్పత్తి మూలంగానే బ్రతికే పరిస్థితి ఉన్నది. వీటిని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కొత్త పాలసీలో రెండు, మూడు సూచనలు ఉన్నాయి. మంత్రి గారు గతంలో కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి పాల సంస్థల కార్యక్రమాలను చూసి కొత్త పాల విధానాలను ప్రారంభిద్దామని చెప్పడం జరిగింది. చిన్న, సన్న కారు రైతులకు సబ్సిడి పూర్తిగా చేరాలనే ఉద్దేశ్యంలో భాగంగా కో-ఆపరేటివ్ రంగంలోని కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లోని మదర్ డైరీ పాల ఉత్పత్తి దారులను కూడా దీనిలోకి తీసుకోవాలి. వాస్తవంగా మనం కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఒక్కోసారి అనిపిస్తుంది.

10.20 ఉ. గత 20 సంవత్సరాలుగా ఈ రెండు డైరీలు పని చేస్తున్నాయి. కరీంనగర్ డైరీ ఒక లక్షా అరవైవేల లీటర్లను, మదర్ డైరీ ఒక లక్షా యాభై వేల లీటర్లను ప్రొక్యూర్ చేస్తుంటే మన ప్రభుత్వ సంస్థ అయినటువంటి విజయ డైరీ ప్రొక్యూర్‌మెంట్ మొత్తం 7జిల్లాల్లో కూడా లేదు. ఆ డైరీలు ఎందుకు విజయవంతంగా పనిచేస్తున్నాయి? మన విజయ డైరీ ఎందుకు విజయవంతంగా పని చేయడం లేదు? ఎందుకంటే ఇది మెంబర్స్ యొక్క సొంత బిజినెస్. కో-ఆపరేటివ్‌లు గాని, నల్గొండలో, కరీంనగర్‌లో ఉన్న ప్రొడ్యూసర్ కంపెనీ గాని అక్కడ రకరకాల ప్రోత్సాహకాలు ఉన్నాయి. లోన్స్, పిల్లల చదువులకు స్టైపండ్, రైతులకు నేరుగా బుణాలు ఇవ్వడం, పెళ్లి జరిగితే కళ్యాణమస్తు అనే కార్యక్రమం ద్వారా అక్కడి ఆడపిల్లలకు పుస్తెలు ఇవ్వడం ద్వారా గొప్పగా లాభాలను అక్కడి సభ్యులకు ఇవ్వడం ద్వారా ఈ రెండు డైరీలు విజయవంతంగా పని చేస్తున్నాయి. వారికి కూడా ఈ రూ.4/- వర్తింప చేయాలి. అంతే కాకుండా ఇందులో ఒక ప్రమాదం ఉంది. ప్రైవేటు కంపెనీల్లో షేర్‌హోల్డర్లే లాభాలు తీసుకుంటారు. ఇక్కడ కో-ఆపరేటివ్‌లో మెంబర్లే వాస్తవంగా పని చేస్తారు, వారే పాలు పోస్తారు. వేరే ప్రైవేటు సంస్థల్లో షేర్‌హోల్డర్లు ఉంటారు, వాళ్లు పని చేసే వారు కాదు, లాభాలు తీసుకునేవారు. నిజంగా పాల ఉత్పత్తి చేసే రైతుకు సబ్సిడీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. కో-ఆపరేటివ్ విధానానికి అనుగుణంగా పల్లె ప్రగతి అనే ఒక కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉంది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పల్లె మహిళలు ప్రొడ్యూసర్ కంపెనీల ద్వారా పాడి పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం, కూరగాయలు పండించడం వంటివి చేయమని చెప్తుంటే మనమేమో మన కంపెనీలకే రూ.4/- ఇవ్వడానికే జంకుతున్నాము. దీని విషయాన్ని సమగ్రమైన పాలసీ క్రింద తీసుకు వచ్చే ఏర్పాట్లు చేయాలి. ఇది పాల విషయంలో గాని, వ్యవసాయం విషయంలో గాని ముఖ్యమైన సమస్య. వ్యవసాయంలో మనం ఎన్ని పెట్టుబడులు పెట్టినప్పటికీ రైతు యొక్కపంట పండకపోతే ప్రపంచంలోని సన్నకారు, చిన్నకారు రైతులు స్వయంగా బయట పడిన దాఖలాలు ఎక్కడా లేవు. కాబట్టి, కొత్త కో-ఆపరేటివ్ విధానం అమలులోకి రావాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్నీ ఉప సంఘం క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నాను. గుజరాత్, కర్ణాటక వాళ్లు మన రాష్ట్రంలో పాలు విక్రయిస్తున్నారు. ఇక్కడ కర్ణాటక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసుకుని హైదరాబాదులో మార్కెట్ చేస్తున్నారు. అమూల్ కంపెనీ కూడా వ్యాపారం చేసుకుంటుంది. కనీసం 50శాతం వ్యాపారం కూడా మనం చేసుకోలేకపోతున్నాము. కాబట్టి, ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ఆలోచించి ఒక కమిటీని వేసి సంపూర్ణమైన పాల విధానాన్ని రూపొందించే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా కోఆపరేటివ్‌కి, ప్రొడ్యూసర్ కంపెనీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. వేరే కార్పొరేషన్లలో షేర్‌హోల్డర్లు ఉంటారు కాబట్టి, చిన్న, సన్నకారు రైతులు అపరిమితులు చేరడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయాలన్నీ కూలంకుషంగా చర్చించి ప్రైవేటు కంపెనీలకు లాభాలు పోకుండా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ వై. అంజయ్య : అధ్యక్షా, మా షాద్‌నగర్ పాల శీతల కేంద్రం చాలా పెద్దది. ఇంతకు ముందు మా పాల సెంటర్‌కి 1100 లీటర్ల పాలు వచ్చేవి. ఎప్పుడైతే పాల ఉత్పత్తిదారులు సమస్యల్లో, నష్టాల్లో కూరుకుపోయారని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి లీటరుకు ఇన్సెంటివ్‌గా రూ.4/- ఇచ్చారో అప్పటి నుండి మా సెంటర్‌లో ఉన్న విజయ డైరీకి 11000 లీటర్లనుండి 29వేల లీటర్లకు పెరిగింది. గౌరవ మంత్రి గారిని నేను కోరేది ఏమంటే పాలను ప్రస్తుత మిషన్ల ద్వారా పరీక్షించినప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. పరీక్షించినప్పుడు ఉన్న ఫ్యాట్ పాల సెంటర్లకు వచ్చే సరికి మారిపోతుంది కాబట్టి, చాలా మంది రైతులు వెనక ముందు అవుతున్నారు. దయచేసి RKVY స్కీములో పాల సెంటర్లకు మిల్క్ అనలైజేషన్ మిషన్లను ఇచ్చే ఏర్పాట్లు చేస్తారా అని అడుగుతున్నాను. ఒకవేళ ఇచ్చినట్లైతే రైతులందరూ విజయ పాల డైరీకే పాలు సరఫరా చేసే అవకాశం ఉంటుంది. దీని ద్వారా ఈ డైరీ ఇంకా అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా గౌరవ మంత్రి గారికి అన్ని విషయాలు గుర్తు ఉంటాయి. నేను ఇంతకు ముందు కూడా విన్నవించుకున్నాను. పశుగ్రాసం కరువు నిధుల నుండి ఇస్తారా లేక వేరే స్కీము నుండి ఇస్తారా? ప్రత్యేకంగా మా షాద్‌నగర్‌లో త్రాగడానికే నీళ్లు లేవు. పశువులకు ఎక్కడి నుండైనా కొసం గడ్డి అయినా తెప్పించి మూగజీవాలైన పశువులను రక్షించాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో మగ పశువులను ఇప్పటికే అమ్ముకున్నారు. ఒకటి లేక రెండు పాలిచ్చే గేదెలను పెట్టుకుని జీవనం గడుపుతున్నారు. కాబట్టి, ఆ పశుగ్రాసం ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. కిషోర్ కుమార్ : అధ్యక్షా, పాడి పరిశ్రమల గురించి గౌరవ మంత్రి గారు తీసుకుంటున్న చర్యల పట్ల సూటిగా అడిగే ప్రశ్నలో భాగంగా విజయ డైరీకి ఇస్తున్న రూ.4/-ల సబ్సిడీని నల్గొండ, రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన పాల డైరీకి కూడా ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా, ఇస్తే బాగుంటుందని మా నల్గొండ, రంగారెడ్డి జిల్లా రైతు సోదరుల తరపున నేను అడుగుతున్నాను. దాదాపు 65వేల కుటుంబాలు దాని పైన ఆధారపడి జీవనము సాగిస్తున్నాయి. అదే విధంగా 600 సొసైటీలు 350 కేంద్రాలు సగటున ఒకసారి 2లక్షలు, ఒకసారి లక్షా ఇరవై వేలు లెక్కన చూస్తే రోజుకు సరాసరి 50వేల లీటర్ల పాల ఉత్పత్తి చేయడం చూస్తున్నాము. కాబట్టి, వారికి కూడా సబ్సిడీ వర్తింపచేయాలని మంత్రి గారిని అడుగుతున్నాను. హైదరాబాదు నగరంలో దాదాపు 23లక్షల లీటర్ల పాల అవసరం ఉంది అందుకు కార్పొరేషన్ నుండి దాదాపు మూడున్నర నుండి నాలుగు లక్షల లీటరు మాత్రమే సప్లై చేయగలుగుతున్నాము. మహారాష్ట్ర వంటి ప్రాంతాల నుండి పాలను తరలించుకుని వచ్చి ఫెడరేషన్‌కు రూ.18/-కి అమ్ముతున్నారు, ఫెడరేషన్ రూ.28/-లకు అమ్ముతున్నారు. మధ్యలో ఉన్న వారు రూ.10/- లబ్ధి పొందుతున్నట్టుగా మేము చూశాము కాబట్టి ఎవరైతే సొసైటీలో ఉండి షేర్‌హోల్డర్స్‌గా ఉన్నారో వారికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడితే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా నీటి లభ్యత తక్కువ ఉన్న మా నల్గొండ జిల్లాలో ప్రతి నెల పాల ద్వారా వచ్చిన మొత్తం మీద ఆధారపడి ఉంటారు కాబట్టి, ఎలాంటి అవినీతి చోటు చేసుకోకుండా మంత్రి గారు చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ, స్త్రీనిధికి సంబంధించి పాడి పశువుల పంపిణీ ఉంటుందని గతంలో చెప్పారు. ఈ విషయమై కూడా మంత్రి గారు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మంత్రి గారి సమాధానం విన్నారు. దాని నుండి ఇంకా ఏమైనా సమాచారం కావాలంటే అడగండి.

శ్రీ సి.హెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో మంత్రి వర్గ ఉపసంఘం వేయడం జరిగింది. ఆ ఉపసంఘం నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పడం జరిగింది. మొదటగా రూ.4/-ల ఇన్సెంటివ్ విషయమై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. ఆ కార్యక్రమాన్ని గౌరవ మంత్రి గారు నా నియోజక వర్గం నుండే ప్రారభించారు. ఆరోజు మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కూడా అభినందించడం జరిగింది. కానీ, ఈరోజు వాస్తవ పరిస్థితి చూస్తే ఒక చేత్తో ఇచ్చి ఒక చేత్తో లాక్కునే విధంగా ప్రభుత్వ వ్యవహారం ఉంది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,121లక్షల లీటర్లకు రూ.44.9కోట్లు ప్రభుత్వం ఇన్సెంటీవ్ ఇవ్వడం జరిగింది. అదే సమయంలో పాడి రైతులకు ప్రతి సంవత్సరం 75శాతానికి గడ్డి విత్తనాలు ప్రభుత్వం ఇస్తుందో అందులో కోత విధించారు. 50శాతం సబ్సిడీ మీద దానా (క్యాటిల్ ఫీడ్) కూడా ఇవ్వడం లేదు. 75శాతం సబ్సిడీతో మినరల్ మిక్చర్ ఇవ్వడంలేదు. ఇలాంటివి అనేకం ఇవ్వడంలేదు. వెటర్నరీ సబ్ సెంటర్లలో మందుల కోసం పోతే రూ.4/- ఇన్సెంటివ్ ఇస్తున్నాము కాబట్టి, ప్రభుత్వం మందులకు కోత విధిస్తుందని వెటర్నరీ డాక్టర్లు చెబుతున్నారు.

10.30 ఉ. అధ్యక్షా, ఉదాహరణకి మహబూబ్‌నగర్ జిల్లాను తీసుకుంటే, గడ్డివిత్తనాలు, మినరల్ మిక్చర్, మందులు, వీటన్నిటికీ ఈ సంవత్సరం రావలసిన రూ.11.8కోట్ల నిధులు ప్రభుత్వం రిలీజ్ చేయలేదు. రూ. పదికోట్లు, నాలుగు రూపాయల ఇన్సెంటీవ్స్‌గా ఇస్తున్నారు. కాని రూ.11కోట్లు ఏదైతే ఇవ్వాలో దానిపై కోత పెడుతున్నారు. ఒక చేతితో ఇస్తూ, మరొక చేత్తో ప్రభుత్వం

లాక్కుంటుంది. మంత్రి వర్గ ఉప సంఘం, గురించి మంత్రి గారు చెబుతున్నారో, పాడిరైతులకు మేలు చేయడం కోసం ఉప సంఘాలు వేశారా, లేదా పాడిరైతుల నడ్డివిరగకొట్టడానికి ఉప సంఘాలు వేశారా, అని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే గత సంవత్సరం .....

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగే ప్రశ్నకు రిలవెన్స్ ఉందా.....

శ్రీ సి. వంశీచంద్ రెడ్డి: అధ్యక్షా, 1,121లక్షల లీటర్లకు ఇన్సెంటీవ్ ఇచ్చారు. ఈ సంవత్సరం ఫిజికల్ టార్గెట్ గురించి బడ్జెట్ పుస్తకాల్లో ప్రభుత్వం చూపించింది కేవలం 407లక్షల లీటర్లకు మాత్రమే. గత సంవత్సరం దాదాపు 1200లక్షల లీటర్లకి ఇచ్చామని, ప్రభుత్వం 8శాతం గ్రోత్ రేట్ చూపించాలని మా లక్ష్యం ఉన్నదని చెప్పారు. దానిని బట్టి, దాదాపు 1500లక్షల లీటర్ల పాలు విజయ డైరీకి పోశారు. ప్రభుత్వ టార్గెట్‌గా చూపించినది కేవలం 407లక్షల లీటర్లు, ఈ సంవత్సరం కేటాయించింది కేవలం రూ.16కోట్ల 30లక్షలు....

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, నా తమ్ముడు వంశీ చంద్ రెడ్డి మాట్లాడుతూ, మొదల్లోనే మంత్రి గారు మా ఊరికి వచ్చారన్నారు. అవ్వ పెట్టదు అడుక్కుతిన్నివ్వదట అనే సామెత ఉంది. రాజకీయాలు మాట్లాడదలచుకుంటే నేను సిద్ధంగా లేను. ఈ నాలుగు రూపాయల ఇన్సెంటీవ్స్ కావాలని టి.ఆర్.ఎస్. ప్రభుత్వం రాక ముందు 13 సంవత్సరాలు పాల ఉత్పత్తిదారులు అడిగారు. గత ముఖ్యమంత్రులకు అనేకసార్లు విజ్ఞాపన పత్రాలు ఇచ్చారు. 13 సంవత్సరాలు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. టి.ఆర్.ఎస్.ప్రభుత్వం వచ్చిన తరువాత కె.సిఆర్.గారు ముఖ్య మంత్రి అవుతూనే, వెంటనే ఉత్పత్తి దారులు నన్ను కలిశారు. మీరైనా మమ్ములను పట్టించుకోమని, రైతు కుటుంబం నుంచి వచ్చినవారని, 13 సంవత్సరాలు ప్రభుత్వాన్ని అడిగి అడిగి అలసిపోయాము. కనీసం మీరైనా ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లమంటే, నా ఛాంబర్ నుంచి ముఖ్య మంత్రి గారి ఆఫీస్‌కి వెళ్లాము. ముఖ్య మంత్రి గారికి రైతులు వచ్చారని తెలుపగా, ఈ విషయం రైతులకు ఉపయోగపడుతుందా అని నన్ను అడిగారు. ఉపయోగపడుతుందని చెప్పగానే, నా ముందే తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీ నాగిరెడ్డి గారిని పిలిచి, ఇది మంచి స్కీమ్. 13 సంవత్సరాలు ఇవ్వని ఇన్‌సెన్సిటివ్‌ని 2014 నవంబరు నుంచి అమలు చేయడానికి డిక్లేర్ చేస్తున్నాను. నాలుగు రూపాయలు మొట్టమొదట ఇన్సెంటీవ్ ప్రకటించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

(టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి చప్పట్లు)

ఇవన్నీ కాకుండా, రాజకీయ ఉపన్యాసం చేయమంటే నేను రెండు గంటలు మాట్లాడగలను. నేను పిల్లవాడిని కాదు.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

వినండి, వినడానికి ఓపిక లేదా, నాలుగు రూపాయలు ఇన్సెంటీవ్ ప్రకటించక మునుపు విజయ డైరీ పోస్తున్న పాలు తెలంగాణ ప్రభుత్వంలో లక్ష లీటర్లు మిగిలినవి కర్ణాటక, ఆంధ్రా, మహారాష్ట్ర, నుంచి తెచ్చుకునేవారు. ఎప్పుడైతే నాలుగు రూపాయలు ప్రకటించామో, మొదటి సంవత్సరం లక్ష నుంచి రెండు లక్షల లీటర్లు వస్తాయనుకున్నాము. కనుకనే బడ్జెట్‌లో 2015-16 సంవత్సరంలో రూ.16కోట్ల 30లక్షలు పెట్టిన మాట వాస్తవం. కాని ఒక సందర్భంలో 6 లక్షల లీటర్లకు ఇన్సెంటీవ్ ఇవ్వవలసి వచ్చింది. కానీ విజయా డైరీ కెపాసిటీ ప్రతి నిత్యం 4.50 లక్ష నుండి 5.50 లక్ష వరకు. అదనంగా వచ్చిన పాలను పౌడర్‌గా మార్చవలసి వస్తుంది, పదిలీటర్ల పాలను మారిస్తే ఒక కిలో పోగు అవుతుంది. కిలో అయితే నష్టం వస్తుందని, మెల్లమెల్లగా బయట నుంచి తెలంగాణ రైతులు మంచిగా ఉండాలని తీసుకుంటున్నాము. ఇప్పుడు అది కొనసాగుతోంది. వంశీ చంద్ గారు అన్నట్టుగా, రూ.16.30లక్షలతో మేము సరిపెట్టుకోలేదు. ఈ సంవత్సరం మార్చి 31వరకు, 2015-16 సంవత్సరంలో ఎన్ని లక్షల లీటర్లుకు సబ్సిడీ ఫండ్ రిలీజ్ చేశారో దానికి లెక్కకడితే, రూ.16లక్షల 30లక్షలతోపాటు ఇంకా రూ.59 కోట్లు కావాలని అంచనా వేశాము. ఈ డబ్బును ఇవ్వడానికి ముఖ్య మంత్రి గారు సంతకం చేశారు. ఫండ్స్ రిలీజ్ చేశారు. మార్చి 31 వరకు అందులో నుంచి రూ.30కోట్లలో, ఇవాళో, రేపో రూ.29 కోట్లు రిలీజ్ అవుతాయి. రైతులకు రూ.4 ఇన్సెంటీవ్ కాకుండా రైతుల వద్ద పాల సేకరణ చేస్తున్నామో, ఈ స్కీమ్ కింద అందరికీ బకాయిలు లేకుండా ఒక రుపాయి బకాయి లేకుండా మార్చి 31లోపు తీసుకున్న పాలన్నిటికీ కూడా ఇన్సెంటీవ్ ఇస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

గడ్డి విత్తనాల గురించి మాట్లాడారు. కరువు వచ్చింది, కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవం. ఇప్పటికే ప్రభుత్వం 75శాతం సబ్సిడీతో మహబూబ్‌నగర్ జిల్లాలో 270 మెట్రిక్ టన్నుల ఫాడర్ సీడ్ ఇచ్చాము. రాష్ట్రం మొత్తంపై 1800 మెట్రిక్ టన్నుల ఫాడర్ సీడ్‌ను 75శాతంతో ఇస్తున్నాము. ఇది కొనసాగుతుంది. ఇంతవరకు మూడు లక్షల అరవై వేల మంది రైతులకు 90వేల ఎకరాల్లో ఈ గడ్డి విత్తనాల ద్వారా గడ్డిని పెంచుకోడానికి ఈ సబ్సిడీ ఇచ్చాము. ఒక చేతి

నుంచి ఇచ్చి మరో చేతి నుంచి తీసుకునే అలవాటు మాకు లేదు. రెండు చేతులతో ఇచ్చే అలవాటు మాకుంది.

(టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి చప్పట్లు)

ఇచ్చుట, పుచ్చుకొనుట మాకు అలవాటు లేదు. ఆ అలవాటు ఎవరికైనా ఉందేమో, కానీ, మాకు లేదు. ఈ విషయాన్ని ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా కె.సి.ఆర్ గారి నాయకత్వంలో పరిపాలిస్తున్న ఈ ప్రభుత్వం. అచ్చంగా రైతు పక్షపాత ప్రభుత్వం. మీరు 13 సంవత్సరాలు చేయలేనటువంటి విషయాన్ని మేము చేసి చూపించాము. ఇతరులు కొంతమంది ఆ డైరీ, ఈ డైరీ, మెగా డైరీలు మొదలగు డైరీలు అడుగుతున్నాయి అంటున్నారు. విజయ డైరీ కెపాసిటీ నాలుగున్నర లక్షల నుంచి ఐదు లక్షలు.ఎక్కువ తెచ్చి పెట్టుకుంటే, పాలను ఫౌడర్ రూపంలోకి మార్చాలి, కనుక నష్టం వస్తుంది కనుక ప్రైవేటు డైరీ వారు మా వద్ద పదివేల లీటర్లున్నాయి, వెయ్యి నుంచి రెండు వేల ఆవులున్నాయి, కనుక మా పాలు తీసుకోవాలంటున్నారు. గౌరవ సభ్యులు రమేష్‌గారు మాట్లాడుతూ, చిన్న సన్న కారు ప్రోత్సహించాలని అన్నారు. మేము వారినే ప్రోత్సహిస్తున్నాము. విజయ డైరీ ద్వారా 86వేల మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోంది. అందులో 0-5లీటర్లు 59,500, 5-10లీటర్లకు 15,300, 10-15 లీటర్లకు 5,800, 15-20 లీటర్లకు 2,000, 20-25 లీటర్లకు 1,150, 25-50 లీటర్లకు 1,350, కేవలం 25శాతం వారు వందే ఉన్నారు. 98శాతం 25లీటర్లు పోసే రైతులు. ఇంకా ఇతర విషయాలను అడిగారు, కనుక గౌరవ ముఖ్య మంత్రి గారు కేబినెట్ సబ్ కమిటీ వేసి అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో ఆ విధంగా నిర్ణయం తీసుకుంటుంది. కర్ణాటక, గుజరాత్ ఎందుకు వెళ్లామంటే, అక్కడ పాల డైరీస్ చాల ఉన్నాయి. వాటి ఉత్పత్తులు, సేకరణ ఎలా ఉందని చూడడానికి వెళ్లాము. ఆ విషయాన్ని అవగాహన చేసుకుని పాలను ఉత్పత్తి చేసి పాలడైరీలను డెవలప్ చేసుకుని ఆ దిశగా వెళ్దామని అనుకుంటున్నాము. మిల్క్ అనలైజర్స్ కావాలని అంజయ్య గారు చెప్పారు. మిల్క్ అనలైజర్స్ ఇప్పటికీ 2,845 గ్రామాల్లో పాల సేకరణ ఉంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ఇప్పటికీ 496 అనలైజర్స్ ఇచ్చాము. మిగిలిన అనలైజర్స్ ఇవ్వడానికి ఆర్డర్స్ ఇచ్చాము. వాటిపై తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాము.

10.40 ఉ. మిగిలిన గ్రామాలను కూడా అనలైజర్స్‌కు ఇవ్వడానికి ఆమోదం ఇచ్చాము. అదే విధంగా శ్రీనిధి గేదేలకు శ్రీనిధి ద్వారా ఒక్కో గేదేకు రూ.50లు చొప్పున డ్వాక్రా మహిళా సభ్యురాలికి ఇస్తున్నాము. దానికి సబ్సిడి ఉండదు. వడ్డీ ఉండదు. శ్రీనిధి ద్వారా ఇచ్చే గేదేల దాణాకు రూ.3000కు సబ్సిడీ ఇస్తున్నాము. వంశీచంద్ గారు గేదలకు సంబంధించిన మందుల గురించి అడిగారు. ఈ సంవత్సరం మందులకు రూ.16కోట్లు ఇచ్చాము. మందుల విషయంలో ఇక ముందు కొరత ఉండదు. అవసరం అనుకుంటే ఇంకా మందులను సమకూరుస్తాము. వచ్చే ఏప్రిల్1వ తారీఖు నుంచి సంచార పశు వైద్యశాలలో మందులను పంపిణి చేస్తాము. అలాగే డాక్టర్లను పంపించి పశువులకు వైద్యం చేయిస్తాము.

MR. SPEAKER: Question No. 73 (1768) is postponed.

ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ విద్య

ప్రశ్న నెం.75 (1738) శ్రీ పుట్టమధుకర్ (మంథని) – గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ శిక్షణ విద్యను భోదించడముతున్నదా;

ఆ) అయితే, సదరు ప్రయోజనం కోసం విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ఎంత;

ఇ) వ్యాయామ శిక్షణ విద్యను, క్రీడలను నేర్పడం కోసం, పిఇటిల నియామకాల కార్యచరణ ప్రణాళిక ఏమిటి;

ఈ) అందుకోసం కేటాయించాల్సిన బడ్జెట్ ఎంత?

విద్యా శాఖ మంత్రి (ఉపముఖ్యమంత్రి)(కడియం (శ్రీహరి): అ) అవునండి.

ఆ) 2009, ఆర్‌టిఇ చట్టం ప్రకారం 100కు మించిన విద్యార్థులు ఉన్న ప్రాధమికోన్నత పాఠశాలలో, ఉన్నత పాఠశాలల ప్రాధమికోన్నత విభాగాలలో ఒక వ్యాయామ శిక్షణ విద్య ఉపాధ్యాయుడు పిఇటి ఉండాలి.

ఇ) ఒకటి నుంచి ఎనిమిదవ తరగతుల వరకు ఆరోగ్య, వ్యాయామ శిక్షణ విద్య విషయంపై ఉపాధ్యాయ చేతి పుస్తకాలను సమకూర్చి ఎస్‌సిఇఆర్‌టి వైబ్‌సైట్‌లో కూడా ఉంచడమయింది. ఆరోగ్య, వ్యాయామ శిక్షణవిద్య కోసం వారానికి 3పిరియడ్లను కేటాయించడమయింది. విద్యార్థుల కోసం ప్రస్తుతమున్న పట్టణ

స్థానిక సంస్థలు, తెలంగాణ రాష్ట్రక్రీడా ప్రాధికార సంస్థ క్రీడల మౌళిక సదుపాయాలను, వినియోగించుకోవాలని ప్రతిపాదించడమయింది.

ఈ) బడ్జెట్ కేటాయింపు వివరాలను ఈ క్రింది విధంగా ఉన్నాయి.

రూ.లక్షలో

సంవత్సరం	ఎస్ఎస్ఎ	డిఎస్ఇ	మొత్తం
2015-16	328.00	125.2	453.72
2016-17	1848.00	474.49	2322.49
మొత్తం :	2176.20	600.01	2776.21

శ్రీ పుట్టా మధుకర్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో విద్యతోపాటు క్రీడలు కూడా ఉంటే మన రాష్ట్రానికి రేపటి భావిభారత పౌరులను మంచిగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది. చదువుతోపాటు క్రీడలలో నైపుణ్యం ఉంటే ఉల్లాసంగా ఉత్సాహకంగా విద్యార్థులు ఉండే అవకాశం ఉంటుంది. కనుక ప్రస్తుతం సుమారు 4500ఉన్నత పాఠశాలలకు గాను 2200పాఠశాలల్లో పోస్టులు ఉన్నప్పటికి ఆ 2200పోస్టులు కూడా ఖాళీగా ఉన్నట్లు తెలుస్తున్నది. వాటిని ఎప్పటి వరకు మంజూరు చేసి ఎప్పటి వరకు భర్తీ చేస్తారో మంత్రిగారు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. ఈరోజు ఆశ్రమ పాఠశాలల్లో ఎవరెస్టు శిఖరం ఎక్కిన మన బిడ్డలు ఎందరో ఉన్నారు. ఎంతో మంది విద్యార్థులు పాఠశాలల్లో పిఇటిలు కావాలని కోరుతున్నారు. ఖాళీలను భర్తీ చేయవలసినదిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద (కుత్బుల్లాపూర్): అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం 1,18,000 టీచర్లు, సుమారు 20200 ప్రైవేటు స్కూల్స్‌లో, 32000 హైస్కూల్స్‌లో, 294 గవర్నమెంట్ ఎయిడెడ్ స్కూల్స్‌లో ఉన్నారు. ఇవన్ని కూడ తెలుగు మీడియం స్కూల్సే. 2400 మంది టీచర్లు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం స్కూల్స్‌లో పనిచేస్తున్నారు. గత దశాబ్దాల కాలంలో 1,18,000 టీచర్స్‌ను అపాయింట్ చేశారు. చాలామంది రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు, ఈ ఎడ్యూకేషన్ సిస్టమ్‌లో చాలా లోపాలు ఉన్నాయన్న ఉద్దేశ్యంతో ప్రతిభగలినటువంటి విద్యార్థి, విద్యార్థులను వెలికి తీసి వారిని ప్రొత్సహించి రియల్ టాలెంట్‌ను బయటకు తీయాలనే ఉద్దేశంతో మనకు సిసి మెథడ్‌ను పరిచయం చేయడం జరిగింది. C.C. Method i.e., Continuous and Comprehensive Evolution Method. As part of this new system, the student marks will be replaced by grades, which will be evaluated through a series of curricular and extra curricular evaluations along with the academics. The aim is to decrease the work load on the students by means of continuous evaluation by taking a number of small tests through out the year in place of single test at the end of academic programme.

(INTERRUPTIONS FROM CONGRESS BENCHES)

Only grades are awarded to the students based on work experience skills.

మిస్టర్ స్పీకర్: వివేకానందగారు, ప్రశ్నకు సంబంధించిన విషయాలను మాట్లాడండి.

SRI K.P. VIVEKANANDA: It is related, sir. Dexterity, Innovation, studiness, team work, public speaking and behavior etc., to evaluate and present an overall method of the student's ability. This helps the students, who are not good in academics to show their talent in other fields, such arts, humanities and sports. Sports is a subject, which we are now discussing.

(At this stage, the mike is withdrawn to the Member)

సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమనగా పిఇటిలకు సంబంధించి కామన్ సీనియారిటీ సమస్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తేలకపోవడం వలన ఈ పిఇటి నియామకం ఆలస్యం అవుతున్న మాట వాస్తవమా? రాష్ట్రంలో ఎంత మంది పిఇటిలు, పిడిలు ఖాళీలను భర్తీ చేయడం కోసం మీరు ఏఏ చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి? ఖమ్మంలో సుమారు7 జూనియర్ కాలేజీలు ఉంటే 3 పిడిలు ఉన్నారు. వరంగల్ నల్గొండ జూనియర్ కళాశాలల్లో అసలు పిడిలు లేరు. వీటిని భర్తీ చేయడం కోసం మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి? చివరగా జిల్లా రాష్ట్రస్థాయిలో జరిగే స్కూల్ గేమ్స్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వాళ్లకు టి.ఎ చార్జీలు భోజనం వసతి లేకపోవడం వలన వాళ్లు ఎవరో కొంతమంది దాతల మీద ఆధారపడి

మండల కేంద్రాలల్లో ఆడే పరిస్థితి వస్తున్నది. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పాఠశాల నుంచి అడటానికి వచ్చిన విద్యార్థులకు టి.ఎ, డి.ఎ సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యలో వ్యాయామ విద్యకు కూడా ప్రోత్సాహం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి విద్యా శాఖలో వెంకట వీరయ్య గారు అన్నట్లుగా డిస్టిక్ట్ మీట్స్ కానీ, స్టేట్ మీట్స్ కానీ జరిగినప్పుడు ఆర్థిక ఇబ్బందులు చాలా వచ్చాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఇరవై మూడు కోట్ల ఇరవై రెండు లక్షల రూపాయలు ప్రత్యేకంగా వ్యాయామ విద్యపైన 2016-2017లో మేము ఖర్చు పెట్టబోతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా మా అకడమిక్ క్యాలెండర్‌లోనే డిస్టిక్ట్ స్పోర్ట్స్ మీట్ ఎప్పుడు జరుగుతుందీ. స్టేట్ స్పోర్ట్స్ మీట్ ఎప్పుడు జరుగుతుందనే తేదీలను కూడా 2016-2017 అకడమిక్ సంవత్సరంలో మేము పొందుపరచబోతున్నాము.

10.50 ఉ. మూడవది డిస్టిక్ స్పోర్ట్స్ మీట్‌కు గాని స్టేట్ స్పోర్ట్స్ మీట్‌కు గాని పార్టిసిపేట్ చేసే స్టూడెంట్స్ కొరకు ట్రాన్సపోర్టేషన్ గాని అకామిడేషన్ గాని ఫుడ్ గాని అన్ని ఏర్పాట్లు కూడా విద్యా శాఖనే చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సోదరులు మధు గారు మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం స్కూళ్లల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి, వాటిని ఎప్పటివరకు భర్తీ చేయబోతున్నారని అడిగారు. రెండు కేటగిరీల క్రింద ఈ పోస్టులు ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్స్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అని రెండు రకాలుగా ఉన్నాయి. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పి.ఇ.టి. లకే జరుగుతుంది. సీనియారిటీని బట్టి పి.ఇ.టి.ల నుంచి పి.డి.లుగా పదోన్నతి ఇవ్వడం జరుగుతుంది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 2,904 sanctioned పోస్ట్‌లు ఉంటే 2,467 మంది పని చేస్తున్నారు. 417 ఖాళీలు ఉన్నాయి. వీటితో పాటుగా సర్వ శిక్ష అభియాన్ క్రింద ఎక్కడైతే 100 మంది విద్యార్థుల కంటే ఎక్కువ మంది ఎన్‌రోల్ అయిన పాఠశాలలు ఉన్నాయో అక్కడ సర్వ శిక్షా అభియాన్ నిధుల నుంచి పార్ట్ టైమ్ Instructors ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు 2016-17 కు సంబంధించి త్వరలోనే డి.ఎస్.సి. కండక్ట్ చేస్తామని ప్రకటించారు. "టెట్" పరీక్షకు సంబంధించి షెడ్యూల్ కూడా విడుదల చేశాము. మే 1వ తేదీన టెట్ పరీక్ష జరుగుతుంది. ఆ టెట్ పరీక్ష పూర్తి కాగానే డి.ఎస్.సి. ని నిర్వహించబోతున్నాము. ఆ డి.ఎస్.సి. లో పి.ఇ.టి. లకు సంబంధించిన ఖాళీలన్నిటిని కూడా భర్తీ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

టిఎస్-ఐపాస్ పారిశ్రామిక విధానం

ప్రశ్న నెం. 74(1385) సర్వశ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్), గువ్వల బాలరాజు (అచ్చంపేట), చింతా ప్రభాకర్ (సంగారెడ్డి), ఆశన్న గారి జీవన్‌రెడ్డి (ఆర్మూర్), అనుముల రేవంత్‌రెడ్డి (కొడంగల్), కె.పి. వివేకానంద, ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణ్‌పేట్), తమ్మన్న గారి రాంమోహన్ రెడ్డి (పరిగి), దొంతి మాధవరెడ్డి (నర్సంపేట్), చల్లా వంశీచంద్ రెడ్డి, జి చిన్నా రెడ్డి (వనపర్తి), రవీంద్ర కుమార్ రమావత్ (దేవరకొండ)- గౌరవనీయులైన పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) టిఎస్-ఐపాస్ నూతన పారిశ్రామిక విధానం క్రింద స్థాపించేందుకు అనుమతించిన పరిశ్రమల సంఖ్య ఎంత;

(ఆ) ఈ పరిశ్రమల ద్వారా అందనున్న పెట్టుబడుల వివరాలు ఏమిటి;

(ఇ) సదరు పరిశ్రమల ద్వారా ఎంతమంది స్థానిక నిరుద్యోగులు ఉపాధి పొందుతారు?

పరిశ్రమలు, చక్కెర, చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు): (అ,ఆ మరియు ఇ) నూతన పారిశ్రామిక విధానం టిఎస్-ఐపాస్ క్రింద ప్లాంటు, యంత్రాలతో రూ. 5 కోట్ల ప్రాసెస్ చేయడమవుతుంది. రూ. 5 కోట్ల కంటే తక్కువ పెట్టుబడులతో పరిశ్రమలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా స్థాయిలో ప్రాసెస్ చేయడమవుతుంది. నిర్దిష్ట కాలపరిమితి విధానంలో వాటిని ఆమోదించడమవుతుంది.

2015, జనవరి, 1 నుండి 2016, మార్చి 15 వరకు నూతన పారిశ్రామిక విధానం/ టిఎస్-ఐపాస్ క్రింద ఏర్పాటు చేయడానికి అనుమతించిన పరిశ్రమల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

	యూనిట్ల సంఖ్య	పెట్టుబడి (రూ.కోట్లలో)	ఉపాధి కల్పన
రాష్ట్ర స్థాయి	396	31631.00	98364
జిల్లా స్థాయి	1623	3283.00	33225
మొత్తం	2019	34914.00	131589

వీటిలో ప్రభుత్వ స్థాయిలో 6 విడతలుగా ఆమోదించిన 100 ప్రతిపాదనలు ఉన్నాయి.

శ్రీ జూపల్లి కృష్ణారావుః ఎ,బి,సి ప్రశ్నలకు సమాధానం నూతన పారిశ్రామిక విధానం టిఎస్-ఐపాస్ కింద ప్లాంటు యంత్రాలతో రూ. 5 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో పారిశ్రామిక యూనిట్ల ప్రతిపాదనను రాష్ట్ర స్థాయిలో ప్రతిపాదించడం అవుతుంది. రూ. 5 కోట్ల కంటే తక్కువ పెట్టుబడితో పరిశ్రమలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా స్థాయిలో ప్రాసెస్ చేయడం జరుగుతోంది. నిర్ధిష్ట కాల పరిమితి విధానంలో వాటిని ఆమోదించడం జరుగుతుంది. 2015 జనవరి 1 నుండి 2016 మార్చి 15 వరకు ఈ టిఎస్-ఐపాస్ నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఏర్పాటు చేయడానికి అనుమతించిన పరిశ్రమల వివరాలు రాష్ట్రస్థాయిలో 396 యూనిట్లు, పెట్టుబడి రూ. 31,631 కోట్ల రూపాయలతో 98,364 మందికి ఉపాధి కల్పన జరిగింది. జిల్లా స్థాయిలో 1623 యూనిట్లు, పెట్టుబడి రూ. 3,283 కోట్లతో 33,227 మందికి ఉపాధి కల్పించేటువంటి అవకాశం ఉంది. మొత్తంగా 2,019 యూనిట్లు రూ. 34,914 కోట్లతో 1,31,589 ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. వీటిలో ప్రభుత్వ స్థాయిలో 6 విడతలుగా ఆమోదించిన వంద ప్రతిపాదనలు కూడా ఇందులో ఉన్నాయి.

SRI GUVVALA BALARAJU: Sir, Incentives for Dalit Entrepreneurs పేరిట ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందో తెలియజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా టిఎస్-ఐపాస్ సెల్ఫ్ సర్టిఫికేట్ ఆధారంగా అప్రూవల్ ఈ ప్రభుత్వం ఇచ్చినట్టుగా సమాచారం ఉంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ 43 రకాల అప్రూవల్స్ ఒకే ఇన్స్పెక్షన్ ద్వారా ఇస్తున్నారని చర్చ కూడా జరుగుతోంది. ఇన్స్పెక్షన్ ద్వారా ఇప్పుడున్నటువంటి entrepreneurs కు ఏమైనా ఇబ్బందులు జరుగుతున్నాయా, ఒకవేళ ఇబ్బందులు కనుక ఏర్పడితే వాటిని అధిగమించడానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకొంటోందో తెలియజేయాలి. దానికి సంబంధించి జి.ఒ. కూడా ఇష్యూ చేశారని సమాచారం. ఈ జి.ఒ. ఆన్లైన్ సిస్టమ్ ద్వారా ఇండస్ట్రియలిస్ట్లకు ఏదైనా లబ్ధి చేకూరుతుందా, లేని కొత్త సమస్యలేమైనా పుట్టుకొస్తాయా తెలియజేయాలని కోరుతున్నాను. మెగా ప్రాజెక్ట్స్ అప్రూవల్ ద్వారా ఇప్పటి వరకు ఎన్ని కంపెనీలకు అప్రూవల్ ఇచ్చారు.

మైక్రో మ్యాక్స్ అనే సంస్థకు పూర్తి స్థాయిలో అనుమతులు ఇచ్చినట్టు ఆ కంపెని ప్రొడక్షన్లోకి కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది. ప్రభుత్వ లక్ష్యం నిరుద్యోగాన్ని నిర్మూలించాలని ఈ పద్ధతి ద్వారా వెళుతున్నారా, అలా అయితే దీని ద్వారా ఎంతమందికి ఉపాధి కల్పించారు. ఇంకెంతమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందో తెలియజేయాలి.

పరిశ్రమల స్థాపనకు "Ease of doing Business" ద్వారా చర్యలు తీసుకుంటున్నారని తెలిసింది. "Ease of doing Business" అంటే ఏమిటో వివరంగా చెప్పాలని మంత్రి గారిని నేను కోరుతున్నాను. సుమారు 340 రకాల స్టెప్స్ దీనిలో ఉన్నాయని తెలుస్తోంది. ఆన్లైన్ ద్వారా ఇన్ని స్టెప్స్ను ఒకేసారి పరిష్కరించే విధంగా సాధ్యం అవుతుందా తెలియచేయాలని కోరుతున్నాను. హైదరాబాద్ ఫార్మా సిటీ అని ఒక గొప్ప చర్చ ప్రజలలో జరుగుతోంది. భారత దేశంలో ఇంత పెద్ద ఫార్మాసిటీని స్థాపించిన రాష్ట్రప్రభుత్వం వేరే లేదని చర్చ జరుగుతోంది. ఈ ఫార్మా సిటీ ద్వారా ఎన్ని కంపెనీలకు లాండ్ అలాట్ చేయడం జరిగింది. ఎంత మంది కంపెనీల స్థాపన కోసం ముందుకు రావడం జరిగిందో కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా వెనుకబడిన అచ్చంపేట నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు అవకాశం కల్పించారు. అక్కడ ఉన్న ప్రజలు ఆశీర్వదించారు. అక్కడ ఉన్న వెనుకబడినతనాన్ని పారద్రోలే విధంగా నిరుద్యోగాన్ని నిర్మూలించే విధంగా ప్రత్యేకంగా అచ్చంపేటలో 1,000 లేక 2,000 మందికి ఉపాధిని కల్పించే యోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా ఒకవేళ లేకపోతే దయచేసి గౌరవ మంత్రి వర్యులు మా జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారికి మా నియోజక వర్గ సమస్యలు పూర్తి స్థాయిలో అవగాహన ఉంది కాబట్టి వెంటనే అక్కడ ఉన్న నిరుద్యోయువతకు నిరుద్యోగాన్ని నిర్మూలించే విధంగా ఉపాధి కల్పించే విధంగా ఎలాంటి చర్యలు చేపడుతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను అధ్యక్ష.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః గతంలో పారిశ్రామిక విధానం రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న సందర్భంగా పెట్టుబడులు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు వచ్చేవాళ్లు చాలా మంది ప్రభుత్వానికి సంబంధించిన విలువైన భూములలో అక్కడ మేము సంస్థలను పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి లేఖలు ఇచ్చి వందల ఎకరాల భూములను కొన్ని సందర్భాలలో వేల ఎకరాల భూములను కేటాయించుకొని వాటికి సంబంధించిన పేపర్లు తీసుకొని బ్యాంకులలో తనఖాలు పెట్టుకొని వేరే ప్రాజెక్టులకు ష్యూరిటీల క్రింద పెట్టుకొని లోన్లు తెచ్చుకొని ఎగవేసిన సందర్భాలు ఉన్నాయి.' మన దృష్టికి కూడా వచ్చింది. వాటికి సంబంధించిన వివరాలు ప్రభుత్వం దృష్టికి ఏమన్నా వచ్చాయా?

మిస్టర్ స్పీకర్: మీరు రిలవెంట్ విషయాలను అడగండి. It has no relevance.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: ఇది రిలవెంటే సర్. It is very much relevant, sir. టి.ఎస్.ఐ.ఎస్., కు సంబంధించిందే సర్. మీరు వినండి, మీరు వినకుండా ఇరిలవెంట్ అంటే ఎలా సర్.

మిస్టర్ స్పీకర్: రిలవెన్స్ పోతోంది కాబట్టే ఇంటర్‌ఫియర్ అయ్యాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: It is very much related sir. ఈ రోజు కూడా భూములు ఎవరికిస్తున్నారో తెలుసుకోవాలి కదా.

MR. SPEAKER: Please come to the point.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: పాయింట్‌కే వస్తున్నాను. అలాంటి భూములకు సంబంధించిన విషయం ప్రభుత్వం దృష్టికి వస్తే ప్రభుత్వం భూములను ఏమన్నా వెనక్కి తీసుకున్నాదా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నూతన పారిశ్రామిక విధానాన్ని ఏమన్నా తీసుకుందా. 2,019 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామని రూ. 34,914 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 1,31,589 మందికి ఉద్యోగాలు ఇస్తామని అంటున్నారు. నేను specific గా మంత్రి గారిని అడిగేదమంటే గతంలో (S.E.Z.) special economic zones క్రింద వేటికైతే అనుమతులు ఇచ్చారో, అవన్నీ కూడా స్పెషల్ ఎక్స్‌ప్లొటేషన్ జోన్స్ క్రింద మారిపోయి ఆ భూములన్నింటినీ కూడా దోచుకున్నారు. చైనా special economic zone ను ఆదర్శంగా తీసుకున్నామని వివిధ సందర్భాలలో ప్రభుత్వాలు చెప్పాయి. చైనాలో ఎవరైనా పరిశ్రమలు పెట్టాలనుకుంటే భూ యజమాన్యపు హక్కులను పరిశ్రమ యజమానులకు ఇవ్వరు. భూ యాజమాన్యపు హక్కులు ప్రభుత్వం దగ్గర ఉంటాయి. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ 2,019 పరిశ్రమలలో ఏయే పరిశ్రమలకు ఎంత భూములు కేటాయించారో, ఆ కేటాయించిన భూముల యాజమాన్యపు హక్కులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా, పరిశ్రమలకే పూర్తిగా యాజమాన్యపు హక్కులు ఇచ్చారా? చెప్పాలి.

ఈరోజు దళితులకు, దళిత పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఈ 2,019లో ఎంతమంది దళిత పారిశ్రామికవేత్తలు ఉన్నారు. వాళ్లకు ఇచ్చిన మినహాయింపులు గాని ప్రోత్సాహకాలు గాని ఏమున్నాయి. ఏయే పరిశ్రమలు ఎంతెంత పెట్టుబడులు పెట్టారు. వారికి ఇచ్చే ప్రోత్సాహకాలు ఏమిటనే వివరాలు సభ ముందు పెట్టమని అడుగుతున్నాము. నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉద్యోగాలు అంటున్నారు. మన ప్రభుత్వం దగ్గర ఉన్న మెన్ మెకానిజం ఎంత ఉందంటే

11.00 ఉ. మీరు ఏ పరిశ్రమలకు అయితే భూములు ఇచ్చారో, ఆ భూములలో ప్రాజెక్టులు పెట్టుకుంటామని డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు పెట్టారో దానికనుగుణంగా పరిశ్రమలు పెడుతున్నారా? దానిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఇస్తున్నారా? నిబంధనలు ఉల్లంఘిస్తే వారి మీద చర్య తీసుకోవడానికి మీ దగ్గర ఏ రకమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు? దీనిని పర్యవేక్షించడానికి ఏమి వ్యవస్థ పెట్టుకున్నారు? పాలమూరు జిల్లాలో భూములు కేటాయించారా? వాటి వివరాలు ప్రభుత్వం దగ్గర ఉంటే చెప్పండి. అదే విధంగా కల్వకుర్తి నియోజక వర్గం దగ్గర ఎపిఐఐసికి సంబంధించి 2000 ఎకరాలు భూమి ఆమన్‌గల్ దగ్గర ఉన్నది. అందులో పరిశ్రమలు నెలకొల్పాలనే విధానం తీసుకున్నారా? ఆ పరిశ్రమలు ఏమైనా ఉంటే వాటిని చెప్పండి. మహేశ్వరం కందుకూరు మద్య ఫార్మాసిటీ అంటున్నారు. మెదక్ జిల్లాలో మొత్తం ఇతర జిల్లాలలో ఉన్న విషవాయువులు వెదజల్లుతున్న ఫార్మా కంపెనీలను అన్నిటిని తీసుకువచ్చి పాలమూరు ప్రజల నెత్తి మీద రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అక్కడ ఆందోళనలు జరుగుతున్నాయి. కాబట్టి ఈ విష వాయువులు..... (మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్‌కు రిలవెన్స్ ఉన్నంత వరకు పర్మిట్ చేశాము.

శ్రీ కె.పి. వివేకానందః అధ్యక్షా, టిఎస్ఐపాస్ క్రింద ఎన్నో పెద్ద పరిశ్రమలకు మనం అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాము. దానితో పాటు మేజర్ ఇండస్ట్రీస్‌కు, మీడియమ్ స్కేల్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ లింక్ చేసే ప్రయత్నం ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? ఆ ప్రయత్నం ఏదైనా జరిగితే దాని సమాచారం సభ ముందు పెట్టాలని కోరుతున్నాను. దానితో పాటు ఈ రోజు ఏ పెద్ద పరిశ్రమ ఫలితం సాధించాలన్నా ఉత్తమ లాభాలు గడించాలన్నా ప్రొడక్ట్స్ తయారైన తరువాత మార్కెటింగ్ మీద ఆధారపడి ఉంటుంది. చిన్న పరిశ్రమల నుండి ప్రొడక్ట్స్ తయారవుతున్నాయి. మనకు చైనా తరహాలో మాస్ ప్రొడక్షన్ అంతా కూడా పెద్ద యెత్తున జరుగుతుంది. చైనాలో ప్రొడక్షన్ అంతా చిన్న స్థాయి నుండి ఇంటిలో కూర్చుని పరికరాలు తయారు చేసే టెక్నాలజీ ఉంది. అయితే ఈ చిన్న పరిశ్రమలు స్థాపించి సుమారు పదిహేను సంవత్సరాలు అనుభవం గడించినటువంటి చిన్న పరిశ్రమలకు వాటి ఎక్స్‌పాన్షన్‌కు ప్రభుత్వం ఏమైనా ప్రోత్సహిస్తుందా? ప్రోత్సహిస్తే ఆ వివరాలన్నీ గౌరవ మంత్రిగారు సభ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను.

దానితోపాటు ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసి ఎవరైతే టెక్నికల్ ఫీల్డ్‌లో ఉంటారో వారికి ఖచ్చితంగా ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఎందుకంటే వారు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి వారికి ఈ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించడానికి స్పెషల్‌గా ఇన్సెంటివ్స్ కాని ప్యాకేజెస్ కాని స్పెషల్‌గా కేటాయిస్తున్నారా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాధవ రెడ్డి: అధ్యక్షా, నూతన పారిశ్రామిక విధానంలో జిల్లాల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా 2019 యూనిట్సుకు ధరఖాస్తులు వచ్చాయి. అందులో జిల్లా స్థాయిలో రూ.5 కోట్లు విలువ చేసే యూనిట్స్, రూ.5 కోట్లకు పైన విలువ ఉండే వాటిని రాష్ట్రస్థాయిలో మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది. మేము అడిగింది జిల్లా స్థాయిలో రూ.5 కోట్లు పైన కాని రూ.5 కోట్ల లోపు ఉన్న దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఆ యొక్క పెట్టుబడి ఎంత? వాటి ద్వారా ఎంత మందికి ఉపాధి అందుతుంది? ఇప్పటి వరకు వారి యొక్క దశ ఎక్కడెక్కడ ఎంత వరకు ఉందని అడిగాము. అందులో వివరంగా ఇవ్వమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మన జిల్లాలో రెండు పరిశ్రమలు ఉన్నాయి. ఐదారు నెలల క్రితం ఆగిపోయాయి. ఈ మధ్య కాలంలో ములుగు నియోజక వర్గంలో రేయాన్స్ ఫ్యాక్టరీ మూత పడిన దానిని ఈ మధ్య కాలంలో మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ప్రారంభిస్తామని చెప్పినట్లుగా రెండు మూడు సార్లు పత్రికలలో చూశాము.

వాటిని ఎప్పటి వరకు ప్రారంభిస్తారో చెప్పాలి. మూత పడిన వాటిని ప్రారంభిస్తున్నారా, లేదా? ఇప్పటి వరకు వాటిని తిరిగి ఎందుకు ప్రారంభించలేదు? నేరుగా 2000 మందికి వాటిలో ఉపాధి అవకాశాలు వస్తాయి. ఇతర అనుబంధ పరిశ్రమలలో పనిచేసే సుమారు రెండు, మూడు వేల మంది పని చేసే వారికి ఉపాధి లేకుండా పోయింది. నూతన పారిశ్రామిక విధానంలో కొత్త పరిశ్రమలను నెలకొల్పే దానిలో వారికి చేయూతనిచ్చే సందర్భంలో పాత వాటిని ప్రారంభిస్తే త్వరగా ఉపాధి అందుతుందని తప్పవేదు కాదని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు దీనికి వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా గౌరవ పరిశ్రమల శాఖామాత్యులు వారు ఇచ్చిన సమాధానంలో జనవరి 1, 2015 నుండి మార్చి 15, 2016 వరకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పరిశ్రమలు 2019వరకు అనుమతి ఇవ్వడం జరిగిందనే మాట వారు చెప్పారు. 2019లో ఎన్ని స్థాపించడ్డాయి, ఎన్ని ఉత్పత్తులు మొదలు పెట్టాయి? ఉపాధి కల్పనా రంగంలో 1, 31,589 మందికి ఉపాధి కల్పించగలుగుతామనే మాట వారు పరిశ్రమలకు అనుమతి తీసుకున్నప్పుడు చెప్పారో, ఆ స్థాయిలో అవి స్థాపించబడి, ఉత్పత్తి మొదలు పెడితే ఆ స్థాయిలో ఈ ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుందా లేదా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, టిఎస్ఐపాస్ పారిశ్రామిక విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టిందో అందులో ప్రధానంగా దళితులకు సంబంధించి డిక్కీ అనే ఒక ఇండస్ట్రియల్ పాలసీని ఏర్పాటు చేసి దళితులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దడానికి ఏర్పాటు చేశారు. అదే తరహాలో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించడానికి అలాంటి కార్యక్రమం చేపడితే బాగుంటుందని తెలియ చేస్తున్నాను. గిరిజనులు పారిశ్రామిక వేత్తలుగా ఉన్న వారికి ఆ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన ఫైలు సబ్సిడీకి సంబంధించి రెండు సంవత్సరాల నుండి ఫైనాన్సుకు, ఇండస్ట్రీస్, ట్రైబల్ వెల్ఫేర్‌కు మూడు శాఖల మధ్య తిరుగుతూ ఉంది. గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. సబ్సిడీ ఎమౌంట్ వెంటనే విడుదల చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? కొత్త పారిశ్రామిక విధానంతోపాటు ఖాయిలాపడ్డ పరిశ్రమలకు ప్రభుత్వం చేయూతనిచ్చే పద్ధతిలో ఆలోచన చేయాలి. మూత పడ్డ మిల్లు సిర్‌పూర్ పేపర్ మిల్, డిబిఆర్ మిల్సు, నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ, ఒసిటిల్ కొన్ని వందల పరిశ్రమలు మూతపడ్డాయి. అటువంటి వాటిని తెరిపించడడానికి చేయూత ఇవ్వడానికి ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా అని అడుగుతున్నాను.

11.10 ఉ. శ్రీ టి.రామ్మోహన్ రెడ్డి: అధ్యక్షా, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పారిశ్రామిక విధానం ఉంటే బాగుంటుంది. రాకంచర్ల, నంచర్ల అని మా పరిగి నియోజకవర్గంలో, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ లే అవుట్స్ తయారుచేయడం జరిగింది. ముఖ్యంగా జిన్నింగ్ ఫ్యాక్టరీస్, స్టీల్ ఫ్యాక్టరీస్ మా ప్రాంతలో వస్తున్నాయి. వాళ్లకు అనుగుణంగా ఈ ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ లేనందువల్ల అక్కడ ఆ పరిశ్రమలు రాకుండా వేరే పరిశ్రమలు వస్తున్నాయి. పరిశ్రమలకు అనుగుణంగా ల్యాండ్ కేటాయింపుల గురించి ఆలోచన చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. మా దగ్గర పత్తి పంట ఎక్కువ వేస్తారు, పత్తి అంతా జిన్నింగ్ ఫ్యాక్టరీస్‌కి ఎక్కువ వెళ్తుంది. టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్‌కి ఇన్సెంటివ్ ఇస్తే, స్థానిక నిరుద్యోగులకు కూడా ఉద్యోగావకాశాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. జిన్నింగ్ ఫ్యాక్టరీస్‌కి సంబంధించి నేను పారిశ్రామిక వేత్తలతో మాట్లాడినప్పుడు, వాళ్లు ఏం చెప్పారంటే, వ్యాట్‌కు సంబంధించి మాకు ప్రభుత్వం రాయితీలు ఇస్తుంది, కాని ఒక సంవత్సరం తరువాత ఎంత రాయితీని చెల్లించాలని ప్రభుత్వం

చెల్లించమంటుందని అన్నారు. రీయింబర్స్‌మెంట్ కూడా ప్రభుత్వం ఇస్తుంది. ఇండస్ట్రియల్ పాలసీ విత్‌పుట్ గ్రిల్స్ అని మనం చెప్పాము. ఈ గ్రిల్స్‌ను తీసి వేసి, వాళ్లు తిరిగి చెల్లించకుండా ఉండే విధంగా రాయితీ ఇస్తే బాగుంటుందని ఆ విధంగా అభివృద్ధి జరుగుతుందని కాబట్టి ఈ వ్యాట్‌ను తీసి వేయాలని తెలియజేస్తున్నాను. జిల్లాల వారీగా ఎలాంటి పరిశ్రమలు వస్తున్నాయో తెలిస్తే, ప్రజాప్రతినిధులు కూడా ఎంకరేజ్ చెయ్యడానికి, ఆ పరిశ్రమలకు సంబంధించి లోకల్‌గా ఇన్‌వాల్వ్ అవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. మా దగ్గర "మిత్ర" అని విండ్ పవర్ సంస్థ ఒకటి వచ్చింది. 100 మె.వా పవర్‌ను ఉత్పత్తి చేశారు. ఇంకొక 150 మె.వా పవర్‌ను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. పరిశ్రమల శాఖ వద్ద విండ్ పవర్‌కు సంబంధించిన పాలసీ వేరుగా ఉంది. విండ్ పవర్‌కు సంబంధించిన పాలసీని తొందరగా క్లియర్ చేసి కోల్డ్‌స్టోరేజ్‌కి సంబధించిన ఇండస్ట్రీస్‌ను మా ప్రాంతంలో పెట్టి, ఫుడ్ ప్రాసెసింగ్‌ని ఎంకరేజ్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. జీవన్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఎస్‌ఐపాస్ అనే నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఇండస్ట్రియల్ పాలసీని తీసుకొచ్చాము. సింగిల్ విండో విత్‌పుట్ గ్రిల్ అనే విధానం ద్వారా పారిశ్రామిక విధానాన్ని ఏర్పాటు చేసుకోవడం మన రాష్ట్రానికి గర్వకారణం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇంత గొప్ప పాలసీ రాలేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న పాలసీ ద్వారా ఇప్పటివరకూ ఎన్ని నూతన పరిశ్రమలు వచ్చాయి, వాటితోబాటు ఎంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మా నియోజకవర్గంలో గత అయిదు సంవత్సరాల నుండి లక్కంపల్లి సెజ్ పెండింగ్‌లో ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొదటి మెగా ఫుడ్ పార్క్ మా నియోజకవర్గంలో రావడం మా అదృష్టంగా భావిస్తున్నాను.

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో, 2019 యూనిట్స్ స్థాపించడం జరిగిందని, దాని ద్వారా 34,914 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్ వచ్చిందని పేర్కొన్నారు. టీఎస్‌ఐపాస్ ద్వారా ప్రభుత్వం నుండి ఈ ఇండస్ట్రీస్‌కి ఇన్సెంటివ్స్ ఏమైనా ఇచ్చారా, ఇస్తే ఎంతవర్తీ ఇన్సెంటివ్స్ ఇచ్చారు? ఈ పారిశ్రామిక ప్రోత్సాహకాలకు సంబంధించి మార్గదర్శకాలను ప్రభుత్వం రిలీజ్ చేసిందా లేదా, చెయ్యకపోతే ఎప్పటికల్లా రిలీజ్ చేస్తారు? నేను అసెంబ్లీకి వచ్చే ముందు వెబ్‌సైట్ చూశాను. ఇన్సెంటివ్స్ గురించి వెబ్‌సైట్‌లో పొందుపరచలేదు, అండర్ కన్‌స్ట్రక్షన్స్ అని వస్తుంది. మంత్రి గారు చెప్పిన దాని ప్రకారం, తెలంగాణలో ఇండస్ట్రియల్ పాలసీ బాగుంది, చాలా ఇండస్ట్రీస్ వస్తాయనే భావన కలుగుతుంది. వేరే రాష్ట్రం వాళ్లు కాని, బయట దేశాల వారు కాని, రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెట్టాలంటే, వరల్డ్ బ్యాంక్ ఇచ్చే ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే రిపోర్ట్ చూస్తారు. వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ ఆఫ్ ఈజీ బ్యాంక్స్ డూయింగ్ ప్రకారం తెలంగాణ 13వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌తో కంపేర్ చేయాలని చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ 70.12 శాతం స్కోర్‌తో రెండవ స్థానంలో ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఇంత చేసినప్పటికీ 43.45 పర్సెంటేజ్‌తో 13వ స్థానంలో ఉంది. దీనికి కారణాలు ఏమిటో విశ్లేషించుకోవాలి. నీళ్లు, నిధులు, నియామకాలు అధ్యక్షా. టీఎస్ ఐపాస్‌లో స్థానికులకు ఉద్యోగాలివ్వాలనే నిబంధన .....

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం) : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఎస్‌ఐపాస్ ద్వారా వచ్చిన ఇండస్ట్రీస్ గురించి మనం మాట్లాడుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత నడుస్తున్న ఇండస్ట్రీస్‌లో పవర్ డీ రేటింగ్, అంటే ఉన్న పవర్ కెపాసిటీని తెక్కువ చేసుకుంటూ, యాజమాన్యాలు దాదాపు నలభై సంవత్సరాలు పవర్ డీ రేటింగ్‌కు అప్లై చేశారని మాకున్న సమాచారం అధ్యక్షా. నార్కెట్‌పల్లిలో ఓసీటీల్ అనే సంస్థ 40 మె.వా పవర్‌ను 1.5 మె.వా పవర్‌కు డీరేట్ చేసుకున్నారు. అట్లాంటి ఎన్ని పరిశ్రమలు పవర్ డీరేటింగ్‌కు అప్లై చేసుకున్నారని నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్): అధ్యక్షా, గతంలో ఏపిఐఐసి పేరుతో పరిశ్రమలు స్థాపించడానికి ఎన్నో భూములను, ఎన్నో పరిశ్రమలకు కేటాయించారు. కేటాయించిన భూములలో ఆ పరిశ్రమలు ఇప్పుడు ఉన్నాయా? కొన్ని పరిశ్రమలకు చెందిన భూములను, రెసిడెన్షియల్ ప్లాట్స్‌గా కన్వర్ట్ చేసి, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినటువంటి పరిస్థితిని పేపర్‌లలో చూశాము, ఆ వివరాలున్నాయా? కేటాయించిన భూములు ఇంకా నిరుపయోగంగా ఉన్నాయి, వాటిని మనం వెనక్కి తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నామా? చాలా మంది అక్కడ పరిశ్రమల పేరుతో, ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో, యాభై ఎకరాలు కేటాయించమని అడిగితే, వంద ఎకరాలు కేటాయించినట్లుగా మనం పత్రికలలో చూసాము. వారిపై చర్యలు తీసుకుంటున్నారా లేదా అనేది తెలియజేయవలసిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి వాళ్లకు గతంలో భూములు కేటాయించారు. వారు పేరుకు మాత్రమే ఎస్.సి, ఎస్.టిలుగా ఉన్నారు. వారి పేరుతో ఇతరులు సంస్థలను

నడుపుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుండి వేలాది మంది వలస వెళ్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయి, అక్కడ స్థానికులకు ఉద్యోగాలు కేటాయించడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? గతంలో కొత్తూరులో ఉన్న పరిశ్రమల్లో 90-95 శాతం మంది ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పనిచేస్తున్నారు. వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులకు సంబంధించి బీహార్, రాజస్థాన్ నుండి తీసుకొచ్చి పనిచేయిస్తున్నారు. రాబోయే రోజులలో ఇక్కడ పరిశ్రమలు పెట్టేడప్పుడు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏమైనా నిబంధన పెడుతున్నారా? నిబంధనలు పాటించకపోతే అట్టి వారిపై చర్యలు తీసుకోవడానికి ఏవైనా చర్యలు తీసుకున్నారా అనేవి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

11.20 ఉ. శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఇందాక మాట్లాడిన గౌరవ సభ్యులందరి భావన ఏమిటంటే రాష్ట్రంలో కొత్త కంపెనీలు రావాలి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు రావాలి, రాష్ట్ర ఆదాయం పెరగాలి అనే ఆలోచనతో మాట్లాడారు. టిఎస్ ఐపాస్ అనేది గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ద్వారా వచ్చింది. వారొక సిద్ధాంతాన్ని నమ్ముతారు. ఈ ప్రపంచంలో మనిషి తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదనే ఆలోచన, పట్టుదలతోనే ఏవిధంగానైతే దశాబ్దాల కాలంగా సాధించుకోలేని తెలంగాణ రాష్ట్రాన్ని ఏ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందో సాధించుకున్న తెలంగాణను సభ్యులు కోరుకుంటున్న విధంగా బంగారు తెలంగాణ అంటే అన్ని వర్గాల యొక్క సమస్యలు పరిష్కారం కావాలనే ఆలోచనతో, అది జరగాలంటే పారిశ్రామిక రంగం ఎదిగితే తప్ప సాధ్యం కాదనే ఆలోచనతోనే పుట్టుకొచ్చింది.

సభ్యుల ఆలోచన ప్రకారం రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావాలి, పాత పరిశ్రమలు మూతపడొద్దు; మూతపడిన పరిశ్రమలను తిరిగి ప్రారంభించాలి అనేది సభ్యులందరి ఆలోచన కాబట్టి ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే టిఎస్ఐపాస్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విధానం ప్రపంచంలోనే అత్యుత్తమమైనది. కేవలం పదిహేను రోజుల్లో ఏ పారిశ్రామికవేత్త అయినా అంటే చిన్నవాడైనా, పెద్దవాడైనా, స్మాల్ అయినా, మీడియం అయినా, మైక్రో అయినా, రాష్ట్రస్థాయి అయినా, దేశ స్థాయి అయినా, ప్రపంచ స్థాయి అయినా ఎవరైనా సరే ఎక్కడినుంచైనా పరిశ్రమలు స్థాపించుకోవాలంటే కేవలం కామన్ అప్లికేషన్ ఫార్మ్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటే సుమారుగా 25 డిపార్ట్‌మెంట్లతో కోఆర్డినేట్ చేసుకొని ఎవరిచుట్టూ తిరిగే పనిలేకుండా, ఎవరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా పదిహేను రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతినిస్తున్నాము. ఒకవేళ ఏదైనా ఒక రీజన్‌తో ఒక్కరోజు పర్మీషన్ ఇవ్వడం ఆలస్యమైనా సదరు పారిశ్రామికవేత్తతో సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకొని అంటే we will abide by the rules and regulations of all the departments. అంటే ప్రభుత్వ నియమ నిబంధనలను మేం ఉల్లంగించకుండా తప్పనిసరిగా పాటిస్తామని ఒక సెల్ఫ్ సర్టిఫికేట్ ఇస్తే చాలు it is deemed to have been granted. అంటే పర్మీషన్ రాకపోయినా కూడా పరిశ్రమలను నెలకొల్పవచ్చు.

దీని కారణంగా ఇప్పుడు మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు వెల్లువెత్తి గొప్ప గొప్ప పరిశ్రమలు వస్తున్నాయి. గత రెండు మాసాల క్రితం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రవాసీ దివస్ వేదికపైనుంచి నేను ప్రసంగించాను. అమెరికా దేశంలో బర్త్ అండ్ డెత్ సర్టిఫికేట్ ఇవ్వడానికి ఎన్ని రోజుల సమయం పడుతుందంటే సుమారుగా మూడు నుంచి నాలుగు మాసాలు అన్నారు. టెక్నికల్లీ అడ్వాన్స్డ్ కంట్రీ అయిన్నప్పటికీ మూడు, నాలుగు రోజుల సమయం తీసుకొని బర్త్ అండ్ డెత్ సర్టిఫికేట్ ఇస్తున్నారు. కానీ మన తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి సుమారు 25 డిపార్ట్‌మెంట్లతో కోఆర్డినేట్ చేసుకొని కేవలం పదిహేను రోజుల్లోనే అనుమతులు మంజూరు చేస్తున్నాము.

ఇది నేను చెప్పడం కాదు. భారత ప్రధాని గారు కూడా ఈ మధ్య కాలంలో పరిశ్రమల శాఖను రెవ్యూ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ టిఎస్ఐపాస్ విధానాన్ని వారు అప్రిషియేట్ చేయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు నెలకొల్పాలంటే వాటి పర్మీషన్‌కు సంవత్సరాలు పట్టేది. దానికి ఉదాహరణ మైక్రో మ్యాక్స్ అనే సంస్థ. గత ఆరు మాసాల క్రితమే సదరు సంస్థ వేరే రాష్ట్రంలో పెడితే మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన టిఎస్ఐపాస్ వల్ల అదే సంస్థ ఆరు మాసాలలోనే ప్రొడక్షన్‌కు రావడం జరిగింది. మన రాష్ట్రానికి ఏయే పరిశ్రమలు వచ్చేందుకు అవకాశమున్నదని ఒక సభ్యుడు అడిగాడు. రాష్ట్ర ప్రభుత్వం పద్నాలుగు రకాల పరిశ్రమలను ఐడెంటిఫై చేయడం జరిగింది. అందులో ఏవియేషన్, ఫార్మా, ప్రెష్ అండ్ బెర్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పద్నాలుగు రకాల పరిశ్రమలు వస్తున్నాయి.

అట్లాగే పారిశ్రామికీకరణ కోసం ముచ్చర్లలో 12వేల ఎకరాలలో ప్రపంచస్థాయి ఫార్మాసిటీని నెలకొల్పబోతున్నాం. దానికి కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తింపు ఇవ్వడం జరిగింది. అట్లాగే జహీరాబాదులో నింగో సంస్థకు సుమారు 13వేల ఎకరాలలో ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం అనుమతి పొందింది. వరంగల్‌లో కూడా సుమారు 3వేల ఎకరాలలో ఒక టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయడం

జరిగింది. హైదాబాదులోని ఆదిబట్లలో ఏరోస్పేస్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీంట్లో బోయింగ్ లార్జ్, ఎయిర్ బస్సు వంటి సంస్థలు వస్తున్నాయి.

కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావాలి, మూతబడిన పరిశ్రమలు తిరిగి ప్రారంభించాలని చెప్పారు. పరిశ్రమలకు ప్రధానంగా కావలసింది భూమి, నీరు, కరెంటు, పర్మీషన్ క్లియరెన్సెస్ వంటి నాలుగు రకాలు ప్రధానమైన అంశాలు. గతంలో ఉద్యమ సమయంలో చాలా పరిశ్రమలు అన్ని స్థాయిల పరిశ్రమలు కరెంటు కోతల కారణంగా ఇదే ఇందిరా పార్కు దగ్గర ఉద్యమాలు చేశారు. ఇప్పుడు కరెంటు కోతలు లేని కారణంగా, టిఎస్ఐపాస్ కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు చుట్టుముట్టు ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఉన్న కారణంగానే పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి.

అంతే కాకుండా ఖాయిలా పడిన పరిశ్రమలను తెరిపించాలని చెప్పారు. దానికి సంబంధించి ఇప్పటికే ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ఫ్యాక్టరీకి సంబంధించి యాజమాన్యంతో మాట్లాడి ఫ్యాక్టరీని పునఃప్రారంభించే ప్రయత్నం జరుగుతున్నది. అట్లాగే వరంగల్‌లో ఉండే బల్లార్‌పూర్ సంస్థకు ప్రభుత్వం రాయితీలిచ్చి దానిని రీ-ఓపెన్ చేసే ప్రయత్నం చేస్తున్నది. అట్లాగే మూతబడిన ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు వాటిని మరలా తెరిపించే ప్రయత్నం ఈ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. భూములకు సంబంధించి ఇప్పటికి ఎవరెవరికి ఇచ్చారు అని అడిగారు. ఇప్పటికి ఈ పరిశ్రమలకు లైసెన్సులు ఇచ్చినవాటిలో భావనా పవర్ ఇండస్ట్రీస్, ప్రీమియర్ ఫోటోవర్, వ్యాల్యూ ల్యాబ్స్ మొదలైన సంస్థలన్నీ ఇప్పటికే డిఫరెంట్ స్టేజెస్‌లో ఉన్నాయి. కొన్ని కమర్షియల్ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్నాయి.

అట్లాగే ఎస్సీ, ఎస్టీ ఇన్‌సెంటివ్‌లకు సంబంధించి కూడా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భూమి కేటాయింపు గతంలో లేనటువంటిది ఎస్సీలకైనా, ఎస్టీలకైనా జనాభా నిష్పత్తి ప్రకారం పరిశ్రమలు నెలకొల్పడం కోసం వారికి భూమిని కేటాయిస్తున్నాం. అట్లాగే ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడీ, క్యాపిటల్ సబ్సిడీ 35% అంటే అప్‌టు 75 లక్షల రూపాయల వరకు ఇస్తున్నాము. అందులో ఉమెన్ అయితే వారికి 40 శాతం ఇన్‌సెంటివ్ ఇస్తున్నాము. ట్రైబల్‌కు అయితే 45% ఇన్‌సెంటివ్ ఇస్తున్నాము. వ్యాట్ అండ్ సిఎస్‌టికి సంబంధించి వంద శాతం రీయింబర్స్‌మెంటు చేస్తున్నాము. విద్యుత్ సరఫరాకు సంబంధించి almost Rs.1.5 per unit అంటే దాదాపు 25 to 30% పవర్ సబ్సిడీ ఇస్తున్నాము. అట్లాగే ల్యాండు కాస్టులో 33% నుంచి 35% రిబేట్ ఇస్తున్నాము. అట్లాగే అడ్వాన్స్ ట్యాక్స్‌లో కూడా సబ్సిడీ ఇస్తున్నాము.

(సభ్యులు శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నుంచి అంతరాయం)

11.30 ఉ. మిస్టర్ స్పీకర్: మీరు సూటిగా సమాధానం చెప్పండి.

శ్రీ జూపల్లి కృష్ణా రావు: అధ్యక్షా, సబ్సిడి ఇచ్చి ఒప్పందం చేసుకున్న మైక్రోమ్యాక్స్ లాంటి మెగా ప్రాజెక్టుల్లో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలనే కండీషన్‌ను పెట్టడం జరిగింది. శ్రీనాథ్ రోటో ప్యాక్స్‌కు సంబంధించిన దాంట్లో కూడా 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, రాయితీలు ఇచ్చి చేపడుతున్న వరంగల్ లోని బల్లార్‌పూర్ బిల్ట్‌లో కూడా ఉన్న స్థానికులనే కంటిన్యూ చేయాలని చెప్పడం జరిగింది. గతంలో ఇన్సెంటివ్‌ల చెల్లింపుల విషయంలో పైరవీలు చేసుకున్న వారికి ముందుగా, తరువాత వారికి తరువాత చెల్లింపులు జరిగేవి. Ts - ipass ని ఎంతో నిజాయితీగా ఉండాలని తీసుకువచ్చాము. ఆ విధంగానే, ఇన్సెంటివ్స్‌లు ఆన్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా అప్లై చేసుకునే విధానాన్ని ఆన్‌లైన్‌లో ఎల్లుండి నుంచి లాంఛ్ చేస్తున్నాము. From 1st April all the incentive applications would be submitted and processed online. ఈ విధానం ఇప్పటి వరకు ఎక్కడా లేదు. రాంచర్ల పార్క్‌లో కాటేదాన్ పరిశ్రమలను రీలొకేషన్ కోసం స్థాపించడం జరిగింది. డిమాండ్‌ని బట్టి జనరల్ ఇండస్ట్రీస్‌ని అనుమతించడం జరుగుతుంది. TS - ipass కి సంబంధించి ఎన్ని అనుమతులు ఇచ్చారని, వాటి స్థాయి ఏమని సభ్యులు అడిగారు. ఇప్పటివరకు స్టేట్ లెవల్‌లో 396 యూనిట్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ 31,631 కోట్లు రూపాయలు, ఉద్యోగాలు 98364. ఇందులో ఇప్పటికే 166 సంస్థలు ప్రొడక్షన్‌ని ప్రారంభించడం జరిగింది. 2015-16వ సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన విషయంలో ఎస్సీలకు రూ.206 కోట్లు, టిఎస్సిందర రూ.65 కోట్లు కేటాయించడం జరిగింది, దాని బ్యాలెన్స్ అమౌంట్ కూడా ఒకటి, రెండు రోజుల్లో రిలీజ్ చేయడం జరుగుతుంది. సభ్యులు బాలరాజు గారుకుంటాను మాట్లాడుతూ ease of doing business అని అడిగారు. ప్రాసెస్‌ని సింప్లిఫై చేయడం, ఆన్‌లైన్ విధానాన్ని అవలంభించడం, "సింగల్ విండో" విధానాన్ని అవలంభించడం. నేను కూడా ప్రజాప్రతినిధిగా 15 సంవత్సరాల నుంచి " సింగల్ విండో " గురించి వింటున్నాను. TS - ipass ని గౌరవ ముఖ్యమంత్రి గారు లాంచ్ చేసే సమయంలో సింగల్ విండో విధానం గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రతి రాష్ట్రంలోని సింగల్ విండో విధానంలో గ్రిల్స్ ఉన్నాయి. కానీ, తెలంగాణ రాష్ట్రసింగిల్ విండోకు గ్రిల్స్ లేకుండా, ఎటువంటి హర్డిల్స్ లేకుండా పర్మిషన్ లైసెన్స్ ఇస్తున్నారు. ఇదే ease of doing business అని అర్థం.

(అంతరాయం)

సభ్యులు సెజ్ గురించి మాట్లాడారు. ఇప్పటివరకు 43 సెజ్‌లకు పర్మిషన్ ఇవ్వగా 28 సెజ్‌లు ఫంక్షన్‌లో ఉన్నాయి. మిగతావి చట్ట ప్రకారం, నిబంధనలను పాటించనివాటిపై చర్యలు తీసుకునే కార్యక్రమం చేస్తున్నాము. ల్యాండ్ అలాంట్‌మెంట్ విషయంలో, జూన్ 2,2014 నుంచి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, 258 యూనిట్లకు, ఎస్సీ, ఎస్టీలకు 57 యూనిట్లకు కలుపుకొని మొత్తంగా 269 ఎకరాలు మాత్రమే అలాట్‌మెంట్ చేయడం జరిగింది. ఐటి సెజ్‌లు, బయోటెక్ సెజ్‌లు బాగా పని చేస్తున్నాయి. ఏరోసెజ్, ఫార్మా సెజ్ ఫంక్షన్‌లో ఉన్నవి. ఇప్పటిదాక ఇచ్చిన భూమిని ఉపయోగించుకోకుండా ఉన్న 294 యూనిట్లపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంకా, 3068 ఎకరాలకు సంబంధించి కోర్టుల్లో కేసులు ఉన్నాయి. బ్రాహ్మణి, ఇందుటెక్, అదర్ యూనిట్స్‌ని, ఉపయోగించుకోకుండా నిరుపయోగంగా ఉన్న, అన్యాక్రాంతం అయిన వాటిని వీలైనంత త్వరగా తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాము. గత ప్రభుత్వాలు ఏ ఉద్దేశం కోసమైతే ల్యాండ్స్‌ని ఇచ్చాయో, ఆ ఉద్దేశం మేరకు ఉపయోగించుకోకుండా ఉన్న సుమారు 400 ఎకరాలను వాపస్ తీసుకోవడం జరిగింది. APIIC సుమారు లక్ష ఎకరాలను ఇవ్వడం జరిగింది. కానీ, గడిచిన 20-30 సంవత్సరాల కాలంలో నిరుపయోగంగా ఉన్న ల్యాండ్‌ని ఎక్కడ వెనకకు తీసుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన ఒకటిన్నర సంవత్సరాల సమయంలోనే కొంత ల్యాండ్‌ని వాపస్ తీసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు కంక్లూడ్ చేయండి.

శ్రీ జూపల్లి కృష్ణా రావు: ఎమ్.ఆర్ అండ్ రిలయన్స్ సంస్థలకి సంబంధించిన విషయంలో సెక్రటరీస్‌తో కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటి రిపోర్ట్ రాగానే దానిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. సభ్యులు ప్రస్తావించిన ఉద్యోగావకాశాలకు పరిశ్రమలకు, భూములకు సంబంధించిన విషయాల్లో ఏ రాష్ట్రంలో చేయని విధంగా, టోటల్‌గా వచ్చే రెండు, మూడు సంవత్సరాల్లోనే తెలంగాణ రాష్ట్రం ఇతర రంగాల్లో ఏవిధంగా భారతదేశానికి తలమానికంగా, ఆదర్శంగా ఉన్నదో, ఆ విధంగానే తలమానికంగా ఉండే విధంగా, ఉద్యోగుల పక్షం, విద్యార్థుల పక్షం, నిరుద్యోగుల పక్షం వహించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు(మైక్ లేకుండా): సిర్‌పూర్ పేపర్ మిల్స్‌కి సంబంధించిన 1200 కుటుంబాల వారు ఆత్మహత్య చేసుకున్నారు. హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి గారే సిర్‌పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘానికి అధ్యక్షునిగా ఉన్నారు. నిజామ్ షుగర్స్ ఫ్యాక్టరిని ప్రభుత్వమే మూయించింది సార్ ఈ అంశాలపై స్పష్టత కావాలి.

(అంతరాయం)

MR. SPEAKER: The remaining questions are deemed to have been answered. Now Short Notice Questions.

No. 1379.Q.- Smt. Konda Surekha, Sarvasri Chinta Prabhakar, Aroori Ramesh, Pailla Shekar Reddy and Dr. K. Laxman : Will the Minister for Industries and Handloom & Textiles be pleased to state:

(a) whether the Government has decided to come up with a new textile policy to strengthen handloom sector in the State;

(b) the details of steps being taken by the Government to provide marketing facilities including cloth production;

(c) whether there is any proposal to establish new textile parks in the State; if so, the places where they will be established; and

(d) the stage at which the construction of textile park at Warangal stands at present?

No. 1379.A.- Minister for Industries and Handlooms & Textiles: (Sri Jupally Krishna Rao): (a) Yes, sir.

(b) Government haave been implementing Marketing Incentive scheme for marketing of Handloom Cloth. Marketing Incentive is given to the Handloom Agencies on the sales to gear up overall sales of Handloom goods. The assistance towards Marketing Incentive shall be eligible to State handloom Corporations, Apex Coop. Societies, Primary Handloom Wavers Co-operative Societies and national Handloom Organizations.

Handloom Exhibitions at National Level, Special Expos and District level Events are being conducted to promote the marketing of

handlooms under marketing Event Programmes of Government of India.

There are no specific schemes for marketing of Powerloom Products. With regard to production of Handloom Cloth, there are several schmes like Marketing Incentives, Block Level Clusters, Modernization of existing Handlooms have been implementing in the State, whereas for the production of powerloom cloth, the State Government is giving 50% Power Subsidy to Powerlooms below 5HP Load.

(c) Yes Sir, the Hon'ble Chief Minister of Telangana State in order to make Warangal a Textile Hub in Telangana State and also to attract the small and tiney entrepreneurs from various parts of India, have recently announced to establish New Mega Textile park in about 2000 to 3000 acres of land in Warangal District. Other locations are also being examined.

(d) The entire issue of a Mega Textile Park in Warangal is under active cosideration.

No.1719.Q.- Sarvasri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdullah Balala and Kausar Moinuddin:- Will the Minister for Medical and Health be pleased state:

(a) whether it is a fact that the Government hospitals in the State particularly in twin cities of Hyderabad and Secunderabad are not able to maintain hygienic conditions due to lack of infrstructure and required stength of staff;

(b) whether it is also a fact that there is acute shortage of emergency druge and vacancies in the Government hospitals;

(c) if so, the action taken in this regad; and

(d) the budget allocated in financial years 2014-15 and 2015-16 and amount released and spent so far?

No. 1719.A.- Minister for Medical and Health : (Sri C. Laxma Reddy):- (a) Yes, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

(d) The budget allocated, released and spent for sanitation and security during the year 2014-2015 and 2015-2016 is Rs. 30.33 and Rs. 35.31 crores respectively.

No. 1591.Q.- Sarvasri Gadari Kishore Kumar, Aroori Ramesh and Guvvala Balaraju:- Will the Minister for Energy & Scheduled Caste Development be pleased to state:

(a) the number of S.C., & S.T., Students who have received financial assistance through Ambedkar Overseas Study Scheme for pursuing higher education in foreign countries;

(b) whether it is a fact that the Government has decided to give required training to secure suitable score in eligibility tests by the students going abroad for higher studies;

(c) if so, the details thereof?

No. 1591.A.- Minister for Energy & Scheduled Caste Development (Sri G. Jagadish Reddy): (a) Since introduction of the scheme 2GB S.C. students and 68 S.T. students have been selected for Overseas studies,

(b) Yes, Sir.

(c) Government have introduced the scheme for *"Skill Upgradation"* for S.C. students and *"Coaching for Eligibility Tests for Admissions in Foreign Universities"* for S.T. students for appearing to the Eligibility Tests such as TOFEL/ IELTS and GRE/GMAT for securing admissions in foreign Universities. So far 536 S.C. students and 343 S.T. students have been admitted for coaching since introduction of the scheme.

స్వల్పవ్యవధి ప్రశ్నలు

బి.సి. విద్యార్థుల కోసం ఆశ్రమ పాఠశాలలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.80-బి (109). సర్వ శ్రీ ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్), నండ్ర వెంకట వీరయ్య, అనుముల రేవంత్ రెడ్డి - గౌరవనీయులైన అటవీ, వెనుబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) బి.సి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి బి.సి నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) సంచార తెగల విద్యార్థుల కోసం నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేయడమువుతుందా?

వెనుకబడిన తరుగతుల సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ జోగు రామన్న): అ అవునండీ.

ఆ) లేదండీ.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రేవంత్ రెడ్డి గారు కూర్చోండి. ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం ఇచ్చే విషయంలో మీకు అవగాహన ఉండి కూడా అలా మాట్లాడితే ఎలా. ప్లీజ్ సైలెన్స్. సండ్ర వెంకట వీరయ్య గారు మీరు మాట్లాడండి.

11.40 ఉ. శ్రీ సండ్ర వెంకట వీరయ్య : అధ్యక్షా, తెలంగాణలో సంక్షేమ వసతి గృహాలతో పోలిస్తే, బి.సి హాస్టళ్ల వసతి గృహాల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. కౌన్సిల్‌ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ (CSD) అనే సంస్థ కూడా ఈ హాస్టళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని వాటి స్థానంలో రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పాలని సూచించడం జరిగింది. ఎన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నారో మంత్రి గారు చెప్పాలి. సంచార జాతులకు ఒక స్థిర నివాసం లేదు. వృత్తి రీత్యా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లే అవకాశం ఉంది. సంచార జాతులను మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఒక రెసిడెన్షియల్ పాఠశాల నెలకొల్పితే బాగుంటుందని, 239కి పైగా బి.సి హాస్టళ్లలో 490పోస్టులు, ఇతరత్రా అన్ని కలుపుకుంటే 600లకు పైగా ఖాళీగా ఉన్నాయి. ఇన్చార్జ్ వ్యవస్థలో బి.సి హాస్టళ్లు నడుమడం వలన పర్యవేక్షణ లోపించి ఆ పిల్లలకు మెరుగైన విద్య అందడం లేదు. మంచి భోజనం అందే అవకాశం కూడా లేదు. కాబట్టి, బి.సి. సంక్షేమ హాస్టళ్లలో ఖాళీలను ఎప్పటికల్లా నింపుతారు? బి.సి హాస్టళ్ల స్థానంలో రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలు ఎన్ని నెలకొల్పబోతున్నారు. సంచార జాతులకు సంబంధించి ఏ విధంగా చేస్తున్నారో చెప్పాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్ కృష్ణయ్య : అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం అనేక సామాజిక వర్గాల అభివృద్ధికి వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతోంది. అందుకు మేము హర్షిస్తున్నాము, స్వాగతిస్తున్నాము. రాష్ట్రంలో 52శాతం జనాభా ఉన్న బిసిలకు ఎలాంటి నూతన కార్యక్రమాలు గాని, సంక్షేమ కార్యక్రమాలు గాని, అభివృద్ధి పథకాలు గాని ప్రారంభించడంలేదు. ప్రధానంగా 1982 సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి విజయ భాస్కర రెడ్డి గారు బిసిలకు కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టాలని ఆనాడు అనేక పోరాటాలు చేసి రెసిడెన్షియల్ పాఠశాలల స్కీమ్ పెట్టడం జరిగింది. ఈ స్కీమును అంచెలంచెలుగా ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు అమలు చేసుకుంటూ వచ్చారు. 52శాతం ఉన్న బీసీ జనాభాకు కేవలం 22 రెసిడెన్షియల్ పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సోదరులకు 70 పాఠశాలలు ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. ఇదే సందర్భంలో బీసీల జనాభాకు సంబంధించి 300 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లైతే మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఈ స్కూళ్లలో చదివిన వారందరూ డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు, గ్రూప్-1 ఆఫీసర్లు అవుతున్నారు. మంచి విద్యా ప్రమాణాలు ఈ పాఠశాలల్లో ఉన్నాయి. కేజీ టు పీజీ విద్యను ప్రవేశ పెడుతున్నారు కాబట్టి, అందులో భాగంగా బీసీలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు వారిని కోరాము. గ్రామాల్లోని అందరూ బీసీ పాఠశాలల ఏర్పాటు గురించి ఎదురు చూస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం చేసిన సమగ్ర సర్వే ప్రకారం కులాల వారి లెక్కల ప్రకారం 52శాతం బీసీ జనాభా ఉన్నట్టు స్పష్టంగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ, కులాల వారీగా వృత్తి పరమైన జనాభా ఏవిధంగా ఉందో ప్రభుత్వం విధాన ప్రకటన చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. బిసి కార్పొరేషన్, బిసి ఫెడరేషన్ల ద్వారా అనేక స్కీములు పెడుతున్నారు. కానీ, జనాభా లెక్కలు తెలిస్తే ఆ లెక్కల ప్రకారం ఆయా కుల ఫెడరేషన్‌కు, బిసి కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించడానికి వీలవుతుంది. కాబట్టి, ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే లోపు బిసి కులాల జనాభా లెక్కలు ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా కాలేజి హాస్టళ్లు అతి గతి లేకుండా ఉన్నాయి. ఒకొక్క రూములో 30మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కొక్క విద్యార్థికి 100 స్క్వేర్ ఫీట్లు ఉండాలని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. కాని, ఒక్కొక్క రూములో 25 మందిని బండెల దొడ్లో పెట్టినట్లు పెట్టారు. ఇంజనీరింగ్, మెడిసెన్, ఎమ్‌బిఎ, ఎమ్‌సిఎ లాంటి ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు అకామిడేషన్ లోపం ఉంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, కాలేజి హాస్టళ్లకు సొంత భవనాలు తీసుకోవాలి. ప్రభుత్వపరంగా గవర్నమెంటు పాలిటెక్నిక్‌లు, డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు, హైస్కూళ్లు ఉన్న చోట భవనాలు కట్టడానికి స్థలం ఉంది. ఆ స్థలాల్లో ప్రభుత్వం కాలేజీ హాస్టళ్లను కట్టాలి. ప్రతి సంవత్సరం భవనాల కోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నారు. కానీ, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా లాప్స్ చేస్తున్నారు. కాబట్టి, వెను వెంటనే విద్యా సంవత్సరం మొదలవగానే ఆ స్థలాల సేకరణ చేసి భవనాల కట్టడాలు మొదలు పెడితే రెండు రకాలుగా లాభం ఉంటుంది. విద్యార్థులకు ఉపయోగ పడుతుంది, రెండు ప్రభుత్వానికి అద్దె మిగిలిపోతుంది. అద్దె నిమిత్తం ప్రభుత్వం ఏటా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోంది. అంతే కాకుండా విద్యార్థులకు మంచి క్వాలిటి ఎడ్యుకేషన్ అందించినట్లైతే భవిష్యత్తులో వారు మంచి ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఐఏఎస్ అధికారులుగా అయ్యే అవకాశం ఉంటుంది. ఇది ఒక పెట్టుబడి స్కీమ్‌గా ప్రభుత్వం గుర్తించాలి. ప్రభుత్వం విద్య మీద పెట్టే ఖర్చును ఖర్చుగా భావించకూడదు. ఫీజుల

రీ-ఇంబర్స్‌మెంట్ స్కీమ్ పెట్టిన తరువాత గుడిసెలో పుట్టిన వాడు, ఆటో మరియు రిక్షా కార్మికుని పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు అయి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లి లక్షల రూపాయలు సంపాదించి తల్లిదండ్రులకు పంపిస్తున్నారు. ఈ విధంగా పంపించడం వలన వారికి రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూము ఇళ్లు, పెన్షన్‌లు అవసరం లేదు. ఈ విధంగా ప్రభుత్వ ఖర్చు పరోక్షంగా తగ్గుతుంది.

అదే విధంగా సంచార జాతులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసినందుకు స్వాగతిస్తున్నాము. అయితే ఇప్పటికి కేంద్ర ప్రభుత్వం గుర్తించిన సంచార జాతుల కులాలు కేవలం 26 ఉన్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వంలో 35 సంచార జాతుల కులాలు ఉన్నట్లుగా సమాచారం. కానీ, కేంద్ర ప్రభుత్వం కమీషన్ వేసినప్పుడు 26 కులాలు ఇందులో వచ్చాయి. ఆ 26 కులాలకు రూ.5కోట్లు ఏమూలకు సరిపోవు.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, సభ్యులు కోరిని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం 4 కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలు, 3 జూనియర్ కళాశాలలు, ఒక మహిళా డిగ్రీ కాలేజి ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం రాష్ట్రంలో 23 బీసీ గురుకుల పాఠశాలలు, 3 జూనియర్ కళాశాలలు, ఒక మహిళా డిగ్రీ కళాశాల పని చేస్తున్న విషయాన్ని వారికి తెలియజేస్తునాను. డిమాండ్ ఆధారంగా కొత్తగా 20 గురుకుల పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు సభ్యులకు మనవి చేస్తున్నాను. గత 3 సంవత్సరాలుగా అన్ని గురుకుల పాఠశాలలతో పోల్చుకుంటే బీసీ గురుకుల పాఠశాలలు ముందంజలో ఉన్నాయని సభ్యులకు మనవి చేస్తున్నాను. సభ్యులు అడిగిన విషయాల్ని దశల వారీగా హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉంది. హాస్టళ్లలోని ఉద్యోగ ఖాళీలను పూరించడానికి కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. సంచార జాతులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు విషయం పరిశీలనలో ఉందని గతంలో వారికి చెప్పినట్లుగా మనవి చేస్తున్నాము.

11.50 ఉ. అధ్యక్షా, బి.సి హాస్టళ్లలో పోస్టుల భర్తీ విషయాలను సభ్యులు మా దృష్టికి తీసుకు రావడం జరిగింది. తప్పకుండా వాటిపై తగు చర్యలు తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతున్నదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. వివిధ కార్యకలాపాలను నిర్వహించడానికి కుకింగ్, క్లీనింగ్, స్వీపర్స్ వంటి సర్వీసుల కోసం ఔట్ సోర్సింగ్ వారికోసం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని తెలియ చేస్తున్నాను. గౌరవ సభ్యుడు ఆర్. క్రిష్ణయ్య గారు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆల్‌రెడీ ప్రభుత్వం గతంలోని ప్రతిపాదనల విషయాలను వారికి తెలపడం జరిగింది. ప్రతి నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున ప్రతిపాదనలు వచ్చాయి. వాటిని పరిశీలిస్తున్నామని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కళ్యాణ లక్ష్మీకి రూ.300కోట్లు కేటాయించడం జరిగింది. సంచార జాతులు 26 కులాలు ఏవైతే ఉన్నాయో, వారందరూ విద్యకు దూరంగా ఉన్నారు. ఆర్థికంగా, సాంఘికంగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు. వారికి ప్రత్యేకంగా విద్య, ఆర్థికంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసుకుని రూ.5కోట్లు మంజూరు చేసిన విషయాన్ని మనవి చేస్తున్నాను. కాలేజ్ హాస్టళ్ల విషయాలు అనేక సందర్భాల్లో మా దృష్టికి రావడం జరిగింది. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో కాలేజీ హాస్టళ్ల విషయంలో, భూమి కొరత ఉండడం వల్ల కాలేజ్ యాజమాన్యాలతో, పాలిటెక్నిక్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ యాజమాన్యంతో గతంలో మాట్లాడి, చర్చించడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కాలేజ్ హాస్టళ్లను ఏర్పాటు చేసుకుంటే, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ విషయాల్లో బి.సి గురుకుల పాఠశాలల్లో 5 నుండి 10వ తరగతి, మరియు డిగ్రీ విద్యను అందిస్తున్న విషయాన్ని మనవి చేస్తున్నాను. బి.సిలు జనాభాలోనే 52శాతం ఉన్నప్పటికీ, గతంలో ఇలాంటి కార్యక్రమం తీసుకోకపోవడం వల్ల ఇప్పటి వరకు బి.సిలకు విద్య రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రత్యేకంగా వాటి మరమత్తులకు, రాబోయే రోజుల్లో బయోమెట్రిక్ విధానం, త్రాగునీటి వసతులను ఏర్పాటు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియచేస్తున్నాను. సభ్యులు అనేక సమస్యలని లేవనెత్తారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో తప్పకుండా అన్ని విషయాలను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామని సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనులు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.80-ఎ (1734) శ్రీ కోమటిరెడ్డివెంకటరెడ్డి (నల్గొండ)-గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

అ) ప్రభుత్వం, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ పనులను చేపట్టిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, సదరు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది ;

ఇ) నల్గొండ జిల్లాలో ఎఎంఆర్ బ్రాహ్మణ వెల్లముల ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు ప్రస్తుత దశ ఏమిటి ;

ఈ) సదరు ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది ?

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీశ్ రావు): అ) అవునండీ,

ఆ) 2019 నాటికి పనులను పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

ఇ) కాలువలు, సిఎం & సిడి పనులు, పంపింగ్ నెట్‌వర్క్, గట్టు పనుల దర్యాప్తు పురోగతిలో ఉన్నది. భూమి పని అప్రోచ్ ఛ్యానెల్ త్రవ్వకం, ప్రధాన సొరంగం త్రవ్వకం, సిఓటి ఫిల్లింగ్, సమాంతర ఇనుక ఫిల్టర్ల ఏర్పాటు, కట్ట ప్రవాహం మడుగు త్రవ్వకం, పంప్ హౌజ్ త్రవ్వక పనులు పూర్తయ్యాయి.

ఈ) 2017 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు నల్గొండ జిల్లాకు సంబంధించి రెండు మేజర్ ప్రాజెక్టుల విషయంలో కాలపరిమితితో కూడిన టైమ్ ఇచ్చి వాటిని పూర్తి చేస్తామని చెప్పినందుకు ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. గత సమావేశాల్లో ఈ టన్నల్ వర్క్‌కి సంబంధించి ప్రొగ్రెస్ బాగోలేదు. పనులు ఆగిపోయాయని చెప్పినప్పుడు, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ రోజు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి ఇదే హౌస్‌లో తప్పకుండా పూర్తి చేస్తామని చెప్పిన విధంగానే ఆ కార్యక్రమాలు చేస్తున్నారు. గత సంవత్సర కాలంగా కొన్ని విషయాల్లో జాప్యము చేస్తూ, టనెల్ విషయంలో అనుకున్న ప్రొగ్రెస్ లేకపోవడం, దానికి సంబంధించి లింక్ కెనాల్ కామన్ పాయింట్‌ని కలిపే 25 కిలోమీటర్ల అప్రోచ్ కెనాల్ ప్రోగ్రెస్ సరిగా లేకపోవడం, దీనికితోడు 2005వ సంవత్సరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత చేపట్టిన జలయజ్ఞం ప్రాజెక్టులో భాగంగా అన్నీ చేపట్టినా, సొరంగ ప్రాజెక్టు ముందుగా ప్రభుత్వం తీసుకో లేదు. ఆ సమయంలోనే ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి మూడో పంటకు నీరిచ్చే పులిచింతల ప్రాజెక్టు టి.డి.పి ప్రభుత్వం కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం పనులను చేపట్టినప్పుడు పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకువచ్చి పులిచింతల పనులను ఆపుతూ, మాకు సొరంగ మార్గమైతేనే మా జిల్లాకు శాశ్వత పరిష్కారమని 2005 ఆగస్టు 11వ తేదీనాడు శ్యాంక్షన్ తీసుకున్నాము. 43కిలోమీటరు సింగిల్ అలైన్‌మెంట్ ఎక్కడా హార్డిల్స్ లేకుండా నిర్మించుకోవాలి. గతంలో మొబిలైజేషన్ లేట్ అయి పనులు మధ్యలో ఆగిపోయి, మరోసారి శ్రీశైలంలో వరదల వల్ల అటువక్క ఇన్‌లెట్-1కి సంబంధించి మిషన్ కాలిపోవడం వల్ల ఆలస్యమైంది. అప్పుడు ఈ శ్యాంక్షన్ తీసుకున్నాము. మెయిన్ టనల్‌తోపాటు శాశ్వత పరిష్కారం చేసుకుంటూ, దీనికి సంబంధించిన ఎల్.ఎల్.సిని పూర్తి చేయడం ఒక విషయమైతే, 1986వ సంవత్సరంలో కెనాల్ తవ్వడం మొదలు పెట్టారు. అప్పుడు దానికి లైనింగ్ కార్యక్రమాలు చేపట్టలేదు. దాదాపు 30 సంవత్సరాల క్రితం చేపట్టిన కాలువ ఇది. అడ్మినిస్ట్రేషన్ శ్యాంక్షన్‌లో, ఇంక్లూడింగ్ లైనింగ్ అని చెప్పడం జరిగింది. ఎందుకంటే 2-3 సంవత్సరాల్లో టనల్ పూర్తి అవుతుంది. కనుక ఈ లోపు లిఫ్ట్ ద్వారా అనుకున్న విధంగా నీళ్లు ఇవ్వలేక పోయినా, మన టార్గెట్ మొత్తం 27.85 టి.ఎం.సి.లు నల్గొండ జిల్లాకి రావలసిన నీళ్లు, మనం ఫ్లడ్స్‌పై తీసుకునే నీళ్లు రావు. ఇప్పుడు కూడా 10-12 టి.ఎం.సి.లు వాడలేదు. దానికి కారణం కావలసిన లైనింగ్ లెవెల్స్, లిఫ్టింగ్, లైనింగ్ లేకపోవడంతో నల్గొండ, కట్టమూరు, సూర్యాపేట, మూసి వరకు నీళ్లు రావాలి. మెయిన్ కెనాల్ ఏదైతే ఉందో, దేవరకొండ, గుడివంపూర్ వద్ద గ్రౌండ్ వాటర్ లేని ఏరియా. మెయిన్ కెనాల్స్‌కు బ్రిడ్జెస్ కడుతున్నారు. వీటన్నిటీ దృష్టిలో పెట్టుకుని టనెల్‌లోనే లైనింగ్ ప్రతిపాదన జరిగింది. మంత్రి గారిని మీ ద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే, నల్గొండ జిల్లా అంటే ప్రపంచం మొత్తం తెలుసు. ముఖ్యమంత్రి గారు నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ బాధితుల గురించి కవిత్వాలు కూడా చెబుతుంటారు. శ్రీశైలం సొరంగ మార్గం వస్తేనే మా జిల్లాకు శాశ్వత పరిష్కారం. గ్రౌండ్ వాటర్ పెరిగితే తప్పా, బోర్లు వేస్తే తప్ప ఫ్లోరైడ్ తగ్గి వాటర్ వచ్చేలా లేవు. కనుక దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి, ముఖ్య మంత్రి గారు ఎన్నికల ముందుకానీ, ఎన్నికల సమయంలో తప్పకుండా ఈ సొరంగ మార్గాన్ని దగ్గర ఉండి పూర్తి చేయిస్తానని చెప్పారు. అసెంబ్లీలో కోరగానే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి, నిధులుచ్చారు. కానీ వారు విజిట్ చేయలేదు. మంత్రి గారికి కూడా మా జిల్లాపై ప్రేమ రాలేదు. ఇంత పెద్ద పని జరుగుతున్నది. ఎందుకు కనీసం రివ్యూ పెట్టాలని అనుకోలేదు. మా మీద దయ కలగలేదా. ఫ్లోరైడ్ బాధితులపై ప్రేమ లేదా అనే విషయం అర్థం కావడం లేదు. మంత్రి గారికి రిక్వెస్ట్ ఏమంటే, దీనికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని, దీనికి అనుబంధంగా బ్రాహ్మణ వెల్లముల ప్రభుత్వ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును 2017 సంవత్సరానికి పూర్తి చేస్తామని చెప్పారు. చాలా ధన్యవాదములు. గతంలో మెయిన్ కెనాల్స్ రిజర్వాయర్లు లేవు. బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టులో రూ.699కోట్లు శ్యాంక్షన్ ఇస్తూ, మధ్యలో గుడిపల్లి దగ్గర 0.7 టి.ఎం.సి ఒకటి, దానికింద చేపూర్ పెద్ద చెరువు దగ్గర 0.7 టి.ఎం.సి రిజర్వాయర్, కనకండ్ల దగ్గర 0.2 రిజర్వాయర్, 1.6 రిజర్వాయర్ మధ్యలో రిజర్వాయర్లు పెట్టుకున్నాము. పానకల్లు తప్పా ఎక్కడా ఏ రిజర్వాయర్ లేదు. ప్రాణహిత చేవెళ్ల రీడిజైన్‌లో భాగంగా మొత్తం 16లక్షల ఎకరాలకు

11 టి.ఎమ్.సిల రిజర్వాయర్ ఏ విధంగా చేపడతారని కేంద్రం వారు అబ్జెక్షన్ చెప్పారని చెప్పడం జరిగింది.

12.00 మ. ఈ ప్రాజెక్టు సంబంధించిన పనులు 2017లో పూర్తి చేస్తామని చెప్పారు. కానీ, ఆ రిజర్వాయర్‌ను మొత్తానికే తీసివేయడం జరిగింది. గౌరవ మంత్రిగారు ఈ విషయాపై సీరియస్‌గా ఆలోచన చేయాలి. ఎందుకంటే రిజర్వాయర్ లేకుండా అక్కడ నాగార్జున సాగర్‌లో మోటర్ పెడితే పాలగల్లుకు వచ్చేసరికి నాలుగురోజులు పడుతుంది. అక్కడ నుంచి ఐటిపాల చెరువుకు పోవాలి. అక్కడ నుంచి నీళ్లు మూసికి పోవాలి. ఐటిపాల నుంచి సూర్యాపేటకు త్రాగు నీరును అందిస్తున్నాము. అందుకోసమే ఆఫ్‌లైన్ రిజర్వాయర్ టెండర్లలో ఉన్న విధంగా ఆ మూడు రిజర్వాయర్లను తప్పకుండా చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా ఎల్ఎల్‌సికి సంబంధించి కూడా గతంలో జానారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు ఆ ప్రాజెక్టును ప్రారంభించారు. అప్పుడు పూర్తి చేయడానికి కొద్దిగా ఆలస్యం అయింది. ఆ పనులు ఇంకా నడుస్తున్నాయి. దాన్ని కూడా త్వరగా పూర్తి చేయిస్తే బాగుంటుంది. దిండి ప్రాజెక్టుతోబాటు పూర్తి చేస్తామని చెబుతున్నారు. ఇంకా దానికి సమయం పట్టే అవకాశం ఉన్నది. ఇవన్నీ కూడా రెండు సంవత్సరాలు కష్టపడితే పూర్తవుతాయి. ఫ్లోరైడ్ జిల్లా అయిన నల్గొండ జిల్లా దాదాపు 70శాతం కవర్ అవుతుంది. నాగార్జునసాగర్ మొత్తం మా జిల్లాలో ఉన్నా కూడా తెలంగాణ వస్తే మా నీళ్లు మాకు వస్తాయనుకున్నాము. సాగర్‌లో నీళ్లు తక్కువగా ఉన్నా ఇప్పటికి రైట్‌కెనాల్‌కు మూడుసార్లు నీళ్లు వదిలిపెట్టి మా నాగార్జున సాగర్ లెఫ్ట్‌కెనాల్‌కు ఒకసారే నీళ్లు వదిలిపెట్టారు. కనీసం త్రాగు నీరు వదిలిపెట్టమని చెబితే కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితి ఉన్నది.

మిస్టర్ స్పీకర్: మీరు ప్రశ్న మీద మాట్లాడండి.

శ్రీ కోమటి రెడ్డి వెంకటరెడ్డి: అధ్యక్షా, త్రాగు నీటి సమస్య గురించే నేను మాట్లాడుతున్నాను. మా జిల్లాపై ఇరిగేషన్ శాఖ మంత్రిగారు ఎందుకు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. కొన్ని విషయాలను చూస్తే మాకు బాధగా ఉన్నది.

మిస్టర్ స్పీకర్: మీకు సరైన సమాధానం రావాలనుకుంటే మీరు అడగపలసిన ప్రశ్నను సూటిగా అడగండి.

శ్రీ కోమటి రెడ్డి వెంకటరెడ్డి: మా నల్గొండ జిల్లా గురించి అడగపలసిన ప్రశ్నలు చాలా ఉన్నాయి. మంత్రిగారిని కోరేదేమనగా ఆఫ్‌లైన్ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామన్నారు. ఈ రిజర్వాయర్ ఉంటే అక్కడక్కడ నీళ్లు స్టోరేజ్ చేసుకొని ఇలాంటి కరువు కాలంలో కనీసం చెరువులు అన్నా నింపుకుంటే గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది. ప్రాణహిత–చెవెళ్లలో కొత్త రిజర్వాయర్లు పెడుతున్నామని మీరే చెప్పారు. అదే విధంగా మెయిన్ కెనాల్ ఈ రోజు అస్తవ్యస్తంగా ఉన్నది. మేము పొరపాటున మంచి నీటి కోసం మోటర్లు పెడితే మిషన్‌తో మెయిన్ కెనాల్‌ను బీట్ చేస్తున్నారు. లైనింగ్ అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ కావాలని మీ ద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రధానంగా రెండు మూడు అంశాల గురించి చెప్పారు. నల్గొండ జిల్లా మీద మేము ఏదో సవతితల్లి ప్రేమ చూపిస్తున్నామని మాట్లడటం నిజంగా చాలా దురదృష్టకరం. సవతితల్లి ప్రేమ చూపించింది గత ప్రభుత్వం. మేము ఏమి ఆఫ్ లైన్ రిజర్వాయర్ తీసివేయలేదు. గత ప్రభుత్వమే తీసివేసింది. ఆ విషయం గౌరవ సభ్యుడికి కూడా తెలుసు. దానిని తీసివేసి ఆరోజు టెండర్లను కూడా పిలిచారు. మమల్ని చేయమని అడగడంలో తప్పు లేదు కానీ సవతి తల్లి ప్రేమ చూపించింది మీ కన్నతల్లే. మేము తప్పకుండా కన్నతల్లి ప్రేమను చూపిస్తాము. వారు రెండు అంశాలు ప్రధానంగా మాట్లాడారు. ఒకటి మెయిన్ కెనాల్ లైనింగ్ విషయం గురించి, రెండవది ఆఫ్‌లైన్ రిజర్వాయర్ గురించి. దానికంటే ముందు నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నల్గొండ జిల్లా విషయంలో మేము చాలా పాజిటీవ్‌గా ఉన్నాము. ముఖ్యమంత్రిగారికి నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ బాధలు తెలుసు. ఆ ప్రజల కష్టాలు కూడా సంపూర్ణంగా తెలుసు. ఈరోజు మూడు అంశాల గురించి చెబుతాను. ఒకటి ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు నీళ్లు ఇవ్వడానికి ఇటు దిండి ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం రూపకల్పన చేసిన విషయం వారికి తెలియంది కాదు. రెండవది పెండింగ్‌లో ఉన్న లో లెవల్ కెనాల్ పనులను వేగవంతంగా పూర్తి చేసి అవసరమైన బడ్జెట్‌ను కేటాయిస్తూ, రెగ్యులర్‌గా రివ్యూ చేస్తూ ఈ ఖరీఫ్‌కు మంచి వర్షాలు పడి నీళ్లు వస్తే లో లెవల్ కెనాల్ క్రింద 50వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుంది. మూడవ అంశం నాగార్జున సాగర్ మోడ్రనైజేషన్ ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు మీద మా జిల్లా మంత్రిగారు జగదీష్‌రెడ్డిగారు, ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు, నేను కలసి పూర్తి హెడ్ నుంచి టెయిల్ దాకా కూడా కట్టమీదనే మేము రెండురోజు పాటు తిరిగాము ఏ రకంగా పనులు మీకు కూడా తెలుసు. మీ జిల్లా ప్రజలకు కూడా తెలుసు. గత 5సంవత్సరాల్లో మెయిన్ కెనాల్‌లో 11ప్యాకేజీలు ఉంటే అందులో 30 నుంచి 40శాతం వరకు పనులు జరిగితే, ఈ ఒక్క సంవత్సరం 90శాతం పనులు చేశాము. 5సంవత్సరాల్లో జరగని పనిని ఈ ఒక్క సంవత్సరంలో ఇప్పటికే 90శాతం పనులు పూర్తి

చేశాము. ఆ 10శాతం పనులు కూడా ఈ సీజన్‌లోనే పూర్తి చేసి ఒక అద్దంలాగ నాగార్జునసాగర్ కెనాల్‌ను చూపిస్తామని చెబుతున్నాను. ఎప్పుడో నుబ్బరామిరెడ్డిగారు ప్రారంభించినప్పుడు ఉన్న రాళ్లు అక్కడ ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని మేము చూశాము. ఈ ప్రభుత్వం రాకముందు డిసి ప్యాకేజెస్‌లు 25 ఉంటే, 35శాతం పనులు పూర్తి అయ్యాయి. ఈ ప్రభుత్వం వచ్చాక 80శాతం ఈ కెనాల్స్‌ను పూర్తి చేశాము. దాన్నీ కూడా పూర్తి స్థాయిలో చేయడానికి ప్రయత్నం చేస్తాము. మూడవది డబ్ల్యుఎ ప్యాకేజెస్ గతంలో ఈ ప్యాకేజీలకు టెండర్లు పిలువలేదు. ఇప్పుడు మేము టెండర్లు పిలచి 65శాతం పనులు పూర్తి చేశాము. మిగతా 35శాతం పనులు ఈ సంవత్సరం పూర్తి చేస్తాము. ఈ మధ్యన వరల్డ్ బ్యాంక్ వారు వచ్చి తెలంగాణను ప్రశంశించారు. ఒకప్పుడు మనకు రేటింగ్ ఉండకుండా ఉండేది. ఒకప్పుడు మనల్ని వేరీ స్లో ప్రోగ్రెసివ్ స్టేట్‌గా చూసేది. ఈ రోజు దేశంలో వారు చేసే అనేక ప్రాజెక్టులల్లో 6వ రేటింగ్ ఇచ్చి బ్రహ్మాండంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని వరల్డ్ బ్యాంక్ వారు వచ్చి ప్రశంశించారు. దాదాపు గత 5సంవత్సరాల్లో రూ.650కోట్లు ఖర్చుపెడితే ఈ ఒక్క సంవత్సరం ఇప్పటికే రూ.575కోట్లు ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ మీద ఖర్చు పెట్టడం జరిగింది. ఈసారి వర్షాలు పడక నీళ్లు రానందుకు ఆ టైమింగ్‌ను కూడా బాగా ఉపయోగించుకున్నాము. మధ్యలో మంచి నీళ్ల వదలాల్సి వస్తే కూడా దాని వల్ల ఎక్కువ సమయం వృధాకాకుండా యుద్ధప్రాతిపదికన చేసినటువంటి విషయాన్ని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను. నల్గొండ జిల్లాలో మనకు ఒక్క ఎసీసి ఆఫీసు కూడా లేదు. ఈ రోజు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నల్గొండ జిల్లా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒక ఎస్‌సి ఆఫీస్‌ను మూడు ఈ.ఇ. ఆఫీసులను కూడా క్రియోట్ చేసి మైనర్ ఇరిగేషన్ వ్యవస్థను ఏ రకంగా పటిష్టం చేశామో కూడా గౌరవ సభ్యులు గుర్తించాలని నేను కోరుతున్నాను. నాల్గవ విషయం ఏమంటే లిఫ్ట్‌లన్నీ కూడా పనికిరాకుండా పోతే ఈ రోజు ఆ లిఫ్ట్‌లన్నీ కూడా పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేసి, వాటి ఆయకట్టును స్థిరీకరించడం కోసం లిఫ్ట్‌ల రిపేర్ కూడా నల్గొండ జిల్లాల్లో చేయడం జరిగింది. ఉదయ సముద్రం గురించి కూడా గౌరవ సభ్యులు అడిగారు. వాస్తవానికి ఉదయసముద్రంలో పనులు ఆగిపోయి చాలా సంవత్సరాలు అయిపోయింది. ఆ విషయం మీకు కూడా తెలుసు. అందులో చాలా ఇష్యూస్ వచ్చాయి. వాటిని కూడా ఈ రోజు పరిష్కారం చేసి వాళ్లకు ఎక్సగ్రేషన్‌కు సంబంధించి జి.వోను ఇచ్చి, ఇసుక సమస్య ఉంటే పరిష్కారం చేసి దాన్ని వేగంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఈ మధ్య జి.వో.123 ఇచ్చి భూసేకరణ ప్రారంభించిన తర్వాత వేగంగా పనులు జరుగుతున్న విషయం మీకు తెలియంది కాదు. ఇంకా వేగంగా పనులను పూర్తి చేయడానికి నిధుల కొరత లేకుండా నల్గొండ జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. అందుకు మీ సహకారం కూడా ఉండాలి. ఈ రోజు దాదాపు 2277 ఎకరాల భూమి కూడా ఇంకా తీసుకోవలసిన అవసరం ఉన్నది. భూసేకరణలో స్థానిక శాసనసభ్యులుగా మీ సహకారం కూడా అందించండి. జి.వో.123 వల్లరైతులకు ఇబ్బంది లేకుండా వేగవంతంగా భూసేకరణ జరిగే విధంగా మీ సహకారం కూడా ఉంటే మనం అనుకున్న ప్రకారం వీటిని పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

12.10 మ. ఎ.ఎమ్.ఆర్.పి. మెయిన్ కెనాల్ లైనింగ్ విషయానికి వస్తే, గౌరవ మంత్రి జగదీష్ రెడ్డి గారు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి ఈరోజు 2,800 క్యూసెక్కులు మాత్రమే పారుతోంది. మనం లైనింగ్ చేసుకొంటే 3,500 క్యూసెక్కుల వరకు తీసుకు వెళ్లే అవకాశం ఉంది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ రోజు మనకు లైనింగ్‌కు సంబంధించి మెయిన్ కెనాల్ 110 కిలోమీటర్లు ఉంది. దాదాపు దానికి రూ.220 కోట్లు అవసరం అవుతాయని, డిస్టిబ్యూషన్ కెనాల్ కూడా (లైనింగ్) మైనర్స్ కూడా చేసుకుంటే మరో రూ.280 కోట్లు అంటే దాదాపుగా ఒక రూ.500 కోట్లు అవసరం అవుతాయనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మా జిల్లా మంత్రి గారు జగదీష్ రెడ్డి గారు, ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. తప్పకుండా దశల వారీగా అయినా సరే మీరు చెప్పినట్టుగా మెయిన్ కెనాల్‌ను సిమెంట్ లైనింగ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాని మీద ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచిస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఆఫ్ లైన్ రిజర్వాయర్ల గురించి మీరు ఏదైతే చెప్పారో వాస్తవానికి అది అవసరం. గతంలో ఏమైందంటే ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులు అన్నీ కూడా అలాగే జరిగాయి. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్, ప్రాణహిత ఏ ప్రాజెక్టు తీసుకున్నా రిజర్వాయర్ల కనీస సామర్థ్యం పెట్టకపోవడం వల్ల మనకు కొంత నష్టం జరిగింది. ఫ్లడ్ వచ్చినప్పుడు నీటి ప్రవాహం బాగా ఉన్నప్పుడు నీళ్లు తెచ్చిపెట్టుకుంటే రేపటికి మంచిది. భవిష్యత్తులో కొత్త రిజర్వాయర్లు కట్టడం అనేది కాకపోవచ్చు, ఎందుకంటే రాను రాను భూసేకరణ కష్టం అవుతుంది కట్టలేము. కాబట్టి ఒక మంచి ఆస్తిని తయారు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

గౌరవనీయులు వెంకట్‌రెడ్డి గారు చెప్పినట్టుగా ఆఫ్ లైన్ రిజర్వాయర్లు, అవకాశం ఉంటే తప్పకుండా మేము మళ్లీ రీఎగ్జామిన్ చేస్తాము. దాని కాస్ట్ బాగా పెరిగిపోయింది. మరి అక్కడ భూసేకరణ,

రైతులు ఎలా ఉన్నారు దాంట్లో ఆర్ & ఆర్ కూడా ఉంది. కొన్ని గ్రామాల సబ్‌మర్జ్ కూడా ఉంది. వాటన్నింటిని కూడా దృష్టిలో పెట్టుకొని తప్పకుండా ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచిస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి గౌరవమంత్రి గారు, రిజర్వాయర్ల విషయంలో ఒకటే గ్రామంలో మూడు రిజర్వాయర్లు, ఒకటే గ్రామంలో ఒక రిజర్వాయర్‌కు సంబంధించి ల్యాండ్ సమస్య ఉంది. కాబట్టి దాన్ని తప్పకుండా కన్సల్ట్ చేయాలి. మెయిన్ కెనాల్ 110 కిలోమీటర్లు ఎక్కడా స్టోరేజ్ లేకపోయినా ఆ వచ్చే వాటర్ వేస్ట్ అవుతూ 4 రోజులకు ఇక్కడ పానగల్‌కు చేరుకుంటుంది. లైనింగ్ కూడా దశల వారీగా అన్నారు. ఇన్‌క్లూడింగ్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ మనం టన్నల్‌లో ఇచ్చాము. ఎస్.ఆర్.ఎస్.పి.కి సంబంధించి కూడా రూ.150 కోట్లు అదనంగా ఇచ్చి మళ్లీ టన్నల్ లైనింగ్ వర్క్ కూడా స్టార్ట్ చేశారు. 30 సంవత్సరాలుగా ఒరిజినల్‌గా లైనింగ్ టేకప్ చేయలేదు. ఎంతో వాటర్ వేస్ట్ అవుతోంది. మీరు 2,800 నుండి 3,500 క్యూసెక్కులు వస్తాయన్నారు. Evaporation losses are also there. Breaches are also there. ఈ వాటర్ చాలా కాస్ట్‌లీ వాటర్, కోట్ల రూపాయలు కరెంట్ బిల్ కట్టి లిఫ్ట్ చేస్తున్నాము. దయచేసి మీరు అర్థం చేసుకోండి, గతంలో మీ ప్రభుత్వం చేయలేదని అంటున్నారు. మా ప్రభుత్వ హయాంలో తెలంగాణాకు అన్యాయం జరిగిందనే ఈ రోజు తెలంగాణను తెచ్చుకున్నాము. పాత దాని జోలికి పోకండి. రామలీలా ప్రాజెక్టు, అదృష్టం ఏమంటే ఆ చివరి రిజర్వాయర్ పాయింట్ ఉన్నది నా సొంత గ్రామంలో. అప్పుడు రాజీనామా చేసినపుడు, నా మీద కోపంతో మూడు సంవత్సరాలు కిరణ్ కుమార్ రెడ్డి గారు ఆ ప్రాజెక్టును ఆపారు ఆన్ రికార్డ్ చెబుతున్నాను. అది లక్ష ఎకరాలకు సంబంధించిన ప్రాజెక్టు అని మరిచిపోయారు. అది వెంకట్ రెడ్డి ఊరు. కిరణ్ కుమార్ గారు శాంక్షన్ చేసిన ప్రాజెక్టు కాబట్టి ఆయనే ఆ ప్రాజెక్టును ఆపు చేయించారు. పాత చరిత్ర వద్దు.

నాగార్జున సాగర్ డ్యామ్ కూడా మేమే కట్టాము. మా జిల్లా మీద ఈ కెనాల్ లైనింగ్ ఉంది. విలువ రూ.250 కోట్లు. 2005 వ సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది. రూ.250 కోట్లు పెడితే 1,000 క్యూసెక్కుల నీళ్లు వస్తాయి. అంత కాస్ట్‌లీ లిఫ్ట్ వాటర్‌ను వేస్ట్ చేయవద్దు వెంటనే టెండర్లు పిలవండి. దాన్ని శాంక్షన్ చేయించి మీరు దగ్గర ఉండి ఆ వర్క్ టేకప్ చేయించండి. టన్నెల్ విజిట్ చేయడానికి రానందుకు ఇంతకు ముందు సవతి తల్లి ప్రేమ అన్నాను. నాగార్జున సాగర్‌కు సంబంధించి లెఫ్ట్ కెనాల్ విషయం చెప్పలేదు. దేవుడు కరుణించ లేదు. నీళ్లు లేవు. అక్కడ రీ మోడలింగ్ వర్క్స్ నడుస్తున్నాయి, ఆ విషయం నాకు కూడా తెలుసు. ఆ విషయంలోనే టన్నెల్ సందర్శించి ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయండి. Thank you.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని విషయాలు వెంకట్‌రెడ్డి గారు మీ దృష్టికి తెచ్చారు. మీరు చేస్తున్న కార్యక్రమాలు చెప్పారు. ప్రధానంగా, ఒకటి రెండు విషయాలను మీరు గుర్తు చేసుకోవాలి. మీరు చేసే దాన్ని మేము అభినందిస్తాము, చేయలేదనే దాన్ని ఖండిస్తాము. మోడ్రనైజేషన్ శాంక్షన్ చేసింది గత ప్రభుత్వం. ఆ ప్రభుత్వం తరువాత 35 శాతం పనులైతే ఇవాళ 80 శాతం వరకు పూర్తి అయ్యాయి. అంటే 45 శాతం పూర్తి చేశారు. చేసే అవకాశం ఉంది. ఆ విషయం మీరు కూడా అన్నారు.

అంతకు ముందు రెండు పంటలకు నీరు ఇస్తుంటే కాలువలన్నీ మొత్తం పంట పొలాల్లో ఉంటే పని చేయడానికి అవకాశం లేకపోయింది. అందుకే సంవత్సరానికి రెండు, రెండున్నర, మూడు నెలల పీరియడ్ మాత్రమే దొరికింది. నాలుగు సంవత్సరాలైనా నాలుగు మూళ్ల పన్నెండు నెలలు. ఈ ఒక్క సంవత్సరం 12 నెలలు పని చేయడానికి అవకాశం దొరికింది. కంటిన్యూగా చేయడం వల్ల పని జరుగుతుందనుకుంటే దురదృష్టం ఈ రోజు నీళ్లు లేవు. మోడ్రనైజేషన్‌లో భాగంగా ఈ లిఫ్ట్‌లను ఆధునీకరణ చేయడానికి పట్టుపట్టి నాటి ప్రభుత్వమే మంజూరు చేసింది. అప్పటి నుంచి అది కొన్నాళ్లు ఐ.డిసి. కా లేదా ఇరిగేషన్‌కా అని ఒకటి ఒకటిన్నర సంవత్సరం మీ దగ్గరే తిరిగింది. కొంత ఆలస్యం జరిగినా ఇప్పుడు లిఫ్ట్‌లన్నీ ప్రారంభం అయ్యాయి.

ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టుకు సంబంధించి, ముఖ్యంగా హైదరాబాద్ నీళ్ల కోసం అదే ప్రాజెక్టు నుంచి టెంపరరీగా తీసుకున్న విషయం మీ దృష్టికి వచ్చిందా, రివ్యూ చేశారా లేదా? వాస్తవంగా ఈ ప్రాజెక్టు నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఇవ్వడం కాదు. ఒకవేళ ఇచ్చినా టెంపరరీగా మాత్రమే అంగీకరించింది. అది సుంకిశాల అని వేరే దగ్గర నుంచి నీళ్లు తీసుకునే అవసరం ఉంది. వెంటనే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో నిర్ణయం చేసి ఆ లింకును ఏర్పాటు చేయడానికి అక్విజేషన్ చేసి మూడు సంవత్సరాలు అయింది. ఇప్పటివరకు మొదలుపెట్టలేదు. ఈ ప్రాజెక్టుకు 30 టి.ఎమ్.సి.ల నీళ్లు ఇవ్వాల్సి ఉంటే 15 టి.ఎమ్.సి.ల నీళ్లు హైదరాబాద్‌కే తీసుకుంటే మిగతా టి.ఎమ్.సి.ల నుంచి నిజంగా 2,20,000, 3,00,000 ఎకరాలకు పారుతుందా? ఈ విషయాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాలి. 2,20,000 ఎకరాలకు నీరు ఇచ్చినటువంటి ప్రాజెక్టులో కేవలం 1,00,000 ఎకరాలకు కూడా నీరు పారడం లేదు. డిస్ట్రిబ్యూటరి నెట్‌వర్క్ మైనర్ సిస్టమ్ అంతా పూర్తి కాలేదు. ఇంకా

30 నుంచి 40 శాతం పూర్తి కాని విషయాన్ని మీ దృష్టికి తెచ్చాము. ఎక్కడ నుంచైతే నీళ్లు రావాలో ఆ సిస్టమ్ చాలా లీకేజ్ కావడం వల్ల నీళ్లు సీపేజ్ అవుతున్నాయి.

నాలుగు మోటార్లు ఆడించడానికి వీలు లేదు. నాలుగు మోటార్లు ఆడితేనే 2,400 క్యూసెక్కుల నీళ్లు వస్తాయి. కాని మూడు మోటర్లే ఆడుతున్నాయి. ఒక్కోసారి నాలుగో మోటర్ కూడా ప్రయత్నం చేస్తున్నారు. నాలుగు ఆర్లు ఫుల్‌గా ఆడినా 2,400 క్యూసెక్కుల నీరు, మీరు ఎస్.ఎల్.బి.సి.కు ఇచ్చామన్నారు. 2,400 ఎస్.ఎల్.బి.సి.కు ఇస్తే హైదరాబాద్‌కు ఎలా వస్తాయి. హైదరాబాద్ నగరం సుమారుగా రోజుకు 500 క్యూసెక్కుల పైన నీరు వాడుతోంది. 2,20,000 ఎకరాలకు గాను 1,600 లేదా 1,700 క్యూసెక్కుల నీళ్లు మాత్రమే ఎస్.ఎల్.బి.సి. కెనాల్‌కు వెళుతున్నాయి. 1,500 లేదా 1,600 క్యూసెక్కులకు గాను ఎంత పారుతుందంటే లక్ష ఎకరాల కన్నా ఎక్కువ పారడం లేదనే విషయాన్ని నేను చెప్పాను.

వెంటనే హైదరాబాద్ వాటర్ సప్లైను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఎస్.ఎల్.బి.సి. త్రాగునీటి ప్రాజెక్టుగా మారే ప్రమాదం ఉంది. లైనింగ్ ఉంటేనే ఇది పారుతుందని లైనింగ్ లేకపోతే ఈ మొత్తం ఆయకట్టు పారదని, కావున లైనింగ్‌ను సైమల్టేనియస్‌గా చేయాల్సి ఉంది. మేము ప్రయత్నం చేసినా గతంలో కొంత నిర్లక్ష్యం జరిగింది. వెంటనే లైనింగ్‌లు కూడా స్టార్ట్ చేయాల్సిన అవసరం ఉంది.

రిజర్వాయర్లు ఎప్పుడు కూడా కష్టమైన పనే. అయినా శాశ్వతత్వం కావాలంటే రిజర్వాయర్ల కోసం తీవ్రమైన ప్రయత్నం ప్రభుత్వం చేయాలి. దానికి మేము కూడా సహకరించాలి. గ్రావిటీ వాటర్ వెంటనే రావడానికి టన్నెల్ పూర్తి చేయడంలో గతంలో వివిధ కారణాల వల్ల ఆలస్యమైన విషయం ప్రత్యక్షంగా ఈ సభలో మేము వివరించాము. మూడేళ్లలో వస్తుందన్నారు. మూడు సంవత్సరాలు కాదు రెండు, రెండున్నర సంవత్సరాలలోనే వస్తే ఖర్చు తగ్గుతుంది. ఎల్‌క్ట్రిసిటి ప్రాబ్లమ్ పోతుంది. గ్రావిటీలో వాటర్ వస్తుంది. పోతిరెడ్డి పాడుకు దీని జవాబు ఒక సవాల్‌గా ఉంటుంది.

12.20 మ. మూడవది గ్రావిటీ వాటర్ ఇమ్మీడియట్‌గా రావడానికి టనెల్ పూర్తి చేసే విషయంలో వివిధ కారణాల చేత గతంలో ఆలస్యమైన విషయం మీకు ప్రత్యక్షంగా ఈ సభలో వివరించాము. ఈ రోజు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. రెండున్నర సంవత్సరాల లోపు వస్తే మనకు డబ్బు తగ్గుతుంది, ఎలిక్ట్రిసిటీ ప్రాబ్లమ్ పోతుంది, గ్రావిటీలో వాటర్ వస్తుంది, పోతిరెడ్డిపాడుకు దీని జవాబు సవాలుగా ఉంటుందని గమనించాలి. అందుకని వెంటనే దీనికి అవసరమైనటువంటి నిధులు కేటాయించి రాత్రింబవళ్లు పని చేయించి వెంటనే టనెల్ పూర్తి చేయించవలసిన అవసరం ఉంది. వెంకట రెడ్డిగారు చెప్పిన విధంగా ఆన్ లైన్ రిజర్వాయర్లు లేకున్నా, టన్నెల్ త్వరగా పూర్తి కాకపోయినా, హైదరాబాదు వాటర్ సప్లై షిఫ్ట్ చేయకపోయినా, బ్రాహ్మణవెల్లంలకు వచ్చే నీరు, ఉదయ సముద్రం నీరు సరిపోకపోతే, బ్రహ్మణవెల్లంల క్రింది పొలాలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. అందుచేత ఆన్‌లైన్ రిజర్వాయర్లు అయినా ఉండాలి, గ్రావిటీ వాటర్ ఇమ్మీడియట్‌గా రావాలి, ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొన్ని రెవ్యూ చేసి ఒక సంవత్సరంలో ఆ ప్రాజెక్టు పర్ఫెక్ట్ అవడానికి ప్రయత్నం చేస్తే ఒక జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఎల్‌లిఫ్ట్ విషయం ఖరీఫ్‌లో అవడానికి అవకాశం ఉంది. దానిని పూర్తి చేయడానికి వెంటనే ప్రయత్నం చేయాలి.

ఆల్‌రెడీ హైదరాబాదుకి వాటర్ సప్లై మూలానా 60 వేల ఎకరాలు సేద్యం అయ్యే పరిస్థితిలో లేదని మార్చుకోవలసి ఉందని ఛీఫ్ ఇంజనీర్ గవర్నమెంట్‌కు వ్రాసిన లెటర్సు మీకు పంపిస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావుః గౌరవ ఎల్ఓపిగారు గతంలో నిర్లక్ష్యం జరిగిందని తానే స్వయంగా అన్న తరువాత మాట్లాడడానికి ఏమీ లేదు. ఇంకొక మాట కాగితాలు మేము ఇచ్చాము, పనులు మీరు చేశారని కూడా అన్నారు. నాగార్జున సాగర్ ఆధునికీకరణ పనులు కాని లిఫ్ట్‌ల విషయంలో కాని శాంక్షన్స్ ఇచ్చాము, మీరు పని చేశారని అన్నారు. 90 శాతం పనులు చేశాము, మిగతా పది శాతం జూలైకల్లా పూర్తి చేస్తాము. వాస్తవం మాట్లాడిన తరువాత అందులోకి పోదలచుకోలేదు. గౌరవనీయులు వారికి ఉండే అపారమైన అనుభవం సీనియారిటీ ఆ జిల్లా మీద ఉన్న అవగాహనతో రెండు, మూడు అంశాలు చెప్పారు.

ప్రభుత్వం గతంలో సుంకిశాల నుండి హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్‌కు నీళ్లు తీసుకుపోవడానికి రు900కోట్లతో జైకా వారు అంగీకరించారు. చివరి నిమిషంలో అప్పుడున్న ముఖ్యమంత్రిగారు ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు తెలంగాణకు ఎక్కువ వస్తాయనే ఉద్దేశ్యంతో ఆ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. In fact జైకా ఒప్పుకున్నది, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లియరెన్సు వచ్చిన తరువాత ప్రక్కకు పెట్టారు. ఇప్పుడు దానిని మరల ఎస్టిమేట్ చేపిస్తే, దాదాపు రూ.1300కోట్లకు వచ్చింది. అది ఎమ్ఎఅండ్‌యుడి డిపార్ట్‌మెంట్ పరిశీలిస్తుంది. ప్రభుత్వం ఆ అంశాన్ని గుర్తించి నల్గొండ జిల్లా ప్రజలకు మేలు చేసే విషయంలో, ఆ విషయాన్ని త్వరగా సార్టవుట్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలియ చేస్తున్నాను. టన్నెల్ విషయంలో గౌరవ సభ్యులు చెప్పారు. ఆరోజు మీరు చెప్పిన' తరువాత ముఖ్యమంత్రిగారు డైరెక్టుగా పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ జరిపారు.

మీరు చెప్పిన విధంగా రు.100కోట్లు రిలీజ్ చేశాము. తరువాత వారిని పిలిచి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఇంకా మీకు ఎన్ని డబ్బులు అయినా ఇస్తాము, ఇంకా వేగంగా చేయడానికి ఏదైనా మార్గం ఉందా అంటే, ఎంత వేగంగా చేసినా ఒక నెలకు అరకిలోమీటర్ కంటే ఎక్కువ చేయలేము. దాని డిజైన్ అందులో పెట్టిన టెక్నాలజీ అలా ఉంది. ఇంకా ఎక్కువలో ఎక్కువ ప్రెజర్ చేస్తే .6 కిలోమీటర్ అనేది లాస్ట్ వరకు చేయవచ్చు. వాస్తవానికి లోపలికి పోయిన కొద్దీ ఏమవుతుందంటే మక్కు బయటకు రావడానికి కొంచెం టైమ్ పట్టి పని వేగం ఇంకా తగ్గుతుంది. 4 అయ్యే ప్రమాదం కూడా ఉంది. అందులో చాలా ఇష్యూస్ ఉన్నాయి. మూడు నాలుగు సంవత్సరాల పాటు ఆగిపోయాయి. ఇప్పుడు అన్ని ఇష్యూస్ సార్టవుట్ అయి, పోయిన నెల నుండి పురోగతి సాధిస్తున్నాము. వచ్చే నెల నుండి ఖచ్చితంగా ఆఫ్ కిలో మీటర్ ప్రతి నెల జరిగే విధంగా టైమ్ టు టైమ్ రెవ్యూ కూడా చేస్తాము. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ మీరెందుకు వెళ్లలేదని అన్నారు. మొత్తం ఆగిపోయిన దానిని ఏమి చూడాలి? మేము అన్ని పరిష్కారం చేశాము. పని నడువకున్నా నడిపించ గలిగే ఎల్.లీ.ని చూశాము, పని చేయించాము. పని నడవ గలిగేటువంటి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను చూశాము. పని చేపించాము. ఇప్పుడు దాని ఇష్యూస్ కూడా సార్టవుట్ చేశాము. తప్పకుండా విజిట్ చేస్తాము, వీరు కూడా రండి. టన్నెల్‌ను కూడా ఎంత వీలైతే అంత వేగంగా ప్రభుత్వం పూర్తి చేయడానికి పూర్తి చిత్తశుద్ధితో ఉందని తెలియ చేస్తున్నాము. నీళ్లగురించి కూడా వెంకట రెడ్డిగారు అడిగారు. మన నల్గొండ జిల్లా మంచినీళ్లకోసం నాలుగున్నర టిఎమ్‌సిల కృష్ణా బోర్డు నుండి ఎలకేట్ చేసుకొని ఉన్నాము. అవసరాన్ని బట్టి ఎప్పుడంటే అప్పుడు ప్రభుత్వం రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉంది. త్వరలోనే జిల్లా అవసరాలను, త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాలుగున్నర టిఎమ్‌సిలు విడుదల చేయడం జరుగుతుంది.

పెద్దలు జానారెడ్డి సిస్టర్న్ గురించి, పంపుల గురించి చెప్పారు. వాస్తవానికి ఐదు పంపుల కోసం ప్రావిజన్ ఉన్నా నాలుగు పంపులు కూడా ఎప్పుడూ నడవవు. ఎప్పుడైనా అది పడిపోయే ప్రమాదం ఉంది. ఆపి మరమ్మత్తు చేద్దామంటే హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్‌కు ఎఫెక్ట్ అవుతుంది. గండిపేట, హిమాయత్ సాగర్, సింగూరు మూడు ఎండిపోయాయి. అది తప్ప ఇంకొక మార్గం లేదు. దానిని మరమ్మత్తు చేద్దాము, ఆపుదాము, ఐదవ పంపు నడిపితే నల్గొండ జిల్లాకు ఎక్కువ నీళ్లు తీసుకుందామనే ఆలోచన ప్రభుత్వం చేస్తు వస్తుంది. సుంకిశాల నుండి డైరెక్షన్ మార్చుకోగలిగితే, మనకు కొంత టైమ్ దొరికి స్ట్రెంగ్థెన్ చేసుకోగలుగుతాము. మొత్తం నీళ్లను నల్గొండ జిల్లాకు వాడుకునే అవకాశం ఉంటుంది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియ చేస్తున్నాను. లైనింగ్ గురించి చెప్పారో ప్రభుత్వం దానికి పాజిటివ్‌గా ఉంది. ఇప్పటికే మా జిల్లా మంత్రిగారు జిల్లా నుండి ముఖ్యమంత్రిగారికి ప్రతిపాదనలు పంపారు. అతి త్వరలోనే దానిపై నిర్ణయం తీసుకొని టెండర్సు పిలిచి పనులు ప్రారంభం చేస్తారు.

MR. SPEAKER: The Paper that is intended to be laid on the Table of the House is deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

Annual Reports of the A.P. Khadi & Village Industries Board (KVIB), Hyderabad for 2011-12, 2012-13 and 2013-14:

"Copies of the Annual Reports of the Andhra Pradesh Khadi & Village Industries Board (KVIB) Hyderabad for the years 2011-12, 2012-13 and 2013-14 as required under Section 619 – A of the Companies' Act, 1956."

ప్రభుత్వ బిల్లు

తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు, 2016

(ప్రతిపాదించబడినది)

SRI T. HARISH RAO(ON BEHALF OF SRI P. SRINIVAS REDDY):Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana (Agricultural Produce And Livestock) Markets (Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana (Agricultural Produce And Livestock) Markets (Amendment) Bill, 2016."

"That leave be granted to introduce the Telangana (Agricultural Produce And Livestock) Markets (Amendment) Bill, 2016."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి మరియు ఇతరులు ఆదిలాబాద్ జిల్లాలో అమాయక గిరిజన యువతుల అక్రమ రవాణ గురించి వస్తున్న వార్తల గురించి ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైంది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు రాష్ట్రంలో ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఓపెన్ క్యాస్ట్ ఏర్పాట్లలో గిరిజన నిర్వాసితుల ఏర్పాట్లు గురించి ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైంది.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్, శ్రీ సున్నం రాజయ్య రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలను పరిష్కంచాలని ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైంది.

2016-2017 సంవత్సరానికి వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI T. HARISH RAO: (ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be gfranted a sum not exceeding Rs.1,20,42,000/- under Demand No. XL (40) – Public Enterprises."

SRI T. HARISH RAO: (ON BEHALF OF HOME, LABOUR AND EMPLOYMENT) Sir, I beg to move:

"That the Governemtn be granted a sum not exceeding Rs. 425,32,87,000/- under Demand No. XX (20) – Labour and Employment."

SRI A. INDRAKARAN REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 84,36,72,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

SRI JOGU RAMANNA: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 272,28,94,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

SRI JUPALLI KRISHNA RAO: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 967,09,58,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

12.30 మ. SRI T. HARISH RAO (DEPUTIZING THE MINISTER FOR SCHEDULED TRIBE DEVELOPMENT, TOURISM & CULTURE): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.114,35,57,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture.."

SRI T. HARISH RAO (DEPUTIZING THE MINISTER FOR PANCHAYAT RAJ AND INFORMATION TECHNOLOGY): Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.253,70,96,000/- under Demand No.XXXIX (39) – Information Technology & Communications. "

కోత తీర్మానాలు

MR. SPEAKER: Demands moved. The Cut Motion Nos. 405 to 471 are deemed to have been moved.

DEMAND NO. XX-LABOUR AND EMPLOYMENT

405. Dr. T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

Regarding failure of the Government in protecting the persons who are in Gulf Countries on vraious employment, in bringing themback to the State.

406. To Reduce the allotment of Rs. 425,32,87,000/-by Labour & Employment 100/-.

Regarding failure of the Government in checking the factories and Establishments where proper aminities are not been provided to their Employment.

407. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

Regarding not able to provide any pension to the construction Labour in the State.

408. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

Regarding failure of the Government in providing Rs. 2.00 lakhs Insurance Scheme to the Labour who dies accidentally.

409. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

Regarding failure of the Government in prevailing on the Government of India for exempting the Beedi Industry from the pictorial depiction of Skull and Bones and Throat with cancer sign.

410. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

Regarding failure of the Government in providing Identity Cards to the Construction Labourers.

411. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

Regarding failure of the Government in providing the un-employment allowance to the un-employed Youth in the State.

412. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

Regarding failure of the Government in providing welfare schemes to he un-organised Labour in the State.

413. Sri R. Ravindrakumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 425,32,87,000/-by Labour & Employment 100/-.

రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరుగుతున్నా, వారికి ఉపాధి కల్పన నిమిత్తం కొత్తపరిశ్రమల స్థాపన లేకపోవడం, వున్న పరిశ్రమలు మూతపడటానికి నిరసనగా.

414. Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 425,32,87,000/-by Labour & Employment 100/-.

ఇండస్ట్రియల్ పెడ్యూల్డు పరిశ్రమల్లో పనిచేస్తున్న లక్ష లాది కార్మికులకు సంబంధించిన జి.ఓ.లను సవరించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతున్నా, ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

415. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

బీమా, ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

416. To reduce the allotment of Rs. 425,32,87,000/- by Labour & Employment 100/-.

సివిల్ సప్లైస్ బేవరేజెస్ మరియు తదితర ప్రభుత్వరంగ సంస్థల్లో 50 కేజీలకు మించి బరువును నిషేధించాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాదాల్లో మృతి చెందిన వారికి 10 లక్షల పరిహారం యిప్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXVI - (ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

417. Puvvada Ajay Kumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

దేవాదాయశాఖ ఆస్థులకు సంబంధించిన లీజ్‌లను ప్రస్తుత ధరల ప్రకారం సవరించనందుకు నిరసనగా.

418. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

రాష్ట్రంలో అనేక దేవాలయాల్లో ధూపదీపనైవేద్య కార్యక్రమాలకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

419. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

రాష్ట్రంలో దేవాలయాల్లో పనిచేస్తున్న పౌరోహిత్య కుటుంబాలకు సొంత గృహాలను నిర్మించనందుకు నిరసనగా.

420. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

రాష్ట్రంలో అన్యాక్రాంతం అవుతున్న దేవాలయాల మాన్యాలను పరిరక్షింపనందుకు నిరసనగా.

421. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో జీర్ణస్థితికి చేరుకున్న పురాతన దేవాలయాల పున:నిర్మాణానికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

422. Sri R. Ravindrakumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

రాష్ట్రంలో వున్న గ్రామీణస్థాయిలో వున్న దేవాలయాలకు దీపదూప నైవేద్యాల పథకం క్రింద అవసరమైన నిధులు మంజూరు చేయడంలో జరుగుతున్న జాప్యం గురించి.

423. Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

నిజాం ఛారిటబుల్ ట్రస్ట్ నందు పనిచేస్తూ 30-06-2010న బలవంతపు పదవీ విరమణ చేయించిన ఉద్యోగులకు పెన్షన్

విడుదల చేయకుండా ఉద్యోగులను మానసికంగా, ఆర్థికంగా యిబ్బందులకు గురిచేస్తున్న అధికారుల వైఖరికి నిరసనగా.

424. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

ట్రస్టు మాజీ ఉద్యోగుల ఆడిట్‌కు సంబంధించిన కోర్టు, ఎండోమెంట్ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు ప్రభుత్వం చొరవ తీసుకొని ఆడిట్ చేయించాలని కోరుతున్నా, అమలు జరుగనందుకు నిరసనగా.

425. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో మారాయిగూడెం "సమ్మక్కసారక్క" దేవాలయం గిరిజనుల పవిత్ర దేవాలయం నందు మంచినీళ్లు, భవనాలు, కరెంట్ నిర్మాణం చేయాలి అని అనేక సార్లు దేవాదాయ అధికార్లకు విజ్ఞప్తి చేసినాను. నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXIX- (FORESTS, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT)

426. Dr. T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 272,28,94,000/- for Forest, Science Technology and Environments. 100/-.

Regarding failure of the Government in controlling the de-forestation the state.

427. To reduce the allotment of Rs.272,28,94,000/- for Forest, Science Technology and Environments 100/-.

Regarding failure of the Government in planting 40 crores of saplings on the name of Haritha Haram.

428. To reduce the allotment of Rs.272,28,94,000/- for Forest, Science Technology and Environments 100/-.

The Government has planted crores of saplings under forestation, but neglected to protecting their survival.

429. To reduce the allotment of Rs.272,28,94,000/- for Forest, Science Technology and Environments 100/-.

Regarding acquiring the Forest land by the Government that Rachakonda area of Nalgonda district, for development of Film, Sports, Education cities in Reserve Forest.

430. To reduce the allotment of Rs.272,28,94,000/- for Forest, Science Technology and Environments 100/-.

Regarding not creating data base pertaining to Tigers under National Tiger Conservation Authority (NTCA) by the State Government.

431. To reduce the allotment of Rs.272,28,94,000/- for Forest, Science Technology and Environments 100/-.

Regarding failure of the Government in controlling the usage of plastic carry bags of less than 20 microns.

432. To reduce the allotment of Rs.272,28,94,000/- for Forest, Science Technology and Environments 100/-.

Regarding failure of the Government to have Bio-Medical Waste Treatment Facility for safe desposal of Bio-Waste Treatment Facility for safe disposal of Bio-Waste Generated from Various Hospitals.

433. To reduce the allotment of Rs.272,28,94,000/- for Forest, Science Technology and Environments 100/-.

Regarding failure of the Government in establishing Waste to Energy Power Project, Solid Waste processing plants for processing MSW and 25 sewarage treatment plants in the State to treat around 800 MLD of sewage generated in the twin cities.

434. Dr. K. Laxman:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

మహబూబ్‌నగర్ జిల్లా, మాడ్గుల మండలం కొల్కుల పల్లి గ్రామంలోని మందుల కంపెనీల నుండి కాలుష్య నివారణ చేయనందుకు.

435. Sri R. Ravindrakumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

వాతావరణ కాలుష్యానికి కారణమౌతున్న పరిశ్రమలపై ఉక్కుపాదం మోపి, కాలుష్య నివారణా చర్యలు చేపట్టడంలో విఫలమౌతున్న ప్రభుత్వతీరుకు నిరసనగా.

436. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/.

అడుగంటిపోతున్న భూగర్భ జలాల పరిరక్షణకై ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

437. Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గంలో గిరిజనులు తునికాకు సేకరణలో అటవీ వన్యమృగాల బారినపడి గాయపడిన వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వాలని అడిగినా పట్టించుకోనందుకు నిరసనగా.

438. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గంలో 2014-15 సంవత్సరం తునికాకు బోనస్ అటవీ అధికారులు యివ్వనందుకు నిరసనగా.

439. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గంలోని ఫారెస్టు పోడు సాగుదారులపై బనాయించిన కేసులను ఎత్తివేసి పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలని కోరుతున్నా, పట్టించుకోనందుకు నిరసనగా.

440. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గం, దుమ్ముగూడెం మండలం, నందూరి, చెలక, నడికుడి, రామారావుపేట గ్రామాల్లో గిరిజనులు 40 సంవత్సరములుగా సాగుచేస్తున్నా యంత్రాలను ఉపయోగించి పోలీసు ఫారెస్టు నిర్భంధాన్ని ఆపి పోడు భూములకు పట్టాలు వెంటనే యివ్వాలని కోరినా పట్టించుకోనందుకు.

441. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గం, దుమ్ముగూడెం మండలం, ఆర్లగూడెం, అచ్యుతాపురం, గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టలు ఇవ్వాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

442. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గం, వెంకటాపురం మండలం, లక్ష్మీనగరం గ్రామ గిరిజనుల సాగుచేస్తున్న భూములకు పట్టాలివ్వాలని కోరినందుకు పోలీసులు, ఫారెస్టు అధికారుల నిర్భందం చేస్తున్నందుకు వెంటనే పట్టాలివ్వాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

443. To reduce the allotment of Rs. 84,38,72,000/- for Administration of Religious Endowments 100/-.

భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండలం సుబ్బంపేట గ్రామ పంచాయతీలోని బి.ఎస్. నగర్ గ్రామం 15 సంవత్సరముల నుండి నివాసం ఉంటున్న గిరిజనులకు అటవీ హక్కుల చట్టం పత్రాలు ఇవ్వమని ఆ గ్రామ గిరిజనులు అటవీ అధికారులను అనేక విజ్ఞప్తులు చేసినప్పటికి పత్రాలు ఇవ్వనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVI (INDUSTRIES AND COMMERCE)

444. Sri Mallu Batti Vikramarka: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

రాష్ట్రంలో ఖాయిలా పడ్డ పరిశ్రమలను పునరుద్ధరించనందుకు నిరసనగా.

445. To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

రాష్ట్రంలో హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పరిశ్రమల పరిపుష్టికి తగిన విధముగా చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

446. To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తుల ఆధారిత పరిశ్రమల స్థాపనకు చర్యలను తీసకోనందుకు నిరసనగా.

447. To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించనందుకు నిరసనగా.

448. To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

ఖాయిలా పడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరిని పున: రుద్ధరించనందుకు నిరసనగా.

449. Sri R. Ravindra Kumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

ఖాయిల పడ్డసిక్ ఇండస్ట్రీస్ పరిశ్రమలకు చేయూతనందించి ఆయా పరిశ్రమలను తిరిగి తెరిపించి, ఉపాధి కల్పించనందులకు నిరసనగా.

450. To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

రాష్ట్రంలో వున్న చేనేత కార్మికులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

451. Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ మెదక్, మెట్‌పల్లి, బోధన్ లను లే ఆఫ్ రద్దుచేసి, ఎన్.ఎస్.ఎఫ్.ను ప్రభుత్వం ఆధీనంలో నడపాలని, ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

452. To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

కొత్త పరిశ్రమల ఏర్పాటుతో పాటు, మూసి వేయబడిన పరిశ్రమలను కూడా తెరిపించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

453. To reduce the allotment of Rs. 967,09,58,000/- for Industries and Commerce 100/-.

భద్రాచలం నియోజకవర్గం వాజేడు మండలం, చీకుపల్లివాగు వద్ద బొగత జలపాతం రోజు రోజుకు పర్యాటకులు వేలాదిగా తరలివస్తుంటారు. దానిని బొగత జలపాతం (పర్యాటకులు) అభివృద్ధికి నిధులు మంజూరి చేయమని గిరిజన సంక్షేమ శాఖా పర్యాటక శాఖ అధికారులను కోరినప్పటికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVI (TOURISM, ART AND CULTURE)

454. Sri Mallu Batti Vikramarka: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

రాష్ట్రంలోని పలు టూరిజం కేంద్రాల్లో సరైన మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

455. To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

రాష్ట్రంలో టూరిజం కేంద్రాలకు తగిన రూపా సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

456. To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

టూరిజం శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న వారి సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు నిరసనగా.

457. To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

రాష్ట్రంలో అటవీ ప్రాంతాలలోని సుందర ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయుటకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

458. To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

పరిపాలనా వ్యవహారాల్లో తెలుగు భాషకు తగిన ప్రాధాన్యతను ఇవ్వనందుకు నిరసనగా.

459. Dr. K. Laxman: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

వరంగల్ పట్టణంలోని పోర్టు వరంగల్‌లో రాతికోటపై చెట్లు తీసివేయనందుకు నిరసనగా.

460. Sri R. Ravindra Kumar: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

నల్లగొండ జిల్లా, దేవరకొండలో గల ప్రాచీన దేవరకొండ ఖిల్లాను పర్యాటకకేంద్రంగా గుర్తించి అభివృద్ధి పరచనందులకు నిరసనగా.

461. Sri Sunnam Rajaiah : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న కార్మిక, ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని, వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

462. Sri R. Ravindra Kumar : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 114,35,57,000/- for Tourism Art and Culture 100/-.

పర్యాటక రంగంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న సిబ్బంది సర్వీసులను ఇంకనూ రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIX (INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS)

463. Sri Mallu Batti Vikramarka: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,53,70,96,000/- for Information Technology Communications 100/-.

I.T. టెక్నాలజీ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలను అనుసంధానం చేయనందుకు నిరసనగా.

464. To reduce the allotment of Rs. 2,53,70,96,000/- for Information Technology Communications 100/-.

రాష్ట్రంలోని పాఠశాల విద్యా స్థాయిలో తగిన విధంగా ఐ.టి. టెక్నాలజీని వినియోగించనందుకు నిరసనగా.

465. To reduce the allotment of Rs. 2,53,70,96,000/- for Information Technology Communications 100/-.

రాష్ట్రంలో ఏర్పాటైన ఐ.టి. సంస్థలలో స్థానిక యువతకు ఉపాధిని కల్పించే విషయములో ప్రాధాన్యతను ఇవ్వనందుకు నిరసనగా.

466. To reduce the allotment of Rs. 2,53,70,96,000/- for Information Technology Communications 100/-.

రాష్ట్రప్రభుత్వ శాఖల్లో పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణను చేపట్టనందుకు నిరసనగా.

467.To reduce the allotment of Rs. 2,53,70,96,000/- for Information Technology Communications 100/-.

రాష్ట్రంలోని గ్రామాలలో వెఫై సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

468.To reduce the allotment of Rs. 2,53,70,96,000/- for Information Technology Communications 100/-.

రాష్ట్రంలోని గ్రామాలలో వెఫై సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XL (PUBLIC ENTERPRISES)

468. Sri Mallu Batti Vikramarka: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,20,42,000/- for Public Enterprises 100/-.

రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ద్వారా నూతన పరిశ్రమల ఏర్పాటుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

469. To reduce the allotment of Rs. 1,20,42,000/- for Public Enterprises 100/-.

రాష్ట్రప్రభుత్వరంగ సంస్థలలో కార్మిక చట్టాలను సక్రమంగా వినియోగించనందుకు నిరసనగా.

470. To reduce the allotment of Rs. 1,20,42,000/- for Public Enterprises 100/-.

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో ఆధునిక టెక్నాలజీ వినియోగాన్ని పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టనందుకు నిరసనగా.

471. To reduce the allotment of Rs. 1,20,42,000/- for Public Enterprises 100/-.

ప్రయివేటురంగ సంస్థలకు ధీటుగా ప్రభుత్వరంగ సంస్థలలో ఈ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

1.40 మ. Mr. Speaker:- Cut motions are moved. Now, Tea Break for ten minutes.

(The House then adjourned at 12.32 p.m., for ten minutes.)

(House Re-assembled at 1.46 P.M.,)

(Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: Yes, Home Minister Garu.

హోం శాఖా మంత్రి స్టేట్‌మెంట్

వీణవంక రేప్ కేసుకి సంబంధించి హోం శాఖ మాత్యుల వివరణ

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: వీణవంక పోలీస్‌ల ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగార్థ ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణకై వచ్చిన వారిలో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూర్ గ్రామ నివాసి షెడ్యూల్ కులమునకు చెందిన బాధితురాలు, నిందితుడు గొట్టే శ్రీనివాస్ తమ పేర్లు నమోదు చేసుకున్నారు. నిందితుడు గొట్టే శ్రీనివాస్‌తో బాధితురాలికి పరిచయం అయ్యింది. గత ఫిబ్రవరి పదవ తేదీన మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో నిందితుడు గొట్టే శ్రీనివాస్ ద్విచక్రవాహనంపై..... భాదితురాలు తన స్నేహితురాలు పుస్తకాలు కొనుక్కోవడానికి కాచాపూర్ వెళ్లుదారిలో వెళుతుండగా, నిందితుని మిత్రులు మూడం అంజయ్య, రాకేష్‌లు మరో ద్విచక్ర వాహనంపై వీరిని వెంబడించడం గమనించి, స్నేహితురాలు వాహనం దిగి వెళ్లిపోయింది. బాధితురాలిని, నిందితుడు శ్రీనివాస్ బలవంతంగా చల్లూరు గ్రామానికి దగ్గరలో ఉన్న తుప్పలలోకి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. అంజయ్య, రాకేష్‌లు ఇట్టి సంఘటనను వీడియోలో చిత్రీకరించారు. తదుపరి, అంజయ్య కూడా అత్యాచారం చేశాడు. వీరినుండి తప్పించుకొని ఇంటికి వచ్చిన బాధితురాలు ఇట్టి విషయాన్ని గోప్యంగా ఉంచింది. ఫిబ్రవరి ఇరవై నాలుగవ తేదీన నిందితులలో ఒకడైన అంజయ్య బాధితురాలి ఫోన్‌కు అసభ్యకర సందేశాలు పంపడంతో, భయపడి బాధితురాలు తన బంధువులతో విషయం చెప్పింది. వారి సూచన మేరకు....బాధితురాలు నిందితులను ఒక ప్రాంతానికి రమ్మని పిలవడం, అక్కడ నిందితులను బాధితురాలి బంధువులు కొట్టడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వీణవంక పోలీసులు తీవ్రంగా గాయపడిన నిందితులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపించి, బాధితురాలి ఫిర్యాదు మేరకు క్రైమ్ సంఖ్య 33/2016గా, సెక్షన్ 376(డి) ఐపిసి, సెక్షన్ 3(డబ్ల్యు)(1) ఎస్సీ, ఎస్టీ (పిఏఓ) యాక్ట్ మరియు సెక్షన్ 66(ఇ) ఆఫ్ ఐటి ప్రకారం కేసు నమోదు చేశారు.

హుజూరాబాద్ డీఎస్పీ దర్యాప్తులో భాగంగా, సత్వరమే వైద్య పరీక్ష నిమిత్తం బాధితురాలిని ప్రభుత్వ వైద్యశాలకు పంపడం జరిగింది. కేసు దర్యాప్తులో భాగంగా స్వాధీనం చేసుకున్న వీడియోలను మరియు ఇతర భౌతిక సాక్ష్యాలను ఫోరెన్సిక్ లేబొరేటరీకి పంపించడం జరిగింది. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపడం జరిగింది. నివేదిక ఆధారంగా సత్వరం అందవలసిన ఆర్థిక సహాయాన్ని బాధితురాలికి అందించడం జరిగింది. జి.ఓ.ఎం.ఎస్.నెం.8 ప్రకారం, బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించమని ప్రతిపాదన పంపడం జరిగింది.

నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. నిందితులలో A1, A2లను జుడీషియల్ కస్టడీకి పంపడం జరిగింది. A3ను జువైనల్ హోంకు పంపడం జరిగింది.

1.50 మ. కేసు దర్యాప్తులో పోలీసు వారిపై వచ్చిన అభియోగాలపై విచారణలో వీణవంక పోలీసు వారికి బాధితురాలిపై జరిగిన అత్యాచార సంఘటన తెలియదని నిర్ధారణ అయ్యింది. కాని బాధితురాలి స్నేహితురాలు బాధితురాలు ఒక అబ్బాయితో కలిసి ద్విచక్ర వాహనంలో వెలుతుండగా మరో ఇద్దరు అబ్బాయిలు వారిని అనుసరించారని, వీణవంక ఎస్సైకి ఫోనులో సమాచారం ఇచ్చింది. ఎస్సై ఇట్టి విషయాన్ని విచారించమని కానిస్టేబుల్‌కు అప్పగించాడని, పూర్తి విచారణ నిర్వంచలేదని ప్రాధమికంగా తెలిసి, ఇరువురు అధికారులను సస్పెండ్ చేయడం, శాఖాపరమైన చర్యలకు ఆదేశించిడమైనది.

జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ విచారణలో భాగంగా బాధితురాలిని ఇబ్బంది కల్గించే విధంగా ప్రశ్నించాడనీ మరియు దర్యాప్తులో నిబంధనలు పాటించ లేదనే అభియోగం పై, క్రమ శిక్షణ చర్యలలో భాగంగా ఇతనికి చార్జ్ మేమో ఇవ్వడం జరిగింది.

కేసు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని మహిళా పోలీసు ఉన్నాతాధికారిణి (కరీంనగర్ అడిషనల్ ఎస్పీ)ని కేసు దర్యాప్తు అధికారిగా నియమించడం జరిగింది. రీజినల్ ఫోరెన్సిక్ సైన్సు లేబొరేటరి నుండి రిపోర్ట్ మరియు మెడికల్ ఫైనల్ రిపోర్ట్స్ అందిన తరువాత కేసు చార్జ్‌షీట్ వేయడం జరుగుతుంది. నిందితులకు చట్టప్రకారం త్వరగా శిక్షపడి, బాధితురాలికి సత్వర న్యాయం చేయడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసేందుకు ప్రాసెస్ కొనసాగుతోంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది)

మిస్టర్ స్పీకర్: స్టేట్ మెంట్ తరువాత ఏమి ఉండదు.

సభా కార్యక్రమం

శ్రీ టి.జీవన్ రెడ్డి(మైక్ లేకుండా): దళితులకు సంబంధించిన అంశంపై మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. మాట్లాడటానికి కూడా అవకాశం ఇవ్వకపోవడం ఎక్కడి న్యాయం.

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డి గారు మాట్లాడండి.

(అంతరాయం)

SRI T. HARISH RAO : Under Rule 338 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly "A statement may be made by a Minister on a matter of public important with the consent of the Speaker but no question shall be asked at the time the statement is made." జీవన్ రెడ్డి గారు చాలా సీనియర్ సభ్యులు. మంత్రిగా పని చేశారు. వారంటే మాకు గౌరవం. దయచేసి మీకు ఈ అంశంపై మాట్లాడాలని ఉంటే వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఇంకో ఫామ్‌లో రండి. ఏ ఫామ్‌లో వస్తారో రండి, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది. దయచేసి మీరు ఇంకో ఫామ్‌లో, షార్ట్ నోటీస్ విధానంలో వస్తారా, ఏవిధంగా వస్తారో రండి, స్పీకర్ గారికి ఇవ్వండి, వారు టైమ్ అలకేట్ చేస్తారు. Governement is ready for discussion. కాంగ్రెస్ పార్టీ ఎల్.ఓ.పి గారి రిక్వెస్ట్ మేరకు నిన్న పద్దులపై చర్చని వాయిదా వేయడం జరిగింది. కావున, ఈ రోజు సభను సజావుగా జరగడానికి సహకరించండి.

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డి గారు మాట్లాడండి, పద్దులపై చర్చ జరగాలి.

(అంశం యొక్క ప్రాధాన్యత ఆధారంగా క్లారిఫికేషన్స్‌కు సమయం ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరడం జరిగింది.)

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి "మహిళ బలాత్కారానికి ప్రభుత్వానిదే బాధ్యత", "హోం శాఖ మంత్రి గారు రాజీనామా చేయాలి" అని నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డి గారు, మాట్లాడండి.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, ఈ సమస్య పై కాంగ్రెస్ పార్టి చర్చించాలనుకుంటే ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారిని ఇంకో ఫామ్‌లో రమ్మనండి. మీరు సమయం ఎప్పుడు కేటాయిస్తే అప్పుడు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ అంశంపై చర్చ నిజంగా జరగాలనుకుంటే, మీరు ఇంకో ఫామ్‌లోరండి, గౌరవ సభావతి గారు రేపంటే రేపు, ఎల్లుండంటే ఎల్లుండి, ఎప్పుడంటే అప్పుడు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఈ రోజు సభలో మాట్లాడటానికి కాకుండా సభను అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఇంకో ఫామ్‌లో రమ్మని దయచేసి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. చాలా విలువైన అంశాలు, పద్దుల మీద చర్చ జరగాల్సి ఉంది. నేడు చర్చించాల్సిన పద్దుల్లో కూడా హోమ్ డిపార్ట్‌మెంట్ ఉంది. ఇదే అంశంపై చిన్నారెడ్డి గారిని మాట్లాడనమనండి. Government is ready to answer. మీకు ప్రభుత్వం నుంచి సమాధానం రావాలనుకుంటే మీరే మాట్లాడండి. జీవన్ రెడ్డి గారు రోజూ పోడియంలోకి వచ్చి రచ్చ చేస్తున్నారు. మాజీ మంత్రులు ఈ విధంగా చేయడం సభా సాంప్రదాయాలకు విరుద్ధం, కాంగ్రెస్ పార్టీ సభలో చర్చ జరగాలని కోరుకోవడం లేదా? మైక్ ఇస్తాం మాట్లాడండి అని చెబుతుంటే పోడియంలోకి వస్తున్నారు. మీ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత

కుమ్ములాటలు ఉంటే వాటితో మాకు సంబంధం లేదు. మీలో ఎవరు మాట్లాడాలనుకుంటున్నారో వారు మైక్ తీసుకోండి. చిన్నారెడ్డి గారు మాట్లాడుతారా, జీవన్ రెడ్డి గారు మాట్లాడుతారా, భట్టి గారు మాట్లాడుతారా అనేది వారి ఇష్టం. పద్దుల్లో హోం శాఖ అంశం ఉన్నది. కావున, వారిని పద్దుల్లో మాట్లాడమనండి. వారు ఏం మాట్లాడినా దానికి సమాధానం చెబుతాము. Government is ready, వారిలో అంతర్గత విభేదాలు కనబడుతున్నాయి, చిన్నారెడ్డి గారు లేస్తున్నారు, జీవన్‌రెడ్డి గారు లేస్తున్నారు, మీలో మీరు మాట్లాడుకొని నిర్ణయించుకోండి. మాట్లాడుతామని నలుగురు సభ్యులు ఒకేసారి చేతులు లేపితే ఎలా, పద్దులపై ఎవరు మాట్లాడుతారు జీవన్‌రెడ్డిగారా, చిన్నారెడ్డి గారా అనేది మీరు నిర్ణయించుకోండి.

(పోడియం దగ్గర ఉన్న కొంత మంది కాంగ్రెస్ సభ్యులు స్టేట్‌మెంట్ గురించి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

(భట్టి విక్రమార్క గారిని ఉద్దేశించి)ఉపసభాపతి గా పనిచేసిన మీరే పొడియంలోకి వస్తారండి, ఇదేమి సంప్రదాయం, మంత్రులుగా పనిచేసినవాళ్లు, సభను నడిపించాల్సినవాళ్లు ఈ రకంగా పొడియంలోకి వస్తారండి. దయచేసి మైక్ తీసుకొని మాట్లాడండి. పద్దులపై కాంగ్రెస్ సభ్యులు ఏవరు మాట్లాడుతామంటే వారికి మైక్ ఇవ్వండి, వారికి ఇష్టం వచ్చినది మాట్లాడమనండి, వాళ్లనుకున్న సబ్జెక్ట్ మాట్లాడినా సమాధానం చెప్పడానికి మేము రెడి. నిన్న కూడా మీ వల్లనే సభా సమయం వృధా అయ్యింది. మీరు పద్దులపై చర్చ జరగొద్దని, గిలెటిన్ కావాలని కోరుకుంటున్నారా? మేము ప్రతి పద్దుపై చర్చ జరగాలని కోరుకుంటుంటే మీరు పద్దులు గిలెటిన్ కావాలని కోరుకుంటున్నారు. వారిని మాట్లాడమనండి. if thery are not ready, please give it to us. లేక పోతే మా పార్టీ సభ్యులు మాట్లాడటానికి రెడీగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్: జలగం వెంకట రావు గారు మాట్లాడండి. (కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి)

స్టేట్‌మెంట్‌పై మీకేమైనా వివరణ కావాలనుకుంటే నోటీస్ ఇవ్వండి. ఇంకో ఫామ్‌లో చర్చిద్దాం.

శ్రీటి. హరీష్‌రావు : అధ్యక్షా, వారిని మాట్లాడమనండి.

2.00 మ. (అంతరాయం)

శ్రీ జలగం వెంకట్ రావు (కొత్తగూడెం): అధ్యక్షా, రాష్ట్రశాసన సభలో ప్రవేశ పెట్టిన మూడవ బడ్జెట్ పద్దులపై .

(అంతరాయం)

మాకు వచ్చిన అవకాశం ఇచ్చారు. నేను పద్దుల గురించి మాట్లాడుతున్నాను. మీరు కూడా పద్దుల మీద మాట్లాడాలంటే మాట్లాడమని కోరుతున్నాము. మీరు పద్దుల మీద మాట్లాడతాను అంటే నేను కూర్చుంటాను. పెద్దలు చిన్నారెడ్డి గారు మాట్లాడితే మాట్లాడమనండి.

గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మన ప్రభుత్వం సామాజిక కోణంతో పెద్ద అడుగులు వేస్తోంది. Speaker Sir, Social Welfare has become popularity for the Government. The major policies of the present Government are designed to achieve universalism in the State. This broader perspective is aligned with definition of universalism as stated in the Human Development Report, 2014 which basically emphasizes on equal access to opportunities of building core capabilities. The case of universal provision of basic social service, health care, education, water supply, sanitation and public safety rest on the premise that all humans should be empowered to lead their lives, value and access to basic element of dignified life.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులకు నాదొక విజ్ఞప్తి. అందరూ సీనియర్ శాసన సభ్యులుగా ఉండి గౌరవ మంత్రులుగా, డిప్యూటి స్పీకర్‌గా పని చేసిన వారు, అనుభవజ్ఞులైన సీనియర్ శాసన సభ్యులు ఉన్నారు. ఇంతకు ముందు లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారు ఒక రూల్ కూడా చదివి వినిపించారు. సభలో ఒక మంత్రి స్టేట్‌మెంట్ చేసిన తరువాత చర్చ గాని, అనుబంధ ప్రశ్నలు గాని ఉండవని చాలా స్పష్టంగా చెప్పారు. రెండవది, మేడమ్ అరుణ గారు, మీరు ఫుల్ టర్మ్ మంత్రిగా పని చేశారు. మీరు వినాలి. ఇప్పుడు హోమ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన పద్దుల పైన చర్చ జరుగుతుంది. పద్దుల పైన మాట్లాడేటప్పుడు జీవన్ రెడ్డి గారు గాని, అరుణ గారు గాని, మహిళా సభ్యులు ఎవరైనా కూడా సమయాన్ని వృధా చేసుకుని, అటు మీ సమయాన్ని ఇటు సభ యొక్క సమయాన్ని వృధా చేసుకోవడం మంచిది కాదని నా విజ్ఞప్తి. నేను డిప్యూటి లీడర్ జీవన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు తెలియనిది కాదు. మీరు మాటి మాటికి పొడియంలోకి వస్తున్నారు. మీరు చాలా సీనియర్ నాయకులు. నేను లెక్చరర్‌గా ఉన్నప్పుడు మీరు ఎమ్ఎల్‌గా ఉన్నారు. మాటి మాటికి మీరు పొడియంలోకి రావడం నాకు మంచిగా అనిపించడంలేదు. రూల్స్ తెలుసుకుని సహకరించండి. పద్దుల మీద చర్చ ప్రారంభిద్దాము. హోమ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన

పద్దుల సమయంలో ఈ సంఘటనకు సంబంధించి మీరు చర్చించండని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(డిప్యూటి స్పీకర్ గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మేడమ్ డిప్యూటి స్పీకర్ : మీరు సీనియర్ సభ్యులు, స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్లు ఉండవని మీ అందరికీ తెలుసు. వెంకట్ రావు గారు మీరు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ జలగం వెంకట్ రావు : అధ్యక్షా, సామాజిక కోణంలో ముఖ్యమంత్రి గారు చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించడానికి మన ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉంది. మనకు రావాల్సిన రెవెన్యూ ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ రిలీఫ్ పద్దులపై మాట్లాడే అవసరం ఉంది. 60ఏళ్ల తెలంగాణ కల సాకారమయింది. ముఖ్యమంత్రి గారు ఎన్నికల్లో ముందస్తుగానే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించుకోడానికి కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని మాట్లాడడం జరిగింది. మా కొత్తగూడెంను కూడా జిల్లాగా చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల ఏర్పాటు అంశాన్ని పరిశీలించడానికి చీఫ్ సెక్రటరీగారి నేతృత్వంలో కమిటీ కూడా వేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అతి త్వరలోనే కొత్త జిల్లాలు, కొత్త మండలాల ఏర్పాటుపై చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. క్షేత్ర స్థాయిలో రెవెన్యూకి సంబంధించిన ఖాళీలు భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రభుత్వంలో పని చేస్తున్న అనేక మంది ఉద్యోగులకు వారు ఏ విధంగా పని చేయాలని ఒక ప్రొసీజర్ ఉండాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ శాఖను పెద్ద ఎత్తున కంప్యూటికీకరణ చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా భూములు, వాటి యొక్క రిజిస్ట్రేషన్ వివరాలు వివరంగా ఉండి రిజిస్ట్రేషన్ రికార్డులు అనుసంధానం కావాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా లేకపోవడం వలన చాలా మంది రెవెన్యూ రికార్డులను ట్యాంపర్ చేయడం, కోర్టుకు పోవడం ...

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, ఇదేమైనా పార్టీ ఆఫీసా లేక శాసన సభా, ఈ సభను గౌరవించడం కొంచెం అయినా అలవాటు చేసుకోండి. ఎల్ఓపిగారి చుట్టూ నలుగురు సభ్యులు పార్టీ ఆఫీసులో నిలబడినట్లు నిలబడడం ఏం సంస్కారం, ఏం పద్ధతి, దయచేసి కొంచెం ఆలోచించండి.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, అడగదలచుకున్న క్లారిఫికేషన్‌ను పద్దుల మీద మాట్లాడినప్పుడు ఒక సభ్యునికి సమయం ఇవ్వాలంటే ఒక అరగంట సమయం పడుతుంది. అప్పుడు సమయం ఇస్తామంటే ఇదే సబ్జెక్ట్ సభ్యుడు మాట్లాడతాడు. కానీ, 2-3 నిమిషాల్లో ఆ అంశానికి సంబంధించి ప్రభుత్వం నుండి క్లారిఫికేషన్ ఇస్తే అయిపోతుంది కదా. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించిందా? లేదా అనే విషయం క్లారిఫై చేయడానికి ఇంత సమయం ఎందుకు? మీరు సహకరించవచ్చు కదా.

శ్రీ టి. హరీష్ రావు : సర్, నిన్న కూడా హోమ్ శాఖ పద్దు ఉంది అంటే, హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ విషయంపై మీరందరూ చర్చ కోరినప్పుడు, ప్రభుత్వం ఎంతో హుందాగా ముందుకు వచ్చి నిన్న జరగాల్సిన చర్చను వాయిదా వేసుకుని పూర్తి స్థాయిలో ప్రభుత్వం చర్చించింది. కానీ, ప్రతిరోజు ఈ రకమైన పద్ధతిని తీసుకువచ్చి మొత్తం సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కే విధంగా, మేం ఏ విధంగా చెబితే సభ ఆ విధంగా నడవాలి అంటే ఎలా? సభలో 78మంది సభ్యులు ఉన్నారు. నిన్న మీరు మాట్లాడుతుంటే మా సభా నాయకులు ఎంతో హుందాగా ముందుకు వచ్చారు. మళ్లీ ఈరోజు అదే రకంగా బుల్డోజ్ చేసే కార్యక్రమాన్ని తేవడం మంచిది కాదు. పెద్దలు ఎల్ఓపి గారు అన్నట్లు మీ సభ్యులు ఇద్దరు మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. చిన్నా రెడ్డి గారిని గాని, జీవన్ రెడ్డి గారిని గాని మాట్లాడమనండి పద్దుల్లో క్లారిఫికేషన్ ఇవ్వడానికి మేము పూర్తి స్థాయిలో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

2.10 మ. శ్రీ జలగం వెంకటరావు : అధ్యక్షా, భూమి కుతాలపై రెవెన్యూ రికార్డ్స్‌పై రిజిస్ట్రేషన్స్‌ని రెండింటినీ అనుసంధానం చేయటంతో ముఖ్యంగా అనేక అవినీతులు జరుగుతున్నాయో.....

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మీరు పదే పదే సభను మేము డిస్టర్బ్ చేస్తున్నామంటున్నారు, సభను డిస్టర్బ్ చేయకుండా ఉండే విధంగా మీరు సహకరించాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకోవాలి. మీ పట్టుదల విషయం మాకు అర్థం కాలేదు. జరిగిన ఇన్సిడెంటుపై అనుమానం వచ్చిన దగ్గర క్లారిఫికేషన్ ఇచ్చి వాటిని నివృత్తి చేసుకునే విధంగా మనం సభను నడుపుకుందాం, లేదా క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఇచ్చి, ఇంతటితో దానిని పూర్తి చేయండి, లేక మాకు ప్రొటెస్ట్‌కి అవకాశం ఇవ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : జానారెడ్డి గారు మీకు తెలుసు. స్టేట్‌మెంట్‌పై క్లారిఫికేషన్స్ ఉండవు. పద్దులపై మాట్లాడండి.

శ్రీ టి.హరీష్ రావు : అధ్యక్షా, సభలో అందరికంటే సీనియర్ సభ్యులు, ఈ రాష్ట్రంలో ఎక్కువ కాలం మంత్రిగా పని చేసి అపారమైన అనుభవం కలిగిన వారు మీరు. ఎవరు పంతాలకు పోతున్నారు.

ఎవరు పట్టింపులకు పోతున్నారు. ఎవరు శాసన సభలో చర్చ జరగకుండా రచ్చ చేస్తున్నారో, ప్రజలు గమనిస్తున్నారు. Page No. 125 Paragraph No. 338. "A statement may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker, but no question shall be asked at the time of statement made." This is the rule position. హోంశాఖపై చర్చ జరుగుతోంది కనుక మీ పార్టీ తరఫు నుంచి మీరు ఏ అంశాన్ని మాట్లాడాలనుకుంటున్నారో, ఆ అంశంపై మాట్లాడి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం మీకు ఉన్నది. మరి ఎందుకు పట్టింపుకు పోతున్నారని లీడర్ ఆఫ్ అపొజిషన్ గారిని అడుగుతున్నాను. పంతానికి, పట్టింపులకి పోతున్నది ప్రభుత్వమా, ప్రతిపక్షమా? నిన్న మీరు పంతానికిపోయి పట్టింపుకు పోయి మొత్తం క్వశ్చన్ అవర్ గంట సమయాన్ని వృధా చేస్తే, ప్రభుత్వమే సభ జరపాలని ఒక మెట్టు దిగి నిన్న మీ కోరిక మేరకు చర్చను చేపట్టాము. దానిని ప్రజలు గమనించారు. ఈ రోజు మరల అదే పద్ధతిని అవలంబిస్తే ఇది మీ గౌరవానికి, మీ హుందాతనానికి, మీ సీనియారిటీకి తగదని నా విజ్ఞప్తి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, సమయాన్ని వృధా చేయకుండా మీరు కోట్ చేసిన రూల్‌లో డిబేట్ చేయవలసిన అవసరం లేదనేది అంశం. స్టేట్‌మెంట్ తరువాత నో డిబేట్. కాని మా అంశాలను నివృత్తి చేయడానికి క్లారిఫికేషన్ ఇవ్వమన్నాము. దానికి మీకు అంగీకరించక సభ సమయం వృధా అవుతుందనుకుంటే, మేము ఈ అంశంపై ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

2016-2017 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై - చర్చ

శ్రీ జలగం వెంకటరావు: అధ్యక్షా, అనేక అంశాలు క్షేత్ర స్థాయిలో ఏవైతే ఉన్నాయో, ఈ రికార్డులు కరెక్ట్‌గా ఉండవలసిన అవసరం ఉంది. రికార్డులు సరిగా లేకపోవడం వల్ల ప్రభుత్వం భూమికోసం కోర్టులకు వెళ్లి ప్రభుత్వ భూములు కాపాడుకోవడానికి అవస్థలు పడవలసి వస్తుంది. రెవెన్యూ యంత్రాగంలో కొంతమంది ఫోర్జరీలు చేసి రికార్డులను సృష్టించడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వైపరిత్యాలకు గురైన జిల్లా మా ఖమ్మం జిల్లా. మనరాష్ట్రంలో ఎన్‌డిఆర్‌ఫ్ బెటాలియన్‌ని ఏర్పరచాలని ముఖ్య మంత్రి గారిని అడుగుతున్నాను. ఎన్‌డిఆర్‌ఫ్ బెటాలియన్‌ని ఏర్పరచడానికి కొత్తగూడెంలో స్థలం ఉంది. వారితో మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియా మా గోదావరి పరీవాహక ప్రాంతం. అటువంటి ఫ్లడ్స్‌ను కాపాడ్డానికి, అదే విధంగా ఛత్తీస్‌ఘడ్, మధ్య ప్రదేశ్, తదితర ప్రాంతాల నుంచి అనుసంధానం చేసి ఫ్లడ్ రిలీఫ్ కార్యక్రమాలు చేయడానికి, ఎన్‌డిఆర్‌ఫ్ వారికి అనుకూలంగా ఉంటుందని మాట్లాడ్డం జరిగింది.

ఎండాకాలంలో కరవు కాటకాలు, రైతాంగం పడుతున్న ఇబ్బందులు ప్రకృతి వైపరిత్యాలను తట్టుకోవడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా నీటి ఎద్దడి గురించి చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ విషయం ఇంకా పెద్ద ఎత్తున చేపట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయానికి, త్రాగునీటికి ఎద్దడి ఉంది. మనకున్న నిబంధనల ప్రకారం బోరు వేసుకున్నా ఆ రైతు పొలం పాడైపోతుంది. కనుక దానికి కావలసిన నష్ట పరిహారం అడుగుతున్నారు. నష్టపరిహారం నిబంధనల కంటే ఎక్కువగా ఉంది. దానిని ఆలోచించి ఏ విధంగా ముందుకు తీసుకువెళతారో తెలపాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం "ఈ - ధరతి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా మా ఖమ్మం జిల్లాలో సర్వే అండ్ సెటిల్‌మెంట్ చేసి, జమాబంధీ బందోబస్తు కార్యక్రమాలు ఏవైతే చేయాలో వాటిని తీసుకోవలసిన అవసరం ఉంది. రెవెన్యూ రికార్డ్స్ కరెక్ట్‌గా లేకపోవడం వల్ల ఏజెన్సీ ఏరియాలో ట్రైబల్, నాన్ ట్రైబల్ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది, వీటిని దూరం చేయవలసిన అవసరం ఉంది.

జనాభా పెరుగుదలతో మారుతున్న ఆర్థిక సామాజిక పరిస్థితులు కారణంగా భూ కమతాలు రోజు రోజుకు తక్కువవుతున్నాయి, కనుక అధికంగా ఉపయోగంగా ఉండడం లేదు. మనకున్న కమతాలు చూస్తే దాదాపు 86శాతం కుటుంబాల్లో 2-2.5 ఎకరాల స్థలం మాత్రమే ఉంది. ఇటువంటి దానిలో వ్యవసాయం చేయడానికి, లాభాలు రావడానికి ఆ కుటుంబాలు మెరుగైన పద్ధతుల్లో పోవడానికి మనం చేసే కార్యక్రమాలు మార్చుకోవలసిన అవసరం ఉంది. వీటిని మార్చుకుంటూ భూ కమతాలను ఏకీకరణ చేయాలి. వ్యవసాయ శాఖ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, దేవాదాయ శాఖలతో కలిపి ఈ కార్యక్రమాలను చేపట్టాలి. గ్రామ స్థాయిలో చిన్న రైతాంగం కానీ, పెద్ద రైతాంగం కాని వ్యవసాయ

పరంగా ముందుకు వెళ్లాలి, లాభాలు గడించాలి, ఉత్పాదకత పెరగాలని ఆలోచిస్తున్నారే తప్పా, చిన్న చిన్న కుతాలతో వ్యవసాయం చేయడంతో ఖర్చులు ఎక్కువవుతున్నాయి. చిన్న పనులకు కూలి ఎక్కువ పడుతుంది. కొత్త యంత్రాలు వాడుకుంటూ, వ్యవసాయం మెరుగైన పరిస్థితుల్లో చేయాలి.

కమర్షియల్ ట్యాక్సెస్ విధానాలను గమనిస్తే, మన రాష్ట్రానికి దాదాపు 65శాతం రెవెన్యూ. కమర్షియల్ ట్యాక్స్ ద్వారా వస్తోంది. అనేక పద్ధతులను మిగతా రాష్ట్రాలు అవలంభిస్తున్నాయి. మన రాష్ట్రం కూడా కొత్త పద్ధతుల్ని అవలంబించకపోతే, రాష్ట్రానికి న్యాయంగా రావలసిన రెవెన్యూని మనం కోల్పోతాము. కనుక రెవెన్యూని కోల్పోకుండా ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఇప్పటికే పెట్టడం జరిగింది. ఇంకా అనేకం పెట్టవలసిన అవసరం ఉంది. గ్యాప్ అనాలిసిస్‌ని మూడు దశలుగా చేసుకోవలసిన అవసరం ఉంది. ఉన్న చెక్‌పోస్టుల్ని బలోపేతం చేసి రెవెన్యూ వస్తున్న దానిలోని లూప్‌హోల్స్ అన్నీ క్లోజ్ చేయవలసిన అవసరం ఉంది. గుజరాత్ రాష్ట్రంలో చూస్తే కంప్యూటరైజ్డ్ ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టును పెట్టి వంద శాతం వెహికల్ వెరిఫికేషన్ చేసుకోవడం వల్ల వారి ఆదాయం ఐదు రెట్లు పెరిగిపోవడం జరిగింది.

మన రాష్ట్రంలో దీనిని ఉపయోగించుకోవడం వల్ల మన ఆదాయం పెరగవలసిన అవసరం ఉంది. మహారాష్ట్రలో దీనిని ఉపయోగించి , పి.పి.పి. మోడల్ ద్వారా ఈ బార్డర్ చెక్‌పోస్టును, ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును పెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో ట్యాక్స్‌లు ఏ విధంగా వస్తున్నాయి, ఎంత రావాలి, ఏ విధంగా రాబట్టుకోవాలనే విషయాలపై గ్యాప్ అనాలిసిస్ చేసుకుని మెరుగైన పరిస్థితుల్లో వెళ్ల వలసిన అవసరం ఉంది.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాలపై జరిగింది. ముఖ్య మంత్రి గారు అహర్నిశలు కృషి చేసి మనకున్న నీళ్లను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, దాని ద్వారా గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ నదులపై కావలసిన ప్రాజెక్టులు, వాటి ద్వారా మన రాష్ట్రానికి, రైతాంగానికి వచ్చే లాభాలు, కుటుంబాలు ఆర్థికంగా ఏ విధంగా ముందుకు వస్తాయి. మన కుటుంబాలు అనేక విధాలుగా పైకి రావలసిన అవసరం ఉన్నది. మారుతున్న కాలంలో తల్లితండ్రులు, పిల్లల చదువుపై ఎంత డబ్బు ఖర్చు పెట్టడానికైనా సిద్ధం అవుతున్నారు. డబ్బులు కట్టడంతోనే వారి కష్టాలు గట్టెక్కవు, పిల్లలు కూడా అదే పట్టుదలతో కరెక్టుగా చదువుతున్నారా లేదా, కాలేజీకి వెళుతున్నారా లేదా? చెప్పే చదువు వీరికి అబ్బుతున్నదా లేదా చూడాలి. ముఖ్యంగా నా నియోజక వర్గంలో రెండు మున్సిపాలిటీలు, 2 మండలాలను చూస్తే 30వేలపైచిలుకు చదువుకున్న వారు నిరుద్యోగులుగా ఉన్నారు. వీరందరినీ ఒక పద్ధతిలో పెట్టి ముందుకు తీసుకు వెళ్లాలంటే చదువులు కరెక్ట్‌గా ఉండాలి. కుటుంబాలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే పిల్లలు కరెక్ట్‌గా చదవకపోతే ఆర్థికంగా ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. చాలా కుటుంబాలు హైదరాబాదులో ఒక స్టేటస్ మెయిన్‌టెయిన్ చేయడానికి ఇక్కడి పిల్లల్ని అక్కడ ఉంచి ఆర్థికంగా ఖర్చు పెట్టుకుని ఇబ్బంది పడుతున్నారు.

మిషన్ కాకతీయ కింద చెరువుల మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయి. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజక వర్గంలోని అతి పెద్ద చెరువైన సింగమపాలెం అనే చెరువు పనులు మిషన్ కాకతీయ-1లో చేపట్టడం జరిగింది. దీని ద్వారా 2,400ఎకరాల సాగులో ఉన్న భూమి 4,800 ఎకరాలకు చేయడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దాని ద్వారా రైతాంగానికి ముఖ్యంగా వ్యవసాయానికి సపోర్టు వస్తుందని దాని ద్వారా రెవెన్యూ జనరేషన్ ట్యాక్స్ బెనిఫిట్స్ ఏవైతే ఉన్నాయో, తప్పనిసరిగా వస్తాయని ఆశిస్తున్నాను.

ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అనేక విద్యుత్ కేంద్రాల నిర్మాణాలు జరుగుతున్నాయి. రైతాంగానికి 9గంటలు పగటిపూట వ్యవసాయానికి కరెంటు ఇవ్వడానికి కార్యక్రమం మొదలు పెట్టారు. దీనిలో ముఖ్యంగా నా నియోజక వర్గంలో ఉన్న కొత్తగూడెం థర్మల్ స్టేషన్ తెలంగాణ రాష్ట్రానికి గత 45-50సంవత్సరాలుగా 1970వ సంవత్సరం మొదలై ఇప్పటి వరకు వెలుగులు ఇస్తున్నది. అలాంటి విద్యుత్ కేంద్రంలో అదనంగా 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్ర నిర్మాణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.

2.20 మ. అదే విధంగా పినపాక నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారు దాదాపు ఒక సంవత్సరం క్రితం భద్రాది పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి ఆ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ మధ్యనే ఎన్‌విరాన్‌మెంట్ క్లియరెన్స్, పబ్లిక్ హియరింగ్స్ కూడా అయ్యాయి. ఆ తరుణంలోనే ఆ కార్యక్రమాలు పెద్ద ఎత్తున పూర్తి చేసుకొని రైతాంగానికి, మన కుటుంబాలకు, మన పరిశ్రమలకు ఇబ్బందులు లేకుండా కరెంట్ ఇవ్వడానికి తప్పనిసరిగా కార్యక్రమాలు చేపట్టాము. ముఖ్యంగా వ్యవసాయపరంగా చూస్తే దాదాపు 60 నుంచి 70శాతం దేశంలో కావలసినంత విత్తనాలు మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్పత్తి అవున్నాయి. దీన్ని ముందుకు తీసుకువెళ్లాలంటే ఇంకా అనేక కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉన్నది. సీడ్ ఇండస్ట్రీస్‌కు కావలసిన బెనిఫిట్స్‌ను కానీ, స్కీమ్స్ కానీ, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ చూసుకుంటే బాగుంటుంది.

విశ్వవిద్యాలయాలు మన రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డాయి. వెటర్నరీ, హార్టీకల్చర్ విశ్వవిద్యాలయాలకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఒక చక్కటి వైస్‌ఛాన్సిలర్‌ని ఎంపిక చేయవలసిన అవసరం ఉన్నది. ఈ విశ్వవిద్యాలయాలల్లో స్టాఫ్ కొరత కూడా చాలా ఎక్కువగా ఉన్నది. వాటిని కూడా భర్తీ చేయవలసినదిగా కోరుతున్నాను. నిజామాబాద్ జిల్లాలో ఒక చెరకు పరిశోధన కేంద్రాన్ని పెడతామని చెప్పారు. అది కూడా ఇంతవరకు ఆచరణలోకి రాలేదు. తెలంగాణలో భూకమతాలు చాలా చిన్నవి. ఈ చిన్న కమతాలతో వ్యవసాయం చేయడం చాలా కష్టం కాబట్టి వాటన్నింటిని కలిసి వ్యవసాయం చేద్దామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. వ్యవసాయం తర్వతనే పరిశ్రమలు, సేవారంగం ముఖ్యమైనది. ఒకప్పుడు సేవారంగం 10శాతం ఉండేది. ఇప్పుడు 60శాతం వరకు వచ్చింది. పరిశ్రమలు 28శాతం వరకు వచ్చాయి. వ్యవసాయం 12శాతంకు పడిపోయింది. ప్రైమరీ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తెలియజేస్తున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ సి.ధర్మారెడ్డి(పరకాల)ఃఅధ్యక్షా, ఈ రోజు రెవెన్యూ శాఖ పద్దుపై మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఎన్నో విసూత్నమైన కార్యక్రమాలు చేపట్టింది.' రైతులకు ఫారం10 ద్వారా పెట్టుకున్నటువంటి లాండ్స్‌కు ఆర్ఓఆర్ ద్వారా రిజిస్టేషన్‌ను పునరుద్ధరించాలి. రైతులకు సంబంధించిన పాస్ పుస్తకాలు వారికి అందక రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఎమ్ఆర్ఓల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు. బ్యాంక్‌లోన్స్ విషయంలో కూడా ఇబ్బందులు పడుతున్నారు. తడి భూములతోపాటు, మొట్టభూములకు కూడా శిస్తును కట్టే విధానం పెడితే బాగుంటుంది. ఇది రైతుకు సెక్యూరిటీగా ఉంటుంది. ఎందుకంటే ఈ రోజుల్లో భూకబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దానికి కూడా ఎంఆర్ఓ ఆఫీసులోని అధికారులు ఏదో విధంగా మానేజ్ చేసి వాళ్లకున్నటువంటి ఫామ్‌లల్లో పేర్లు మార్చి వేసి వారి పేరు మీద పట్టాలు ఇస్తున్నారు. ఈ విధంగా చేస్తే ల్యాండ్ పేర్లు కూడా మారే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. రెవెన్యూ ఆఫీసును, రిజిస్ట్రేషన్ ఆఫీసుతో అనుసంధానం చేయాలి. రెవెన్యూ ఆఫీసులో పేర్లు ఒక రకంగా ఉంటే రిజిస్ట్రేషన్ ఆఫీసులో మరో రకంగా ఉంటున్నాయి. రిజిస్ట్రేషన్ చేసుకొన్న 45రోజుల తర్వాత మనం ఎమ్ఆర్ఓ ఆఫీసులో ఆ ఫామ్‌ను సమర్పించవలసి ఉన్నది. అప్పుడు పాస్ బుక్ రావడానికి ప్రాసెస్ జరుగుతుంది. కొంత మంది ఆ ఫారమ్‌ను సమర్పించిన తర్వాత వారి పేర్లను కూడా మార్చడం జరుగుతున్నది. ఇలాంటి తప్పులు ఎమ్ఆర్ఓలు, ఆర్ఐలు చేస్తున్నారు. దీని మీద చర్య తీసుకొవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను. రైతులకు ఉన్న అన్ని పాస్‌బుక్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయాలి. ప్రతి రిజిస్ట్రేషన్ ఆఫీసుకు స్వంత భవనాలు ఉండే విధంగా చూడాలి. ఎ.పి.లో పాస్ బుక్‌లను తీసేవేసి 1బి ఖాతాలను తీసుకొని వచ్చారు. ఇక్కడ కూడా బ్యాంక్ లోన్స్‌కు సంబంధించిన, రిజిస్ట్రేషన్‌ను ఒకే చోట అంటే 1బి లో నమోదు చేసే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. పేద రైతులు రిజిస్టేషన్ చేసుకోవడానికి పాతరోజుల్లో బాండ్ పేపర్లలో రాసుకునే వారు. ఈ రోజు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వాళ్లకు కొంత సమయం ఇచ్చి మినిమమ్ 12శాతం అయినా ఖర్చు పెడితే మనకు రెవెన్యూ వస్తుంది. అటు పేద రైతులు రిజిస్ట్రేషన్స్ త్వరగా చేసుకునే అవకాశం ఉంటుంది. అసైన్డ్ భూమిని చాలా మంది రైతులు కొన్నారు. వారిలో కొంత మంది ఎస్.సి, ఎస్.టి, బి.సిలు ఈ లాండ్స్‌ను కూడా ఉన్నారు. దాన్ని రెగ్యులరైజ్ చేయవలసినదిగా కోరుతున్నాను. రైతులందరూ గుంట, రెండు గుంటలు, పది గుంటలు, ఎకరం భూముల దగ్గర గొడవలు ఎక్కువగా పెట్టుకొని హత్యలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతున్నది. దీని మీద మనం సానుకూలంగా స్పందించి సత్వరమే చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. 2014లోపు రైతులకు ఉన్న నీటిపన్ను బిల్లులు దాదాపు రూ.30కోట్లు ఉన్నాయి. ఆ బిల్లులన్నీ కూడా మాఫీ చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాను. ఎస్.సి, ఎస్.టి, భూమి కొనుగోలు పథకాన్ని ప్రత్యేక భూసేకరణ సెల్ ఆఫీసు, ప్రత్యేక అధికారిని పెట్టి వాళ్లకు కొంత మంది ఆర్.ఐలను ఇస్తే పనులు త్వరితగతిన పూర్తి అవుతాయి. గత సంవత్సర బడ్జెట్‌లో ఎస్.సి. ఎస్.టిలకు సంబంధించి పూర్తి స్థాయిలో నిధులను ఖర్చు చేయలేకపోయాము. ప్రతి విలేజ్‌కు ఒక విఆర్ఓ ఉండాలి.

3.50 మ. ప్రతి విలేజ్‌కు ఒక వి.ఆర్.ఓ. ఉండాలి. చాలా విలేజ్‌ల్లో వి.ఆర్.ఓ.లు లేరు. మండలానికి కనీసం ముగ్గురు నలుగురు సర్వేయర్లు ఉండాలి. సర్వేయర్లు కూడ లేరు. మిషన్ కాకతీయ పనులు చేసే దగ్గర, చెరువులు ఆక్రమించే దగ్గర, భూ కబ్జాలు జరిగే దగ్గర గాని సర్వే చేయడానికి సర్వేయర్లు లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. సర్వేయర్లను త్వరగా రిక్రూట్ చేస్తే బాగుంటుంది. జమా బంది ప్రతి సంవత్సరం ఉండేటట్లుగా, రైతులు

కొన్నవారు గాని, అమ్మిన వారు గాని రొటేషన్ చేసుకొనే విధంగా ఉండాలని కోరుతున్నాను. ప్రభుత్వ చెరువులు కుంటలకు సంబంధించిన శిఖం భూములు అన్యాక్రాంతం కాకుండా అలాగే ఇప్పటి వరకు అన్యాక్రాంతం అయిన భూములను కూడా తిరిగి వాపసు తీసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలి. చెరువులను పూడ్చి ప్లాట్లు చేస్తున్న వారి మీద చర్యలు తీసుకోవాలి.

రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో చాలా అవినీతి ఉంది. సామాన్యులు తమ పని కోసం వెళితే కొర్రీలు పెట్టి అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ ఫైళ్లను పక్కన పెట్టేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్ల ద్వారా వెళ్లి, వాళ్లకు పర్సంటేజీలు చెల్లిస్తే తప్ప పని కాదు. ఒక రైతు గాని సామాన్య మానవుడు గాని నేరుగా వెళితే అక్కడ పని జరిగే పరిస్థితి లేదు. ప్రభుత్వానికి చెల్లించే రిజిస్ట్రేషన్ చార్జీల కంటే ఎక్కువగా ఈ ఖర్చులు వచ్చే అవకాశం ఉంది. ఈ రేట్లను 10 శాతం ఫిక్స్ చేయాల్సిన అవసరం ఉంది. రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే అవినీతి కోట్ల రూపాయలలో ఉంటోంది. ప్రభుత్వం దీని మీద దృష్టి పెట్టాలి.

రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు 30 శాతం బడ్జెట్ వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వస్తోంది. ఈ వాణిజ్య పన్నుల నుంచి దాదాపు రూ.366 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు ఏకీకృత చెక్ పోస్టులు అయిదు సరిహద్దు చెక్‌పోస్టులు ఉన్నాయి. 26-02-2014 నాడు తెలంగాణ ప్రభుత్వం 7 సరిహద్దు క్రాస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. రెండు ఏకీకృత చెక్‌పోస్టులు నిజామాబాద్ లోని సాలూరు దగ్గర, ఆదిలాబాద్ జిల్లాలోని గోరఖ్ దగ్గర ఉన్నాయి.

వాణిజ్య పన్నులు, ఆబ్కారీ శాఖ, పౌరసరఫరాల శాఖ, అటవీ శాఖ, రవాణ శాఖ, పశు సంవర్ధక శాఖ మరియు భూగర్భ గనుల శాఖ అందరు కలిసి ఒకే చోట పని చేస్తున్నట్టుగా తెలుస్తోంది. సేల్స్ ట్యాక్స్‌కు ఇప్పటికి 12 డివిజన్లు ఉన్నాయి. ఇంకొక 8 డివిజన్లు పెంచాల్సిన అవసరం ఉంది. 20 డివిజన్‌లు కనుక ఉంటే ఎక్కడికక్కడ సెంట్రలైజ్ చేసి కంట్రోల్ చేసుకొనే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం వ్యాట్‌ను పటిష్టంగా సమర్థవంతంగా అమలు పరచడానికి ఎలక్ట్రానిక్ విధానాన్ని తీసుకొచ్చింది. అవి ఇ-రిజిస్ట్రేషన్, ఇ-రిటర్న్స్, ఇ-చెల్లింపులు, ఇ-వే బిల్లులు, సి.డి.ఎస్.లు ఇంకా ఇ-సి.డి.ఎస్. లు.

ఒక విషయం మీ దృష్టికి తీసుకు రాదల్చాను. ఈ ఇ-వే బిల్స్ లో బిల్స్ తీసుకొన్న తరువాత వారం రోజులలోపు క్యాన్సిల్ చేసుకొనే అవకాశం ఇంతకు ముందు ఉండేది. ఇప్పుడు కొన్ని తప్పులు జరుగుతున్నాయని క్యాన్సిల్ అనేది రెండు గంటలలోపే జరిగే విధంగా పెట్టారు. ఈ ఇ-వే బిల్ తీసుకొన్న రెండు గంటలలోపే నాకొద్దు నేను సప్లై చేయలేనుకొంటే క్యాన్సిల్ చేసుకొనే వీలును పెట్టారు. మొన్న వరంగల్ లో ఒక సంఘటన జరిగింది. సి.టి.ఒ. అను పట్టుకోవడం జరిగింది. ఒకే వే-బిల్ మీద మూడు నాలుగు చోట్లకు రవాణా జరుగుతోంది. ఒక వే-బిల్‌ను ప్రింట్ తీసుకున్నాక దాన్ని ఎం.ఎస్.వర్డ్ లో కాపీ చేసి పేరు మార్చి మళ్లీ కలర్ ప్రింట్‌గా తీసుకొని దాన్నే మూడు, నాలుగు చోట్లకు రవాణా చేస్తున్నారు. దీని వల్ల ట్యాక్సేషన్ చాలా ఇబ్బందికరంగా మారుతోంది. దీన్ని గౌరవ మంత్రివర్యులు నోట్ చేసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. వే-బిల్స్ ప్రింట్ తీసుకొని క్యాన్సిల్ చేయడమే కాకుండా 2 గంటల సమయమే పెట్టడం వల్ల కూడా చాలా మందివి వే-బిల్స్ సి.టి.ఒ. ల దగ్గర పందల కొద్ది పెండింగ్‌లో ఉన్నాయి. అవి రవాణా చేస్తున్నట్టుగా ఓ పక్క చూపిస్తూనే మరోపక్క క్యాన్సిల్ చేయకుండా పెండింగ్ లో ఉన్నాయని చూపిస్తున్నారు. ఈ విషయాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఈ రోజుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్ కూడా బాగా జరుగుతోంది. తెలీకుండానే రోజుకు కొన్ని వందల కోట్ల టర్నోవర్ జరుగుతోంది. ఇళ్లలో కూర్చొని ఆన్‌లైన్ లో బుక్ చేసుకోవడం ద్వారా దానికి ట్యాక్స్ లేకుండా డైరెక్ట్‌గా వస్తు తయారీదారు నుంచో లేదా ఉత్పత్తిదారు నుంచో వచ్చే అవకాశం ఉంది. దాన్ని ఏ విధంగా కంట్రోల్ చేస్తే బాగుంటుంది, ఏ విధంగా ఆదాయం పెంచుకుంటే బాగుంటుందని ఆలోచించాలి. రెవెన్యూ పెరగడానికి వ్యాట్‌ను జనరల్‌గా 5 శాతం పెట్టాము. అగ్రికల్చర్ కమోడిటీస్ మీద 5 శాతం, ఎలక్ట్రికల్ గూడ్స్, సానిటరీ గూడ్స్, ప్లైవుడ్స్, కాస్మటిక్స్ మరియు ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ అన్నిటి మీద 14.5 శాతం వ్యాట్ పెట్టుకున్నాము. దీనికి వ్యాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

సంవత్సర ఆదాయం రూ.50 లక్షలు కంటే తక్కువ ఉన్న వాళ్లకు తెలంగాణ రాష్ట్రంలో వృత్తి పన్ను క్రింద రూ.1,250, సంవత్సర ఆదాయం రూ.50 లక్షలు పైన ఉన్న వాళ్లకు రూ.2,500 చేశారు. థియేటర్లు మరియు సినిమాలకు సంబంధించి ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ గాని లగ్జరీ ట్యాక్స్ గాని రూ.500 పెట్టారు. ఔట్ ఆఫ్ స్టేట్స్ నుంచి వచ్చే వాటికి మొత్తం ట్యాక్స్ కలెక్షన్ 14.5 శాతం పెట్టారు. బార్డర్ చెక్‌పోస్ట్‌ల దగ్గర పెట్టిన సి.సి. కెమెరాలను డైరెక్ట్‌గా సెంట్రలైజ్ చేసి అనుసంధానం చేయాల్సిన అవసరం ఉంది. వేరే రాష్ట్రాలకు వెళ్లడానికి బార్డర్ ట్రాన్సిస్ పాస్‌లు కూడా పెట్టారు. కాని అక్కడ చాలా వరకు మోసాలు జరుగుతున్నాయి. డూప్లికేట్ వే-బిల్ ఇవ్వడం వల్ల అక్కడ మేనేజ్ చేసుకొని పాస్ తీసుకోవడం ద్వారా అది లెక్కలోకి రాకుండా పోయే అవకాశం ఉంది.

మిర్చి ఎక్స్‌పోర్ట్ చేస్తే దాదాపు ట్యాక్స్ లేదు. కాని ఇక్కడికిక్కడ లోకల్‌లో మనం ట్యాక్స్ కట్టాల్సిన అవసరం ఉంది. మిర్చి బయటకు వెళ్లేటప్పుడు ట్యాక్సస్‌లో స్టేట్ దాటి వచ్చినట్టుగా బిల్లులు పెడుతున్నారు. ఇక్కడికిక్కడే ట్యాక్స్‌లు లేకుండా అమ్ముకుంటున్నారు. ఒక లారీలో రూ.15 నుండి 18 లక్షల వరకు లోడ్ ఉంటే, దాన్ని రూ.5 లక్షల ధరే చూపిస్తున్నారు. ఇది చాలా విలువైన అంశం. సేల్స్ ట్యాక్స్ వాళ్లు కొంచెం జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉంది. నేను సూచనలు మాత్రమే చేస్తున్నాను. ఈ ట్యాక్స్ ల ద్వారా వరంగల్‌లో మొన్న మా సి.టి.ఒ. లు పట్టుకున్న రిపోర్ట్ గురించే నేను మీకు చెబుతున్నాను. ఇవన్నీ తెలంగాణ ప్రాంతం అంతటా కూడా జరుగుతున్నాయి. వీటి వల్ల ఆదాయ మార్గాలు తగ్గిపోకుండా ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు వ్యాట్‌కు వెళ్లకుండా చాలా మంది టి.ఒ.టి.కు వెళుతున్నారు. టి.ఒ.టి.లో రూ. 50 లక్షల వరకు ఒక శాతం ఉంది. రూ. 50 లక్షల పైన అయితే 5 శాతం ఉంది. రూ. 50 లక్షల పైన 5 శాతం ఉందనేసరికి ట్యాక్స్ చాలా కట్టాల్సి వస్తుందని చెప్పి చాలామంది 50 శాతం లేదా రూ. 50 లక్షల లోపే టర్నోవర్ చూపిస్తున్నారు. దొంగ లెక్కలు చూపిస్తూ ఈ రోజు చాలా మంది వ్యాపారాలు చేసుకుంటున్నారు. చాలా మందికి వ్యాట్ రిజిస్ట్రేషన్ కూడా లేదు. టి.ఒ.టి. లో లేరు. కనీసం లైసెన్స్ కూడా లేకుండా వ్యాపారాలు చేస్తున్నారు. దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మాన్యుఫాక్చరింగ్ యూనిట్స్‌కు కూడా వ్యాట్ తీసుకోవాలి. మాన్యుఫాక్చరింగ్ యూనిట్స్ టి.ఒ.టి.లో ఉండి మా టర్నోవర్ రూ. 50 లక్షలే ఉంది, రూ. 50 లక్షల లోపే ఉందని చూపిస్తున్నారు. చాలా మంది ఈ విధంగానే చేస్తున్నారు. కొంతమంది 2,3 నెలలు ఈవిధంగా చేయడం లేదా ట్రేడింగ్ బిజినెస్ 2, 3 నెలలు చేయడం, 2 3 నెలల తరువాత రూ. 50 లక్షలు దాటుతుందని తెలయగానే కొత్త ఫామ్‌ను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోంది. ఇంతకుముందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తే ఆఫీస్ కు వెళ్లి సంబంధిత ఆఫీసర్ వద్దకు వెళ్లి చేసుకునేవారు. ఆన్‌లైన్ రావడం ద్వారా ఎవరికి వారే ఇళ్లల్లో కూర్చొని లైసెన్స్ అప్లై చేసుకోవడం, తీసుకోవడం దాని ద్వారా దొంగ లెక్కలు చూపించడం జరుగుతోంది. దీన్ని రెగ్యులరైజ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ముఖ్యంగా బోర్డర్ నుంచి వచ్చేవి ఏవైతే ఉన్నాయో రోజూ జీరో దందాల ద్వారా జరుగుతున్నాయి. ఔట్ ఆఫ్ కంట్రీ నుంచి స్మగుల్డ్ గూడ్స్, ఇప్పుడైతే ఎలక్ట్రానిక్ గూడ్స్ ఉదాా ఫ్రిడ్జ్‌లు, టి.వి.లు ఇవన్నీ కూడా బయట చైనా నుంచి గాని వేరే కంట్రీ నుంచి గాని షిప్ యార్డ్‌లకు నేరుగా వస్తున్నాయి. మద్రాసు కర్ణాటక ఇటు బాంబే నుంచి కూడా నేరుగా బస్సులలో వస్తున్నాయి. ఈ రోజు ట్రాన్స్‌పోర్ట్ చేసే బస్సులు రెండు మూడు టన్నుల ఎలక్ట్రానిక్ గూడ్స్ ను జీరో దందా ద్వారా తీసుకొస్తున్నాయి. ముఖ్యంగా కేశినేని ట్రాన్స్‌పోర్ట్, దివాకర్ ట్రాన్స్‌పోర్ట్, కాళేశ్వర ట్రాన్స్‌పోర్ట్ ఈ ట్రాన్స్‌పోర్ట్ లకు సంబంధించిన బస్సుల్లో డైలీ మార్నింగ్ 2,3 టన్నుల సరుకులు దిగుతున్నాయి. అవి టోటల్ జీరో గా వచ్చే అవకాశం ఉంది. అవి పన్నులు ఏ మాత్రం కట్టడం లేదు. వాటిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు షాపింగ్ మాల్స్ పెద్ద ఎత్తున వస్తున్నాయి. రిలయన్స్, స్పెన్సర్, డీ-మార్ట్ ఏదైనా సరే ఒకే లైసెన్స్ మీద ఎన్ని బ్రాంచ్‌లైనా పెట్టుకోవచ్చు అని ఉంది కాబట్టి ఒకే లైసెన్స్ మీద చాలా బ్రాంచీలు పెడుతున్నారు. అన్ని బ్రాంచెస్‌లో సపరేట్‌గా లెక్కలు చూపిస్తున్నారా, పన్నులు సరిగ్గా వస్తున్నాయా లేదా అని చూడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వాటి మీద 14.5 శాతం పన్ను పడుతోంది.

4.00 సా. ఈ రోజు చిన్న చిన్న దుకాణాలు నడవకుండా పెద్ద షాప్స్, షాపింగ్ మాల్స్ నడుస్తున్నాయి. వాటి నుండి ట్యాక్స్ కలెక్షన్ సరిగా రావడం లేదు. దీని విషయమై సంబంధిత మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు వాణిజ్య శాఖా మంత్రిగారికి బెల్లం వ్యాపారం ఉండేది. అప్పుడు బెల్లం, షుగర్‌కు సంబంధించి ట్యాక్స్ లేకుండా చేశారు. తరువాత షుగర్‌కు మాత్రమే ట్యాక్స్ పెట్టారు. బెల్లానికి ట్యాక్స్ లేదు. బెల్లం వ్యాపారంలో జీరో ట్యాక్సు ఉండేది. అందువల్ల వ్యాపారం ఎక్కువగా చేస్తున్నారు. బెల్లం ద్వారా గుడుంబా పెద్ద యెత్తున తయారు చేస్తున్నారు. దానికి కూడా ట్యాక్స్ వేస్తే బాగుంటుందని సూచన చేస్తున్నాను. బెల్లం వ్యాపారంలో అవినీతి పెద్దయెత్తున జరుగుతుంది. దానికి తప్పకుండా ట్యాక్స్ వేయాలని సూచిస్తున్నాను.

వ్యాట్ రూ.27860 కోట్లు ఫిబ్రవరి వరకు వచ్చాయని చూపిస్తున్నారు. మార్చికి రూ.30వేల కోట్లు వస్తాయని చూపిస్తున్నారు. నేను చెప్పిన విధానం చేస్తే రెవిన్యూ పెరుగుతుంది. ట్యాక్సులు పెరుగుతాయి. జీరో దందా తగ్గుతుంది. ముఖ్యంగా యానాంలో ట్యాక్సు లేదు. యానాంలో బిల్లులు పెట్టుకొని ఇక్కడ నుండి పోతూ పోతూ వరంగల్, ఖమ్మంలో ఎక్కడంటే అక్కడ మధ్య మధ్యలో దించుకుంటూ వెళుతున్నాయి. వారు ట్యాక్సు లేదని చెబుతున్నారు. మన రాష్ట్రానికి వచ్చే ట్యాక్సు పోతుంది. సంబంధిత మంత్రిగారు పరిశీలించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు వ్యవసాయం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వ్యవసాయ

రంగంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేశారు. రైతులకు కరంటు విషయంలో ఉపయోగకరంగా పనులు చేస్తున్నారు. ఆ భాగంలో 40వేల చెరువులు గుర్తించి దశల వారీగా పూర్తి చేయడం జరిగింది. రైతులు ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు కరంటు విషయంలో ఇబ్బంది ఉండేది. అంతకుముందు రైతు ఎప్పుడు బావి దగ్గరకు వెళ్లాలో తెలియని పరిస్థితి ఉండేది, ఎప్పుడు ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. నిన్నటి వరకు నాణ్యమైన ఆరు గంటలు కరెంటు ఇచ్చాము. తొమ్మిది గంటలు కరంటు ఇస్తామని చెప్పాము. నాణ్యమైన కరంటు ఇస్తే చాలా ఉపయోగంగా ఉంటుందని తెలియ చేస్తున్నాను. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని కోటి ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రతిపాదన చేసుకున్నాము. రైతులు ఈ రోజు అన్ని రకాలుగా వ్యవసాయం చేయాలని ఉద్దేశ్యముతో పోతున్నారు. ముందుకు ముఖ్యమంత్రిగారు సంవత్సరానికి రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టాలని వారు ఫోర్స్‌బుల్‌గా అధికారులకు చెప్పి చేయించడం చాలా సంతోషంగా ఉంది. అలాగే వ్యవసాయాన్ని వినూత్నంగా, కొత్త టెక్నాలజీతో చేయాలనే ఉద్దేశ్యముతో రైతులకు కూడా కొంత ట్రెయినింగ్ ఇచ్చి పాలీహౌస్, గ్రీన్ హౌస్ కల్టివేషన్ కోసం సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. మనం దానిని ప్రోత్సహించాలి.

చిన్నారెడ్డిగారు అన్నట్టుగా, ప్రతి గ్రామానికి స్కూల్‌ని ఏర్పాటు చేస్తున్నాం. పిల్లలు ఎక్కువ మంది రాకపోయినా ఎడ్యుకేషన్ ఇవ్వాలని ముగ్గురు, నలుగురుకి జీతాలు ఇచ్చి టీచర్సును పెడుతున్నాము. ఈ రోజు ఇన్ని రకాలుగా చేస్తున్నా గ్రామాలు అభివృద్ధి చెందడం లేదు. రైతులు బలోపేతం చెందాలంటే ప్రతి గ్రామానికి ఒక అగ్రికల్చర్ ఆఫీసర్ ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నాలుగైదు గ్రామాలకు, మండలానికి ఒక ఎడిఏ ఉంటేనే ముందుకు పోగల్గుతాం. ఈ రోజు భూసార పరీక్షలు చేసే కిట్సును ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి. దాని ద్వారా రైతులకు అన్ని రకాలుగా ఉపయోగం ఉంటుంది. మొన్న ట్రాక్టర్సు ఇచ్చారు. ఈ రోజు చాలామంది అమ్ముకున్నారని కొంతమంది సభ్యులు అన్నారు. గత ప్రభుత్వం కాలేజీల్లో చదువుకునే వారిని ఆదర్శ రైతులుగా నియమించింది. ఇల్లు లేని వారికి ఇల్లు, బంగళా ఉన్న వారికి కూడా ఇళ్లు ఇచ్చారు. ట్రాక్టర్లు ఎక్కడా అమ్ముకోకుండా వ్యవసాయానికి ఉపయోగపడుతుందని రైతులకు ట్రాక్టర్లు ఇచ్చారు. నా సూచన ప్రకారం 25 శాతం ఇవ్వడం అనేది వాస్తవం కాని ఏదో ట్రాక్టర్లు ఇవ్వడంలో అవినీతి జరిగిందనేది ఎక్కడా లేదు. దీనిని తప్పకుండా వారు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు వ్యవసాయ కళాశాలలో మా వరంగల్‌కు వచ్చినప్పుడు మన ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాలో అగ్రికల్చర్ కాలేజీ పెడతామని చెప్పారు. దానిని త్వరగా పెట్టేలా చర్యలు తీసుకోవాలి. అది ఎప్పటి లోగా పూర్తి చేస్తారో మంత్రిగారు చెప్పాలి.

ఎరువులపై సబ్సిడీ అని అన్నారు. సబ్సిడీ ఇచ్చేకన్నా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందే నిర్ణయించే విధానం ఉండాలి. ఆ రైతు పండించుకునే పంటకు ముందే గిట్టుబాటు ధర నిర్ణయిస్తే బాగుంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొని రైతు విత్తనం నాటే ముందు, ఈ పంటకు ఈ రేటు ఉంటుంది, ఈ పంటకు ఎంత రేటు వస్తుందనే అవగాహన రైతుకు ముందే ఉంటుంది. దానిని ప్రభుత్వం తరపున రేటు డౌన్ అయినప్పటికీ ఆ రేటు సబ్సిడీ ద్వారా ఇవ్వవలసిన అవసరం లేదు. వాళ్లు కొనుక్కునే వస్తువులకు సబ్సిడీ ఏమీ ఇవ్వక్కర లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎంత ఉంటుందో దానిని మనం ఖచ్చితంగా తెలపవలసిన అవసరం ఉంటుందని మీద్వారా కోరుతున్నాను.

ఇజిఎస్ కూలీలున్నారు. రైతులకు అనుసంధానం చేస్తే రైతులు చాలా హ్యాపీగా ఉంటారని, ఈ రోజు అందరం పదే పదే చెబుతున్నాము. పత్తి ఏరాలన్నా, మిర్చి ఏరాలన్నా, మక్కలు కోయాలన్నా కూలీలు దొరకడం లేదు. కూలీలను, రైతులకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్)ఃఅధ్యక్షా, చర్చకు సంబంధించిన విషయాలలో రెవిన్యూ సివిల్ సప్లైస్, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్సెస్, ట్రాన్స్‌పోర్ట్, అడ్మినిస్ట్రేషన్, హోమ్, అగ్రికల్చర్, యానిమల్ హజ్‌బెండరీ, ఫిషరీస్ శాఖలకు సంబంధించిన పద్దులపై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

ప్రతి శాఖ కూడా చాలా కీలకమైంది. ప్రజలతో చాలా ఎక్కువగా సంబంధం కలిగిన శాఖలు. అన్ని శాఖల పద్దులపై కలిపి ఇప్పుడే మాట్లాడాలంటే సమయం సరిపోదు. కాబట్టి కొన్ని శాఖలకు పరిమితమై మాట్లాడుతున్నాము.

ఈ రోజు మన వార్షిక బడ్జెట్ యొక్క ఆదాయంలో ఎక్సైజ్ శాఖ నుండి చాలా పెద్దయెత్తున ఆదాయాన్ని సమకూర్చుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో ఈ శాఖను వినియోగించుకుంటున్న విషయాన్ని మనం చూస్తున్నాము. వైన్ షాపుల సంఖ్యను గత రెండు ఆర్థిక సంవత్సరాల కంటే ఈసారి చాలా ఎక్కువగా పెంచుకొని ముందుకు పోయారు. అలాగే బార్లను కూడా విపరీతంగా పెంచుకుంటూ పోయారు. ప్రతి గ్రామంలో బీరు అందేలా, నగరంలో బార్లు పెట్టేలా ఒక ప్రత్యేకమైన ఎక్సైజ్ పాలసీని

తీసుకు వచ్చి మద్యం అందరికీ అందేలా ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేస్తున్నట్టుగా ఈ రోజు మనకు కనపడుతుంది. ఆ రకంగా ఆదాయం పెంచుకుంటూ పోతే మరొక వైపున బెల్టు షాపులనేవి ఉండవు అని చెప్పి గత రెండు సంవత్సరాల నుండి ఈ శాఖపైన చర్చ జరిగినప్పుడు రెండు సందర్భాలలో కూడా ఎక్సైజ్ శాఖా మంత్రిగారు చాలా స్పష్టంగా బెల్టు షాపు అనేది నడవనివ్వకుండా చేస్తామని పదేపదే చెప్పారు. ప్రతి మద్యం షాపుకు అనుబంధంగా కనీసం పది దాకా బెల్టు షాపులు పెడుతున్న మాట వాస్తవం. ఆ రకంగా అమ్మకాలను Beer at your door steps అనే రీతిలో అందిస్తున్న అంశం వాస్తవమైన విషయం. దానిని నియంత్రించవలసిన కర్తవ్యం ఈ ప్రభుత్వం పైన ఉందని నేను భావిస్తున్నాను.

4.10 సా. అధ్యక్షా, నగరంలో కూడా కల్లు కాంపౌండ్లను ఈ ప్రభుత్వం తెరుస్తోంది. భూమిని కేటాయించాలని పాత సొసైటీల వారు, కొత్త సొసైటీల వారు ఎప్పటి నుండో అడుగుతున్నారు. చెట్ల పెంపకం కొరకు కావలసిన భూమిని కేటాయించమని కోరుతున్నప్పటికీ, అందుకు అయిదు ఎకరాలు ఇవ్వడానికి ప్రభుత్వం మాత్రం ముందుకు వస్తున్నటువంటి దాఖలాలు లేవు. చెట్లు బాగా పెంచడం కోసం చేస్తున్నటువంటి ప్రయత్నాలు, భూమి ఇస్తున్నటువంటి ప్రయత్నాలు చాలా తక్కువగా ఉన్నాయని భావించవలసి వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు, మూడు సందర్భాలలో, ఈ మిషన్ కాకతీయ పనులను ప్రారంభించినట్లయితే, ఆ చెరువు గట్ల మీద తాడి చెట్లను, ఈత చెట్లను పెంచడానికి ప్రయత్నం చెయ్యాలని ఆ విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. ఇంకా చెట్లను పెట్టినట్లు ఎక్కడా కనపడడం లేదు. శాంతిభద్రతలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, అనారోగ్యానికి సంబంధించిన విషయంలో మద్యం మహమ్మారి లాగ తయారై అనేక దుర్వ్యసనాలకు, ఇబ్బందులకు ప్రధాన పాత్ర అవుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తించాలి. ఒకవైపు మద్యం ద్వారా వస్తున్నటువంటి ఆదాయం రూ.25 వేల కోట్లు ఉంటే, మరొక వైపు ఈ మద్యానికి బానిసలై, పేద బడుగు, దళిత, గిరిజనులకు సంబంధించిన సోదరసోదరీమణులు అనేక రకాలుగా ఆరోగ్యాన్ని పాడుచేసుకొని వైద్యం మీద పెడుతున్న ఖర్చు ఇంకా ఎక్కువగా ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

మద్య నిషేధానికి సంబంధించిన ప్రచార విషయంలో కేవలం నాలుగు కోట్ల రూపాయలు కేటాయించారు. దాంట్లో కనీసం రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు. మద్యం మహమ్మారికి సంబంధించిన వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేయవలసిన అవసరం ఉంది. అందరి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉంది. అనేక నియమనిబంధనలు ఉన్నప్పటికీ, కొత్తగా బార్స్ షాప్స్‌కి శాంక్షన్ ఇచ్చేటప్పుడు నియమనిబంధనలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. నియమనిబంధనలను అమలు చేస్తున్న దాఖలాలు లేవు. పౌరసరఫరాలకు సంబంధించిన విషయానికొస్తే, పేదరికంలో ఉన్నటువంటి ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోడం కోసం పౌరసరఫరాలకు సంబంధించిన శాఖ ఈ రేషన్ షాపులను ఏర్పాటు చేసుకున్న విషయం మనకు తెలుసు. గతంలో బియ్యం, పప్పు, నూనె, పంచదార, సమయాన్ని బట్టి మార్కెట్‌లో ధరలు ఆకాశాన్ని అంటినప్పుడు ఆయా వస్తువులను సరఫరా చేయడం కోసం ఈ రేషన్ షాపులను ఉపయోగించే పరిస్థితి ఉండేది. ఈ మధ్య కాలంలో రేషన్ షాపుకు వెళ్లి అక్కడ అందుబాటులో ఉండేటువంటి వస్తువుల విషయమై గమనిస్తే, బియ్యం, పప్పులు, నూనె, పంచదార అదే విధంగా మిగతా వస్తువులు లభ్యమవ్వడం లేదు. దానికి కారణం గుర్తించారా? ఏ విధమైన నిర్ణయం తీసుకున్నారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని విద్యార్థుల కోసం ప్రవేశపెట్టారు. రేషన్ షాపు ద్వారా ఇచ్చే, ఆ బియ్యాన్ని, సరుకులను అక్రమంగా డీలర్లు అమ్ముకుంటున్నారు. బియ్యానికి సంబంధించి ఇలా ప్రతి నిత్యం జరుగుతుంది. ఇది వాస్తవం. ఒక రేషన్ షాపుకి సంబంధించి ఒక వ్యక్తి ఆ విధంగా పట్టుబడిన తరువాత, కేసు బుక్ చేసిన తరువాత పౌరసరఫరా శాఖ చట్టం ప్రకారం అతన్ని కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా శిక్షించినప్పటికీ, వారం రోజుల తరువాత మళ్లీ ఏదో ఒక అధికారి స్థాయిలో స్టే తెచ్చుకొని మళ్లీ అక్కడే షాప్స్‌ను ప్రారంభిస్తున్నారు. ఈ రకంగా ఉండడం వల్ల రేషన్ షాపు డీలర్‌కు భయం లేకుండా పోయింది. ఎక్కడైనా ఈ విధంగా పట్టుబడితే, వారిని కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. ఆరోగ్యశ్రీ పథకం తెల్ల రేషన్ కార్డుతో లింక్ అయిన విషయం మనకు తెలుసు. కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత సకల జనుల సర్వే జరిపిన తరువాత ఈరోజుకీ చూసినట్లయితే కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది మంది వేచి చూస్తున్న సందర్భం ప్రతి నియోజకవర్గంలో ఉంది. నగరంలో, నగర శివారుల్లో ఇంకా ఎక్కువ ఉందని మనవిచేసుకుంటున్నాను. కాబట్టి ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వవలసిన అవసరం ఉంది. వైట్ రేషన్ కార్డులు ఉన్నటువంటివారిని, ఆరోగ్యశ్రీకి ముడిపెట్టి, ఆ పథకాన్ని ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉంది. ఆ రకంగా ఆరోగ్యశ్రీ కార్డులు కూడా

ఇవ్వవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. ఆహారభద్రతకు సంబంధించిన విషయంలో పారదర్శకంగా ఉండవలసిన అవసరం ఉంది. ఆహార భద్రత కార్డు ఉన్నవారు, సంబంధిత రేషన్ షాపుకు వెళ్తే, ఇక్కడ వివరాలు కనపడడం లేదు, ఎంట్రీ లేదు, మళ్లీ రావాలని అంటున్నారు. సివిల్ సప్లైస్ ఆఫీస్‌కు వెళ్తే, నీకు ఆహార భద్రత కార్డు ఉంది, నువ్వు రేషన్ షాపుకు వెళ్లు, ఎందుకు ఇవ్వరు అని చెబుతున్నారు. ఆ విధంగా మళ్లీ షాపుకు వెళ్తే, మళ్లీ చూద్దాము, కోటా ఇంకా నీ పేరుతో రాలేదు, వచ్చే నెల రా అంటున్నారు. అలా నెల దాటిపోతలుంది. ఆ రకంగా కోటాను దాటపెడుతున్న విషయం మనకు కనబడుతుంది. కార్డుకు సంబంధించిన సరుకులు అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులను అధిగమించవలసిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బోగస్ కార్డులకు సంబంధించిన విషయం అధ్యక్షా. ప్రతి కొత్త ప్రభుత్వం, బోగస్ కార్డులను తీసివేస్తుందని డీఎస్ఓలకు ఆదేశాలిచ్చారు. బోగస్ రేషన్ కార్డులను హ్యాండోవర్ చేసుకుంటున్నారు. రేషన్ కార్డుల జారీ విధానంలో జవాబుదారీతనం చెయ్యాలి. రేషన్ కార్డుల జారీ విషయంలో అక్రమాలు జరగకుండా ఉండాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

4.20 సా. ఆ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

ఇకపోతే వ్యవసాయానికి సంబంధంచి రైతు లేనిదే రాజ్యం లేదని, రైతే దేశానికి వెన్నెముక అని పెద్దలందరూ కూడా అంటుంటారు. రైతులకు సంబంధించిన విషయంలో మన తెలంగాణ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీని ప్రకటించింది. రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయం కూడా మనందరికీ తెలిసినదే. రుణ మాఫీని ప్రకటించి అమలుకొరకు వేచి ఉంటుంటే ఇంకొకవైపున ఉచిత విద్యుత్‌ను గత ప్రభుత్వాల నుంచి కొనసాగింపుగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నా గత రెండు సంవత్సరాల కాలంలో 2,500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఈ సభలో రైతుల ఆత్మహత్యలపైన చర్చించినా, రైతులకు భరోసా కల్పించినా, ఆత్మవిశ్వాసం పెంపొందించే విషయంలో ఎన్ని చర్యలు తీసుకున్నా వారిలో ఆత్మవిశ్వాసం కల్పించలేకపోతున్నాం. మనం అన్ని రకాలుగా సహకరిస్తామని ప్రభుత్వం ఎన్ని చెప్పినా కూడా రైతు ముఖం చిగురించడంలేదు. రైతు తాను నమ్ముకున్న భూమిని దున్ని, విత్తనం వేసి, మొలకెత్తిన తరవాత పంట చేతికి వచ్చేవరకు ఎదురుచూస్తున్నారు కానీ వ్యవసాయం లాభసాటిగా మారకపోవడం వంటి విషయం ప్రభుత్వం చేతిలోని విషయంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మరొకవైపున వ్యవసాయానికి అనుబంధంగా ఆరేడు శాఖలున్నాయి. నాకు తెలిసినంతవరకు ఈ ఐదారు శాఖలు కలిసి చర్చించుకొని రైతులు వ్యవసాయం విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లాలన్న విషయంలో ఆలోచించిన సందర్భం ఉందని నేను అనుకొంటున్నాను. వ్యవసాయం విషయలో విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ, మేజర్, మైనర్ ఇరిగేషన్ శాఖ కలిసి చర్చించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. అదే విధంగా రైతుపండించిన ధాన్యానికి సరైన ధర కల్పించడంలో మార్కెటింగ్ శాఖకు చాలా ప్రాధాన్యత ఉంది. ఈశాఖలన్నింటినీ సమన్వయపరచుకొని సమావేశమై ఖరీఫ్‌లో, రబీలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కార్యాచరణ ప్రణాళిక లోపించడంవల్లనే రైతుల ఆత్మహత్యలు నిరంతర ప్రక్రియగా మారిపోయిందని చెప్పక తప్పదు.

ఇటీవల రైతుల ఆత్మహత్యలపై హైకోర్టులో పిల్ దాఖలు కావడంతో ప్రభుత్వమే దానిలో అఫిడవిట్ దాఖలు చేయాల్సి వచ్చింది. గత రెండు మాసాలలోనే 150 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా ఆ అఫిడవిట్‌లో ప్రభుత్వం పేర్కొంది. రైతుల ఆత్మహత్యల నివారణకు తీసుకుంటున్న చర్యలేమిటని హైకోర్టు ఘాటుగా ప్రశ్నించిందని మీద్వారా తెలియజేస్తున్నాను. ఖరీఫ్‌లో, రబీలో పంట విస్తీర్ణం బాగా తగ్గిపోయిన విషయం గమనించాలి. అందుకోసం వ్యవసాయానికి ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన అవసరముంది. అకడమిక్ క్యాలెండర్, ఫైనాన్షియల్ క్యాలెండర్ ఉన్నట్లుగా రైతులకు కూడా వ్యవసాయ క్యాలెండర్‌ను ఖరీఫ్, రబీ సీజన్లను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ బడ్జెట్‌ను

రూపొందించుకున్నట్లయితే వ్యవసాయంతో సంబంధమున్న శాఖలన్నింటినీ సమన్వయం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. వ్యవసాయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు కూడా ప్రత్యేక దృష్టిసారించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ప్రారంభించిన విషయం మనమందరం చూశాం. ఆ బీమా యోజను త్వరలో ప్రారంభం కాబోతున్న సందర్భంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ హైదరాబాదు కార్యక్రమం తీసుకొన్నామో, డిజిటిల్ ఇండియా కార్యక్రమంలో డిజిటల్ తెలంగాణ అని కార్యక్రమాలనుచేపట్టి ఎలా ముందుకెళుతున్నామో, అదే విధంగా ఫసల్ బీమా యోజనలో కూడా మారుమూల గ్రామంలోని చిన్న, సన్నకారు రైతులకు అందే విధంగా ఆ పథకంపట్ల పూర్తి అవగాహన కల్పించడంతోబాటు 15 రోజులపాటు ఖరీఫ్ సీజన్, 10 రోజులపాటు రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, వ్యవసాయ శాఖలు ఇతర శాఖల సహాయం తీసుకొని విస్తృత స్థాయిలో రుణాల్ని అందించడంలో ప్రచారం చేయడంతోబాటు వారిని ఆ ఫసల్ బీమా యోజన పథకంలో చేర్పించేలా చేయాలి. పంట రుణాల మాఫీ విషయంలో ఇప్పటివరకు రెండు వాయిదాలు చెల్లించాం. ఎస్ఎల్‌బిసి సమావేశాలను సంవత్సరానికొకసారి నిర్వహించుకుంటున్నాం. అదే విధంగా జిల్లా స్థాయిలో బ్యాంకర్ల మీటింగ్ జరగాలి. ఆ తరవాత మండలాన్ని యూనిట్‌గా తీసుకొని వ్యవసాయదారులకు ఆ మండలంలో ఇంత మొత్తం రుణం మంజూరు చేశామని, ప్రభుత్వం ఇంత మొత్తం చెల్లించిందని, ఇంకా చెల్లించాల్సిన మొత్తం గురించి లిస్ట్ పెట్టినట్లయితే రైతులకు ఊరట కలుగుతుంది. తాను తీసుకున్న రుణం రెండు వాయిదాలు ప్రభుత్వం చెల్లించింది, మిగిలిన మొత్తం తరవాత వాయిదాలలో చెల్లిస్తుందని రైతులకు కూడా తెలుస్తుంది.

మేడం డెప్యూటీ స్పీకర్: ప్రభాకర్ గారూ, తొందరగా ముగించండి.

శ్రీవిన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ రావు: అధ్యక్షా, తద్వారా రైతులకు బాగా ఉపయోగ పడుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను. ఈ ఆర్థిక సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభం కాక ముందే అన్ని జిల్లాలలో బ్యాంకర్లతో సమావేశమై లిస్టు పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేడం డెప్యూటీ స్పీకర్: ప్రభాకర్ గారూ, తొందరగా ముగించండి.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ రావు: అధ్యక్షా, ఒక్కనిమిషం అధ్యక్షా. వ్యవసాయం మొత్తం ప్రకృతి మీద ఆధారపడి ఉంది. రుతుపవనాల జాప్యం వలన దుక్కిదున్నడం, విత్తనాల సరఫరా సరిగా లేకపోవడం, సరఫరా అయినా నాణ్యమైన విత్తనాలు కాకపోవడంతో సరిగా మొలకెత్తకపోవడం, పంట కొంత పెరిగిన తరవాత ఎరువులు వేయడానికి ఎరువుల కొరత రావడం, తీరా పంట చేతికి వచ్చే సమయానికి కాలువలకు నీరు విడుదల చేస్తారా, లేదా అని ఆత్రుతగా చూడడంతో రైతుల పరిస్థితి దినదిన గండం నూరేళ్ల ఆయుష్షులాగా ముందుకెళుతున్నారు. పంట చేతికి వచ్చి రైతులు మార్కెటుకు పంట తరలిస్తే దళారులు ముందు ఉంటారు, ప్రభుత్వ మార్కెటింగ్ శాఖకు చెందినవారు ఎక్కడో చివరన ఉంటారు. ఆ విధంగా ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చిన తరువాత ధరలు తగ్గడంతో రైతులు నష్టపోతున్నారు, దళారులు లాభపడుతున్నారు. ఒకవైపున మనం తెలంగాణ రాష్ట్రం విత్తన భాండాగారమనిచెప్పుకుంటున్నాం. అన్ని రకాల నేలలు మనకు ఉండడంతో ఎన్నో రకాల విత్తనాలు మనం తయారుచేయవచ్చునని చెప్పుకుంటున్నాం గానీ విత్తన తయారీ కంపెనీలు మాత్రం లాభసాటిగా ఉంటూ వ్యాపారాన్ని అంతర్జాతీయ స్థాయికి విస్తరించుకుంటుంటే విత్తనం తయారు చేస్తున్న తెలంగాణ రైతులు బిక్కుబిక్కుమంటూ రోజుకు, నలుగురు, ఆరుగురు, ఎనిమిది మంది చొప్పున ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. భూసార పరీక్షలు తప్పకుండా చేసి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలుచేసి, వ్యవసాయానికి సంబంధించిన అన్ని శాఖలను సమన్వయం చేసి, స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలుచేసి గిట్టుబాటు ధరలు కల్పించడంతోబాటు లాభసాటిగా వ్యవసాయాన్ని మార్చడంకోసం

అన్ని చర్యలు తీసుకోవాలి. మనం చాలా విషయాలు చర్చిస్తున్నాం కానీ ఆచరణలో ఏమీ అమలుకావడంలేదు. కనీసం ఇప్పటినుంచి అయినా ఆచరణలో పెట్టాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, అయిదు నిమిషాలలో ముగిస్తాను. హోంశాఖ చాలా కీలకమైనది. కానీ వాస్తవంగా శాంతిభద్రతలకు సంబంధించి చూస్తే ఒక కిడ్నాప్, రెండు ఆత్మహత్యలు, మూడు దారిదోపిడీలు, నాలుగు చైన్‌స్నాచర్లు, రెండు రేపులు ఈ రకంగా ప్రతిరోజు పత్రికలలో మనం చూస్తున్నాము.

4.30 సా. ఆ తరువాత సిసి కెమరాల పుణ్యమా అని వట్టు కుంటున్నారు. ఈ విధంగా ఎందుకు జరుగుతున్నదనే విషయాన్ని ఆలోచించాలి. శిక్షణ ఇచ్చి, కానిస్టేబుల్స్‌గా రిక్రూట్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసుకున్న శిక్షణా కేంద్రాల వద్దనే, శిక్షణ పొందుతున్న వ్యక్తులే, అమాయక అమ్మాయిల జీవితాలను బలి చేసి ఆడుకున్న సంఘటన కరీంనగర్‌లోని వీణవంకలో జరిగిన విషయం మనందరికి తెలుసు. మహానగరంలో ఒక కంప్యూటర్ ఉద్యోగినిని కిడ్నాప్ చేసి హత్య చేసిన సంఘటన కనబడింది. కిడ్నాప్ ద్వారా పెద్ద ఎత్తున డబ్బు ఇవ్వాలని ఒక బాలుడిని చంపిన సందర్భం కూడా హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. మరి ఈ రకమైన పరిస్థితులు ఉత్పన్నం కాకుండా ఉండాల్సిన పరిస్థితి ఉన్నది. పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ఉన్నదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రోజు పాకిస్థాన్ వీసా గడువు ముగిసినటువంటి.....

మేడమ్ డిప్యూటి స్పీకర్: సిహెచ్ రమేష్‌గారు మాట్లాడండి.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: అధ్యక్షా, పూర్తి చేయడానికి సమయం ఇవ్వండి.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు కంక్లూడ్ చేయండి. మీరు 24 నిమిషాలు మాట్లాడారు. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉంది.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: మా పార్టీ నుండి ఒకరికే మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. నేను సూచనలు, సలహాలే ఇస్తున్నాను. వీసా గడువు ముగిసిన పాకిస్థాన్ వ్యక్తులు హైదరాబాద్‌లో స్థావరం ఏర్పర్చుకొంటున్నారని, బంగ్లాదేశ్ వీసా గడువు ముగిసిన వారు కూడా ఇక్కడ స్థావరాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, నార్కోటిక్ డ్రగ్స్ అమ్మకాలు విపరీతంగా జరుగుతున్నాయని విశ్వనగరంలోని అనేక ఇంటిలెజెన్సీ ఏజెన్సీలు చెబుతున్నాయి. శివారు ప్రాంతాల్లో రేవ్ పార్టీ లేని రోజు లేదని సభాముఖంగా మీకు తెలియజేస్తున్నాను.

దొంగ నోట్లు కూడా విపరీతంగా చెలామణి అవుతున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. కచ్చితంగా ఇలాంటి శక్తుల, వ్యక్తుల పట్ల కఠిన వైఖరితో వ్యవహరించి ఉక్కుపాదంతో అణిచివేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని మనవి చేస్తున్నాను. దాని కోసం హోం శాఖకు కేటాయించిన నిధులు సరిపోవని మనవి చేస్తున్నాను. 24 గంటల పాటు పని చేస్తున్న కానిస్టేబుల్స్ ఆరోగ్య విషయంలో.....

మేడమ్ డిప్యూటి స్పీకర్: సిహెచ్ రమేష్‌గారు మాట్లాడండి.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: 24 గంటలు శాంతిభద్రతలు కాపాడాలని పని చేస్తున్న పోలీసులకు ఇళ్లను కట్టిస్తామని ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడు ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. కాబట్టి, పోలీసు గృహ నిర్మాణ సంస్థను స్ట్రెంగ్తెన్ చేయాలి, పోలీసులకు, కానిస్టేబుల్స్‌కి ఇళ్లను కట్టివ్వాలి. స్కాట్స్, గైడ్స్‌కి సంబంధించిన వేతనాలను సవరించి ఇతరులతో సమానంగా ఇచ్చే విధంగా నిధులు కేటాయించాలని కోరుకుంటున్నాను. అత్యంత ఆధునిక పరికరాలను సేకరించి మన విశ్వనగరం కూడా అన్ని రకాలుగా పూర్తి స్థాయిలో ఉన్నామనే విషయాన్ని చాటి చెప్పాలని కోరుకుంటున్నాను. ధన్యవాదములు. భారత్ మాతా కి జై.

శ్రీ సిహెచ్. రమేష్: అధ్యక్షా, వ్యవసాయం, సహకారం శాఖ పద్దుల గురించి నా వంతుగా చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. ఈ బడ్జెట్‌ని ప్రతిపాదించినప్పుడు గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యక్తిగతంగా పూర్తి శ్రద్ధ తీసుకొని అన్ని శాఖలతో చర్చించి తెలంగాణ ప్రజల .....

మేడమ్ డిప్యూటి స్పీకర్: గౌరవ మంత్రి గారు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, బిజెపి గౌరవ శాసన సభ్యులు ప్రభాకర్ గారు రైతులకు లాభసాటిగా ఉండాలని మంచి సలహాలు ఇచ్చారు. పోయిన సారి కూడా గౌరవ ఫ్లోర్ లీడర్ లక్ష్మణ్ గారితో కూడా కోరుకున్నాను. నేను వారిని విమర్శించడం లేదు. ఇప్పుడున్న రైతు ఆత్మహత్యలు నివారించాలన్న, రైతు బ్రతకాలన్నా కేంద్ర ప్రభుత్వం రెండు చర్యలు చేపట్టాల్సి ఉంది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిన కొన్ని పనులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన రెండు ముఖ్యమైన పనులు. డా.స్వామినాథన్ కమిటి సిఫార్సులను తూ.చ. తప్పకుండా అమలు చేసి గిట్టుబాటు ధరను ప్రకటించాలి. వ్యవసాయ పంటల బీమా ఇప్పటికి కూడా చాలా లోపాభూయిష్టంగా ఉంది. దీనిని సవరించాలి. ఇన్సూరెన్స్ " ఫసల్

బీమా" గురించి ఇంతకు ముందు సభ్యులు చెప్పారు. "ఫసల్ బీమా యోజన" లో చిన్న, సన్న కారు రైతులకు 2.25 శాతం ఉన్న ప్రీమియాన్ని 2.0 శాతంగా చేశారు. పెద్దరైతులకు ప్రీమియాన్ని 2.5 నుంచి 2.0 శాతం గా చేశారు. ఉద్యానవన పంటలకు దాదాపుగా 11 శాతం ఉన్న ప్రీమియాన్ని 5 శాతం చేశారు. ప్రీమియం అనేది రైతులకు పెద్ద సమస్య కాదు. కానీ, రైతు పంట నష్టపోయిన సమయంలో మండలాన్ని, గ్రామాన్ని యూనిట్‌గా కాకుండా, రైతుని యూనిట్‌గా తీసుకొని పరిహారం ఇస్తామనే హామీని అమలు చేస్తూ, ఆ పాలసీలో సవరణలు చేయగల్గితే రైతు ధైర్యంగా బ్రతుకుతాడు, రైతు ఆత్మహత్యలను నివారించవచ్చు. ఈ విధంగా సవరణలు చేసే అధికారం కేంద్రానికి ఉన్నది. గౌరు బిజెపి సభ్యులను విమర్శ చేయడం లేదు, సలహా ఇస్తున్నాను. గత శాసన సభలో మనందరం రైతుని యూనిట్‌గా తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశాము. నేను రెండు సార్లు ఢిల్లీకి వెళ్లొచ్చాను. మొన్న సిక్కింలో కేంద్ర మంత్రి గారితో ప్రస్తావించాను. మా తెలంగాణలో శాసన సభ, శాసన పరిషత్ లో రైతు యూనిట్‌గా తీసుకోవాలని మేము రికమెండ్ చేశాము. ఈ విషయంలో కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా అది మనందరి ప్రభుత్వం, మోదీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నందున స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని, లోపాభుయిష్టమైన పంటల బీమా పాలసీని సవరించాలనే విషయాలని బిజెపి నాయకులు కేంద్రంతో ప్రస్తావించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రమేష్: అధ్యక్షా, ధన్యవాదములు. వ్యవసాయం గురించిన చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు, గౌరవ మంత్రి గారికి, సహచర శాసన సభ్యులకు ధన్యవాదములు. గౌరవ ముఖ్యమంత్రి గారు, గతంలో జరిగిన పరిణామాలను సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాత ఈ వ్యవసాయ బడ్జెట్‌ని ప్రతి పాదించడం జరిగింది. దీని వెనుక ఒక వ్యూహం ఉన్నది. వాస్తవంగా, సాగు నీటి, విద్యుత్ కీలక రంగాల గురించి బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. సాగునీటి రంగం విషయంలో ఇరిగేషన్ వాటర్‌కే కాకుండా, మంచినీటి కోసం 43 టిఎమ్‌సిల నీటిని ఈ పెద్ద ప్రాజెక్టుల నుంచి తీసుకుంటున్నాము. డిజిటల్ తెలంగాణకు సంబంధించిన కేబుల్స్‌ని వీటితోపాటు జోడించి పవర్, ఇరిగేషన్ కు పెద్దఎత్తున ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

4.40 సా. ఇరిగేషన్ శాఖకు రూ.25వేల కోట్లు, విద్యుచ్ఛక్తికి రూ.5340కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ.3790కోట్లు, వ్యవసాయానికి రూ.7258కోట్లు, మార్కెటింగ్‌కు రూ.1024కోట్లు, మొత్తం రూ.42వేల కోట్లు ఈ బడ్జెట్‌లో అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి పెట్టడం జరిగింది. మొత్తం బడ్జెట్‌లో 33శాతం వ్యవసాయ మౌలిక వసతులకు పెట్టిన బడ్జెట్ కాబట్టి, ప్రపంచ వ్యాప్తంగా గత చరిత్రలో public investments in agriculture infrastructure అనేది ఎక్కడ పెట్టడం జరిగిందో అక్కడ దీర్ఘకాలికంగా అది వ్యవసాయానికి గొప్పగా సహకరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర వ్యవసాయ సంక్షోభంలో ఉన్న విషయం గమనించి, దీనిని ఎదుర్కోడానికి దీర్ఘకాలిక వ్యూహంతో 33శాతం బడ్జెట్‌లో కేటాయించారు. ఇది డైరెక్టుగా సన్నకారు, చిన్నకారు రైతులకు ఉపయోగ పడే బడ్జెట్‌గా నేను భావిస్తున్నాను. infrastucture+Social sector అంటే welfare of the peopleకి డబ్బు పెట్టడం జరిగింది. పెట్టుబడులు దీర్ఘకాలికంగా ఉన్న సమయంలో ఎందుకు సంక్షోభం పోవడం లేదో ఇంతకు ముందు చర్చల్లో వచ్చింది. వాస్తవంగా ఇదంతా ఒక హార్డ్‌వేర్. రైతు విత్తనాలు వేస్తున్నప్పటి నుండి మొదలు పెడితే, రైతుకు గిట్టుబాటు ధర వచ్చే వరకు జరిగే పరిణామాలకు సంబంధించిన ఆర్గనైజేషన్ రైతు దగ్గర లేదు. ఇటు మార్కెట్ దగ్గర గాని, అటు ప్రభుత్వం దగ్గర గాని ఈ వసతులన్నీ తీసుకునే అవకాశం రైతుకు లేదు. కాబట్టి, ఇక్కడ ఇంటర్వెన్షన్ అవసరం. అది మనం సహకార సంఘాల ద్వారా గానీ, ప్రొడ్యూసర్ కంపెనీల ద్వారా గాని ఇతరత్రా చేసినట్లైతే సన్నకారు, చిన్నకారు రైతులకు సహాయం చేసే అవకాశం ఉంటుంది. ప్రపంచం మొత్తం మీద సన్నకారు, చిన్నకారు రైతులు తమంతట తామే మార్కెట్ ఎకానమీలో నిలదొక్కుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. ఎక్కడో ఒకచోట వారు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉంది. ముల్కనూరు, ఎర్రబెల్లి, అంకాపూర్ ప్రాంతాల్లో మనం పరిస్థితిని చూస్తున్నాము సమిష్టి వ్యవసాయం అనేది తప్పకుండా చేసినప్పుడే సన్నకారు, చిన్నకారు రైతుల యొక్క ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. సన్నకారు, చిన్నకారు రైతులంతా కార్పొరేట్ వ్యవసాయానికి బలి అయిపోయి పెద్ద పెద్ద రైతులు వచ్చి ఉత్పాదక శక్తిని పెంచిన సందర్భాలు ప్రపంచంలో ఉన్నాయి. మన దేశంలో సన్నకారు, చిన్నకారు రైతుల యొక్క ఆదాయాన్ని కాపాడుకుంటాము అనుకున్నప్పుడు వాల్యు ఛేంజ్ మొత్తానికి ప్రాధాన్యతను ఇచ్చి సహాయ పడాల్సిన అవసరం ఉంది. ఇరిగేషన్‌లో ఎందుకు ఇది విప్లవాత్మకమైన విషయం అంటే, నీటిని ప్రతి పొలానికీ తీసుకురావాలనే సంకల్పంతో గౌరు ముఖ్యమంత్రి గారు రీ-డిజైనింగ్ చేయడం వలన ఇరిగేషన్ ఇన్టెన్సిటీ 2.5శాతానికి పెరిగే అవకాశం ఉంది. రైతుకు ఒక ఎకరం ఉంటే ఒక సంవత్సరానికి ఆ రైతు 2.5శాతం పంటను పండించే అవకాశం ఉంది. కోటి ఎకరాలకు తీసుకుంటున్న పొటెన్షియల్ వచ్చే కాలంలో 2కోట్ల 25లక్షల ఎకరాలుగా మారే అవకాశం ఉంది. కాబట్టి, ఇది వ్యవసాయానికి గొప్ప ఆస్తిగా భావించాల్సిన అవసరం ఉంది.

(డా. జి. చిన్నారెడ్డి ప్యానల్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

4.50 సా. అధ్యక్షా, నేను మాట్లాడుతున్నప్పుడు చిన్నా రెడ్డి గారు స్పీకర్‌గా కూర్చోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

(సభలో నవ్వులు)

ఎక్స్‌టెన్షన్ వర్కర్స్‌ని బలోపేతం చేయవలసిన అవసరం ఉన్నది. ఎక్సెస్ ఇరిగేషన్ జరిగినప్పుడు సాలినేషన్ సమస్య వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. చాలా దేశాల్లో ఇరిగేషన్ నిమిత్తం నీళ్లని అధికంగా వాడితే సమస్యలు వచ్చాయి, ఆ విధంగా మన దేశంలో పంజాబ్ హర్యానాలో సమస్యలు వచ్చాయి. ఇరిగేషన్‌కి ఒక ప్రత్యేక ఎక్స్‌టెన్షన్ శాఖ తప్పకుండా ఉండాలని గౌరవ మంత్రి వర్యులకు ఇది వరకే చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. వ్యవసాయ అనుసంధాన శాఖలు, మంత్రిత్వ శాఖలు, రిసెర్చ్ జరిపే ఇన్‌స్టిట్యూట్స్ అన్నీ కలసి కట్టుగా పని చేయవలసిన అవసరం ఉన్నది. ఫార్మర్స్ ఆర్గనైజేషన్స్ కూడా కలసికట్టుగా పనిచేస్తే ఇక్కడ గణనీయమైన ప్రగతి సాధించే అవకాశం ఉంది. అగ్రికల్చర్ రిసెర్చ్‌కి సంబంధించిన విషయంలో, ప్రస్తుతం 700 అగ్రికల్చరల్ సీట్లు మాత్రమే ఉన్నాయి. ఇవి చాలా తక్కువ. హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీల్లో 1100 సీట్లు ఉన్నాయి. కనీసం మరో వెయ్యి మంది విద్యార్థులను అగ్రికల్చర్ రంగంలో చదివించుకునేలా చూడాల్సిన అవసరం ఉందనే విషయాన్ని నిపుణులు కూడా చెబుతున్నారు. ఈ విషయాన్ని గౌరవ మంత్రి గారు ఆలోచించాలని కోరుకుంటున్నాను. మనకున్న సిలబస్‌లో కూడా మార్పు రావాలి. టీచర్స్, ఐఐటి, ఐటిఐల వంటి కోర్సులను మాత్రమే చదివిస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఒకసారి చెప్పారు. నిజంగా ఈ మాట వాస్తవం. మిషన్ కాకతీయ పథకానికి కావలసిన నిపుణులు, రిసోర్స్ ఎకానమిస్ట్స్, పర్యావరణ వేత్తలు ఎవరు లేరు. వ్యవసాయ విశ్వ విద్యాలయంలో రిసోర్స్ మేనేజ్‌మెంట్, పర్యావరణం పై ప్రొఫెసర్స్‌ని తయారు చేసే కోర్సులే లేవు. ఇది చాలా, దురదృష్టకరమైన విషయం. వ్యవసాయ విశ్వ విద్యాలయాల్లో విద్యా విధానాల్లో మార్పులు తీసుకొని వచ్చేటప్పుడు, వ్యవసాయం, పర్యావరణం, ఎక్స్‌టెన్షన్, కోపరేటివ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుడ్ మార్కెటింగ్, ఫుడ్ క్వాలిటిని దృష్టిలో పెట్టుకోవాలి. ఫుడ్ సెక్యూరిటి కంటె ఫుడ్ క్వాలిటి ఈ రోజు ముఖ్యమైనది. ఫుడ్ క్వాలిటి మీద పరిశోధనలను, విద్యార్థులకు విద్యాబోధనలో ఈ సబ్జెక్ట్‌ను తప్పకుండా పెట్టాల్సిన అవసరం ఉంది. అగ్రికల్చర్ కాలేజీలను గురించి మంత్రి గారికి ఇది వరకే విజ్ఞప్తి చేశాను. దక్షిణ తెలంగాణలో పాలెం, వరంగల్‌లో అగ్రికల్చర్ కళాశాలను పెట్టుకున్నాము. ఉత్తర తెలంగాణలో ఉద్యాన పంటల

ఎక్కడైతే ఇరిగేషన్ ద్వారా ఎక్కువ పంటలు పండే అవకాశం ఉందో అక్కడ మార్కెటింగ్ ఇతరత్రా అవకాశాలు ఉండాలి. ఈ విధంగా చేయడం వలన తప్పకుండా రైతు సంక్షోభం నుండి బయటకు వచ్చే అవకాశం ఉంది. చాలా చోట్ల మూడింతలు వ్యవసాయ ఉత్పాదకత పెంచే అవకాశం ఉంది. ఏ కరువు వచ్చినా పంటలు ఎండిపోకుండా ఉంటాయి. తద్వారా పేదరికం తగ్గి ఆర్థికంగా పెరిగే అవకాశం ఇరిగేషన్ ద్వారా ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఉండే మెట్ట ప్రాంతాలకు గొప్ప అవకాశం వస్తుంది. అందులో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటి గురించి నేను మళ్లీ చెబుతాను. రైతుకు ఫార్మర్స్ ఆర్గనైజేషన్ రూల్స్ గాని, కోఆపరేటివ్స్ గాని అవసరం. ఫార్మర్స్ ఆర్గనైజేషన్ రూల్స్ ఆంధ్రప్రదేశ్‌లో 1996లో ఉన్నాయి. అవి చాలా పాతవి కాబట్టి, తెలంగాణలో ఫార్మర్స్ ఆర్గనైజేషన్ రూల్స్ గాని, కోఆపరేటివ్ చట్టాన్ని గాని తీసుకురావాల్సిన అవసరం ఉంది. అది వచ్చినట్లైతే ఈ రెండు రకాల అవకాశాలను ఉపయోగించుకుని రైతులు ముందుకు వచ్చి పంటలను, వారి మార్కెటింగ్‌ను తామంతట తామే చేసుకునే అవకాశం లభిస్తుంది.

రూ.17వేల కోట్లు ఉన్నదానిని అంచెలంచెలుగా మాఫీ చేయడానికి కృషి చేయడం జరుగుతున్నది. అయినప్పటికీ 40శాతం ఋణాలు ప్రైవేటు వ్యక్తుల దగ్గరే తీసుకుంటున్నారు. కాబట్టి, అక్కడ యాన్యువల్ క్రెడిట్ డిస్పర్సల్స్ బ్యాంకుల ద్వారా గాని, నాబార్డ్ ద్వారా గాని గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా చేయడం వలన ఇప్పటి వరకు ప్రైవేటు మని లెండర్స్ మీద ఆధారపడిన 40శాతం రైతులను ఇన్సిట్యూషనల్ క్రెడిట్ తీసుకునే విధంగా చేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. మార్కెట్‌లో 17లక్షల మెట్రిక్ టన్నులకు రూ.1024కోట్లు కేటాయించడం జరిగింది. మన వద్దనే రైస్ మిల్ పెట్టుకున్నట్లైతే డైరెక్టుగా బ్రాండెడ్ ప్రొడక్టులు సూపర్ మార్కెట్లలో అమ్మి వాల్యు అడిషన్ చేసుకున్నట్లైతే రైతుకు లాభసాటిగా ఉంటుంది. ప్రాసెసింగ్ పరిశ్రమలో ఒకటికి రెండు శాతం ఉపాధి వచ్చే అవకాశం ఉంది. ఫార్మర్స్ ఇన్పర్‌మేషన్ టెక్నాలజీని మార్కెటింగ్‌తో అనుసంధానం చేసినట్లైతే రైతుకు గొప్ప అవకాశం వచ్చే విధంగా ఉంటుంది. 25వేల హెక్టార్లకు ఒక ఎక్స్‌టెన్షన్ వర్కర్ చొప్పున 17వందల నుండి 2వేల ఎక్స్‌టెన్షన్ వర్కర్ల అవసరం ఉంది. ఎక్స్‌టెన్షన్ వర్కర్లు గొప్పగా కెపాసిటీ బిల్డింగ్ కావాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఎక్స్‌టెన్షన్ వర్కర్లను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. మనం ఇరిగేషన్ స్థాపిస్తున్నాము కానీ, ఇరిగేషన్ ద్వారా సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఎక్సెస్ ఇరిగేషన్ జరిగినప్పుడు శానిటేషన్ సమస్య వచ్చే అవకాశం ఉంది.

కళాశాల అవసరం ఉన్నది. గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు, ఉత్తర తెలంగాణలో, జగిత్యాలలో మ్యాంగో మీద పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. కావున, ఆ ప్రాంతంలో తప్పకుండా హార్టికల్చర్ కాలేజీని పెట్టాలని ఇది వరకే అడగడం జరిగింది. మా దగ్గర గల గంభీర్‌పూర్‌లో 400 ఎకరాల హార్టికల్చర్‌కి సంబంధించిన ల్యాండ్ ఉన్నందున, జగిత్యాలను రీజియన్‌గా పెట్టుకొని అక్కడ హార్టికల్చర్ కళాశాలను పెట్టుకున్నట్లైతే ప్రధానంగా మ్యాంగోని ఫోకస్ చేసుకునే అవకాశం ఉంటుందనే డిమాండ్‌ని ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని ఆశిస్తున్నాను. అగ్రికల్చర్ యూనివర్సిటీల కోసం రూ.260 కోట్ల బడ్జెట్‌ని పెట్టడం జరిగింది. అది చాలా తక్కువ మొత్తం అనే విషయం మంత్రి గారికి కూడా తెలుసు. అందులో 217 కోట్ల రూపాయలు జీతాలకే పోతే, రీసెర్చ్ కోసం మరల నిధులను పెంచాల్సిన అవసరం ఉన్నది. ఆ విషయాన్ని మంత్రి గారు సానుకూలంగా పరిశీలిస్తామని చెప్పారు. రిసెర్చ్‌కు తప్పకుండా నిధులను పెంచాల్సిన ఆవశ్యకత ఉంది. రిసెర్చ్ టాపిక్స్‌లో కూడా పెద్ద మార్పు రావాల్సి ఉంది. ఇక్కడ పర్యావరణ, వాతావరణ మార్పు, సాయిల్ డిగ్రెడేషన్, వాటర్ ప్రొడక్టివిటి, ఇరిగేషన్ ఎక్స్‌టెన్షన్ ఇవన్ని కూడా కొత్త సబ్జెక్ట్స్. ఫుడ్ క్వాలిటి, ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ గవర్నమెంట్ స్ట్రక్చర్స్‌పై కూడా రిసెర్చ్ జరగాల్సిన అసరం ఉన్నది. అధ్యక్షా, ఇంతకు ముందు మీరు కూడా ఈ విషయాలు ఉన్న సమయంలో మాట్లాడారు. మన దగ్గర ఉన్న 42,00,000 హెక్టార్ల భూమిలో,17 లక్షల హెక్టార్లు పత్తి,14 లక్షల హెక్టార్లు వరి, 6 లక్షల హెక్టార్లు మెయిజ్ ఉంది. 85 శాతం మనం వేసే పంటలు ఈ మూడు పంటలలోనే ఉన్నాయి. మరో 7 లక్షల హెక్టార్ల వరకు ఉద్యానవన పంటలు ఉన్నాయి. పెద్ద ఎత్తున మోనోకల్చర్ వ్యవసాయం చేస్తున్నందున ఇక్కడ గణనీయమైన మార్పు రావాల్సిన అవసరం ఉన్నది. సీడ్స్‌కి సంబంధించి ఇది వరకే చెప్పడం జరిగింది. 60వ శకంలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ద్వారా అగ్రో క్లైమెటిక్ రీజియన్స్ రీసెర్చ్ జరిగినప్పుడు కొన్ని కంపారేటివ్ కాస్ట్ అడ్వాటేజీ ప్రాంతాలు ఉన్నాయి. అక్కడ మనం 20శాతం వరకు పెట్టుబడులు తక్కువగా పెట్టినప్పటికి కూడా కొన్ని పంటలు బాగా పండుతాయి. ఉదాహరణకు కరీంనగర్‌లో మక్కలు పెడితే చాలా అద్భుతంగా పండుతాయి. ప్రపంచంలోనే మక్కలకి అత్యంత మేలైన వాతావరణం ఉంది. ఈ విధంగా 10 జిల్లాల్లో రకరకాల పంటలను క్లాసిఫై చేసుకుంటే మనం గణనీయంగా పెట్టుబడులను తగ్గించుకొని, క్వాలిటిని పెంచుకొని, ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. దాని ప్రకారంగా మనం వెళ్లినట్లైతే, పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుంది. నీళ్లున్నాయని ఇష్టం వచ్చినట్లుగా నీటిని ఉపయోగించడం కూడా సరైన విధానం కాదు. దానికి కరెంటు బిల్లు, డబ్బులు కట్టాల్సిన అవసరం ఉంటుంది. ఉదాహరణకు మనం 70 నుండి 80 శాతం కూరగాయలను బయటి రాష్ట్రాల నుంచి తెచ్చుకుంటున్నాము. ఈ పరిస్థితుల్లో క్రాప్ డైవర్సిఫికేషన్ ద్వారా వెజిటెబుల్స్, పండ్లు, పల్సెస్, డైరీస్,ఆయిల్ సీడ్స్ మొదలైనవి వచ్చే అవకాశాన్ని చూడాలి. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం ప్రజలు పట్టణాలలో నివసిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ ప్రాంతంలోని మార్కెట్‌ను క్యాప్చర్ చేసుకోగల్గితే, మన దగ్గర ఉన్న పాలు , వెజిటెబుల్స్ మొదలైనవి గణనీయంగా పెరగాలి. ఈ సందర్భంలో తెలంగాణ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పెట్టడమనేది గొప్ప విషయం. దీని ద్వారా ప్రాసెసింగ్, ప్రొక్యూర్‌మెంట్, మార్కెంటిగ్ మొదలైనవి చేపట్టవచ్చు. దీనిని ప్రభుత్వం గొప్పగా అభివృద్ధి చేయాలి. మహిళ గ్రూపులను ప్రొడ్యూసర్ కంపెనీలుగా చేసేటువంటి పల్లె ప్రగతి నడుస్తోంది. ప్రొడ్యూసర్ కంపెనీలకు ఈ హార్టికల్చర్‌ని అనుసంధానం చేయాలి. మీరు కూరగాయలు, రకరకాల పాల ఉత్పత్తులను తయారు చేయమని చెబుతున్నారు. ఇండివిడ్యువల్ రైతులను, ప్రొత్సహించినట్లైతే వారు కష్టాల నుంచి బయట పడలేరు. దీని వల్ల ప్రపంచంలో, ఇండియాలో కూడా ఎక్కడ ఎకానమీ ఆఫ్ స్కేల్స్ పని చేయవు. ఎందుకనగా వారికి ఉన్న రిసోర్స్ తక్కువ. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రొడ్యూసర్ కంపెనీలు, కోఆపరేటివ్ సంఘాలు అన్నింటిని అనుసంధానం చేసుకొని, పల్లె ప్రగతి కార్యక్రమంలో హార్టికల్చర్ ప్రోగ్రామ్‌ని అనుసంధానం చేయాలని కోరుతున్నాను. హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీ రెండు గ్రోత్ ఇంజన్స్‌గా మారున్నాయి. ఫుడ్ సెక్యూరిటికోసం ఫుడ్ క్రాప్స్‌ని తీసుకోవాలి. అగ్రో క్లైమెటిక్ రీజియన్‌గా మనం వెళ్లినట్లైతే పత్తి, మెయిజే కాకుండా, ఫుడ్ క్రాప్స్ అన్నింటిని ఇంక్లూడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. వాతావరణ సమతుల్యంతోబాటు, వాతావరణాన్ని అనుకూలం చేసిన వారం అవుతాము.

5.00 సా. ఈ మార్పును తీసుకొనిరావాలంటే నా ఉద్దేశ్యం ప్రకారం వ్యాల్యూచైన్‌ను ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకోవాలి. రూ.4లు ఎక్కువగా సబ్సిడీ రూపంలో పాల రైతులకు ఇస్తే ఒక చేతిలో ఇచ్చి మరొక చేతితో బాస్ తీసుకున్నట్లు అవుతుందని ఈ రోజు ప్రొద్దున చర్చ జరిగినప్పుడు ఒక సోదరుడు ఈ మాట చెప్పడం జరిగింది. నిజంగా ఆ విధంగా జరిగితే ప్రమాదం ఉన్నది. వ్యాల్యూచైన్ మొత్తాన్ని చేతిలో పెట్టుకొని అనుసంధానం చేసేది కోఆపరేటివ్ వ్యవస్థ కాబట్టి ఈ వ్యవస్థను కోఆపరేటివ్‌కి ఇస్తే ఆ డబ్బు అంతా అందులో ఉన్నటువంటి సభ్యులకు పోతుంది. ప్రైవేటు కంపెనీలకు ఇస్తే ప్రైవేటు

కంపెనీలో ఉన్న షేర్ హోల్డర్స్‌కు పోతుంది కానీ, పాలు తీసుకొని వచ్చే వాడికి ఆ డబ్బు వర్తిస్తుందని అంటే ఆ విషయాన్ని నేను నమ్మను. డైరెక్ట్‌గా ఎవరైతే పాలు పోస్తారో వాళ్లకే ఈ రూ.4లు పావాలనే ఉద్ధేశ్యం మనకు ఉంటే కోఆపరేటివ్స్‌కు అనుసంధానం చేయాలి. కోఆపరేటివ్స్‌కు కొత్తగా ఒక చట్టాన్ని తీసుకొని రావలసి ఉన్నది. 1995లో ఇదే సభలో ఎన్‌టిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు ఆంధ్రప్రదేశ్ మ్యూచివల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ చట్టం ఇక్కడ యూనానిమస్‌గా పాస్ అయింది. 2007లో ఆ యాక్ట్‌ను తర్వాత దురదృష్టవశాత్తు రాజకీయలకు ఉపయోగించుకొని పాల కేంద్రాలను రద్దు చేయడం వంటివి చేశారు. 2011లో సుప్రిమ్‌కోర్టు ఒక లాండ్ మార్క్ జడ్జ్‌మెంట్ ఇచ్చి ఈ కోఆపరేట్ సొసైటీల్లో ప్రభుత్వాల జోక్యం ఉండకూడదు అని చెప్పినప్పటి నుంచి ఈ సొసైటీలు బ్రతికి బయటపడ్డాయి. మన రాష్ట్రంలో రైతులకు చట్ట భద్రత లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్టేట్ రీ ఆర్గనైజేషన్ బిల్లులో రెండు సంవత్సరాల్లో మనం నల్సార్ యూనివర్శిటీ వాళ్లు ఈ చట్టాలను చేసేటువంటి అవకాశం ఉన్నది కాబట్టి ఒకటి రైతుల ఆర్గనైజేషన్ రూల్స్, రెండవది కోఆపరేటివ్ లా తప్పకుండా తెలంగాణ రాష్ట్రానికి అవసరం. ఈ రెండు చట్టాలు వచ్చే విధంగా గౌరవ మంత్రివర్యులు కృషిచేయాలని కోరుతున్నాను. కో ఆపరేట్ సొసైటీల మీద మనకు ఒక స్పష్టమైన అవగాహన ఉండాలి. మన కోఆపరేటివ్ అంటేనే అది పని చేసేది కాదు అనే భావన ప్రజలల్లో ఉన్నది. Mutually Aided Cooperative Societies' సభ్యులే నిర్ణయం తీసుకునే విధంగా ఉంటారు,వాళ్లే లబ్దిదార్లు కాబట్టి ఒక కోఆపరేటివ్ సొసైటీల్లో ఇటు ఎఫిషియన్సీ, అటు ఈక్వీటి రెండు కూడా కలసి పని చేసే అవకాశాలు ఉన్నాయి. The cooperative is for profit and it is a limited liability entity, which differs from a Corporation. In that it is producing members rather than non-producing shareholders comprising decision making authority. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ విషయం ప్రూ అయింది. ఈ కోఆపరేటివ్‌ను దృష్టిలో పెట్టుకొని సమిష్టి వ్యవసాయాన్ని మనం ముందుకు తీసుకొని పోయేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు దానికి ఒక కమిటీని కూడా వేశారు. దాన్ని మనం ప్రోత్సహించుకుంటూ ఈ రెండు చట్టాలను కూడా తీసుకొని వచ్చి ముందుకు పోవలసిన అవసరం ఉన్నది. చివరగా మొదట్లో మాట్లాడుతూ పిఎల్480 గురించి చెప్పాను. 1960లో పిఎల్480 ఫండ్స్ గురించి మేము చెప్పడం జరిగింది. పిఎల్480 ఫండ్స్ చాలా గొప్పగా జరిగాయి. అది వాస్తవము. కానీ, పిఎల్ 480 ఫండ్స్ ఫుడ్ ఫర్ పవర్ పాలసీ అనే ఆమెరికన్ ఫిలాసఫి క్రింద అప్పుడు వచ్చింది. ఆ కాలంలో ఇందిరా గాంధీ గారు కూడా క్యూబాలో విప్లవం వచ్చినా ఏమీ చేయలేకపోయారు. ఎందుకంటే అప్పుడు అమెరికా అడ్డుపడింది. 1971లో బంగ్లాదేశ్ యుద్ధం జరిగినప్పుడు అమెరికా ఏమీ సహాయం చేయలేదని అప్పుడు తేలిపోయింది. అప్పుడు రష్యా వచ్చి ఆదుకున్నది కాబట్టి బయటపడడం జరిగింది. గ్రీన్ రెవల్యూషన్ ఎదైతే వచ్చిందో దాని ద్వారా చాలా చోట్ల దాదాపు 25లక్షల మంది కౌలుదారి రైతులు బయటకు వెళ్లాల్సిన ఆవస్యకత ఏర్పడింది. అందువలన ఆ కాలంలో అది గొప్పగా అభివృద్ధి చెందలేదు. పర్యవరణానికి కూడా గ్రీన్ రెవల్యూషన్ గొప్పగా దోహదపడలేదు. మనం 70వ శకంలో మార్పు వచ్చి not capital intensive, resource intensive అని చెప్పి soil conservation కానీ, వాటర్ స్టోర్స్ కానీ తీసుకొని వచ్చి ఒక విధమైనటువంటి మార్పుకు దోహదం చేసి మళ్లీ డ్రై లాండ్ ఫామింగ్ మీద ప్రధానమైన దృష్టి పెట్టాము. ఈ కోవలోనే వెళుతున్నాము కాబట్టి తెలంగాణలో కూడా ఎలాగైతే తెలంగాణలో బ్రతుకమ్మ, బోనాలను రీఇన్‌వెన్‌టింగ్ చేసుకుంటున్నామో అలాగే మన పంటలను రీఇన్‌వెన్‌టింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. మన మొక్కలను జొన్నలను, సజ్జలను, ఈ పంటలన్నీంటిని కూడా మనం తీసుకొని వచ్చి వీటిపై మార్కెటింగ్ చేసినట్లయితే కొత్తగా వ్యవసాయంలో అదే విధంగా పర్యావరణ సమతుల్యమైన వ్యవసాయం మనం చేసుకునే అవకాశం ఉంటుంది. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా gain manipulated crops కు నిజంగా దాని మీద ప్రపంచ వ్యాప్తంగా ఇంకా గొప్పగా పరిశోధన జరపలేదు. అది మన ఆరోగ్యానికి చెడు ఇస్తుందన్న భావన భారతదేశంలో కూడా అత్యధిక శాతం మందికి ఉన్నది. యూరప్‌లో దానికి వ్యతిరేకమైనటువంటి భావన ఉన్నది. మన ఈ జి.ఎమ్ క్రాప్స్‌పై కూడా చర్యలు తీసుకోవాలి. వాస్తవంగా చెప్పాలంటే రైతులు ఆత్మహత్యలు చేసుకున్న వారిలో పత్తి పంటను వేసిన రైతులే 80శాతం మంది ఉన్నారు. పత్తి పంట భూమిని సర్వనాశనం చేస్తుంది. భూమి యొక్క ఫిసికల్ ప్రాపిట్స్ పోతాయి. Indiscriminate use of fertilizersను pesticidesను చేయబట్టి ఈ పత్తి అనేటువంటి క్యాష్‌క్రాఫ్ మత్తులో పడిపోయి నిజమైనటువంటి వ్యవసాయాన్ని ప్రక్కకు పెట్టాము. Let us reinvent our own crops and let us go for Telangana Seed Bowl. లేకపోతే మనం కూరగాయలు పెంచే కార్యక్రమాలను పెట్టుకుందాము. ఇలా మనం ముందుకు పోయి ఈ మోనో కల్చర్‌ను ప్రక్కకు పెట్టి, రీజీనల్‌గా కోఆపరేటీవ్స్‌ను మనం చేసుకున్నట్లయితే లాభం చేకూరుతుంది. సమిష్టి వ్యవసాయం చేస్తే తప్పకుండా మార్పు వచ్చే అవకాశం

ఉంటుంది. దీనికి తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. దీనికి సంబంధించిన చట్టాలను ఫార్మర్స్ ఆర్గనైజేషన్ రూల్స్ కానీ అటు కోఆపరేటివ్ కొత్త చట్టం కానీ వచ్చినట్లయితే తప్పకుండా వ్యవసాయం బాగుపడుతుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండ్స్‌లో ప్రధానంగా రెవెన్యూ గురించి చెపుతాను. రాష్ట్రప్రభుత్వం ఈ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రధాన ఎజెండాలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ గురించి చాలా విపులంగా అందులో చర్చించడం జరిగింది. 24 జిల్లాలుగా ఏర్పాటు చేస్తే తప్ప ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకొని వెళ్లలేము. ఇప్పుడున్న జిల్లాలు ఏవైతే ఉన్నాయో అసంబద్ధంగా ఉన్నాయి. వాటిని పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధాన కార్యదర్శితో కమిటీ వేశారు. 6నెలల్లో కమిటీ ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వాలి. ఇప్పటి వరకు కమిటీ రిపోర్టు రాలేదు. దాదాపుగా చర్యలు తీసుకుంటున్నారని మేము పత్రికలల్లో చదివాము. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లగా అనిపించడం లేదు.

5.10 సా. ప్రభుత్వానికి ఈ సందర్భంగా సూచనలు చేయాలనుకుంటున్నాము. 24 జిల్లాలు చేస్తే 4,5 నియోజక వర్గాలకు ఒక జిల్లా అవుతుంది. అది ఏ మాత్రం పరిపాలనకు సౌలభ్యంగా ఉండదు. ఇబ్బందులు ఉంటాయి. ఎవరు ఎక్కడకు వెళ్లాలో తెలియదు. 17 పార్లమెంట్‌లను 17 జిల్లాలుగా ఏ పార్లమెంట్ పేరు మీదైతే ఈ రోజు ఉన్నాయో ఆ పార్లమెంట్‌ను ఒక జిల్లాగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. తద్వారా వివాదాలు ఎక్కువగా ఉండవు. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి. ప్రతి జిల్లాలో సమానంగా 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉంటాయి కాబట్టి అందరికి సెంటర్‌లో ఉండే నియోజక వర్గాన్ని డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్‌గా తీసుకోవడం ద్వారా ఆ రకమైన చర్య తీసుకునే అవసరం ఉంది.

అదేవిధంగా భవిష్యత్తులో శాసనసభల పునర్విభజన జరిగితే కూడా 153 గా జరుగుతాయని గతంలో తెలంగాణ బిల్ వచ్చినప్పుడు అమెండ్‌మెంట్స్ నేనే మాట్లాడడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకునే విధంగా ఉంది కాబట్టి ఒకవేళ 9 అయినా కూడా ప్రతి జిల్లాలో 9 అసెంబ్లీ నియోజక వర్గాలు అవుతాయి. తద్వారా ప్రతి 3 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఒక రెవెన్యూ డివిజన్ చేస్తే 17 జిల్లాలు అవుతాయి. 51 రెవెన్యూ డివిజన్‌లు అవుతాయి. 153 అసెంబ్లీ నియోజక వర్గాలు అవుతాయి కాబట్టి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వాళ్లు కమిటీ ఏర్పాటు చేశారో ఆ కమిటీ ఈ సూచనను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాము.

ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు చాలా గొప్పగా చెప్పిన మాట ఏమిటంటే, మేము పేదలను ఆదుకొంటామని పేదల పక్షాన ఉంటామని జి.ఒ. నెం. 58 ఇవ్వడం జరిగింది. పేదలు ఎవరైనా ప్రభుత్వ భూముల్లో ఉంటే వారికి 125 గజాలకు సంబంధించి పట్టాలను ఇచ్చి వారినే ఆ భూమికి యజమానులను చేస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. దానికి 3,37,782 అప్లికేషన్లు వచ్చాయి. అందులో 1,25,863 అప్లికేషన్లు మాత్రమే రెగ్యులరైజ్ చేశారు. 2,10,000 అప్లికేషన్ల సంగతి ఏమైందో ప్రభుత్వం ఇంతవరకు స్పష్టత ఇవ్వలేదు. వాటిని తిరిస్కరించారా లేక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయా ప్రభుత్వం ఎప్పటిలోగా ఆ అప్లికేషన్స్‌కు సంబంధించి నిర్దిష్టమైన నిర్ణయం తీసుకొని పేదలు ఈ ప్రభుత్వం మీద పెట్టుకొన్న ఆశలు వమ్ము కాకుండా పేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎప్పటిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తుందో చెప్పాల్సిన అవసరం ఉంది.

అత్యంత కీలకమైనది రెవెన్యూ శాఖ. ప్రజల భూములు, ఆస్తులకు సంబంధించిన పూర్తి రికార్డులు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ దగ్గర భద్రంగా ఉండాల్సినటువంటి శాఖకు ఈ రోజు 118 తహశీల్దార్ భవనాలు లేవు. ప్రైవేట్ బిల్డింగ్‌ల్లోనో లేక చిన్న చిన్న శాఖలకు సంబంధించిన గదులలోనో తహశీల్దార్ కార్యాలయాలు ఉన్నాయి. అసెంబ్లీనో, సెక్రటేరియట్‌నో పెద్ద పెద్ద భవంతులుగా కట్టుకోవడానికి బదులుగా పేద ప్రజలకు ఉపయోగ పడి సేవలను అందించే తహశీల్దార్ కార్యాలయాలను 118 భవనాలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వాటి మీద ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిందిగా ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల విషయానికి వస్తే రాష్ట్రానికి అత్యధికంగా ఆదాయాన్ని తెచ్చిపెట్టేది సబ్ రిజిస్ట్రార్. ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు 141 తెలంగాణలో ఉంటే, అందులో 133 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాలలో ఉన్నాయి. అంటే రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చే సబ్ రిజిస్ట్రార్ శాఖ అద్దె భవనాలలో ఉంది. వేల కోట్ల రూపాయలు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాలల్లో ఉండడం ఏమాత్రం సమంజసం కాదు కాబట్టి ప్రభుత్వం వెంటనే వాటికి కూడా కార్యాలయాలు నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము.

గ్రామలలో గ్రామ కార్యదర్శుల విషయానికి వస్తే ఒక కుల ధృవీకరణ పత్రం కావాలన్నా, గ్రామాలలో ఏ సర్టిఫికేట్ కావాలన్నా గ్రామ కార్యదర్శులే ఇవ్వాలి. 5,6 గ్రామాలకు ఒక్కొక్క గ్రామ కార్యదర్శి ఉంటున్నాడు. ఈ గ్రామంలో ఉంటే ఆ గ్రామంలో ఉన్నాడని ఆ గ్రామంలో అడిగితే ఇంకొక గ్రామంలో ఉన్నాడని అంటారు. వారికి పని ఒత్తిడి పెరిగింది. అదేవిధంగా పనిని తప్పించుకోవడానికి కూడా ఇది ఒక సాకుగా మారింది. తక్షణమే గ్రామ కార్యదర్శుల ఖాళీలు ఎన్ని ఉన్నాయో వాటన్నింటిని కూడా భర్తీ చేయవలసిందిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతోంది.

చాలా మండలాల్లో జిల్లాల్లో సర్వేయర్లు లేరు. ప్రభుత్వ భూములు ఎక్కడన్నా ఉంటే వాటిని డిమార్కేషన్ చేయాలంటే, వివిధ గ్రామాలలో రైతులకు భూ వివాదాలు వచ్చినప్పుడు ఎమ్.ఆర్.ఒ. తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినపుడు సర్వే చేసి భూములను కొలిచి వారి భూములను వారికి అప్పగించడానికి సర్వేయర్లు సహాయపడతారు. ప్రభుత్వం దగ్గర సర్వేయర్లు తక్కువగా ఉన్నారు కాబట్టి తక్షణమే ఆ ఖాళీలను భర్తీ చేయడం ద్వారా భూ వివాదాలను తగ్గించవచ్చు. కాబట్టి దీని మీద కూడా దృష్టి పెట్టాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాము.

పౌరసరఫరాల శాఖ అత్యంత కీలకమైనది. Right person in wrong party. ఆ శాఖకు సమర్థవంతమైన మంత్రి ఉన్నాడు కాని ప్రభుత్వ విధానాలే కొంచెం లోపభూయిష్టంగా ఉన్నట్టు కనిపిస్తున్నాయి. వరి గాని, జొన్న గాని, లేదా రైతులు పండించే ఇతర పంటలకు మద్దతు ధర ఇవ్వాల్సిన సమయంలో ఇంతవరకు ఎందుకో ఈ శాఖ దృష్టి సారించడం లేదు. వారు ఖచ్చితంగా స్వామినాథన్ కమిటీని అమలు చేయాలనంటే కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వమే సూచన చేయాలని ఏమన్నా సాకులు చెప్పవచ్చు. మేము సాకులు అడగడం లేదు. మీరు పండించిన పంటకు రైతుకు మద్దతు ధర ఇచ్చిన రోజే ఈ తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుంది కాబట్టి మంత్రి గారు వీటి మీద ఖచ్చితంగా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

కిలో బియ్యం ఒక్క రూపాయి పథకాన్ని కిరణ్ కుమార్ రెడ్డి గారు ప్రవేశపెట్టారు. రూపాయి కిలో బియ్యానికి సంబంధించి గతంలో కొన్ని నిర్దిష్టమైన ఆరోపణలు నేను చేసినప్పుడు మంత్రి గారు కొన్ని గోదాములను పరిశీలించినట్టుగా మేము పత్రికలలో చూశాము. ఈ ఒక్క రూపాయి కిలో బియ్యం రేషన్ షాపుల నుంచి ఇతర ప్రదేశాలకు అక్రమంగా తరలిస్తున్నారు. రైస్‌మిల్లర్స్ అందరు కూడా సిండికేటై బియ్యాన్ని ఇతర దేశాలకు కూడా తరలిస్తున్నారు. ఈ మధ్య కాలంలో హైదరాబాద్, సైబరాబాద్ కమీషనర్లు స్పెషల్ డ్రైవ్ పెట్టి ఈ అక్రమ వ్యాపారం మీద పి.డి. యాక్ట్ ద్వారా పెట్టిన కేసుల వివరాలు ఏమయ్యాయి? ఒకవేళ మంత్రి గారి దృష్టిలో ఆ వివరాలు లేకపోతే నేను తప్పకుండా మంత్రి గారికి ఆ వివరాలు అందిస్తాను.

నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రూ. 27, 28 లకు రాష్ట్రప్రభుత్వం బియ్యం కొనుగోలు చేసి ఒక్కరూపాయి చొప్పున ప్రతి మనిషికి 6 కిలోలు బియ్యాన్ని కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మందికి ఇస్తుంటే వారికి బియ్యాన్ని సప్లై చేయాల్సిన రేషన్ డీలర్లు మిల్లర్లతో కుమ్మక్కై, సివిల్ సప్లయ్ అధికారులతో కుమ్మక్కైసు మిల్లుల్లోనే అక్కడ నుంచి అక్కడే గ్రామాలకు చేరకుండా రేషన్ షాపులకు చేరకుండా అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమ వ్యాపారాలు ఇందులో వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయి. దీని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదేవిధంగా సన్నబియ్యం గురించి ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. హాస్టళ్లలో ఉండే బడుగు బలహీన దళిత గిరిజన వర్గాలకు చెందిన విద్యార్థులు ఏ సన్న బియ్యం అయితే తింటున్నారో ముఖ్యమంత్రి గారి మనవడు కూడా అదే సన్న బియ్యంతో వండిన అన్నం తింటున్నాడని. ముఖ్యమంత్రి గారి మనవడు ఏ బియ్యం తింటున్నాడో అదే రకం బియ్యాన్ని పేద పిల్లలకు కూడా పెడుతున్నామని ప్రభుత్వం పదే పదే చెబుతోంది సంతోషం. వాళ్ల మనవళ్లను చూసుకున్నంత ప్రేమగా పేద పిల్లలను చూసుకుంటే మేము కూడా ప్రభుత్వాన్ని అభినందిస్తాము. హాస్టళ్లలో పెట్టే సన్న బియ్యంలో ఏమి జరుగుతోందో నేను గతంలో కూడా చెప్పాను, ఈ రోజు కూడా చెబుతున్నాను. ఇక్కడ నుంచి నా నియోజక వర్గానికి వెళదాము. నేను శాంపిల్స్ కూడా తెప్పించాను. రేషన్ బియ్యాన్ని మిల్లుల్లో పట్టించి పాలిష్ చేసి వాటినే సన్న బియ్యం క్రింద స్కూళ్లల్లో హాస్టళ్లల్లో పెడుతున్నారు. అక్రమాలు జరుగుతున్నాయి. వీటి మీద ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వం ఏ మంచి ఉద్దేశ్యంతో సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందో ఆ ఉద్దేశ్యం నీరుగారి పోతోంది. స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రత్యేకమైన పర్యవేక్షణ పెడితే తప్ప ఈ సన్న బియ్యం పథకం పేద విద్యార్థులకు అందదు. రేషన్ షాపుల్లో అరకిలో చక్కర రూ. 13.50 పైసలకు ఒక కుటుంబానికి ఇస్తున్నామంటున్నారు. ఇంతకుముందు పొద్దున్న సాయంత్రం మాత్రమే టీ త్రాగేవారు కాని, ఇప్పుడు తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో 4,5 సార్లు టీ త్రాగే అలవాట్లు వచ్చాయి. అరకిలో చక్కర ఎమలకు కూడా సరిపోదు. ఈ అరకిలో

చక్కర ఇవ్వకపోయినా ఫరవాలేదు ఎక్కడన్నా తీసుకుంటారు. అరకిలో ఇవ్వడం ద్వారా వాళ్లను అవమానించినట్టుగా ఉంది. కాబట్టి ప్రభుత్వం ఈ అర కిలో చక్కర ఇవ్వకుండా ఉపసంహరించుకోవాలనుకుంటే మొత్తం ఉపసంహరించుకోండి, వాళ్లతిప్పలేవో వాళ్లే పడతారు. కనీసం ఐదు కిలోల చక్కరనైనా ప్రతి కుటుంబానికి ఇవ్వాల్సిన అవసరం ఉంది. చక్కర అరకిలో ఇవ్వకుండా మానడమూ లేక ఐదు కిలోలు ఇవ్వడమూ అని ప్రభుత్వం ఆలోచించాలి.

ఓపెన్ మార్కెట్లలో కందిపప్పు ధర రూ.160 ఉందని మనం పత్రికలలో చదివాము. గత 6 నెలలుగా ప్రభుత్వం కొనుగోలు చేసినట్టుగా లేదు. రెండు మూడు సార్లు టెండర్లు పిలిచి అందులో ఏవో అక్రమాలు జరుగుతున్నాయని మత్తేదారు దృష్టికి వచ్చినా లేదా రేట్లలో ఎవరైతే సప్లైర్స్ ఉన్నారో వారికి సివిల్ సప్లైర్స్ అధికారులకు మధ్య చర్చలు విఫలమవడం వల్ల కందిపప్పును కొనుగోలు చేస్తున్నట్టుగా కనిపించడం లేదు.

5.20 సా. రూ. 50లకు కందిపప్పు ఇస్తామన్న రాష్ట్రప్రభుత్వం ఇవ్వడం లేదు. మా నియోజక వర్గంలో ఉన్న ప్రజలను అడిగితే ఐదారు నెలల నుండి కందిపప్పు ఇవ్వడం లేదని చెప్పారు. కందిపప్పు బ్లాక్ మార్కెట్లుకు తరల కుండా, రేట్లు అడ్డగోలుగా పెరగకుండా నియంత్రించాలి. ఈ రాష్ట్రంలో తాండూరు కందిపప్పు అత్యంత ప్రాచుర్యం పొందిన పప్పు. తాండూరులో అమ్మేది మొత్తం నా కొడంగల్ నియోజక వర్గంలో పండిన కందిపప్పు కాబట్టి ఆ రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. వారికి గిట్టుబాటు ధర ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ కందిపప్పును రైతులు పండించినప్పుడు కొనుక్కొని గోడౌన్సులో పెట్టి మార్కెట్లో ధరలు పెరిగినప్పుడు, ఇంటర్వెన్షన్ క్రింద ఈ స్టాక్‌ను రిలీజ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. వాటి మీద ప్రత్యేకంగా దృష్టిపెట్టవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

హోమ్ శాఖ పద్దుల విషయానికి వస్తే పెద్దలు నాయిని నర్సింహారెడ్డిగారికి విస్తృత స్థాయిలో అనుభవం ఉన్నది. గతంలో వారు ఎప్పుడో చంచల్ గుడాకు వెళ్లి వచ్చినప్పుడు తాను ఖైదీలతో మాట్లాడుతూ తన అనుభవాలను వారితో పంచుకున్నట్టు నేను పత్రికలలో చూశాను. వారు ఎప్పుడు వెళ్లారో కాని, వారు ఆ రకంగా పంచుకున్నారు. ఎన్నికల సందర్భంగా వారు ‘ఏక్ పోలీస్’ అనే మాట చెప్పారు.

ఈ రోజు పోలీసులు స్పెషల్ పోలీస్, ఆర్మ్డ్ రిజర్వ్డ్ పోలీస్, సివిల్ పోలీస్ అని మూడు క్యాటగిరీలలో ఉన్నారు. స్పెషల్ పోలీస్‌లు పది నుండి పదిహేను సంవత్సరాలు సర్వీసు చేసిన తరువాత వారు డిపార్ట్‌మెంట్ మార్చుకుంటే వేరే పోలీసు వ్యవస్థలోకి వెళితే, అందులో చివరన ఎవరు ఉంటారో, వారి క్రింద వీళ్లను తీసుకు వెళ్లి చేరుస్తున్నారు. ఎఆర్ నుండి సివిల్‌కు వెళితే, సివిల్‌లో ఆఖరిగా ఉన్న వారి తరువాత చేరుస్తున్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఏక్ పోలీస్ చేస్తాము, అందరి పోలీసులను సమానంగా చూస్తాము, అందరికీ ఒకే రకమైన వసతులు కల్పిస్తామని మన రాష్ట్రప్రభుత్వం చెప్పింది. ఇప్పటి వరకు దాని మీద దృష్టి పెట్టలేదు. ఏక్ పోలీస్ విషయంలో ప్రభుత్వ విధానం ఏమిటి? ఈ రోజు 30 సంవత్సరాలు పని చేసిన స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ ఇదే అసెంబ్లీలో కలిసి ఈ రోజు నేను డిపార్ట్‌మెంట్ మారితే ఎఆర్ పోలిసు వ్యవస్థలోకి వెళితే, ఐదు సంవత్సరాలు సీనియారిటీ ఉన్న కానిస్టేబుల్ క్రింద నేను చేరాను. 30 సంవత్సరాల సీనియారిటీ పోయి, ఐదు సంవత్సరాలు పని చేసిన కానిస్టేబుల్ తరువాత ఉండాలంటే నాకు అన్ని రకాలుగా అన్యాయం జరిగింది. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లండని, ఇదే అసెంబ్లీలో ఒక కానిస్టేబుల్ నా దృష్టికి తెచ్చాడంటే ఏ రకమైన పరిస్థితులు ఉన్నాయో ప్రభుత్వం ఒకసారి దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

అదే విధంగా పోలీసు వ్యవస్థలో శ్రమ దోపిడి జరుగుతుంది. ఈ ప్రపంచంలో అధికంగా శ్రమ దోపిడీకి గురి అయ్యేది పోలీస్ కానిస్టేబుల్స్. వారంలో ఒక్కరోజు కూడా సెలవు ఇవ్వకుండా, మనం ఏ కార్యక్రమాలకు వెళ్లినా, 24 గంటలూ మనం ప్రజలలో ఉన్నా మన ప్రాణాలను కాపాడే పోలీసులు అదే విధంగా ప్రజలను కాపాడే పోలీసులు, అదే విధంగా ట్రాఫిక్‌లో పని చేసే పోలీసులు, హోమ్‌గార్డ్స్ కాని చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఉన్నతాధికారులకు మాత్రం వీక్లీ ఆఫ్‌లు ఉంటాయి, వారికి కావలసిన ఫెసిలిటీస్ ఉంటాయి, కాని కానిస్టేబుల్స్ విషయంలో వీక్లీ ఆఫ్ ఇస్తామని అన్నారు. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత అమలు చేస్తున్నామని చెప్పారు. వీక్లీ ఆఫ్ అనేది అమలు జరగడం లేదు. పోలీసులు కూడా మనుష్యులే. వారు వారి కుటుంబ సభ్యులతో గడపాలని అనుకుంటారు. వారి భార్యా బిడ్డలు ఎలా ఉన్నారోనని చూసుకోవాలని అనుకుంటారు. పిల్లల చదువులు సరిగా సాగుతున్నాయా, లేవా, అవసరమైతే ప్రిన్సిపాల్‌నో, టీచర్‌నో కలిసి రావాలన్నా, వారి కుటుంబ సమస్యలు పరిష్కరించుకోవాలన్నా, ఈ రోజు కానిస్టేబుల్సుకు వారానికి ఒక రోజు ఖచ్చితంగా సెలవు అమలు చేయవలసిందే. వారి శ్రమను దోపిడీ చేసే హక్కు మనకు ఎవరికీ లేదు. అధికారం కూడా లేదు. వారు యూనిఫార్మ్డ్ ఫోర్సెస్ కాబట్టి వారి సిస్టమ్‌లో ఉన్నతాధికారులను ప్రశ్నించలేక పోవచ్చు. నేను ఇక్కడ రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నాను. పోలీస్ కానిస్టేబుల్స్‌కు

వారానికి ఒక రోజు సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ప్రభుత్వం పోలీసులకు సంబంధించిన మౌలిక వసతులన్నిటినీ ఏర్పాటు చేస్తున్నామని అంటున్నారు. ఇన్నోవా, ఫార్చూనర్ కార్లు కొన్నారు. కార్లు కొనడంలో ప్రభుత్వం ప్రధానంగా ముందుకు వచ్చింది. కాని, కనీస సౌకర్యాలు కల్పించకుండా వాళ్ల మానసిక వికాసానికి ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా మీరు ఎన్ని కార్లు కొనిచ్చినా, కార్లు వాటంతట అవి నడవవు, వాటిని నడపవలసిన పోలీస్ కానిస్టేబుల్సుకు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న వాళ్లను, వాళ్లకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించాలి. గణేష్ పండుగకు, బోనాల పండుగకు, రంజాన్ పండుగకు జిల్లాల నుండి పోలీసులకు హైదరాబాదులో డ్యూటీలు వేస్తే రోజుల కొద్దీ రోడ్లమీదే పడుకోవలసిన పరిస్థితి వస్తుంది. తిండికి కూడా వారికి దిక్కు లేకుండా పోతోంది. స్నానాలు చేయడానికి ఎలాంటి వసతులను రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం లేదు కాబట్టి, తప్పకుండా పోలీస్ కానిస్టేబుల్స్ పక్షాన రాష్ట్రప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను. వారిని ఖచ్చితంగా ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. అదే విధంగా జైళ్ల నిండా ఖైదీలు నిండి ఉన్నారు. ఈ జైళ్లన్నీ ఖాళీ చేపిస్తాము, సత్ప్రవర్తన కలిగిన వారిని విడిచి పెడతామని, ఆ రోజు ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. దాదాపుగా 22 నెలలు పూర్తి అయినా ఖైదీలను విడుదల చేసే విషయంలో తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: జైళ్లు ఖాళీ చేస్తామని ఎప్పుడూ అనలేదు, ఆయన ఊహించి మాట్లాడుతున్నాడు.

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: సంతోషం, సత్ప్రవర్తన ఉన్న ఖైదీలను విడుదల చేస్తామని చెప్పారా, లేదా? మీరు చెప్పారు, కావాలంటే ఆధారాలు పంపిస్తాను, ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో మాట్లాడిన పేపర్ కటింగ్ నా దగ్గర ఉంది, తమరి ద్వారా మంత్రిగారికి పంపిస్తాను. ఏదేమైనా చర్చల కంటే కూడా సత్ప్రవర్తనతో జీవిత ఖైదు అనుభవిస్తున్న వారిని విడుదల చేయాలి. క్షణికావేశంలో నేరాలు చేసిన జీవిత ఖైదీలను విడుదల చేయ వలసిన బాధ్యత మన మీద ఉన్నది. దీనిని మానవీయ కోణంలో చూడవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని ఆ ఖైదీలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

వ్యవసాయ శాఖ అత్యంత కీలకమైనది. తెలంగాణలో 85 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధార పడ్డారు.

(అంతరాయం)

వ్యవసాయం తెలిసిన పెద్దలు పోచారం శ్రీనివాస రెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. సోలార్ పంపు సెట్లు మూడున్నర లక్షలతో పెట్టుకొంటే వ్యవసాయం సులభంగా చేసుకోవచ్చని ఆ మధ్య చెప్పారు. పత్రికలలో పెద్ద పెద్ద ఫోటోలు కూడా వచ్చాయి. కాని నేటి వరకు రైతులకు విద్యుత్ ఆదా కోసం ఇస్తానన్న సోలార్ పంపుసెట్లు పెద్దగా ఇచ్చినట్లు కనిపించలేదు. సోలార్ పంపు సెట్లు విషయం ఏమైందో చెప్పాలని కోరుతున్నాను.

2016–17 సంవత్సరంలో రూ. 27,800కోట్లు రైతు రుణ మాఫీ ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నారు. కాని చివరకు ప్రభుత్వం ఇచ్చింది రూ.17,433కోట్లు మాత్రమే. అంటే 63 శాతం. ఈ ప్రభుత్వం రైతులకు రుణాలు మాఫీ చేసే విషయంలో 63 శాతం మాత్రమే ఇవ్వగలిగారు. ఇవి ప్రభుత్వం చెబుతున్న లెక్కలు నేను చెబుతున్నవి కాదు. వంద శాతం రుణ మాఫీ చేయాలంటే 63 శాతం మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 40 శాతం ఇవ్వాలి. రైతులకు రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందింది అంటే వ్యవసాయం ఎంత సంక్షోభంలో ఉందో ఒక సారి ఆలోచన చేయాలి. అదేవిధంగా సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాలో మన రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణ అంటున్నారు. సీడ్ బౌల్ గురించి చెబుతున్నారు. తెలంగాణలోని గద్వాల్, అలంపూర్ నియోజక వర్గాలలోని ఆరు మండలాలలో 50వేల ఎకరాలలో 20వేల మంది రైతులు ఈ విత్తన ఉత్పత్తిని చేస్తున్నారు. కాని ఈ మధ్య కాలంలో కావేరీ సీడ్స్, నూజీవీడు సీడ్స్ కల్తీ విత్తనాలు రైతులకు ఇస్తే ఆ రైతులు సరిగా పండించలేకపోయారు. వాళ్లు ధర్నాలు, రాస్తారోకో చేస్తే, అధికారులు వెళ్లి అక్కడ పర్యవేక్షించి, నష్టపరిహారాన్ని కంపెనీల నుండి ఇప్పించమని రిపోర్టు ఇస్తే ప్రభుత్వం మంత్రిగారు స్పెషల్ మీటింగ్ పెట్టారు. కాని ఇంతవరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. ఈ రోజుకు కూడా రైతులు నిరసన తెలుపుతున్నారు. గద్వాల్‌లో పత్తి రైతులు సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణ అంటున్నారో, ఆ కంపెనీల వల్ల రైతులు బలయ్యారు, కాబట్టి ఆ కంపెనీల నుండి తక్షణమే రైతులకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

5.30 సా. అదే విధంగా రైతు రుణ మాఫీ పథకం అధ్యక్షా. లక్ష రూపాయల వరకూ రైతు రుణాన్ని మాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టారు. కాని అధికారంలోకి వచ్చిన తరువాత

నాలుగు విడతల్లో రూ. 15 వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం రూ. 4250 కోట్లు చొప్పున రైతు రుణాల్ని మాఫీ చేస్తామని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారి దగ్గర స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద రూ. 4675 కోట్లు ఉన్నాయి. అందులో నుండి రూ. 4250 కోట్లు రైతు రుణ మాఫీకి మళ్లిస్తే నూరు శాతం రుణ మాఫీ జరుగుతుంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు రూ. 500 కోట్లు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద పెట్టుకొని, మిగిలిన నిధులను రుణ మాఫీకి మళ్లించాలని కోరుకుంటున్నాను. 2014-15లో నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఒక రిపోర్ట్ ఇచ్చింది. అందులో రైతు ఆత్మహత్యలకు సంబంధించి మహారాష్ట్రముందుంటే, రెండవ స్థానంలో తెలంగాణ ఉంది. ఒకసంవత్సరంలో 898 మంది రైతులు చనిపోయారని రిపోర్ట్ వచ్చింది. తెలంగాణ వచ్చిన తరువాత 2351 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలకు ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. 342 మంది రైతు కుటుంబాలను మాత్రమే ప్రభుత్వం ఆదుకుందని మా దగ్గర సమాచారం ఉంది. 2351 మంది చనిపోయిన రైతుల వివరాలను టేబుల్ చేస్తున్నాను. మీ ద్వారా ఆ వివరాలను మంత్రి గారికి పంపిస్తున్నాను. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవలసిందిగా తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం బేషజాలకు వెళ్లవలసిన అవసరం లేదు. రైతులకు భరోసా కల్పించి, ఆత్మహత్యలు చేసుకోకుండా నివారించవలసిన బాధ్యత మనపైన ఉంది. మహారాష్ట్రలో రైతు ఆత్మహత్యలు జరిగినప్పుడు, ఆ ముఖ్యమంత్రి రోజుకు 18 గంటలు బస్సులో గ్రామ గ్రామం తిరిగి రైతులను కలుసుకొని, ఆ రైతులకు భరోసాగా ఉండి, ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి మండలంలో తిరిగి రైతులను నమ్మకం కల్పించండి. రైతులకు భరోసా కల్పించండి. ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతులకు విజ్ఞప్తి చేయండి, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను ఆదుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేసి ఈ వ్యవసాయానికి రైతు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయవలసిందిగా కోరుకుంటున్నాను. అధ్యక్షా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సంబంధించి ఎక్కువ విషయాలు చెప్పదలచుకోలేదు. ప్రభుత్వం ఎయిర్ బస్సులకు 25 శాతం, డీజిల్ బస్సులపై 33 శాతం వ్యాట్ విధిస్తున్నారు. ఆర్‌టీసి పూర్తిగా నష్టాలలో కూరుకుపోయింది. దీని నుండి బయట పడాలంటే, కచ్చితంగా వ్యాట్‌ను ఒకటి లేదా రెండు శాతం వసూలు చేయాలని, అప్పుడే ఆర్‌టీసి బలపడుతుందని, పేదలకు ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. వ్యాట్‌ను మినహాయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఆర్‌టీసి డిపో లేదని, అప్పటి సిటింగ్ శాసన సభ్యులు నందాల వెంకటయ్య గారు చనిపోయినప్పుడు, వారి గుర్తుగా ఈ శాసనసభ బస్ డిపోను నిర్మిస్తామని హామీ ఇచ్చింది. నేను 2011లో అయిదెకరాల భూమిని ఆర్‌టీసీకి ఫ్రీగా ఇచ్చాను. బస్ డిపోకు రెండు కోట్ల రూపాయలు అవసరం అవుతాయంటే, కోటి రూపాయలు రాజ్యసభ నిధులలో నుండి ఆర్‌టీసీకి డిపాజిట్ చేశాను. పెద్దలు ఎం.ఎస్. సత్యనారాయణ గారు ఫౌండేషన్ స్టోన్ వేశారు కాని ఈరోజు వరకూ బస్సు నిర్మాణం చేపట్టలేదు. రాజకీయంగా కక్ష ఉంటే నా మీద చూపించండి

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): మేడమ్ డెప్యూటి స్పీకర్, తొమ్మిది పద్దుల పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వ్యవసాయం అనేది ప్రధాన రంగం. అరవై నుండి డెబ్బై శాతం మంది వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నాను. ఈ రంగానికి సంబంధించి తక్కువ నిధులు కేటాయించారు. ఒకవైపు కరువు, మరో వైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఆ పరిస్థితిని నియంత్రించడానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు లేదు. కరవుకు సంబంధించిన నిధులను బడ్జెట్‌లో చూపించలేదు. రైతు ఆత్మహత్యల నివారణకు నిధిని ఏర్పాటు చేయలేదు. రైతుల గురించి ఆలోచించి బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. గత ఏడేది కరీఫ్ పంట నష్టాన్ని ఆధారం చేసుకొని 231 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అనధికారిక లెక్కల ప్రకారం దాదాపు 1800 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ, బడ్జెట్‌లో నిధుల కేటాయింపు మాత్రం జరగలేదు. రుణమాఫీకి సంబంధించి బ్యాంకులకు ఇంకా చెల్లించాల్సిన కిస్తీల్లో కేవలం ఒక వాయిదా మాత్రమే చెల్లిస్తామని బడ్జెట్‌లో ప్రకటించారు. అందుకోసం ప్రణాళికేతర బడ్జెట్‌లో రూ. 4250 కోట్లు కేటాయించారు. ఇప్పటివరకూ బ్యాంకులు, రైతులకు రుణాలు ఇవ్వకపోవడానికి ప్రధాన కారణం ఒకేసారి రుణమాఫీ సొమ్మును చెల్లించకపోవడమేనని తేలింది. అలాంటి పరిస్థితులలో ఇప్పుడు మూడో విడత సొమ్మును మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. అంటే రాబోయే ఖరీఫ్, రబీ సీజన్‌లోనూ బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వకుండా మొండిచెయ్యి చూపే అవకాశం ఉంటుందని అర్థమైపోయింది. పాడిరైతుల ప్రోత్సాహానికి సంబంధించి నీళ్లు చల్లారు. ఇక పాడి రైతులకు ఇస్తున్న

రూ. 4 ప్రోత్సాహానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం గమనార్హం. పశుసంవర్ధక శాఖ అధికారులు రూ.109 కోట్లు ప్రతిపాదించారు కాని ప్రభుత్వం రైతు ప్రోత్సాహకానికి చేయిచ్చింది అంటే పాడి ప్రోత్సాహకాన్ని ఎత్తేస్తారా అన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. గత బడ్జెట్‌లో పాలీ హౌస్ సాగు చేసే రైతులకు 75 శాతం సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ. 250 కోట్లు కేటాయించింది. కానీ ఈ బడ్జెట్‌లో రూ. 199.50 కోట్లు మాత్రమే కేటాయించింది. అందులో ఎస్సీ రైతులకు రూ. 30.90 కోట్లు, ఎస్టీ రైతులకు రూ. 18.16 కోట్లు కేటాయించారు. 600 మంది ఎస్సీ, ఎస్టీ రైతులకు నూటికి నూరు శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. మొత్తంగా వెయ్యి ఎకరాలకు సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. మార్కెట్ ధరల స్థిరీకరణ కోసం గత బడ్జెట్‌లో రూ.75 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ సారి ఒక్కపైసా కేటాయించలేదు. ప్రభుత్వం ఎంతో ఘనంగా చెప్పుకునే పంట కాలవలు, భూమి, నీటి విశ్లేషణకు ఒక్క పైసా కేటాయించలేదు. రుణమాఫీకి కేటాయించిన ప్రణాళికేతర బడ్జెట్ కేటాయింపులు తీసేస్తే ప్రభుత్వం వ్యవసాయానికికేవలం 1.8 శాతమే కేటాయించడం బాధాకరం. రెవెన్యూ శాఖకు సంబంధించి తాజా బడ్జెట్‌లో కేటాయింపులు నిరాశనే మిగిల్చాయి. సిబ్బంది వేతనాలు, కార్యాలయాల ఖర్చులు, అద్దె వాహన ఛార్జీలకు మాత్రమే నిధులను కేటాయించిన ప్రభుత్వం, శాఖాపరంగా తీసుకురాదలచిన సంస్కరణలకు ఊతమిచ్చే ప్రయత్నం చేయలేదు. గతేడాది బడ్జెట్‌లో రూ.1687 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ ఏడాది కేటాయింపుల్లో రూ. 300 కోట్లకు పైగా కోత పెట్టింది. ముఖ్యంగా అన్ని గ్రామాల్లోనూ వీఆర్ఓ కార్యాలయాలు, రెవెన్యూ డివిజన్లలో ఆర్డీవో ఆఫీసులు, జిల్లా కలెక్టరేట్లకు కొత్త భవనాల నిర్మాణానికి బడ్జెట్‌లో ఎటువంటి నిధులు కేటాయించలేదు. అంతేకాదు తాజా రెవెన్యూ చట్టాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు రెవెన్యూ వ్యవస్థను సంపూర్ణంగా కంప్యూటరీకరణ చేసేందుకు పెద్దెత్తున నిధులు కావాలని భూపరిపాలనవిభాగం కోరినా, కేవలం కోటి రూపాయలును ప్రభుత్వం సరిపెట్టింది. గతంలో మీరు చెప్పిన మాటను చెబుతున్నాను. మండలాలను, జిల్లాలలను పెంచుతామన్నారు.

5.40 సా. మరి ఎప్పటిలోగా మండలాలను, జిల్లాలు పెంచ బోతున్నారనేది చెప్పాలి. గత ముప్పై సంవత్సరాల క్రితం చూస్తే 1985లో అప్పటి ప్రభుత్వం మండలాలను ఏర్పాటు చేసిన తర్వాత ప్రజలకు పరిపాలను అందుబాటులోకి వచ్చింది. గ్రామాలు, మండలాలు, పట్టణాలలో జనాభా పెరిగింది కాబట్టి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి, వారికి అందించాలంటే చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి మండలాలను, జిల్లాలను పెంచే కార్యక్రమం ఎపుడు చేస్తారని అడుగుతున్నాను. భూముల సమగ్ర సర్వే చేస్తామని చెప్పినా కూడా ఆ విషయంలో సరైన ఆలోచన చేయడంలేదు. ఎప్పటిలోగా భూముల సమగ్ర సర్వే చేయబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను. రెవెన్యూ శాఖలో గ్రేడ్-2 పోస్టులు చాలావరకు ఖాళీగా ఉన్నా ఇప్పటివరకు భర్తీ చేయలేదు. ఎప్పటిలోగా భర్తీ చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

వ్యవసాయ రంగానికి అనుబంధ రంగాలైన చాలా ముఖ్యమైన రంగాలున్నాయి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఎ.డి.ఎ. కార్యాలయం ఏర్పాటుచేసేందుకు కూడా ఆలోచించాలి. వ్యవసాయానికి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి రైతులకు ఉపయోగకరంగా ఉండేలా చేయాలి. గ్రామీణ విత్తన అభివృద్ధి పథకం పక్కాగా అమలుకు చర్యలు చేపట్టాలి. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు జీరో బడ్జెట్ ప్రోత్సహించాలని కోరుతున్నాను. గ్రీన్ హౌస్ ఏర్పాటుకు, ప్రతి మండలంలో ఉద్యానశాఖను ఏర్పాటుచేసి రైతులను ప్రోత్సహించేందుకు ఆలోచించాలి. రైతులు పండించే పంటలకు ముందుగానే మద్దతు ధరలు ప్రకటించాలి. మద్దతు ధరకు సంబంధించి టెక్నికల్‌గా ఇబ్బంది ఉంటే ఆ విషయంలో కేంద్రం రాష్ట్రం మీద, రాష్ట్రం మీద కేంద్రం కాకుండా రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించి రైతులకు ముందుగానే మద్దతు ధర ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో రైతు బజార్లు అరకొరగా ఉన్నాయి. మిగిలిన ప్రాంతాలలో కూడా రైతు బజార్లు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలి. భూసార పరీక్షా కేంద్రాలు చాలా తక్కువగా ఉన్నాయి. దానివలన మట్టిని పరీక్షకు పంపుతున్నారు కానీ రిపోర్టులు రాకపోవడంతో ఏ పంట వేయాలో తెలియక రైతులు గందరగోళంలో ఉన్నారు. కాబట్టి భూసార పరీక్ష కేంద్రాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి.

పంటల బీమా పథకం లోపభూయిష్టంగా ఉందనే విషయం వ్యవసాయ శాఖ మంత్రిగారికి బాగా తెలుసు. ఈ విషయంలో కూడా స్వామినాథన్ కమీషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని బీమా పథకం రైతులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి. సహకార శాఖకు బడ్జెట్‌లో కేవలం రూ.20కోట్లు మాత్రమే కేటాయించారు. గత సంవత్సరం రూ.67 కోట్లు కేటాయించినా సహకార సంఘాలను బలోపేతం చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి కనిపించడంలేదు. ప్రాథమిక సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు కొత్త పథకం ఏర్పాటుచేశారు. అందుకోసం రూ.14.95కోట్లు

కేటాయించారు కానీ అది ఏమాత్రం సరిపోదు. సహకార సంఘాలలో సభ్యుల బకాయిలు రూ.300కోట్లు పేరుకుపోయాయి. కానీ అందుకోసం బడ్జెట్‌లో కేవలం రూ.12కోట్లు మాత్రమే కేటాయించారు. కాబట్టి సహకార రంగం గురించి మరోసారి ఆలోచించమని కోరుతున్నాను.

పౌరసరఫరాల శాఖ గురించి చాలా మంది గౌరవ పెద్దలు మాట్లాడారు. గత మూడు నెలలుగా చౌకధరల దుకాణాలలో కందిపప్పు ఇవ్వడంలేదు. ఎందుకు సరఫరా నిలిపేశారో ఎవరూ చెప్పడంలేదు. ప్రతి నెలా సరిపడా కందిపప్పు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కార్డుదారులకు నెలకు అర కేజీ చక్కెర మాత్రమే ఇస్తున్నందున అది ఏమాత్రం సరిపోవడంలేదు. దానిని 5 కేజీలకు పెంచాలని కోరుతున్నాను. గతంలో నెలకు లీటర్ పామాయిల్ చౌకధరల దుకాణంలో ప్రతి కార్డుకు ఇచ్చేవారు. కానీ తెలంగాణ ఏర్పడిన తరువాత పామాయిల్ అసలు ఇవ్వడంలేదు. కాబట్టి పామాయిల్‌కూడా అందించి పేద ప్రజలను కాపాడాలని కోరుతున్నాను. నిబంధనల ప్రకారం నెలలో 15రోజులు చౌకధరల దుకాణం తెరవాలి కానీ నెలలో నాలుగైదు రోజులు మాత్రమే తెరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో, ఏజెన్సీ ప్రాంతంలో చౌకధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో లేకపోవడంవలన ఇబ్బందులు పడుతున్నారు. కావున వాటిని కంటిన్యూగా నడిపేందుకు చర్యలు తీసుకోవాలి. నిబంధనల ప్రకారం రేషన్ దుకాణంలో కేవలం 500 కార్డులు మాత్రమే ఉండాలి కానీ కొన్ని దుకాణాలలో 1500, 2000 కార్డులున్నాయి. కాబట్టి కార్డులు ఎక్కువగా ఉన్న దుకాణాలను విడదీసి మరికొన్ని దుకాణాలు ఏర్పాటుచేసి ప్రజలకు సరుకులు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. రేషన్ కార్డుల స్థానంలో తెలంగాణ ప్రభుత్వం ఆహార భద్రత కార్డులిస్తామని చెప్పింది. ఎప్పటిలోగా ఆహారభద్రత కార్డులిస్తారని మంత్రిగారిని కోరుతున్నాను.

హోంశాఖ విషయానికొస్తే వరంగల్ రేంజ్‌లో 35 సంవత్సరాల క్రితం కానిస్టేబుల్‌గా చేరినవారికి గత సంవత్సరం ఎస్సై శిక్షణ గత ఆగస్టు నెలలో వారికి ఎస్సైలుగా పోస్టింగ్ ఇచ్చి సెప్టెంబర్ నెలలోనే వారికిచ్చిన ప్రమోషన్లు రద్దుచేసి వారిని రివర్ట్ చేశారు. దానిని వ్యతిరేకిస్తూ వారు ఎపిఎటిని ఆశ్రయించగా స్టే కూడా ఇచ్చింది. ఆ స్టే ఉత్తర్వులను డిజిపికి చూపించినా కూడా వారికి తిరిగి ప్రమోషన్లు కల్పించని పరిస్థితి ఉంది. ఎవరైతే ప్రమోషన్లు పొంది రివర్షన్‌కు గురయ్యారో వారికి మరలా ప్రమోషన్లు కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా వరంగల్ జోన్‌లో గత 5 సంవత్సరాలుగా పోలీసు శాఖలో పదోన్నతులు కల్పించలేదు. కానిస్టేబుల్, ఎస్సై, సిఐ, డిఎస్పీలకు పదోన్నతులు కల్పించకపోవడంతో ఆ శాఖలో నిస్పత్తువ ఆమోంచింది. ఆ విషయం గురించి గతంలో వరంగల్లు డిఐజిగా పనిచేసినపుడు కాంతారావుగారు అప్పటి డిజిపికి లేఖ కూడా రాశారు. ఆ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పటికీ ఆ సమస్య అలాగే పెండింగ్‌లో ఉంది. కాబట్టి వారికి పదోన్నతులు కల్పించేందుకు ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రముఖ్యమంత్రిగారొక మాట చెప్పారు. ఎస్సైలకు గజెటెడ్ హోదా కల్పిస్తామని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత జరిగిన తొలి స్వాతంత్ర్య దినోత్సవనాడు చెప్పారు, ఫైల్ మీద సంతకం పెట్టానని చెప్పారు. కానీ ఇంతవరకు ఆచరణలోకి రాలేదు. ప్రజలకు, విద్యార్థులకు 24 గంటలూ అందుబాటులో ఉండే ఎస్సైలకు గజెటెడ్ హోదా కల్పించే ఆలోచన చేయమని కోరుతున్నాను. ఫ్రెండ్లీ పోలీసుగా ఉండాలంటే తప్పకుండా ఎస్సైలకు గెజెటెడ్ హోదా కల్పించాలి.

తెలంగాణలో ప్రధానంగా ఉన్న ప్రైవేట్ పరిశ్రమలలో గ్రానైట్ పరిశ్రమ ఒకటి. ఖమ్మం, వరంగల్లు, కరీంనగర్ జిల్లాలలోని గ్రానైట్ క్వారీలు, పరిశ్రమలలో లక్షకు మందికి పైగా కూలీలు పనిచేస్తున్నారు. గ్రానైట్ పరిశ్రమలపై 14.5శాతం వ్యాట్ విధిస్తున్నారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో గ్రానైట్ పరిశ్రమలపై 5శాతం వ్యాట్ మాత్రమే విధిస్తున్నారు. గ్రానైట్ పరిశ్రమల, క్వారీల యజమానులు గౌర ముఖ్యమంత్రిగారిని, గనుల శాఖమంత్రిగారిని కలిసి వ్యాట్ తగ్గించమని విన్నవించారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో విధిస్తున్న విధంగా మన రాష్ట్రంలో కూడా గ్రానైట్ పరిశ్రమలపై వ్యాట్‌ను తగ్గించి 5 శాతం వ్యాట్ మాత్రమే విధించాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

రాష్ట్రంలోని అగ్నిమాపక కేంద్రాలు సరిపోయినంతగా లేవు, ఉన్న కేంద్రాలలో సరైన అగ్నినిరోధక పాధనాలు లేవు. సరైన మౌలికవసతులు లేవు. ఆలనా పాలనా లేని అగ్నిమాపక కేంద్రాలలో తాగునీటి సదుపాయం కూడా లేదు. మా ఖమ్మం జిల్లా గుండాల మండల కేంద్రంలో కూడా ఒక అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుచేసేందుకు కూడా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని పోలీసు సిబ్బందికి తగినంత సంఖ్యలో పోలీసు క్వార్టర్లు లేవు. ఎపుడో నిర్మించిన పోలీసు సిబ్బంది క్వార్టర్లు కూలిపోవడానికి సిద్ధంగా ఉండడాన్ని మనం చూస్తున్నాం. కానిస్టేబుళ్లకు, ఎస్సై, డీఎస్పీలకు అవసరమైన కొత్త క్వార్టర్లు నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మించాలి. తొమ్మిది పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

5.50 సా. శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, వ్యవసాయం, రెవెన్యూ, ఆబ్కారీ పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు. మన దేశం, మన రాష్ట్రంలో నూటికి 70శాతం మంది వ్యవసాయంపై ఆధారపడ్డారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్‌లో వ్యవసాయానికి 276 కోట్ల రూపాయలు తగ్గించారు. అపారమైన అనుభవం కలిగిన వ్యవసాయ శాఖ మంత్రి గారు వ్యవసాయానికి బడ్జెట్ తగ్గించడం సరైనది కాదు. వ్యవసాయానికి ఎరువులు, విత్తనాలు, రుణాలు, మార్కెట్ ప్రధానమైనవి. తెలంగాణను విత్తన భాండగారంగా చేస్తామని ఎన్నికల ముందు ప్రభుత్వం చెప్పింది. కల్తీ విత్తనాలతో పంటలు పండక, దళారుల, వ్యాపారుల చేతుల్లో రైతులు మగ్గిపోతున్నారు. ఇంతకు ముందు వివరించినట్లుగా మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాలలో ఉండే 25000 మంది రైతులు 50000 ఎకరాల్లో పత్తి పంటను వేశారు. వారికి నకిలి పత్తి విత్తనాలను ఇచ్చారు. దీనిని నివారించాలని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి గారి దృష్టికి ఆ జిల్లా రైతాంగం దిక్కుతోచని పరిస్థితుల్లో, ఆర్తనాదాలతో మంత్రి గారికి విన్నవించగా మంత్రి గారు కమిటిని వేశారు. ఆ కమిటి ఏమైందో ఇంత వరకు తెలవదు. 18 మంది రైతులు చనిపోయారు. ఆ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా సహాయం చేయాల్సిన అవసరం ఉంది. దళారులు, ప్రైవేట్ కంపెనీ వారు రైతులతో తెల్ల కాగితాలపై వ్రాయించుకొని వారిని దబాయిస్తున్నారు. ఇండ్లు, వాహనాలను, మోటార్లను జప్తు చేస్తామనే బెదిరింపులను తట్టుకోలేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విషయంలో వెంటనే ప్రభుత్వం, మంత్రి గారు జోక్యం చేసుకోవాల్సి ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం విత్తన చట్టాన్ని రూపొందించింది. కానీ, చట్టం చేయలేదు. కనుక, ప్రైవేట్ కంపెనీల చేతిలో విత్తనాలు లేకుండా చేయడానికి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విత్తన చట్టాన్ని చేయాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. రుణాల విషయంలో, వడ్డీ వ్యాపారం బాగా పెరిగింది. రైతులు రూ.18000 కోట్ల రుణాలను వడ్డీ వ్యాపారుల దగ్గర నుంచి తెచ్చి సాగు చేశారు. ఒక దఫాలోనే రుణమాఫీని చేయాలని అన్ని పక్షాలు కోరాం, ఇంకా ఆత్మహత్యలు తగ్గలేదు. రుణమాఫీ ఒక దఫాలోనే ఇవ్వాల్సిన అవసరం ఉంది. బ్యాంకు రుణాలపై వ్యవసాయ కమిషన్‌ని వేయాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో 14 లక్షల కౌలు రైతులు ఉన్నారు. వీరికి రెవెన్యూ వారు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. వీరికి పంట నష్ట పరిహారం రావడం లేదు. రుణ మాఫీని పొందలేకపోతున్నారు. కౌలు రైతులకు ఎటువంటి ఆధారం లేకపోవడం వల్ల దాదాపు ప్రధానంగా 80 శాతం మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. జాయింట్ లయబిలిటి గ్రూపులని ఏర్పాటు చేసి కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని, స్థిరాస్థి, ఇంటిపై అప్పు ఇచ్చే విషయాలను పరిశీలించాలని కోరుతున్నాను. గత రెండు సంవత్సరాల నుంచి వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు వచ్చింది. 257 కరువు మండలాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్లు, అధికారులు నివేదికలు ఇవ్వగా దానిని 237 మండలాలకు కుదించడం చాలా అన్యాయం. పంటల బీమా పథకం పూర్తిగా అమలు కావడం లేదు. గ్రామాన్ని యూనిట్‌గా చేయాలని రైతులందరు కోరుతున్నారు. మండలాన్ని యూనిట్‌గా చేయడం వల్ల చాలా నష్టం వాటిల్లింది. దీనిని ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను. పండిన పంటకు గిట్టుబాటు ధర లేదు. ఎఫ్‌సిఐ, సివిల్ సప్లైస్ మొత్తం ధాన్యాన్ని కొనాల్సిన పరిస్థితి ఉంది. మద్దతు ధర లేకుండా ఉన్న పరిస్థితి ఉంది. వర్షాభావ పరిస్థితుల్లో పత్తి, మిరపకు గిట్టుబాటు ధర లేదు. అరకొరగా పండిన పత్తి, మిర్చి పంటను దళారులు, వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఈ పరిస్థితిని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ శాఖ చాలా కీలకం, అనుభవజ్ఞులైన ఉప ముఖ్యమంత్రి ఈ శాఖా మంత్రిగా ఉన్నారు. ప్రధానంగా గ్రామ సర్వేయర్ల కొరత ఉంది. నా ఏజెన్సీ ప్రాంతంలో భూముల గేట్ల విషయంలో ట్రైబా, నాన్ ట్రైబా అనే విషయంలో ఓర్ల మధ్యన తగాదాలు వచ్చే పరిస్థితి ఉంది. మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో రెవెన్యూ సర్వేయర్లు లేరు. జిల్లా కలెక్టరని కానీ, పీవో గారినో రిక్వెస్ట్ చేస్తే డిప్యూటేషన్‌పై సర్వేయర్లని నియమిస్తున్నారు. ప్రతి మండలానికి రెవెన్యూ సర్వేయర్ ఉన్నట్లైతే గ్రామాలను సర్వే చేయడానికి వీలు ఉంటుంది. లక్షలాది రెవెన్యూ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సర్వే కేసులు పరిష్కారం కావడం లేదు. భూ భారతి పథకం విఫలం అయ్యింది. సర్వేని, మ్యానువల్‌గా చేస్తే నిరుద్యోగ సమస్య తగ్గి ఉపాధి కలుగుతుంది. రియల్ ఎస్టేట్‌లో జరిగే అక్రమాలు, మోసాలను అరికట్ట వచ్చు. గిరిజనులకు, దళితులకు అసైన్డ్ భూములను మార్కెట్ ధరకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. రెవెన్యూలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. విఆర్ఏలకు సరైన వేతనాలు లేవు. రెవెన్యూ వ్యవస్థ సరిగా నడవాలంటే, తహశీల్దారు కానీ, ఆర్డివో కానీ, మంత్రులు కానీ, ఎవరైన అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలను చేపట్టాలన్నా, సహాయక చర్యలు చేపట్టాలన్నా విఆర్ఏలు కీలకం. వీరికి అతి తక్కువగా నెలకు రూ.6500 వేతనం ఇస్తున్నారు. పదోన్నతులైన వారు చాలా మంది ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉంది. రెవెన్యూ శాఖ అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఉంది. రేషన్ కార్డులను ఇవ్వాలని ఎమ్మార్వోలను అడిగితే ప్రభుత్వం నుంచి ఆదేశాలు లేవని

చెబుతున్నారు. చదువుల విషయంలో, కులం సర్టిఫికేట్స్ కోసం, పహాణీలకు ఆధార్ కార్డుకి, ఆరోగ్య పథకానికి మొదలైనవాటి విషయంలో రేషన్ కార్డులను ఆధారంగా చేసుకొనే పరిస్థితి ఉన్నది. గ్రామాల్లో అస్తవ్యస్థ పరిస్థితి ఉంది. ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటింది. ప్రభుత్వం మాటలు చెప్పకుండా, తక్షణమే రేషన్ కార్డులకు వచ్చే ఎప్రిల్ మాసం నుంచి ఇవ్వడానికి శ్రీకారం చుడుతామని చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఫౌర సరఫరాల విషయానికి వస్తే, పట్టణ ప్రాంతాల్లో కన్నా గ్రామీణ ప్రాంతాల్లో బియ్యం, పంచదార, పప్పు, మంచి నూనె, కిరోసిన్ లాంటి నిత్యావసర వస్తువుల పంపిణి చాలా కీలకమైనది. ప్రస్తుతం గ్రామాల్లో సరిగా కిరోసిన్ పంపిణి జరగడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో చౌక డిపోల్లో నెలలో మొదటి 10 రోజుల్లో మాత్రమే సరుకులను పంపిణి చేస్తున్నారు. చౌక డిపోల్లో నెలాఖరు వరకు వీటిని పంపిణి చేస్తే పేద వాళ్లు డబ్బులు ఉన్నప్పుడు బియ్యం, పప్పులు మొదలైనవి కొనుగోలు చేసే పరిస్థితి ఉంది. కానీ, చౌక డిపోల్లో వారం రోజులు నియంత్రణ పెడుతున్నారు. జీసిసిల్లో అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు సరిగా అమలు కావడం లేదు. చాలా అస్తవ్యస్త పరిస్థితిలో సివిల్ సప్లైస్ శాఖ ఉంది. మా ఏజెన్సీలోని చౌక డిపోల్లో కమ్మని కందిపప్పు దొరికే పరిస్థితి లేదు. చౌక డిపోల్లో ఇచ్చే అరకిలో పప్పు కూడా ప్రస్తుతం ఇవ్వడం లేదు. మార్కెట్‌లో పప్పుల రేట్లు చాలా పెరిగాయి.29 రకాల నిత్యావసర వస్తువులను కేరళ, త్రిపురలోని గిరిజన ప్రాంతాల్లో చౌక డిపోల ద్వారా సరసమైన ధరలకు అందించడాన్ని నేను మొన్న అక్కడికి వెళ్లిన సందర్భంలో చూడటం జరిగింది. కానీ, ఈ తెలంగాణలో ఆ విధంగా అందుబాటులోని పరిస్థితి ఉంది. హోమ్ గార్డు సర్వీసులను క్రమబద్ధీకరణ చేస్తామని ఎన్నికల ముందు చెప్పారు. కానీ, ఇప్పటి వరకు వారిని క్రమబద్ధీకరణ చేయలేదు. సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్స్‌ని ఇస్తామన్నారు. కానీ ఇవ్వడం లేదు. వీరికి నెలకు రూ.12,000 వేతనం ఇస్తున్నందుకు సంతోషకరం. వీరికి నెలకు రూ.120 చొప్పున కటింగ్ చేస్తామంటున్నారు. ఈవిధంగా చేయకుండా చూడాలి. ఇరవై, ముప్పై సంవత్సరాల వయస్సు గల యువకులు, ముసలివాళ్లైన వారందరు కూడా ఉన్నారు. కావున, అర్హతని బట్టి క్రమబద్ధీకరణ చేయాల్సిన అవసరం ఉన్నది. వీరిని క్రమబద్ధీకరణ చేస్తారా లేదా అనే విషయాన్ని చెప్పాల్సి ఉంది. ప్రస్తుతం హోమ్ శాఖ మంత్రి గారు సభలో లేరు. పోలీసులంటే లాఠీలు, తూటాలు కాకుండా ప్రజల్లో మమైకమై ఉండాలి. ఈ రోజు ఏ చిన్న ఉద్యమం జరిగిన మా లాంటి వాళ్లను తీసుకెళ్లి జైల్లో పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ అంటే కర్రలతో, అణచడం కాదు. ప్రశాంత వాతావరణంలో పరిపాలన చేయడానికి, ప్రజలు ప్రశాతంగా ఉండేలా చేయాలి. పోలీసులు పౌరులను ఉసిగొల్పి, రెచ్చ గొట్టే పరిస్థితి ఉంది. ఈ రోజు లా అండ్ ఆర్డర్‌ని కంట్రోల్ చేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రమోషన్స్ విషయంలో ఎస్సైలకు, సిఐలకు ప్రమోషన్స్, మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైనది. వారికి అన్ని రకాల మౌలికసదుపాయాలను అందించాల్సిన అవసరం ఉన్నది. రవాణ శాఖ చాలా కీలకమైంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్: రాజయ్య గారు, ప్లీజ్ కంక్లూడ్.

6.00 సా. శ్రీ సున్నం రాజయ్య: ఈరోజు వారికి రక్షణ లేదు ప్రైవేటు బస్సులు ఇబ్బడిముబ్బడిగా తిరుగుతున్నాయి. ప్రభుత్వం ఎర్ర బస్సులను తిప్పే పరిస్థితి లేదు. ఆటో బస్సు ప్రక్క ప్రక్కన వెళ్తుంటే ఆటో బస్సును ఓవర్‌టేక్ చేసుకుని వెళ్లిపోతుంది. అంటే బస్సుల కండిషన్ ఏ విధంగా ఉందో గమనించాలి. ఆర్‌టిసీ బస్సులు లేక, ప్రైవేటు బస్సులు ఎక్కువ అయిపోయాయి. కాబట్టి, ప్రైవేటు బస్సులను నియంత్రించాలి. హోమ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి నా నియోజక వర్గం వెంకటాపురం నుండి భద్రాచలం 150కి.మీ.ల వరకు అగ్నిమాపక కేంద్రాలు లేవు. ఎప్పుడైనా ఆందోళన చేసి గట్టిగా అడిగితే సీజన్‌లో 10రోజులు పెట్టి తీసేస్తున్నారు. కాబట్టి, శాశ్వతంగా వెంకటాపురం చర్లవాగేడుకి ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మార్చి నెలలో ఎండలు బగ్గు బగ్గుమని మండుతున్నాయి. అనేక చోట్ల చిన్న చిన్న అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. నేను సభ్యునిగా ఉన్న కారణంగా ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయించమని గ్రామ గ్రామాల నుండి ఫోనులు వస్తున్నాయి.

అదే విధంగా అగ్రికల్చర్ ఆఫీసర్లు కూడా ఉండాల్సిన అవసరం ఉంది. నియోజక వర్గస్థాయిలో ఎ.డి.లు, మండల స్థాయిలో ఎ.ఓ.లు ఉండాలి. చర్ల మండలం చాలా పెద్దది. అక్కడ నూటికి 70-80 శాతం ప్రజలు వ్యవసాయం చేసి పంటలు పండిస్తున్నారు. కానీ, ఏఓలు లేరు. కాబట్టి, ఈ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. కీలకమైన పశు సంపదకు సంబంధించి 2-3 మండలాల్లోని పశువుల ఆసుపత్రుల్లో సరైన డాక్టర్లు లేరు. భద్రాచలం కేంద్రంలో ఏడీలు ఉండాలి. కానీ, అక్కడ లేరు. రెండు మూడు మండలాలకు డాక్టర్లు లేరు. నోరు లేని మూగ జీవాలు గొర్రెలు మొత్తం చనిపోతున్నాయి. కాబట్టి గొర్రెల కాపరులకు కూడా రూ.1000 పెన్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆబ్కారీ శాఖ చాలా ముఖ్యమైంది. కానీ, దానిని నమ్ముకున్న వారిని పట్టించుకోవడం లేదు. ఇప్పటికే 600 మంది గీత కార్మికులు చనిపోయారు. వారికి ఇంత వరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. వారికి ఇన్యూరెన్సు కూడా లేదు. కాబట్టి, వారికి ఇన్సూరెన్స్

చేయించాల్సిందిగా కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తోబాటు గోదావరి ఇతర అనుసంధాన నదుల నుండి మత్స్య సంపద మీద ఆధారపడిన వారికి ఎటువంటి రక్షణ లేదు. ఈరోజు చర్చ జరిపిన డిమాండ్స్‌పై అన్నింటికి స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. సహకార రంగం మొత్తం చిన్నాభిన్నం అయిపోయిన పరిస్థితి ఏర్పడింది. దీనిని పటిష్టం చేసి ఋణ సౌకర్యాలు పెంచాల్సిన అవసరం ఉంది. వాణిజ్య పన్నులు బాగా పెరిగిపోతున్నాయి. బడ్జెట్ ఆమోదం అయ్యే సందర్భంలో వీటన్నింటి గురించి మంచి నిర్ణయం తీసుకోవలసి ఉంది.

ఏప్రిల్ నెలలో ఒక సంఘటన జరిగింది. ఇద్దరు కార్మికులు బస్సు ప్రయాణంలో చనిపోయారు. అందుకు గాను మంత్రులు స్పందించారు కాని, పూర్తి సహాయక చర్యలు చేపట్టలేదు. బస్సు కండిషన్‌లో లేకపోవడం వల్లనే గోదావరి బ్రిడ్జ్ పై ప్రమాదం జరిగి పాలేరుకు సంబంధించిన ఇద్దరు ప్రయాణీకులు చనిపోయారు. ఇటువంటి వాటిని కూడా కట్టుదిట్టం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్ రవీంద్ర కుమార్ : మేడమ్ డిప్యూటి స్పీకర్, రెవెన్యూ, సివిల్ సప్లైస్, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్, ట్రాన్స్‌పోర్ట్, హోమ్, అగ్రికల్చర్ దాదాపు 9పద్దుల మీద మాట్లాడే అవకాశం కలిగింది. ప్రధానంగా మొట్టమొదటి పద్దు వ్యవసాయం. మన రాష్ట్రంలో దాదాపు 74శాతం మంది రైతులు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. వీరికి సంబంధించి ఈ బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు కేటాయించింది రూ.6759కోట్లు. 2015-2016 ఆర్థికసంవత్సరానికి వ్యవసాయంలో పంటల సంవర్ధనకై రూ.784కోట్లు ఖర్చు పెట్టినట్లుగా చూపించారు. ఇందులో ప్రణాళిక వ్యయం రూ.683కోట్లు, ప్రణాళికేతర వ్యయం రూ.99కోట్లు ఖర్చు చేసినట్లుగా ప్రభుత్వ పద్దుల్లో చూపించింది. ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలను తెలియజేసే విధంగా వెబ్‌సైట్‌లో పెడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. హైకోర్టు సూచనల మేరకు తక్షణమే జీఓలకు సంబంధించిన వెబ్‌సైట్‌ను పునరుద్ధరించాలి. అదే విధంగా ఇప్పటి వరకు అయిన ఖర్చులు వాటి వివరాలను కూడా పారదర్శకంగా వెబ్‌సైట్‌లో ఉంచాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

2016-17 సంవత్సరానికి రూ.2029కోట్ల రూపాయల కేటాయింపు కోసం బడ్జెట్ ప్రతిపాదించారు. అందులో ప్రణాళిక వ్యయం రూ.1844కోట్లు, ప్రణాళికేతర వ్యయం రూ.185కోట్లు వ్యవసాయ శాఖకు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ ఆర్థిక సంవత్సరంలో పంటల సంవర్ధనకై రూ.500కోట్లు అదనంగా కేటాయించారు. వీటన్నింటినీ ఏ ప్రాతిపదిక మీద కేటాయించారో, వాటి ఖర్చుల వివరాలు కూడా రానున్న రోజుల్లో చెప్పాల్సిన అవసరం ఉంది. కేటాయింపులు భారీగా చూపిస్తున్నప్పటికీ, వాటిని ఖర్చు చేసే పద్ధతి రైతులకు ఉపశమనం కలిగించే పద్ధతిలో లేదు. గత 2సంవత్సరాల నుండి తీవ్రంగా పంట నష్టం జరుగుతున్నప్పటికీ, తీవ్ర కరవు కాటకాలు వస్తున్నప్పటికీ ప్రకృతి వైపరీత్యాల పలన దాదాపు రూ.480కోట్ల నష్టాలు 2014 నుండి 2015 వరకు చూపించారు. 2009సంవత్సరం నుండి ఇప్పటి వరకు గత ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు కూడా ఇప్పటి వరకు చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అదే విధంగా 2015-16సంవత్సరానికి గాను రూ.1170కోట్లు ప్రకృతి వైపరీత్యాల క్రింద నష్ట నివారణకు కేటాయించినట్లు చూపించారు. ఇది మంచి పరిణామంగా మేము భావిస్తున్నాము. ప్రభుత్వం సవరించిన అంచనా ప్రకారం రూ.276కోట్ల రూపాయలను చూపించినప్పటికీ, కేవలం రూ.170కోట్లను మాత్రమే ఖర్చు పెట్టినట్లుగా మంత్రి గారు చెప్పడం జరిగింది. మిగిలిన రూ.101కోట్లు ఎందుకు ఖర్చు పెట్టలేకపోయారో చెప్పాల్సిన అవసరం ఉంది. ఇటీవల వరుసగా 2సంవత్సరాల నుండి తీవ్రమైన కరవు రాష్ట్రంలో విలయ తాండవం చేస్తుంది. దీనికి సంబంధించి ఈ సంవత్సరం దాదాపు రూ.364 కోట్ల రూపాయల కేంద్ర సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ కేంద్రం కేవలం రూ.791కోట్ల రూపాయలు మాత్రమే అంగీకరించి అందులో కేవలం రూ.55కోట్లను మాత్రమే ఇప్పటి వరకు ఇచ్చినట్లుగా ప్రభుత్వం చెబుతోంది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాల్సిన అవసరం రాష్ట్రప్రభుత్వం మరియు మనందరి మీద ఉంది. రూ.3009 కోట్ల రూపాయలు కరవు నివారణ గురించి ఏ విధంగా సమీకరిస్తారో గౌరవ మంత్రి గారి సమాధానంలో చెప్పాలి. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను వ్యవసాయానికి రూ.7734కోట్లని చూపించారు. ఇది గత సంవత్సరం కంటే రూ.693కోట్లు మాత్రమే అధికంగా ఉన్నది. అందువలన వ్యవసాయానికి ఇంకా కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉంది. రైతుల ఋణ మాఫీ విషయమై పదే పదే అందరం మాట్లాడుకుంటున్నాము. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో రైతుల ఆత్మహత్యల పరంపరని ఆపడానికి నాలుగు కిస్తు ఋణ మాఫీని వెంటనే ఈ బడ్జెట్‌లోనే ఏదో ఒక పద్ధతిలో సర్దుబాటు చేసి రైతులకు ఋణ మాఫీ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

6.10 సా. అధ్యక్షా, రుణ మాఫీ పూర్తి స్థాయిలో జరిగితే 35లక్షల మంది రైతులకు ఉపయోగ పడుతుంది. ఇప్పటికైనా ముఖ్య మంత్రి గారి దృష్టికి మంత్రి గారు ఈ విషయాన్ని తీసుకువెళ్లి ఆలోచన చేయాలని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. రైతులకు సంబంధించిన రుణాల విషయంలో రుణ మాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు. కొత్త అప్పులు కూడా రాలేని పరిస్థితులు బ్యాంకుల్లో ఉన్నాయి. ఈ సందర్భంలో రైతులు ప్రైవేటు వ్యక్తుల, ప్రైవేటు సంస్థల వద్దకు వెళ్లి అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాటి విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. బ్యాంకులు రైతులకు కొత్తగా రుణాలు ఇవ్వడం లేదనేది ఒకటి, మరోవైపు బ్యాంకులు 98శాతం ఇప్పటికే ఇచ్చామని అబద్ధపు మాటలు చెబుతున్నారు. మన రైతులు అప్పుల్లో కూరుకుపోవడం, బ్యాంకుల్లో కొత్త అప్పులు ఇవ్వక పోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు రూ.72,119కోట్లు క్రెడిట్ ప్లాన్ తయారు చేసినా, బ్యాంకులు ఇచ్చినది కేవలం రూ. 30,995కోట్లు మాత్రమే ఇవ్వడం వల్లరైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న పరిస్థితులున్నాయి. దీనిని ప్రభుత్వం ఆలోచన చేయాలి. సరైన వర్షాలు, భూములు, పంట గిట్టుబాటు లేక, సేద్యం చేయని రైతులు దాదాపుగా 61శాతం మంది ఉన్నారు. అయినా 98శాతం బ్యాంకులు అప్పులు ఇచ్చాయంటే, ఈ లెక్కలను ఎలా చెబుతున్నారో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

కేంద్ర ప్రభుత్వ పథకమైన కిసాన్ క్రెడిట్ కార్డుపై 7శాతానికి మాత్రమే రైతులకు రుణాలు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ కిసాన్ క్రెడిట్ కార్డును ఏ బ్యాంకులో పాటించడం లేదు. దీని వల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు 4శాతం వడ్డీకే పరిమితం చేయాలన్న నిబంధనలు ఉన్నప్పటికి బ్యాంకులు ఖాతరు చేయకుండా ఇబ్బందులు పెట్టే పరిస్థితులున్నాయి. 2016 సోషియో ఎకనమిక్ ఔట్ లుక్ సర్వే ప్రకారం మన రాష్ట్రంలో సేద్యపు భూమి వైశాల్యం దాదాపు 44 లక్షల హెక్టార్లు అందులో పంట వేసి వ్యవసాయం చేసిన భూములు కేవలం 17లక్షల హెక్టార్ల ఎకరాలు మాత్రమే . దాదాపు 27 లక్షల హెక్టార్ల భూమి వ్యవసాయానికి, సాగుకులోకి రాలేదని లెక్క తెలుస్తోంది. అత్యంత దారుణమైన పరిస్థితిని గమనించాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్ర జనాభాలో 53శాతం దాకా సేద్యంపై ఆధారపడ్డవారే వ్యవసాయానికి భూమి సేద్యం చేయకపోవడమనేది, రైతుల సమస్యలు మనకి అర్థమవుతున్నది. రైతుల భూమి విస్తీర్ణం తగ్గిపోతోంది. వాటి గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి.

ప్రాజెక్టుల నిర్వహణలో భూ సేకరణ చేసే సందర్భంలో నిర్వాసితులకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. అక్కడ కూడా రైతులకు నష్టం జరుగుతోంది. దళితులు, గిరిజనులు వ్యవసాయం చేసుకునే భూముల్లో ఈ ప్రాజెక్టులు నిర్మాణం చేసే సందర్భంలో వారికి సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్, ఇతరత్రా భూ సేకరణ చేసే సందర్భంలో అవకతవకల వల్ల చాలా కాలయాపన జరుగుతున్నాయి. రైతులు ఇబ్బంది పడే పరిస్థితులు వస్తున్నాయి. వాటి గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఎక్సైజ్ శాఖకు సంబంధించి ఆదాయం ఏదో రకంగా ప్రభుత్వం పెంచుకోవాలనే ఆలోచనతో ప్రజలందరికీ మందు తాపించి, రాష్ట్ర ఖజానా నింపుకోవడం కోసం త్రాగుబోతులుగా తయారు చేసే పరిస్థితి ఉంది, కనుక దీనిని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మద్య నిషేధమనే మాట ఎక్కడా వినిపించడం లేదు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గుడుంబా తయారీ తాగుడు విపరీతంగా పెరిగిపోతున్నది. దానిని సేవించిన వారు అనారోగ్యానికి గురవుతున్నారు. మారుమూల గిరిజన తాండాల్లో, గూడేల్లో, చెంచు పెంటల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో గుడుంబా తయారు చేసుకోవడం వల్ల అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. ఎక్సైజ్ శాఖ ఖజానా నింపుకునేందుకు కాకుండా ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుతున్నాయి. నాటు సారా, చీప్ లిక్కర్, బెల్ట్‌షాపులు, వాటన్నిటిపై ప్రభుత్వం ఆలోచన చేసి, కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

కమర్షియల్ ట్యాక్‌కి సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత మనం భావించినట్టుగా, సేల్స్ ట్యాక్స్‌కి వ్యాట్‌వల్ల విపరీతంగా పెట్రోలు, డిజిల్, కిరోసిన్‌లపై భారం పడుతోంది. పెట్రోలు, డిజిల్, కిరోసిన్‌లపై వ్యాట్‌ను విధించినా, ధరలు పెరిగినా కానీ ఉన్న వారు కార్లల్లో ఇతరత్రా లక్షరీ లైఫ్ అనుభవిస్తున్న వారికి వర్తిస్తుందని అనుకుంటాము. కానీ పేద వారిపై, రవాణాపై, బస్సు చార్జీలు, రైతులు ఉపయోగించే పరికరాలపై, పరోక్షంగా భారం పడ్డం వల్ల పేదవారు ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయి. కనుక ఈ వ్యాట్ గురించి ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం పేద వారి నుంచి వసూలు చేసే ఈ వ్యాట్‌ను వ్యవసాయానికి అనుబంధంగా ఉండే అనేక కార్యక్రమాలపై తగ్గించవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి, రవాణా వ్యవస్థ రహదారులు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సాచురేషన్ పద్ధతిలో పంచాయితీ

రాజ్, ఆర్ అండ్ బి వారు ఉన్న రోడ్లను రినివల్‌లో బి.టి రోడ్లుగా చేస్తున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే గిరిజన, తాండాలకు, మారుమూల ప్రాంతాల్లో ఉండే మట్టి రోడ్లను విస్మరించారు. చాలా గ్రామీణ ప్రాంతాల్లో బస్సు వెళ్లలేని పరిస్థితుల్లో కంపచెట్లతో మూసుకుని పోయి, బస్సుల్లో ప్రయాణం చేయలేని పరిస్థితి ఉంది. పాత బస్సులు, అద్దె బస్సులు వీటన్నిటి వల్ల రవాణా సంస్థకు నష్టం జరుగుతోంది. కనుక ఈ విషయాలపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. కొత్త బస్సులను కొనుగోలు చేయాలి. అదే విధంగా బస్టాండ్లు నరకకూపాలుగా ఉన్నాయి. దొంగతనాల వల్ల రాత్రిపూట బస్టాండులో ఉండలేని పరిస్థితి. బస్సులు ఆపడానికి కావలసిన ప్రదేశాలు సరిగా లేవు. త్రాగునీరు, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. మా నియోజక వర్గం దేవరకొండలో నిజాం పరిపాలనలో మొదలైన బస్ డిపో ఉంది. ఇప్పుడు 10-15 బస్సులు ఆపలేని పరిస్థితి, బస్టాండులో త్రాగునీరు మరుదొడ్లు, లేవు. దుర్గంధమైన వాతావరణం వీటన్నిటినీ బాగు చేయడానికి రవాణా వ్యవస్థ మెరుగు పరచడానికి ఈ ప్రభుత్వం ఆలోచించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

గౌరవ మంత్రి గారు నాయిని నర్సింహారెడ్డి గారు మా దేవరకొండ వాస్తవ్యులు. పోలీసు అధికారులను మేము ఎప్పుడు రోడ్డుపై చూసినా సుమోలు, ఇన్నోవా వాహనాలు కనిపిస్తున్నాయి. కానీ నా సోదరుడు రాజా చెప్పినట్టుగా వామపక్ష పార్టీల ఒరము. మా వద్దకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు సమస్యపై స్పందించి చిన్న చిన్న ఉద్యమాలు చేస్తే ఆ లాఠీలన్నీ మా మీద ఇరిగిపోతున్నాయి. మమ్మల్ని అణచి వేసేందుకు పోలీసులు ఎక్సెస్‌గా ఉన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాయుత పార్టీ, సంఘాలు, నిరసన తెలిపే కార్యక్రమాలు చేస్తున్నప్పుడు పోలీసులు జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. పోలీసు స్టేషన్స్‌లో అనేక సౌకర్యాలు, పోలీస్ క్వార్టర్సులు, భవనాలు, మౌలిక వసతులను సమకూర్చడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. వీటితోపాటు పోలీసు వ్యవస్థలోని కానిస్టేబుళ్ల ప్రమోషన్స్, వారాంతపు సెలవులు, వీటిపై ఆలోచన చేసి వారికి కావలసిన సదుపాయాలను సమకూర్చవలసిన అవసరం ఉన్నది. కొత్త వాహనాలు, స్టేషన్ అవసరాలకు డబ్బులిచ్చి మా పోలీసు వ్యవస్థ బాగుందంటే సరిపోదు. పెరిగిపోతున్న ఉగ్రవాద చర్యలు, వైట్ కాలర్ నేరస్థులు, సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్‌లు మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వీటన్నిటినీ అరికట్టడానికి కావలసిన అన్ని కార్యక్రమాల్నీ మన రాష్ట్రప్రభుత్వం గౌరవ మంత్రి గారు ఆలోచన చేసి వాటిని ఏ విధంగా నివారించడానికి అవకాశం ఉన్నదో చూడాలి. పత్రికల్లో రోజు ఏదో ఒక దగ్గర ఏదో ఒక సంఘటన, వీణవంక కావచ్చు, 10వ తరగతి విద్యార్థిని కిడ్నాప్ చేసి ఏ విధంగా చంపేశారో, సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన సంఘటన కావచ్చు, ఎక్కడ చూసినా నేరాలు, పోలీసులు చేసే కార్యక్రమాలను చూస్తున్నాము. వీటన్ని టినీ అరికట్టడానికి మంత్రి గారు ఆలోచన చేయాలని కోరుతున్నాను. జీవిత ఖైదీలు ఎప్పుడు ఉత్తరాలు వ్రాస్తూంటారు. క్షణికావేశంలో చేసిన పొరపాటు జరిగింది, మమ్మల్ని క్షమించి మమ్మల్ని విడుదల చేయించడానికి ఎమ్ఎల్ఏ గారు ప్రయత్నించమని, పదే పదే వేడుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు జూన్ 2 మన రాష్ట్రావతరణ సందర్భంలో విడుదల చేస్తారనుకున్నాము, ఆగష్టు 15 విడుదల చేస్తారనుకున్నాము, మరల జనవరి 26, విడుదల చేస్తారని అనుకున్నాము. కాని సత్ప్రవర్తన కలిగిన వ్యక్తుల్ని, దీర్ఘకాలికంగా జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారో వారి కుటుంబాలు విచ్ఛిన్నమైపోయాయి. కనుక వీరిని మానవీయ కోణంలో ఆలోచించి వారిని విడుదల చేసే విషయంలో ఆలోచన చేస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

6.20 పా. రెవెన్యూ అధికారులైన ఎమ్ఆర్ఓలు, ఆర్డిఓలు పని చేయడం లేదు. డబ్బు ఇవ్వకపోతే రెవెన్యూ ఆఫీసు నుంచి ఒక్క కాగితం కూడా బయటకు రాదు. ఒక్క సర్టిఫికెట్ కూడా మనం తెచ్చుకోలేము. మేము ప్రభుత్వాన్ని తప్పుపట్టడం లేదు. అధికారులపై మంత్రులు ఆలోచన చేయమని చెబుతున్నాము. ఒకరి పేరు మీద ఉన్న భూములు వైట్‌నర్ పెట్టి కొట్టివేసి వేరే వారి పేరుపైన రాసి పట్టాలు పాస్‌బుక్‌లు ఇస్తున్నారు. దాని ద్వారా భూముల మార్పిడి జరిగిపోతున్నది. ఏజెన్సీ ఏరియాలో గ్రామాలల్లో తీవ్రంగా పెద్దస్థాయిలో పొరపాటు చేస్తున్నారు. ఒక్కొక్క ఏజెన్సీ కు 8గ్రామాలు ఇవ్వడం వలన పెద్దఎత్తున నష్టం జరుగుతున్నది. ఆ వ్యవస్థను సరిదిద్దాలి. మనకు మన ప్రభుత్వానికి మంచి పేరురావాలని మంచి సూచనలు చేస్తున్నాను, తప్ప మిమ్మల్ని విమర్శించడం లేదు. కాబట్టి రెవెన్యూలో ఉన్న అనేక అవకతవకలను భూములకు సంబంధించిన సర్వే చేసి అవినీతి లేని మంచి పరిపాలన అందించాలని తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా సివిల్ సప్లైస్‌కి సంబంధించిన విషయమై ఈ మధ్య కందిపప్పు రేట్లు భాగా పెరిగాయని ప్రభుత్వమే సప్లై చేసింది. రెండు నెలలకు కావలసిన కందిపప్పు, దెవరకొండ నియోజకవర్గానికి సంబంధించిన గోడౌన్ నుంచి లారీలతో గోడౌన్ కాంట్రాక్టర్, మరియు ఇన్‌చార్జ్ అందరు కలసి ఒక్క కేజి కందిపప్పు కూడా బయట అమ్మకుండా మొత్తం బ్లాక్‌లో అమ్ముకున్నారు. ఏ జిల్లా అధికారి దృష్టికి తీసుకొని పోయినా

లాభం లేకపోయింది. దాని మీద కమిటీ వేసినా కూడా తూతూ మంత్రంగా ఎంక్వేరీ చేశారు. అదే విధంగా బియ్యం,చక్కెర, కిరోసిన్‌లను గ్రామాల్లో ఎక్కడా కూడా సక్రమంగా పంపిణి చేయడం లేదు. ఎక్కడైతే హెడ్‌క్వాటర్‌లో ఉండే గోడౌన్ నుంచే కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై బ్లాక్‌లో అమ్మే పరిస్థితి ఏర్పడుతున్నది. దీని మీద గౌరవ మంత్రి గారు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. పేదవారికి సంబంధించిన నిత్యావసర వస్తువుల విషయంలో ఈ బ్లాక్ మార్కెట్ వ్యవహారం జరుగుతుంటే చూస్తూ ఊరుకోకండి.

కోఆపరేషన్‌కు సంబంధించి కూడా మా దగ్గర ఒక కుంభకోణం జరిగింది. కోఆపరేటివ్ బ్యాంక్‌లు రైతులకు అప్పులు ఇవ్వాలి. అక్కడ కూడా చెట్టు పుట్ట పేర్లు ఇతరుల పేర్లు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గారి పేరు మీద కూడా అప్పులు తీసుకొన్నారు. సుమారు రూ.50కోట్లు కుంభకోణం దేవరకొండలోనే జరిగిందంటే దీన్ని బట్టి మన వ్యవస్థ ఏ విధంగా ఉన్నదో ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి. పేద వాళ్లకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు గ్రామీణ ప్రాంతాలల్లో వారికి ఉపయోగపడే ఇలాంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా మధ్యదళారులు ఈ విధంగా అవినితికి పాల్పడుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవద్దు. వారి మీద కఠినంగా వ్యవహరించాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

హోం శాఖ విషయానికి సంబంధించి, హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. ఫ్లైఓవర్ మీద, జంక్షన్‌లల్లో ట్రాఫిక్‌ను ఏ విధంగా కంట్రోల్‌చేస్తారో ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దాంట్లో భాగంగా హైదరాబాద్‌లో రోడ్ల నిర్మాణం కానీ, ట్రాఫిక్ నియంత్రణను తగ్గించడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి.

అలాగే అగ్నిమాపక కేంద్రాలకు సంబంధించి చెబుతాను. మా నియోజవర్గంలో అగ్నిమాపక కేంద్రం ప్రారంభం అయినప్పటి నుంచి ఒక వాహనమే అక్కడ ఉన్నది. ఇంత వరకు కొత్త వాహనాలు ఇవ్వ లేదు. దానికి సంబంధించిన స్టాఫ్ లేరు. నిధులు లేవు. గిరిజన తండాలు, గూడేలకు ఏమైనా ప్రమాదాలు జరిగితే వాడుకోవడానికి కొత్త వాహనాలను ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఈరోజు ఉన్న 9పద్దులపైన ప్రభుత్వం ఆలోచన చేసి మన కొత్త రాష్ట్రంలో బంగారు తెలంగాణ రాష్ట్ర సాధన దిశలో తప్పకుండా మేము కూడా సహకరిస్తాము. ఎక్కడైతే పొరపాట్లు జరుగుతున్నాయో ఆ పొరపాట్లను గుర్తించండి. వాటి మీద పరిశోధనలు చేయండి. అక్రమాలు చేసే వారి మీద చర్యలు తీసుకోండి. అవినీతిలేని పరిపాలనగా మన ప్రభుత్వం ఉండాలి. రైతులకు సంబంధించిన రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు మరొక్కసారి ఆలోచన చేయవలసినదిగా తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, గౌరవ హోంశాఖ మాత్యులు ప్రకటన చేసిన దానిపై క్లారిఫికేషన్ తీసుకుందామనుకుంటున్నాను. నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందినటువంటి ఒక దళిత నిరుద్యోగ యువతి పోలీస్ కానిస్టేబుల్ ఎంపికకు సంబంధించి. పోలీస్ శాఖచే నిర్వహింపబడుతున్న ట్రైనింగ్ పొందుతున్న యువతి తనతోపాటు ట్రైనింగ్ పొందుతున్న సహాచరుడు శ్రీనివాస్‌తో ట్రైనింగ్‌కు సంబంధించిన బుక్స్‌కొనడానికి మోటారు వాహనం మీద ఇద్దరు యువకులను తీసుకొని వెళ్లడం జరిగింది. బాధితురాలితోపాటు ఆమె స్నేహితురాలు పరిస్థితిని గమనించి ఆందోళనతో ఆమె దిగి ఊరికి వచ్చి వెనువెంటనే పోలీస్‌లకు పోన్ చేయడం జరిగింది. పోలీసులు ఆ ఫోన్‌కాల్‌ను రిసీవ్ చేసుకొని అప్పుడే స్పందించి ఉంటే, ఇవాళ ఈ సంఘటన జరగకపోయేది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, వెనువెంటనే పోన్ చేయలేదు రెండవ రోజు ఫోన్ చేసింది.

శ్రీ టి.జీవన్ రెడ్డి: నేను చెప్పేది దయచేసి వినండి. సంఘటన జరిగింది 10వతేదీనాడు. స్నేహితురాలు వెనువెంటనే వీణవంక పోలీసు అధికారికి ఫోన్ చేసినా కూడా ఆయన స్పందించలేదు. రాష్ట్రప్రభుత్వంలో పోలీసు శాఖ నేరాలను అదుపు చేయడానికి వాహనాలను సమకూరుస్తోంది. ప్రతి స్టేషన్‌కు బొలీరో వాహనాన్ని ఇచ్చింది. కానీ, స్టేషన్ అధికారి నిర్లక్ష్యం మూలంగా బాధితురాలు అత్యాచారానికి గురి కావడమే కాదు చివరకు సభ్య సమాజం సిగ్గు పడే విధంగా ఆ వ్యక్తులు విడియో తీయడం జరిగింది. బాధితురాలు బాధతో జరిగిన సంఘటనను కనీసం కుటుంబ సభ్యులతో చెప్పలేని పరిస్థితితో కృంగి కృసించిపోతుంటే 24తేదీనాడు అంటే పదమూడు రోజుల తర్వాత ఎవరైతే మానభంగం చేసాడో ఆయన బ్లాక్‌మెయిల్ చేయడానికి ఆ విడియోను ఎస్ఎమ్ఎస్ చేశాడు. ఆ విధంగా మోసేజ్ చేయడంతో ఆమె చూసి తట్టుకోలేక అప్పుడు కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది. కుటుంబ సభ్యులు నిందితులను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు అప్పజెప్పడం జరిగింది. ఇక్కడ పోలీస్ వారి నిర్లక్ష్యం చాలా స్పష్టంగా తెలుస్తున్నది. స్టేషన్‌లో అధికారి నిర్లక్ష్యం చేయడమే

కాకుండా విచారణ అధికారి అయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ అయినా కానివ్వండి. ఇలాంటి సందర్భాలల్లో మహిళా పోలీసులను వెంట తీసుకొని వెళ్లాలి.

6.30 సా. అటువంటి మహిళా పోలీస్ ఎవరూ లేకుండా కనీసం ఆ అమ్మాయి తల్లి కూడా లేకుండా అర్ధరాత్రి సంఘటనా స్థలానికి తీసుకువెళ్లి almost till morning - తెల్లారేంత వరకు కూడా ఆ అమ్మాయిని స్టేషన్లో ఉంచడం జరిగింది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు వెంటనే మెడికల్ ఎగ్జామినేషన్కు పంపాలి. అత్యాచారం మానభంగం జరిగినప్పుడు బాధితురాలిని వెంటనే మెడికల్ ఎగ్జామినేషన్కు పంపడం సహజం. 24వ తారీకు పోలీస్లకు రిపోర్ట్ చేయబడితే almost upto another one week she was not sent for medical examination. నిందితులను రిమైండ్కు పంపేటప్పుడు సాధారణంగా వాళ్ల శరీర ఆకృతిని బట్టి అంటే physical appearance ను బట్టివాళ్లవయసు నిర్ధారణతో రిమాండ్కు పంపడం జరుగుతుంది. Apparently they are 25 or 30 years of age. It is very clear.

చిత్రమేమంటే నిందితుల్లో ఒకడి date of birth certificate తెప్పించి చూస్తే అందులో అతడు ఇంకా 18 సంవత్సరాలు నిండని వాడిగా గుర్తింపు అయింది. దాని వల్ల జుడిషియల్ రిమాండ్ కు పంపడం జరగదు. పోలీస్ శాఖ ఏవిధంగా కేసును నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేసిందో గుర్తించడానికి ప్రయత్నం చేయండి. ఎస్.ఐ. గారిని సస్పెండ్ చేశారు, సి.ఐ. గారికి మెమో ఇచ్చారు. కాని ఈ మెమోలతో సరిపోదు. గౌరవ ముఖ్య మంత్రి గారు ఏమన్నారంటే పోలీస్ శాఖ తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం మించినా సహించేది లేదన్నారు. ఈరోజు వీణవంక సంఘటనను ఉదారంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. సంబంధిత పోలీస్ అధికారులు ఎవరైనా సరే కేవలం ఎస్.ఐ. తో సరిపోదు. మెడికల్ ఎగ్జామినేషన్కు పంపడంలో నిర్లక్ష్యం చేసినటువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ అయినా డి.ఎస్.పి. ఎవరైనా సరే వారి మీద చర్యలు తీసుకోవాలి.

నిందితులను జుడిషియల్ రిమాండ్కు పంపడంలో శరీర ఆకృతితో physical appearance తో 25, 30 సంవత్సరాలు ఉన్నటువంటి వాణ్ణి date of birth certificate ఆధారంగా 18 సంవత్సరాల లోపునే ఉన్నాడని జువెనైల్ హోం కు పంపడం ద్వారా కేసును నిర్వీర్యం చేయడమే కాదు నిందితులకు అనుకూలంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని నేను పేర్కొంటున్నాను. పోలీస్ శాఖలో నిర్లక్ష్యం మించినవారిపై చర్యలు తీసుకోవాలి. దానితోపాటుగా బాధితురాలికి ఏవిధంగా న్యాయం చేయగలుగుతారని ఆలోచించాలి. మీరు ఆర్థికంగా జి.ఒ. 8 కు అనుగుణంగా అందించే సహాయాన్ని, సహకారాన్ని తెలియజేశారు. ఎంప్లాయ్మెంట్కు సంబంధించి కూడా డి.జి. గారికి నివేదించామన్నారు. ఆ అమ్మాయికి ఉద్యోగ కల్పన వెనువెంటనే చేయగలిగితే తన కాళ్లపై తను నిలదొక్కుకొని ధైర్యంగా నిలబడగలుగుతుంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులకు కఠినాతి కఠినమైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారానే ముందుకు వెళతామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. మీరు అవకాశం ఇచ్చారు కాబట్టి రెండు అంశాలు మాట్లాడతాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: క్లారిఫికేషన్స్లో అడగండి ప్లీజ్. మినిస్టర్ గారు రిప్లై ఇవ్వాలి కదా.

శ్రీ టి. జీవన్ రెడ్డి: జీవిత ఖైదీ శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే వారికి క్షమాభిక్ష ప్రసాదిస్తారని ఆశించడం జరిగింది. చివరగా మొన్న నిర్ణయం తీసుకున్నారు. జనవరి 26వ తేదీని Cut-off date గా పెట్టుకున్నారు: అందులో మహిళలకు 5 సంవత్సరాలు, పురుషులకు 7 సంవత్సరాలని చెప్పడం జరిగింది. గతంలో 5 సంవత్సరాలు ఉండేది. అందరికి సేమ్ ఉండేది. పురుషులు మహిళలు అన్న వ్యత్యాసం లేకుండా, జనవరి 26వ తీదీని Cut-off date కాకుండా ఈ 2016 లో 7 సంవత్సరాలు శిక్ష పూర్తి చేసిన జీవిత ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష అమలు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీ చేస్తే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను.

వరంగల్ జోన్కు సంబంధించి పోలీస్ ఇన్స్పెక్టర్లు, డి.ఎస్.పి.లు ప్రమోషన్లలో క్లరికల్ ఎర్రర్స్తో ఎవరైతే Ministerial staff సీనియారిటీ లిస్ట్ తయారుచేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల దాదాపు 60 మంది ఇన్స్పెక్టర్లు డి.ఎస్.పి.లు గా పదోన్నతులు పొందడంలో అన్యాయం జరిగింది. ఈ 60 మంది ఇన్స్పెక్టర్లు పదోన్నతులు పొందితే 60 ఎస్.ఐ. పోస్ట్లు ఖాళీ అవుతాయి. వారు ఇచ్చిన రిప్రజెంటేషన్ను నా లేఖతో పాటు మీ ద్వారా గౌరవ హోం మంత్రి గారికి పంపిస్తున్నాను. దీన్ని గౌరవ హోం మంత్రి గారు పరిశీలించాలి. డి.ఐ.జి. కాంతారావు గారు అప్పట్లో విచారించి వారు కూడా రిపోర్ట్ ఇచ్చారు. రిపోర్ట్లో ఏదైతే ఉందో దానికి injustice was done. దానిపై Andhra Pradesh Administrative Tribunal కు వెళితే ఎ.పి.ఎ.టి. కూడా డి.ఐ.జి. ఇచ్చిన రిపోర్ట్ కు అనుగుణంగా చర్య తీసుకోమని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను వెను వెంటనే అమలు చేయమ మీ ద్వారా గౌరవ హోం శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: జీవన్ రెడ్డి గారు ప్లీజ్, మినిస్టర్ గారు కూడా రిప్లై ఇవ్వాలి. చాలా సమయం ఇచ్చాము మీకు.

శ్రీ టి. జీవన్ రెడ్డి: హార్టికల్చర్‌కు సంబంధించిన పంట నష్ట పరిహార విషయాన్ని నేను ప్రతి సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మా గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు కూడా మొత్తం మీ ప్రాంతానికే ఇస్తున్నాను అన్నారు. సంతోషం. కరీంనగర్‌కు సంబంధించి రూ.6 కోట్ల 33 లక్షలు జిల్లా కలెక్టరు గారు కూడా నివేదిక పంపించారు. దురదృష్టం ఏమిటంటే నా జగిత్యాల నియోజక వర్గం రాయకల్ మండలానికి చెందిన 9 గ్రామాలు 2013-14కు సంబంధించిన హార్టికల్చర్ మామిడి తోటల నష్టపరిహారం రూ.6 కోట్ల 33 లక్షలు ఇంతవరకు విడుదల కాలేదు. జిల్లా కలెక్టర్ గారి యొక్క నివేదిక మీకు పంపిస్తున్నాను. దీన్ని పరిశీలింప చేసి వెనువెంటనే ఉత్తర్వులు జారీ చేయించమని కోరుతున్నాను.

రైతు రుణ మాఫీకి సంబంధించి కూడా ఏకమొత్తంగా రుణ మాఫీ చేయడం సాధ్యం కావడం లేదు. I am not going into that. ఏ 25 శాతం ప్రతి సంవత్సరం విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నామో దానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో 448 మంది రైతాంగానికి రూ. 2 కోట్ల 66 లక్షలు రుణ మాఫీకి సంబంధించి రావాల్సింది ఇంతవరకు కూడా నిధులు విడుదల కాలేదు. గౌరవ జిల్లా కలెక్టర్ గారు ఎప్పటికప్పుడు లేఖలు వ్రాస్తున్నారు. రైతాంగానికి సంబంధించి వెనువెంటనే ఈ మొత్తాన్ని విడుదల చేయిస్తే బాగుంటుందని నేను పేర్కొంటున్నాను.

ప్రయివేట్ డెట్ రిలీఫ్ యాక్ట్, ప్రభుత్వ పరంగా అప్పులు మంజూరు పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రయివేట్ వడ్డీ వ్యాపారులు రైతాంగాన్ని అధిక వడ్డీ కోసం ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నారో మీకు తెలియంది కాదు. ఈ ప్రయివేట్ డెట్ రిలీఫ్ యాక్ట్ గతంలో అమలులో ఉన్నప్పటికి లాప్స్ అయిపోయింది. దీన్ని తిరిగి అమలులోకి తీసుకురావడం జరుగుతుందని మీరు సభా ముఖంగా పేర్కొన్నారు కాబట్టి. ఈ ప్రయివేట్ డెట్ రిలీఫ్ యాక్ట్‌ను తిరిగి అమలు చేయాలి.

గోపాల మిత్ర పశు వైద్యానికి సంబంధించి More than 50% of the posts are vacant. అటెండర్స్ కాంపౌండర్స్ ఎవరు కూడా అక్కడ లేరు. మొత్తం విధులన్నీ గోపాల్ మిత్ర వారు నిర్వహిస్తున్నారు. ఆ రోజు ఏ రూ.2,000 వేతనాలకు నియామకం జరిగిందో అదే రూ.2,000 ఇప్పటికి కూడా కొనసాగుతున్నాయి. వారికి కనీసం రూ.16,000 ఇవ్వగలిగినప్పుడు మాత్రమే న్యాయం చేయగలుగుతాము. దయచేసి ఈ గోపాల మిత్ర మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి వారిని రెగ్యులరైజ్ చేయడానికి అలాగే వారి వేతనాలు పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఈటల రాజేందర్(ఆర్థిక శాఖ మంత్రి): గౌరవనీయులు జీవన్ రెడ్డి గారు అన్నట్టు, చున్నూరు గ్రామంలో వీణవంక మండలంలో ఏ మానవ మృగాలైతే దళిత స్త్రీ మీద సామూహిక అత్యాచారం చేశారో, అది మొత్తం సభ్య సమాజం అసహ్యించుకునేటువంటి సంఘటన. ఏ శిక్ష వేసినా అలాంటి నేరస్తులకు తక్కువే అని నేను భావిస్తున్నాను. హోం మినిస్టర్ గారు పోలీస్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ఇవ్వగానే కరీంనగర్ జిల్లాలో చాలా నియోజకవర్గాల్లో మా సహచర శాసనసభ్యులు మనోహర్ రెడ్డి గారు, సతీష్ గారు వారి సొంత ఖర్చులతో కొన్ని వందల మందికి ఉద్యోగాలు రావాలనే ఉద్దేశ్యంతో పోలీసుల సహకారంతో, అక్కడ స్టేషన్లలో ఉన్న ఎస్.ఐ.లు సి.ఐ. ల సహకారంతో నిరుపేద పిల్లలకు ఎక్కువ ఉద్యోగాలు రావాలని 3, 4 నెలల పాటు క్యాంపులు పెట్టి ఒకవైపు ఫిజికల్ ట్రైనింగ్ సంబంధించి రెండవవైపు అకాడమిక్‌కు సంబంధించి క్లాస్‌లు నిర్వహిస్తున్నారు.

6.40 సా. మా నియోజక వర్గంలో నిర్వహించాలని ప్రతిపాదన వచ్చినప్పుడు నాకు కుదరదని కష్టమవుతుందని ఏ మండలానికి ఆ మండలంలో నిర్వహించాలని నేను చెప్పడం జరిగింది. అలాగే వీణవంక మండలంలో కూడా పెద్దపల్లిలో, హుస్నాబాద్‌లో జరిగిన విధంగా పోలీస్ ట్రెయినింగ్ ఇవ్వాలనే నెపంతో అక్కడున్న లోకల్ ఎస్ఐగారు 150 నుండి 750 మందిని జమ చేసి తానే టీచర్సును ఏర్పాటు చేసి ట్రెయినింగ్ ఇస్తూ ఉన్నారు. నేను కూడా ఆ ట్రెయినింగ్ క్లాస్‌కు వెళ్లి ఉపన్యాసం ఇచ్చి బాగా చదువుకోమని చెప్పి వచ్చాను.

ఒక రోజు ఆ క్లాసులో ఉన్న ముగ్గురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు కలిసి జమ్మికుంటకు నోట్‌బుక్స్ కొనుక్కుంటామని వెళ్లారు. ఆ రోజు షాపు లేవు కొనుక్కోలేదు. మరల రెండవ రోజు కూడా బుక్స్ కోసమని వెళ్లడం జరిగింది. జమ్మికుంట నుండి వీణవంక మండలానికి వచ్చిన తరువాత వారంతా డిస్పర్స్ అవ్వాలి. కాని రెండు మోటర్ సైకిల్స్ మీద ఇద్దరమ్మాయిల్ని కాల్వల సైడ్ తీసుకువెళుతుంటే ఒకమ్మాయి బండి మీద నుండి దునికి నేను రానని వెళ్లిపోయింది, ఇంకొక అమ్మాయిని వాళ్లు తీసుకువెళ్లారు. పారిపోయిన అమ్మాయి

వాళ్లు ఒకమ్మాయిని తీసుకుపోయారని పోలీసులకు చెప్పడం జరిగింది. అక్కడున్న ఎస్ఐ కాని స్థానిక పోలీసులు కాని తక్షణమే స్పందించలేదు. వాళ్ల పేరెంట్సు కంప్లైంటు చేయడం లేదని, బాధితురాలు కంప్లైంటు చేయడం లేదు కదా అనే ఉద్దేశ్యముతో ఆ పోలీసులు స్పందించ లేదు. ఈ అమ్మాయి తిరిగి వచ్చిన తరువాత ఎవరికీ చెప్పుకోలేదు. ఈ అమ్మాయిని మళ్లీ మళ్లీ నీ ఫోటోలున్నాయి, వీడియేలున్నాయని బ్లాక్‌మెయిల్ చేస్తుంటే, ఈ అమ్మాయి అప్పుడు వాళ్ల చిన్నాన్నకు, మిత్రులకు చెప్పింది. అప్పుడు ఆ అమ్మాయితో ఫోన్ చేయించి వారిని ఆ ఊరికి రప్పించి గ్రామస్తులంతా కలిసి వాళ్లకి తగిన శిక్ష విధించి పోలీస్ స్టేషన్‌లో అప్ప చెప్పడం జరిగింది. తరువాత వాళ్లను హాస్పిటల్‌లో జాయిన్ చేయడం జరిగింది. ఈ విషయం నాకు ఆ రోజు సాయంత్రం తెలిసింది. నేను తక్షణమే పై అధికారులకు, ఎస్పిగారికి, డిఎస్పిగారికి తెలపడం జరిగింది. నాకు దాని యొక్క తీవ్రత తెలవకుండానే స్పందించాను, వాళ్లకు తక్షణమే పనిష్‌మెంట్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. వారు ఎమ్‌జిఎమ్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్‌లో ఉన్నారు. వారిని అనేకస్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల వాళ్లు వచ్చి ఆ పిల్లలను మరల చితకబాదడం జరిగింది. ఇది అక్కడ జరిగిన సంఘటన. తెల్లారి నేను వెళ్లి వారికి ధైర్యం చెప్పి, ఇందులో ఎవరైతే ఇన్‌వాల్వ్ అయ్యారో, వారిని కులంతో, ప్రాంతంతో సంబంధం లేకుండా పనిష్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితులలో వారిని ఉపేక్షించవద్దని చెప్పాను. మైనర్‌గా ఎవరైతే చెలామణి అవుతున్నారో, డాక్టర్సుతో వాళ్లను టెస్ట్ చేసి ఏజ్ కనుక్కొని వారి మీద చర్య తీసుకోండని చెప్పాను. వారిని జువైనైల్ హోమ్‌లో పెట్టకండి, 16 సంవత్సరాలు పైబడ్డ వారు కాబట్టి నిర్భయ కేసులో ఇటువంటి నేరాలు చేస్తే వారిని ఉపేక్షించకండి. బర్త్ సర్టిఫికెట్సు పేరు మీద కేసును తప్పు దోవ పట్టించవద్దని నేను చెప్పడం జరిగింది. ఎస్పిగారు ఇన్‌వాల్వ్ అయి స్పందించని పోలీసులను వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. ఇందులో రెండు ఇష్యూస్ ఉన్నాయి. ఇన్‌వాల్వ్ అయిన వారికి శిక్ష పడవలసిందే, ఆ దోషులను ఎవరూ కాపాడే ప్రయత్నం చేయవద్దు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని రంగాలలో ఏ ఏ పద్ధతులలో ఆదుకోవాలో ఆ పద్ధతిలో ఆదుకుంటుంది. ఆ కేసులో బాధ్యులైన ఎస్ఐని సస్పెండ్ చేయడం జరిగింది. దళితుల మీద జరిగే నేరాలను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ పూర్తి చేసి ఆ దోషులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుందని తమరి ద్వారా సభకు హామీ ఇస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి గౌరవనీయులు కాంగ్రెస్ నాయకులు వారు, శాసనసభ్యులు, మాజీ మంత్రులు ఈ కేసును దాచి పెట్టడానికో, ఫెయిల్ చేయడానికో పోలీసులు కుట్ర చేశారని అన్నారు. పదవ తేదిన సంఘటన జరిగింది. ఆ రోజే రాత్రి ఈ అమ్మాయి వాళ్లసోదరి టెలిఫోన్ చేసింది. అక్కడున్న ఎస్ఐగారు, కానిస్టేబుల్స్‌కు చెబితే వాళ్ల చేసిన నిర్లక్ష్యం వల్ల అసలు విషయం తెలియకుండా పోయింది. ఈ అమ్మాయి బాధితురాలు మామ వాళ్ల ఊరికి పోయి అక్కడే ఉంది. దోషులు ఎవరైతే ఉన్నారో వారు ఆమెను వేదించడం మొదలు పెట్టారు. వీడియో ఉంది మరల మా దగ్గరకురా, లేకుంటే మేము దానిని బయట పెడతాం నువ్వురా అని అనేసరికి, ఆ బాధితురాలు వాళ్ల బందువులకు చెప్పింది. వాళ్లు ఆమె ఆ పిల్లలను టెలిఫోన్ చేసి పిలవమంటే పిలిచింది. వాళ్లు వచ్చిన తరువాత కాళ్లు చేతులు విరిగేలా బాగా కొట్టారు. ఈ సంఘటన జరిగిందని పోలీసులకు సమాచారం వస్తే, పోలీసులు వెళ్లి కొట్టిన వాళ్లమీద కేసు పెట్టారు, ఎందుకు కొట్టారని అడిగితే అప్పుడు ఇదంతా బయట పడింది. మా అమ్మాయిని రేప్ చేశారని చెబితే అప్పుడు వారి మీద కేసు పెట్టారు. అసలు ఈ విషయం ఎవరికీ తెలియదు. ఎవరికి తెలిసినా తప్పకుండా పోలీస్ డిపార్ట్‌మెంట్ చర్య తీసుకునేది. ఇందులో ఎవరినీ వదలి పెట్టము. దీనిని నిర్భయ కేసు క్రింద బుక్ చేశారు. సర్టిఫికెట్సు గోల్‌మాల్ చేసే ప్రయత్నం చేశారని అన్నారు. ఎ1గా ఉన్న శ్రీనివాస్‌ను జ్యుడిషియన్ కస్టడీకి పంపారు, ఎ2, ఎ3 గురించి అనుమానం వస్తే , వారిని డాక్టరు వద్దకు పంపి శాస్త్రీయంగా పరీక్ష చేసి ఎ2ను కస్టడీకి పంపడం జరిగింది. కాబట్టి ఇందులో ఏమీ గూడుపుటాణీ జరగలేదు. జరిగింది చాలా అన్యాయం, దారుణం, దానిని ఎవరూ క్షమించరాదు. వారికి కఠినాతికఠిన శిక్ష వేయడం జరుగుతుంది. వారిని వదలిపెట్టే ప్రయత్నం జరగదు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరగా పనిష్‌మెంట్ ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నాము.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: ప్రభుత్వం హామీ ఇచ్చింది.

శ్రీ టి. పద్మారావు (అబ్కారి శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ రిటైల్ వైన్స్ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విచ్చలవిడిగా పర్మిషన్సు ఇవ్వడం జరిగిందని చెప్పడం జరిగింది. అది తప్పు. గతంలో 2216 అవుట్‌లెట్స్ ఉంటే ఈ సంవత్సరం 2142అవుట్‌లెట్సు ఉన్నాయి. 74 రిటైల్ సంస్థలు తక్కువగా ఉన్నాయి. గతంలో 786 బార్స్ ఉన్నాయి. ఈసారి

2014సంవత్సరం జనాభా ప్రాతిపదికన 804 మాత్రమే ఉన్నాయి. కేవలం 38 బార్స్‌కు మాత్రమే ఎక్కువ పర్మిషన్స్ ఇవ్వడం జరిగింది.

6.50 సా. దాని తరువాత బెల్ట్ షాపులలో ఇప్పటివరకూ 2325 కేసులను నమోదు చేసి 2381 మందిని అరెస్ట్ చేసి, 26,319 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎప్పుడు కంప్లెయింట్‌లు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇప్పటి వరకూ 264 కల్లు సొసైటీలకు 1036 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. మిగతా సొసైటీలకు కూడా ప్రభుత్వ భూమిని గుర్తించి కేటాయించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం ఈ మూడు సంవత్సరాలలో నాలుగు కోట్ల ఈత మరియు తాడిచెట్లను నాటడానికి నిర్దేశించడమైనది. ఇప్పటి వరకూ దాదాపు నలభై లక్షల తాటి/ఈత చెట్లను నాటడం జరిగింది. ఉన్న బార్లనన్నింటిని నిబంధనల ప్రకారమే ఇవ్వడం జరిగింది. మద్య నిషేధ ప్రచారానికి గత సంవత్సరం నాలుగు కోట్ల రూపాయలిస్తే, ఈ సంవత్సరం పది కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదే విధంగా సున్నం రాజయ్య గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంది, ఇప్పటికీ 600 మంది గీత కార్మికులు చనిపోయారన్నారు. అది కరెక్ట్ కాదు. రాష్ట్రంలో నాటుసార (గుడుంబ) తయారీదారులపై 58,763 కేసులు నమోదు చేసి 25,384 మందిని అరెస్ట్ చేసి 8,11,507 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సంవత్సరంలో 56 లక్షల 60 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియాను చెల్లించడం జరిగింది. దీంట్లో 12 మరణం కేసులు, 32 శాశ్వత అంగవైకల్యం కేసులను పరిష్కరించడమైనది. ఇంకా 94 మరణం కేసులు పరిష్కరించాల్సి ఉంది. ఇప్పటివరకూ 8 జిల్లాలో హైదరాబాద్ మరియు వరంగల్ మినహా గుడుంబాను ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు పేద వాళ్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పూర్తిగా నిర్మూలించడమైనది. బెల్టు షాపులపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యనిషేధ అమలుకొరకు ఈ సంవత్సరం పది కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని, ఈ పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (వాణిజ్య పన్నుల శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు అనేక మంది ప్రధానంగా కమర్షియల్ ట్యాక్సెస్‌కు సంబంధించిన విషయాల గురించి చెప్పడం జరిగింది. ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నప్పటికీ ఇరల వ్యాపారం, శాసన సభ్యుల మెహకిల్స్‌కి సంబంధించిన విషయాలు, ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చెయ్యాలని చాలా మంది సభ్యులు మాట్లాడారు. నాకు రెండు గంటల సమయం ఇస్తే, అడిగినవన్నీ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. వ్యవసాయ పరికరాలకు సంబంధించి అయిదు శాతం వ్యాట్‌ను విధిస్తున్నారని చెబుతున్నారు. సబ్ కమిటీ ద్వారా మొన్ననే నిర్ణయం తీసుకోవడం జరిగింది. మనకు రెవెన్యూ కలెక్షన్స్ పెరిగాయని తెలియజేస్తూ సమర్థవంతంగా ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ద్వారా ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు పద్దు నెంబర్ 7ను ఆమోదించడానికి సభ్యులు సహకరించవలసిందిగా కోరుతున్నాను. గౌరవ సభ్యులు ఈ పద్దుల విషయంలో కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకొని పద్దులను ఆమోదించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి): అధ్యక్షా, జలగం వెంకట్రావు గారు ఆర్‌టీసీ నష్టాలలో ఉంది, ఏ విధంగా సంస్థను మెరుగుపరుస్తారని అడిగారు. నిజంగా ఆర్‌టీసీ నష్టాలలోనే ఉంది. ఇప్పుడిప్పుడే ఆర్‌టీసీ లాభల బాటలోకి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. దీనికి బడ్జెట్‌లో నలభై కోట్ల రూపాయలు కేటాయించి 150 ఏసి బస్సులను కొనుక్కోవడం జరుగుతుంది. రెవెన్యూ వచ్చే రూట్లలో ఆ బస్సులను నడిపించి, ఆర్‌టీసీని లాభాల బాటలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాము. దేశంలోని ఏ రాష్ట్రంలో చూసినా ఆర్‌టీసీ నష్టాలలోనే నడుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌టీసీని లాభాల బాటలోకి తీసుకొస్తామనే నమ్మకం తప్పకుండా ఉంది. ఓల్డ్ సిటీలో మినీ బస్సులను నడపాలని పాషా ఖాద్రీ గారు అన్నారు. ఓల్డ్ సిటీలో మినీ బస్సులను నడపడం జరుగుతుంది. మలక్‌పేట, నాంపల్లిలలో బస్ షెల్టర్స్ కావాలని అడిగారు. ఈ బస్ షెల్టర్స్ జీహెచ్‌ఎంసీ పరిధిలోకి వస్తాయి కాబట్టి కమీషనర్ గారితో మాట్లాడి తప్పకుండా బస్‌షెల్టర్స్ నిర్మించడానికి ప్రయత్నం చేస్తాము. ప్రైవేట్ బస్సుల ద్వారా అక్రమ రవాణా జరుగుతుందని ధర్మారెడ్డి గారు అన్నారు. అక్రమ రవాణా చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు. రాష్ట్రంలోని 15 చెక్‌పోస్టులకు సంబంధించి 11 సీసీ కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగింది. కమర్షియల్ ట్యాక్సెస్, రవాణా శాఖాలకు సంబంధించి, అక్రమ రవాణాను అరికడతాము. రేవంత్‌రెడ్డిగారు మాట్లాడుతూ బస్ స్టాండ్ విషయమై మాకు అన్యాయం చేస్తున్నారు, దానిని అరికట్టాలని అన్నారు. కొడంగల్ తాండూర్ నియోజకవర్గం పక్కనే ఉంటుంది. అయిదెకరాల భూమిని వారు బస్ షెల్టర్ కోసం ఇచ్చామని

**An asterisk before the name indicates confirmation by the Member.

చెబుతున్నారు. ఆ స్థలాన్ని పరిశీలించి తొందరలోనే బస్ షెల్టర్‌ను నిర్మిస్తామని హామీ ఇస్తున్నాను. రాజయ్య గారు యాక్సిడెంట్ గురించి ప్రస్తావించారు. నేను, తుమ్మల నాగేశ్వర రావు గారు ఘటనా స్థలానికి వెళ్లాము. కొత్తగా నిర్మించబడుతున్న బ్రిడ్జి దగ్గర యాక్సిడెంట్ జరగడం చాలా బాధాకరం. యాక్సిడెంట్‌లో చనిపోయిన వారికి ఆర్‌టీసి ద్వారా రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవడం జరిగింది. బస్ డిపోలు హీన పరిస్థితులలో ఉన్నాయని రవీంద్రకుమార్ గారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 95 డిపోలున్నాయి. వాటిని మెరుగుపరచడానికి రూ. 32 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. టాయిలెట్స్, మంచినీళ్లకు సంబంధించి ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బస్ డిపోలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఏవైతే అవసరాలున్నాయో, వాటికి డబ్బు ఖర్చుపెట్టడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో పంచాయత్‌రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు చక్కగా ఉన్నాయి. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చెయాల్సి ఉంది. బస్సులున్న తాండాలు, గ్రామాలు చాలా ఉన్నాయని అన్నారు. ఆ విధంగా 1350 గ్రామాలను ఎంపిక చేశాము.

7.00 రా. అక్కడ జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు రిక్వెస్ట్ చేసి ఆ రోడ్లు త్వరగా వేయిస్తే తప్పనిసరిగా ఆయా గ్రామాలకు ఆర్.టి.సి బస్సులను నడిపే బాధ్యత తీసుకుంటాం. ఇప్పటివరకు రోడ్లు లేని గ్రామాలను గుర్తించాం కాబట్టి ఆ గ్రామాలకు తప్పనిసరిగా బస్సులను నడిపిస్తాం. అంతే కాకుండా రవాణా శాఖ పద్దు మీద ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని డిమాండ్లను పాస్ చేయాల్సిందిగా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ మహమూద్ అలీ (ఉప ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖ మంత్రి): అధ్యక్షా, సభ్యులు జలగం వెంకట్రావు గారు, పాషా ఖాద్రీ గారు, డా.జి.చిన్నారెడ్డి గారు, సి. ధర్మారెడ్డి గారు, ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ గారు, ఎ.రేవంత్ రెడ్డి గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, సున్నం రాజయ్య గారు, ఆర్. రవీంద్ర కుమార్ గారు, టి.జీవన్ రెడ్డి గారు రెవెన్యూ పద్దుల మీద మాట్లాడుతూ ప్రభుత్వానికి చాలా మంచి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. రెవెన్యూ శాఖ గతంలో కన్నా ఇప్పుడు బాగా బలోపేతమయ్యింది.

ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కు సంబంధించి ఎన్ని ప్రశ్నలు వచ్చాయి, ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది, ఎన్ని ప్రశ్నలు మిగిలిపోయాయి అనే విషయాలను ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కు సంబంధించి 10 ప్రశ్నలు వచ్చాయి. అందులో 6 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. 4 ప్రశ్నలు మిగిలిపోయాయి. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో ఎన్ని ప్రశ్నలు వచ్చాయి, ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది, ఎన్ని ప్రశ్నలు మిగిలిపోయాయి అనే విషయాలను ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కు సంబంధించి 10 ప్రశ్నలు వచ్చాయి. అందులో 6 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. 4 ప్రశ్నలు మిగిలిపోయాయి. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కు సంబంధించి ఎన్ని ప్రశ్నలు వచ్చాయి, ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది, ఎన్ని ప్రశ్నలు మిగిలిపోయాయి అనే విషయాలను ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కు సంబంధించి 10 ప్రశ్నలు వచ్చాయి. అందులో 6 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. 4 ప్రశ్నలు మిగిలిపోయాయి. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో

వ్యాపారులు కావచ్చు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం కావచ్చు లేదంటే మా అధికారులు కావచ్చు, వీరందరి సహకారంతో ఇప్పుడిప్పుడే కొంత ఫలితం వస్తున్నది.

రెండవది వచ్చే నెల నుంచి వీరికి పర్మినెంట్ రేషన్ కార్డులనిస్తాం. ఎవరైతే కార్డుదారులున్నారో వారు మాత్రమే రేషన్ సరుకులు తీసుకునే పద్ధతిలో, ఒకరి కార్డు మీద ఇంకొకరు రేషన్‌షాపులలో సరుకులు తీసుకునే పద్ధతిని ఆపే ప్రయత్నం చేస్తున్నాము.

7.10 రా. ఇప్పటికే నాకు తెలిసి, రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున దాడులు జరిపి, క్రిమినల్, పి.డి కేసులు పెట్టిన సందర్భాలు లేవు. తప్పకుండా గౌరవ సభ్యులు కోరిన విధంగా, అక్రమాలు అరికట్టే విధంగా అన్ని చర్యలు చేపడుతాము. రెండవది, ఏ సరుకులైతే ప్రజలకు నిజంగా చేరాలో, వాటిని పూర్తిగా అందించడంలో సఫలం అవుతామని, అక్కడక్కడ సన్నం బియ్యం బదులుగా దొడ్డు బియ్యం ఇస్తున్న విషయాన్ని గౌరవసభ్యులు చెప్పారు. బియ్యం బ్యాగ్స్‌పై బియ్యం ఎప్పుడు సప్లై చేశారు, ఎవరు సప్లై చేశారనే ట్యాగ్ ఉంటుంది. ఇది వేల కోట్లు ఖర్చు చేసే కార్యక్రమం. కావున, మీ మీ నియోజకవర్గాల్లో తిరుగుతున్నప్పుడు ఇలాంటి విషయాలను కనబడితే దయచేసి ప్రభుత్వ నోటీసుకు తీసుకు వస్తే వాటిని తప్పకుండా రెక్టిఫై చేసే ప్రయత్నం చేస్తాము. మీ అందరి సహకారంతో ఈ శాఖను ప్రజలందరు మెచ్చే శాఖగా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు, జీవన్ రెడ్డి గారు, భాస్కర్ రావు గారు, వంశీ చంద్ రెడ్డిగారు ఇచ్చిన కట్‌మోషన్స్‌ని విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. సివిల్ సప్లైస్ పద్దు కింద ప్రవేశ పెట్టిన 2,365,90,12,000 కోట్ల రూపాయల పద్దుని ఆమోదించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నాయిని నరసింహ రెడ్డి: అధ్యక్షా, పాషా ఖాద్రీగారు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరడం జరిగింది. హైదరాబాద్, మిగతా జిల్లాల్లో ట్రాఫిక్ సమస్యపై పోలీస్ డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా శ్రద్ధ తీసుకొంటోంది. మెట్రోపాలిటన్ సిటీల్లో హైదరాబాద్ వ్యవస్థ చాలా బాగున్నదని, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లడానికి చాలా తక్కువ సమయం పడుతుందని మనవి చేస్తున్నాము. ఫైఓవర్స్, స్కైవర్స్ దీని కోసం ప్రణాళిక చేయడం జరిగింది. సాధ్యమైనంత వరకు ముఖ్య కూడళ్లలో సిగ్నల్స్ లేనటువంటి వ్యవస్థను చేయడానికి ప్రభుత్వం తరపు నుంచి ప్రయత్నం చేస్తున్నాము. ఖైదీల క్షమాభిక్ష విషయం ప్రస్తావించారు. ఖైదీల విడుదల విషయంలో క్యాబినెట్ అప్రూవల్ తీసుకున్నాం, గవర్నరు గారి పరిశీలనకు ఫైలు వెళ్లింది, అక్కడ నుండి రాగానే ఖైదీలను విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

అమాయక ముస్లిమ్‌లపై కేసులు పెడుతున్నారని మాపై ఆరోపణ చేశారు. అది కరెక్ట్ కాదు. అనవసరంగా ఎవరిపైన కేసులు పెట్టడం లేదు. జహీరాబాద్ పోలీస్ స్టేషన్స్‌లో జరిగిన విషయాలను పాషా ఖాద్రీ గారు నాకు తెలియజేస్తే, వెంటనే ఎస్పీకి చెప్పి పరిష్కారం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ గారు దారి దోపిడీలు, చైన్ స్నాచింగ్‌లు, కిడ్నాప్‌లు అధికంగా జరుగుతున్నాయని చెప్పడం అవాస్తవం. ఇట్టి కేసుల్లో గతానికంటే ప్రస్తుతం 4.14 శాతం కేసులు తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. వీణవంక లో జరిగిన కేసులో ఇప్పుడే ముగ్గురిని అరెస్ట్ చేశాము. ఎస్సై, కానిస్టేబుల్ నిర్లక్ష్యానికి వారిని సస్పెండ్ చేశాము. సిఐ సిస్టమ్‌ని పాటించకుండా, లేడి పోలీసు లేకుండా ఇంటరాగేట్ చేసినందుకు ఆయనకు షోకాజ్ నోటీసు ఇచ్చాము. జవాబు వచ్చిన తరువాత కరెక్ట్ కాకపోతే అతని పై చర్య తీసుకుంటామని, వదిలే సమస్యే లేదని మనవి చేస్తున్నాను. మొన్న కిడ్నాప్ జరిగితే దోషులను రెండు రోజుల్లో పట్టుకొచ్చాము. బ్రహ్మానంద రెడ్డి పార్కు దగ్గర కిడ్నాప్ చేసే ప్రయత్నం చేస్తే 24 గంటల్లో తీసుకొచ్చి, ఆ వివరాలను అసెంబ్లీ సమావేశాల్లో చెప్పడం జరిగింది. ఎవర్ని వదిలి పెట్టడం లేదు. చాలా చాకచక్యంగా పోలీసు డిపార్ట్‌మెంట్ వారు పనిచేస్తున్నారని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో 242 మంది పాకిస్థానీలు ఉన్నారు. వీరిలో కేవలం ముగ్గురు వీసాల గడువు దాటినా ఇక్కడే ఉంటున్నారు. ఈ విషయమై కేంద్రానికి సమాచారం ఇచ్చాము. వీసా గడువు ముగిసిన తరువాత స్టే చేసే వారు ఎవరూ లేరని మనవి చేస్తున్నాను. బంగ్లాదేశ్‌కు సంబంధించినవారు 15 మంది ఉన్నారు. వీరి వీసా గడువు తీరలేదు. గడువు తీరిన తరువాత ఎవరిని ఇక్కడ ఉండనీయమని మనవి చేస్తున్నాను. డ్రగ్స్ వ్యాపారులపై, నకిలినోట్ల చలామణి చేసే వ్యాపారులపై, స్పెషల్ టీమ్స్‌ని పెట్టి అరెస్ట్‌లు చేస్తున్నారు. వాళ్లందరిని కూడా వదిలే ప్రసక్తే లేదని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు సర్వీస్ కండీషన్స్, ప్రమోషన్స్ గురించి చెబుతూ చాలా మందికి ప్రమోషన్స్ రావడం లేదని చెప్పారు. సర్వీస్ కండీషన్స్, ప్రమోషన్స్ వేరు వేరు విషయాలు. కొన్ని శాఖల్లో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ నుంచి టిఎస్ఎస్, స్పెషల్ పోలీసుకు వెళ్లడం జరుగుతోంది. ఇవి వేరుగా ఉన్నందున అందులో సీనియారిటి డిఫరెన్స్‌ని చూస్తున్నారు. కాబట్టి, అన్ని డిపార్టుమెంట్స్‌ని ఏకీకృతం చేస్తామని ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయం స్టడీలో ఉన్నది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సిబ్బంది కొరత ఉంది. దానిని పూర్తి చేయడానికి ఈ సంవత్సరం 1000 మంది పోలీసులను రిక్రూట్ చేయడానికి ప్రాసెస్ ప్రారంభమైనది. ఈ నియామకాలు జరిగిన తరువాత, తప్పకుండా పోలీసులకు వీక్లీ ఆఫ్ ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు అన్న మాట ఖాళీ కాదని మనవి చేస్తున్నాను. మిగతా అలవెన్స్‌లు కూడా వారికి ఇస్తున్నాము. ఎవరికైతే ఇబ్బందులు ఉన్నాయో ఆ ఇబ్బందులను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఎస్సైలకు గెజిటెడ్ హోదాను ఇవ్వడానికి పరిశీలన చేస్తున్నాము. తప్పకుండా ఆ విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు విషయంలో 2015-16వ సంవత్సరం బడ్జెట్‌లో 61.83 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఇప్పటికే 18 నియోజకవర్గాల్లో ఫైర్ స్టేషన్స్ లేవు. వాటిని కూడా ఫుల్‌ఫిల్ చేస్తాము. మొదటగా అవసరం ఉన్న చోట ఫుల్‌ఫిల్ చేసి, ఆతరువాత మిగతా వాటిని ఫుల్‌ఫిల్ చేస్తామని మనవి చేస్తున్నాను. గతంలో ఎన్నడు లేని విధంగా దేశ చరిత్రలో ప్రప్రథమంగా ప్లాన్ బడ్జెట్‌లో పోలీసు ప్రాముఖ్యతని గమనించి రూ.1200 కోట్లను హోమ్‌శాఖకు కేటాంచినందుకు శాఖ పరంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని ప్రతిపక్ష సభ్యులందరు నా శాఖ బడ్జెట్‌ని ఆమెదించాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు, భాస్కర్ రావు గారు ఇచ్చిన కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఈ పద్ధతిలో బిల్లుకు మంజూరు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. విదేశాల నుంచి వచ్చిన అనేక మంది పోలీసు డిపార్టుమెంట్ గురించి ప్రసంశిస్తూ, పోలీస్ వ్యవస్థ మంచిగా పనిచేస్తోందని మాకు సర్టిఫికేట్ ఇస్తుంటే ఇక్కడి మా సోదరులేమో మాపై ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం పని చేస్తుందని మనవి చేస్తున్నాను. దయచేసి నా శాఖ పద్దును ఆమోదించాలని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలలో హార్టికల్చర్, సెరికల్చర్, యానిమల్ హస్బెండరీ, డైరీ, ఫిషరీస్, సీడ్ కార్పొరేషన్ ఉన్నాయి. వ్యవసాయంతో కలుపుకొని 7 అనుబంధ శాఖలపై గౌరవ సభ్యులు జలగం వెంకట్‌రావు గారు, చిన్నారెడ్డిగారు, ధర్మారెడ్డి గారు, ప్రభాకర్ గారు, సిహెచ్. రమేష్ గారు, రేవంత్‌రెడ్డి గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, సున్నం రాజయ్య గారు, పెద్దలు పాషా ఖాద్రీ గారు, రవీంద్ర కుమార్ గారు, పెద్దలు జీవన్‌రెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు.

7.20 ప్రా. ఈ ఏడు శాఖలకి సంబంధించి గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికి నా దగ్గర సంపూర్ణమైన సమాచారం ఉన్నది. గౌరవ సభ్యులు ఇక్కడి వారు గానీ, అడిగిన వారు గానీ వింటామంటే, మీరడిగిన ప్రతి ప్రశ్నకి సమాధానం చెబుతాను. గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికి వారు వ్యవసాయ

పట్టభద్రులు, వారు కొన్ని ప్రశ్నలు అడిగారు, కొన్ని సూచనలు చేశారు. పార్టీ ఏదైనప్పటికి వ్యవసాయ శాఖ ముఖ్యమైనది. "అవ్వ జన్మనివ్వగా బువ్వ పెట్టేది రైతే," బువ్వ పెట్టిన రైతుని కాపాడుకోవాల్సిన బాధ్యత గౌరవ సభ్యులపై ఉంది. ఒక విధంగా ప్రకృతి సహకరించడం లేదనేది తప్పితే రక్షణాత్మక చర్యలు ఎన్నింటిని తీసుకోవాలో.....

(అంతరాయం)

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న రంగం వ్యవసాయం. ఒకసారి గౌరవ సభ్యులు అడిగిన దాంట్లో క్లుప్తంగా చెప్తాను. స్టేట్ ప్లాన్ అనేది రాష్ట్రప్రభుత్వం తరపున ఉంటుంది. ఈ బడ్జెట్‌పై కొంత మంది సభ్యులు అడిగారు. మొదటి అంశంగా 2015-16 సంవత్సరానికి ఫామ్ మెకనైజేషన్ కింద 100 కోట్ల రూపాయలు కేటాయించారు. ముఖ్యమంత్రి గారు బడ్జెట్ రూపకల్పన చేసిన రోజు వ్యవసాయ దారులకు పెట్టుబడి తగ్గాలని, లాభం పెరగాలనే సంకల్పంతో, కూలీల కొరత ఉన్నందున, వ్యవసాయ యాంత్రీకరణను మనం అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరానికి 330 కోట్ల రూపాయల బడ్జెట్‌ని కేటాయించారు. రైతుల తరుపున కట్టే ఇన్స్యూరెన్స్ సబ్సిడీ కోసం 2015-16 సంవత్సరానికిగాను రూ.139 కోట్లు, 2016-17 సంవత్సరానికి 169 కోట్ల రూపాయలను కేటాయించారు. పావలా వడ్డి మరియు వడ్డీ లేని రుణాల కింద ఈ బడ్జెట్‌లో రూ.211 కోట్లను కేటాయించడాన్ని పాయం వెంకటేశ్వర్లు గారు బహుశా చూడలేదనుకుంటాను. సప్లై ఆఫ్ సీడ్స్ విషయంలో ఆర్‌కేవై కింద కొంత మరియు కొంత రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సీడ్‌లో 2015-16లో రూ.63 కోట్లు ఉండగా, 2016-17 సంవత్సరానికి గాను రూ.68 కోట్లు ఇచ్చాము. ఆర్‌కేవై ఫండ్స్ సపరేట్‌గా ఉన్నాయి. ఇది కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలుపుకొని ఆరు పద్ధులు ఉంటాయి. ఇందులో కేంద్రం వాటా 60 శాతం, రాష్ట్ర వాటా 40 శాతంగా ఉంటుంది. ఒకప్పుడు సెంట్రల్ స్కీములన్నింటిని కేంద్రమే పూర్తిగా ఇచ్చేది. 2014-15 సంవత్సరంలో దానిని 80:20 వాటాగా చేశారు. 2015-16వ సంవత్సరం నుంచి 60:40 వాటా గా చేశారు. దీనిలో భాగంగా ఆర్‌కేవై క్రింద గత సంవత్సరం రూ.196 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ.270 కోట్లుగా ఉన్నది. ఇంతవరకు కూడా ఒక మూస పద్ధతిలో బడ్జెట్ తయారైంది. గౌరవ ముఖ్య మంత్రి గారు నన్ను, మా శాఖాధికారులను వందమందిని నాలుగైదు గంటల పాటు కూర్చోబెట్టుకోని, చర్చించి మూస పద్ధతిలో కాకుండా రైతుల ప్రయోజనాలకు ఏమి అవసరమో చెప్పండి, ఏ పద్దుకు ఎంత బడ్జెట్ కావాలో చెప్పండి దానికి అనుగుణంగా బడ్జెట్‌ని కేటాయిస్తామని చెప్పడం జరిగింది. మేము ఆ పద్ధతిలో బడ్జెట్ రూపకల్పన చేశాము. గతంలో మూస పద్ధతిలో అనేక చిల్లర ఐటమ్స్ ఉండేవి. వాటికి డబ్బు కాకుండేది, ఖర్చు కాకుండేది. కాబట్టి, ఏ పద్దు వల్ల రైతుకు లాభం ఉంటుందో ఆ పద్దునే ఆర్థిక శాఖ ను అడిగాము. ఆర్థిక మంత్రిగారు, గౌరవ ముఖ్య మంత్రి గారు ఆమోదించారు. ప్రస్తుతం శాసన సభ ఆమోదానికి వచ్చింది. ఆ విధంగా చూస్తే, హార్టికల్చర్ క్రాప్ విషయంలో డ్రిప్, మైక్రో ఇరిగేషన్ చాలా ముఖ్యమని ఇంతకు ముందు సభ్యులు చెప్పారు. ఈ సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలుపుకొని రూ.302 కోట్లను ఈ మైక్రో ఇరిగేషన్‌కు కేటాయించాం. గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్ రూపకల్పన చేసేప్పుడు ఈ రెండు, మూడు వందల కోట్లు సరిపోవని, హార్టికల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ని ఏర్పాటు చేసుకుంటున్నందున మైక్రో ఇరిగేషన్ కోసం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు ఇచ్చే డబ్బుకి తోడుగా, మరో రూ.1000 కోట్లని నాబార్డ్ నుంచి లోన్ తీసుకొని, రైతులకు సబ్సిడి ఇస్తున్నాము. ఈ విధంగా మొత్తంగా రూ.1300 కోట్లు కేటాయించాం. ఇప్పటివరకు ఎన్నడు ఇంత మొత్తం డబ్బు పెట్టలేదు. బాల్కొండ శాసనసభ్యుడు ప్రశాంత్ రెడ్డి గారు తమ నియోజకవర్గానికి పసుపు స్పైసెస్ పార్క్ అడిగారు. మొదటిసారిగా పడిగల గ్రామంలో 45 ఎకరాల భూమిని కొనుగోలు చేసి, ఆ 45 ఎకరాలలో స్పైసెస్ పార్క్ ఏర్పాటు కోసం కేంద్రాన్ని అడిగాము. కేంద్రం మొదటగా ఇస్తానని చెప్పింది. మేము ప్రపోజల్ పంపించాం. స్పైసెస్ బోర్డు వారు డిపిఆర్ తయారు చేశారు. ల్యాండ్ వారిపై రిజిస్టర్ చేయమనగా ఆ విధంగానే రిజిస్టర్ చేశాము. చివరగా గౌరవ కేంద్ర మంత్రి గారు డబ్బుని మీరే పెట్టుకోవాలనీ, మేము ఇవ్వమని లేఖ వ్రాశారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు స్పైసెస్ పార్క్‌కోసం రూ.30 కోట్లు కాగా ఈ సంవత్సరం రూ.15 కోట్లు పెట్టాము. అవసరానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఆర్‌కేవైలో, హార్టికల్చర్‌లో , పాలిహౌస్, మైక్రో ఇరిగేషన్ విషయంలో అవసరానికి అనుగుణంగా కేటాయింపులు చేశాము. ఒక సభ్యుడు పాలిహౌజ్ గురించి అడిగారు. పాలిహౌజ్‌కు రూ.25 కోట్ల రూపాయలను ఇచ్చాము. ఈ సంవత్సరానికి 847 ఎకరాల టార్గెట్‌ని నిర్ణయించుకున్నాము.533 ఎకరాలకు శ్యాంక్షన్ ఇచ్చాము. 533 ఎకరాలకు తోడు ఆఖరి వరకు మరో 20-30 ఎకరాలు రావచ్చు. పాలీ హౌస్‌లకు 533 ఎకరాలకు శ్యాంక్షన్ ఇచ్చారు. నిర్మాణం చేసే కంపెనీలు త్వరగా ముందుకు రాలేదు. కేవలం 5-6,కంపెనీలు మాత్రమే ముందుకు వచ్చాయి. తరువాత 35 కంపెనీలు ముందుకు వచ్చాయి. 533 ఎకరాలకు సంపూర్ణంగా డబ్బులు ఇచ్చి రూ.125

కోట్లు రిలీజ్ చేశాము. ఇంకా ఆ మొత్తం సరిపోదు అనుకుంటే ఈ నెలాఖరు వరకు ఎంత డబ్బు అయినా సరే శ్యాంక్షన్ చేసిన మొత్తం ఎకరాలకు రైతులకు, 75శాతం సబ్సిడి ఇస్తున్నాము. ఇంతకు ముందు పాలీ హౌస్‌లకు ఒక ఎకరానికి 50శాతం మాత్రమే సబ్సిడి ఇచ్చేవారు. కానీ, ఇప్పుడు మూడు ఎకరాల చొప్పున ఎకరానికి 75శాతం చొప్పున సబ్సిడి ఇస్తున్నాము. డ్రిప్ ఇరిగేషన్‌కి, స్ప్రింక్లర్‌కి సంబంధించి ఎస్.సి, ఎస్.టి.కి 100 శాతం, బిసిలకు 90శాతం, చిన్నకారు సన్నకారు రైతులకు 90శాతం, మిగిలిన వారికి 80శాతం సబ్సిడి ఇస్తున్న విధంగా పాలీ హౌస్‌కి కూడా ఈ సంవత్సరం నుండి మైక్రో ఇరిగేషన్‌కి కూడా ఒక ఎకరానికి రూ.40లక్షల ఖర్చు వస్తే, రూ.30లక్షలు సబ్సిడి పోతే రూ.10లక్షలు బ్యాంకుల్లో వేస్తాము. ఎకరంతోబాటు ఎకరం రెండెకరాల భూమి ఉన్న వారికే కాకుండా 200 చదరపు అడుగుల భూమి ఉన్న వారికి కూడా సబ్సిడి ఇస్తున్నాము. ఇందులో భాగంగానే గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, నాన్ సబ్సిడిలో రేషియోలో దళిత, గిరిజన బిడ్డలు కట్టలేరు, బ్యాంకులు కూడా వారికి లోన్లు ఇవ్వరు కాబట్టి, 2016-17 సంవత్సరం నుండి 95శాతం సబ్సిడి దళితులకు ఇస్తాము. మిగిలిన 5శాతం కూడా ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్ క్రింద ఇస్తాము. ఈ విధంగా పాలీ హౌస్ కార్యక్రమాలు 2016-17 సంవత్సరంలో చేపడుతున్నాము.

గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు చాలా విషయాలు అడిగారు. బిటి ప్రత్తి విత్తనాల కంపెనీ మోనో శ్యాంటో కూర్చున్న చోటే రాయితీ తీసుకుంటోంది. ఒక ప్యాకెట్‌కి రూ.180ల రాయల్టీని వసూలు చేస్తారు. నా వద్దకు ఫైల్ వస్తే ఇంతకు ముందు ఏ రాష్ట్రం నిర్ణయం తీసుకోని విధంగా నేను ధైర్యంగా రూ.180లుగా ఉన్న రాయల్టీని రూ.50కే తగ్గించాను. ఈ విధంగా తగ్గించిన మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలియజేస్తున్నాను.

7.30 రా. ఆ తరువాత ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి గారికి ఫోన్ చేసి అన్నా మిమ్మల్ని కూడా బ్రతిమలాడటానికి వారు వస్తున్నారని, మీరు ఒప్పుకోవద్దని, అదే విధంగా ఉండాలని చెప్పాను. దానికి వారు అలాగే చేశారు. మహారాష్ట్రవారు కూడా అలానే చేశారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన 50 రూపాయల రాయితీకిగాను రూ.49లకే ఒప్పుకుంది. ఉద్యోగుల భర్తీ విషయంలో, నియోజకవర్గాల్లో ఏ.డి. ఆఫీసులు సరిగా లేవు. ఒక నియోజకవర్గంలో రెండు, మరికొన్ని నియోజకవర్గాల్లో అసలు లేవు. కొంత మంది ఏ.ఒ లు వేరే ప్రదేశంలో ఉన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఏ.డి అధికారిని నియమిస్తున్నాము. ఒక ఏడి అధికారి ఈక్వల్ టు ఒక నియోజకవర్గమనే విధానాన్ని ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని గౌరవ శాసన సభ్యులందరికి మనవి చేస్తున్నాను. దీనికి తోడుగా ఏఓ, ఏఈఓ పోస్టులను కూడా నియమిస్తున్నాము. ఇప్పటికే 100 ఏఓ పోస్టులు ఉండగా, 311 ఏఈఓలు ఉన్నాయి. దీనికి అదనంగా 5000 హెక్టార్లకి ఒక ఎ.ఈ.ఓ ఉండాలనే విధంగా రాష్ట్రంలోని ఒకకోటి ఎకరాల సాగు భూమి ఉన్నదని అంచనా, వీటికి గాను 2000 మంది కావాలి. 5000 హెక్టార్లకి ఒక ఏఈని నియమించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమెదించారు. ప్రస్తుతం ఉన్న 1112 పోస్టులకు అదనంగా మరో వెయ్యి పోస్టులు శ్యాంక్షన్ అయ్యాయి. ఇంటర్వ్యూలకు పిలిచారు. కోర్టు స్టే వల్ల కొంత ఆగింది, లేకపోతే ఈ వరకే భర్తి అయ్యేవి. యానిమల్ హస్బెండరీ శాఖలో కూడా గత ఐదు నుండి పది సంవత్సరాలుగా ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయి. 489 వెటర్నరి అసిస్టెంట్ పోస్టులకు గౌరవ ముఖ్యమంత్రి గారు సంతకం చేశారు. 276 వెటర్నరి అసిస్టెంట్ సర్జెన్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. వాటిని కూడా ముఖ్యమంత్రి గారు ఆమెదించారు. త్వరలో వెటర్నరి అసిస్టెంట్స్, వెటర్నరి అసిస్టెంట్ సర్జెన్స్‌ల పోస్టులను భర్తీ చేస్తాము. ఇదివరకు 36 వెటర్నరి డివిజన్‌లు ఉన్నాయి. పశు సంచార వైద్య శాలలు తిరుగుతున్నాయి. దానికి తోడుగా రేపు ఒకటవ తారీఖు నుంచి, 100 నియోజకవర్గాలకు, ప్రతి నియోజక వర్గానికి 108 వాహనాల వలె వెటర్నరి అసిస్టెంట్స్, వెటర్నరి అసిస్టెంట్ సర్జెన్స్, ఒక అటెండర్, పరికరాలు, మందులతో వాహనం, మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లడానికి సంచారపశువైద్య శాలను ఇస్తున్నామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు పామాయిల్ గురించి మంచి సలహా చెప్పారు. నేను, సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు గారు దీని పై ప్రత్యేక శ్రద్ధ వహించాము. ప్రస్తుతం అశ్వారావు పేటలో 30 టన్నుల కెపాసిటి గల ఫ్యాక్టరీ ఉన్నది. దీనిని అవర్‌కు 15 టన్నుల నుంచి 30 టన్నుల సామర్థ్యానికి పెంచుతున్నాము. అక్కడపంట విస్తీర్ణం 20000 హెక్టార్లకుపైగా ఉన్నది. దానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరి సరిపోవడం లేదు. రికవరి కూడా పడిపోతుంది. నేను, వారు కలిసి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలకు అనుగుణంగా మరొక రూ.70 కోట్లు ఖర్చు చేసి, 60 టన్నుల కెపాసిటి గల పామాయిల్ ఫ్యాక్టరి యొక్కసివిల్, మెకానికల్ పనులు జరుగుతున్నాయి. వచ్చే సంవత్సరం వరకు పూర్తి చేసుకొని ఆ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే విధంగా పామాయిల్ ఫ్యాక్టరిని చేపడుతాము. ఇప్పటి వంకు మేము క్రూడ్ ఆయిల్‌నే తయారు చేస్తున్నాము. అలా కాకుండా ఇదే ఫ్యాక్టరీలో రిఫైన్డ్ ఆయిల్‌ని కూడా తయారు చేసి రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా ప్రయత్నం చేస్తున్నామని

గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సాయిల్ టెస్టింగ్ విషయంలో, రాష్ట్రంలో ఉన్నటువంటి కోటి ఎకరాలలో డ్రై ల్యాండ్ విషయంలో 10 హెక్టార్లని ఒక యూనిట్‌గా, వెట్ ల్యాండ్ విషయంలో 2.5 హెక్టార్లకు ఒక యూనిట్‌గా తీసుకుంటున్నాము. ఈ విధంగా మొత్తం 10 లక్షల యూనిట్లు ఉన్నాయి. ఈ యూనిట్లకు సాయిల్ టెస్ట్‌ని మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తారా అని గౌరవ సభ్యులు జీవన్ రెడ్డిగారన్నారు. అంత సమయం కూడా తీసుకోకుండా రెండు సంవత్సరాల్లోనే పూర్తి చేస్తాము. ఈ సంవత్సరం 5 లక్షల శాంపిల్స్‌ని తీసుకున్నాము. ఒక్కొక్క శాంపిల్ ఐదారుగురు రైతులు ఉంటారు. ఆ విధంగా 11,89,000 మందికి భూసార పరీక్షల రిపోర్ట్‌లను ఇచ్చాము. 2016-17 వ సంవత్సరంలో మిగిలిన 5లక్షల శాంపిల్స్‌ని తీసుకుంటాము. దీనికితోడుగా, మొన్న వారం మరో 3 సంచార భూ పరీక్షల వాహనాలను ఒక్కో దానికి రూ. 40,00,000 చొప్పున ఖర్చు చేసి కొనుగోలు చేశాము. వాటిని మెదక్, హైదరాబాద్, కరీంనగర్ జిల్లాలకు పంపించాము. ప్రస్తుతం ఉన్న 16సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్‌కు అదనంగా, ప్రతి జిల్లాకు ఒక మొబైల్ వాహనాన్ని పంపిస్తే ఒక మొబైల్ ఒక రోజుకు 200 శాంపిల్స్‌ని తెస్తుంది. ఒక గ్రామంలో రెండు రోజులపాటు ఉంటే ఆ గ్రామం పూర్తవుతుంది. ఆ విధంగా ఎప్పటికప్పుడు సాయిల్ టెస్ట్ చేసుకుంటూ, పరీక్షల ఫలితాలను ఇమ్మిడియేట్‌గా ఇచ్చేస్తాము. ఏ భూమిలో ఏ పంట, ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయనే విషయాల్లో స్పష్టత ఇవ్వడానికి. ఇది ఉపయోగపడుతుంది. గౌరవ సభ్యులు సీడ్ బౌల్ విషయం గురించి చెప్పారు. గత సంవత్సరం దీనికి రూ.50 కోట్ల నిధులను ఇచ్చాము. సీడ్ కార్పొరేషన్‌ను , హాకా, ఆయిల్ ఫెడ్‌కి మౌలిక సదుపాయాల కల్పించడానికి, వారికి ప్రస్తుతం గోదాములు, ప్రాసెస్ యూనిట్స్ అన్ని జిల్లాల్లో సరిపోయే విధంగా లేవు. ప్రాసెస్ యునిట్స్, గోదాముల నిర్మాణం కోసం, వారడిగిన డబ్బులు ఇస్తున్నాము. రైతులకు ఫౌండేషన్ సీడ్‌ని ఇచ్చిన తరువాత, వారిని వదిలేస్తే నష్టపోతారు. కావున ఫౌండేషన్ సీడ్స్ ఇచ్చిన రైతులకు బైబ్యాక్ అగ్రిమెంట్ చేసుకొని, ఉత్పత్తి చేసిన సీడ్‌ని కార్పొరేషన్ కొనుగోలు చేసి, నిల్వ చేసి, ఆ సర్టిఫైడ్ సీడ్‌ని సబ్సిడీ మీద రైతులకు అందిస్తాము. సీడ్ బౌల్ ప్రోగ్రామ్ కింద ఈ కార్యక్రమం మొదలైంది. దీనిని ఇంకా విస్తారం చేస్తాము. ఈ సంవత్సరం కూడా సీడ్‌బౌల్ ప్రోగ్రాంకు రూ.40 కోట్లు కేటాయించడం జరిగింది. దీనికి సీడ్ కార్పొరేషన్, ఆయిల్ ఫెడ్, హాకా వారికి డబ్బు ఇచ్చి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని డెవలప్ చేస్తాము. వల్సెస్ గురించి కూడా చెప్పారు. గౌరవ సభ్యులు మా సహచరులు మహేందర్ రెడ్డి గారు వచ్చి మా తాండూరులో కందులు ఎక్కువగా పండుతాయి. రిసెర్చ్ స్టేషన్ కావాలని అడిగారు. నేను వెంటనే ఆ విషయమై కేంద్రానికి లేఖ వ్రాశాను. తాండూరు ప్రాంతంలో కంది పంటను ప్రోత్సహించడానికి ఒక రిసెర్చ్ సెంటర్‌ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి ఆ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తాము. క్రాప్ కాలనీల గురించి చెప్పారు. అవును. 100 శాతం క్రాప్ కాలనీలు అవసరం. మొన్న టమాట కిలో రూ.70కు అమ్మారు, మరల రూపాయి ధరకే కిలో అయ్యింది. ఉల్లి పాయల విషయంలో గత సంవత్సరం కిలో రూ.50కాగా ప్రస్తుతం కేజీ రూ.10. ఈ వ్యత్యాసాన్ని తీసేసి వినియోగదారునికి సరసమైన ధర లభించేలా, రైతుకు లాభం చేకూరేలా, మేము క్రాప్ క్లస్టర్స్‌ని ఏర్పాటు చేస్తున్నాము. రాష్ట్రంలో 54 క్లస్టర్స్‌ని తయారు చేస్తున్నాము. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఈ సంవత్సరం జిల్లాకో క్లస్టర్ ను తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులకు ఏ క్లస్టర్స్‌ని తీసుకున్నామనే వివరాలను పంపిస్తాను. ఉదాహరణకు ఆదిలాబాద్‌ను తీసుకుంటే, ఆదిలాబాద్ టౌన్ పాపులేషన్ ఎంత, టౌన్‌కి సంబంధించిన ఈపంటలు పండించటానికి ఏ మండలాలను ఎంపిక చేయలి. మండలాల పాపులేషన్ ఎంత, ఈ మొత్తం కలుపుకొని, ఎంత సరుకు కావలనే విషయాలను సైంటిఫిక్‌గా స్టడి చేసి, ఎన్ని ఎకరాల్లో పంటను పండించాలనే విషయాలను సైంటిఫిక్‌గా స్టడి చేస్తాము ప్రపంచ స్థాయిలో ఒక స్కీలు ఉంది. నగటున ప్రతి వ్యక్తికి రోజుకు 300 గ్రాముల కూరగాయలు, 300 గ్రాముల పండ్లు, 25 గ్రాముల ఉల్లిపాయలను, 400 గ్రాముల బియ్యం, 70 గ్రాముల పప్పు, 30 గ్రాముల మటన్, 30 చేపలు, 30 గ్రాముల నూనే, సంవత్సరానికి 260 గుడ్లు ఈ విధంగా మనిషి తినే ఆహారాన్ని బట్టి అక్కడ ఉన్న భూమి దేనికి సరిపోతుంది, ఏ పంట వేయాలని, ఆ భూమి కూరగాయలకా, పల్సెస్‌కా, వరికా, అనే విచారణ చేసి గౌరవ సభ్యులను ఇన్‌వాల్వ్ చేసి, క్లస్టర్ వారిగా నివేదికలు తయారు చేసి వినియోగదారుడికి ఇబ్బంది లేకుండా, రైతు నష్టపోకుండా, క్లస్టర్‌ని తయారు చేసుకొని, మిగిలిన సరుకును అవసరానికి అనుగుణంగా ప్రాసెస్ చేయడానికి, గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి సలహా ఇచ్చారు. ములుగు దగ్గర 212 ఎకరాల భూమిని హార్టికల్చర్‌కు తీసుకోమన్నారు.

7.40 రా. కొద్ది రోజుల్లోనే మేము మా అధికారులతో కలిసి వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కువగా ప్రాసెస్ చేసే దేశాలైన పోలాండ్, డెన్మార్క్ వెళ్లి చూసి వచ్చాము. ఆ దేశంలో వారు ఏ పద్ధతిని అవలంభిస్తున్నారు. ఎలాంటి మిషనరీ వాడుతున్నారని తెలుసుకొని ఇక్కడ హార్టికల్చర్ డెవలప్‌మెంట్‌ను ఫామ్ చేశాము. ఆ కార్యక్రమంలో మార్కెటింగ్ ప్రాక్యూర్‌మెంట్‌కి అన్ని సలహాలు ఇచ్చే విధంగా హార్టికల్చర్

డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఉన్నది. వారి అధ్వర్యంలోనే అక్కడ ప్రాసెసింగ్ చేసి క్లస్టర్ల ద్వారా 54 క్లస్టర్లను జిలాల వారీగా తీసుకున్నాము. మళ్లీ వాటిని విస్తరిస్తాము. మిగిలిన సరుకులను తక్కువ ధరకు అమ్మి రైతులు నష్టపోకుండా 210ఎకరాల స్థలంలో రూ.500కోట్లు పెట్టుబడితో ప్రభుత్వమే ప్రాసెస్ యూనిట్స్ చేసి నకిలీ పసుపు, మిర్చీ, మసాలాలు, నకిలీ సరుకులు లేకుండా రైతులకు గిట్టుబాటు ధరను అందించే విధంగా చర్యలు తీసుకుంటాము. ఇది క్లస్టర్ యొక్క విధానం. ఇప్పటికి 4.50లక్షల కెపాసిటీ గల గోడౌన్స్ ఉన్నాయి. సభ్యులు హరీష్‌రావు గారు, ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం మరొకి 17లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోడౌన్స్‌ను కడుతున్నారు. కొన్ని పూర్తి అయ్యాయి. కొన్ని పూర్తి కాబోతున్నాయి.

కరువు కాలంలో 17లక్షల హెక్టార్ల పత్తి పంటను వేశారు. కేంద్రప్రభుత్వమే వాటి ధరను నిర్ణయిస్తుంది. కేంద్రప్రభుత్వం వారు సుంకాన్ని కూడా పెంచారు. ప్రత్తి ధర ఇంకా తగ్గే పరిస్థితి ఉన్నది. గౌరవ శాసనసభ్యులందరికి మీ ద్వారా విజ్ఞప్తి చేసేదేమనగా వారి వారి ప్రాంతాలల్లో రైతులకు నచ్చజెప్పి ప్రత్యామ్నాయ పంటల కోసం పత్తి పంట వేసుకొని నష్టపోయో బదులు వేరే పంటలు ఏమి వేసుకుంటారో చెప్పండి. విత్తనాలను రెడీగా పెట్టుకున్నాము. గతంలో సీడ్స్ కోసం, ఎరువుల కోసం లాఠీచార్జీలు జరిగాయి. రెండు సంవత్సరాల నుంచి అవసరమైన ఎరువులు విత్తనాలు మేము అందుబాటులో పెట్టుకున్నాము. ఈ సంవత్సరం మన వ్యవసాయం మన తెలంగాణ పేరుతో ముందుగానే పాయం వెంకటేశ్వరరావుగారు, ప్రభాకర్‌గారు అన్ని డిపార్ట్‌మెంట్స్ కో ఆర్డినేట్ చేయాలని చెప్పారు. ఈ వారం రోజుల్లో అగ్రికల్చర్, హార్టీకల్చర్, సెరీకల్చర్, అనిమల్ హస్బెండరీ, డైరీ, ఫిసరీస్, ఆఫీసర్లతో మీటింగ్ పెట్టుకొని, తర్వాత అందరు అధికారులు కలిసి రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను చైతన్యయాత్ర ద్వారా గ్రామగ్రామానికి వెళ్లి వాళ్లకు వివరిస్తారు. గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేయునదేమనగా ఆ కార్యక్రమంలో మీరు కూడా పాల్గొనండి. తేదీల వివరాలు కూడా మీకు అందజేస్తాము. మన వ్యవసాయం మన తెలంగాణ పేరుతో రైతులకు కావలసిన పంటకు సంబంధించి విత్తనాలను పంపిణి చేస్తాము.

ఇన్స్యూరెన్స్ గురించి చెప్పదలచుకున్నాను. తెలంగాణ ప్రాంతంలో 2010 నుంచి 2014 వరకు మూడు స్కీమ్స్ ఉండేవి. ఎస్ఐఎస్, డబ్యుబిసిఐఎస్, ఎమ్ఎల్ఐఎస్, ఈ మూడు స్కీమ్‌ల క్రింద మన తెలంగాణ రైతులు 4,93,631 మంది ఇన్స్యూరెన్స్ స్కీమ్స్ కట్టారు. నెట్ ప్రీమియం రూ.530కోట్లు రైతులు కట్టారు. ఇన్స్యూరెన్స్ కంపెనీ రైతులకు నష్టపరిహారం రూ.990లక్షలు మాత్రమే రైతులకు ఇచ్చింది. క్లైమ్స్ రూ.460కోట్లు వచ్చాయి. వడగళ్లవాన మన చేతిలో లేదు. ప్రకృతి వైపరీత్యాలు మన చేతిలో లేవు. రైతు నష్టపోయినా కూడా ఇన్స్యూరెన్స్ పేమెంట్ కడితే నష్టపరిహారం తప్పకుండా జరుగుతుంది. దీని వలన ఆత్మహత్యలు చాలా వరకు తగ్గుతాయి. బిజెపి సభ్యులకు విన్నవించేదేమనగా మీరు ఢిల్లికి వెళ్లినప్పుడు ఈ అంశం మీద పెద్దలకు చెప్పవలసినదిగా కోరుకుంటారు. ఇప్పుడు ఇన్స్యూరెన్స్ పాలసీ మారింది. ప్రీమియంను తగ్గించారు. దాని వలన ఉపయోగం లేదు.

టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదట్లో కరెంట్ కొరత ఉండడం వలన చాలా ఇబ్బందులు పడ్డమాట వాస్తవం. ఈ బాధలను ఏ విధంగా అధిగమించాలని ఆలోచన చేశాము. తర్వాత సోలార్ కోసం టెండర్లు పిలిచారు. సోలార్‌పంప్స్‌కోసం 400లక్షలతో టెండర్లను పిలిచారు. కేంద్రప్రభుత్వం రూ.1.50లక్షలు, రాష్ట్రప్రభుత్వం లక్ష రూపాయలు ఇవ్వగా మిగతా రెండు లక్షలు రైతు కట్టాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చొరవ వలన కరెంట్ కొరత లేకుండా ఎప్రిల్ ఒకటవ తేది నుంచి పట్టపగలే 9గంటల కరెంట్‌ను రైతులకు ఇస్తున్నాము. 2018నాటికి 24గంటలు కరెంట్ వస్తుంది.

నేను, ఈటల రాజేందర్ గారు బ్యాంకర్స్‌తో ఒక మీటింగ్ పెట్టుకొని వాళ్లతో రిజర్వ్‌బ్యాంక్ వాళ్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారు, మీరు కూడా లోన్స్ ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదని చర్చించాము. ఉదాహరణకు లక్ష రూపాయలు రైతులు బాకీ ఉంటే ప్రభుత్వం రైతుకు రూ.28,000రూపాయలు చెక్కును ఇస్తుంది, అలా మూడు చెక్కులు ఇస్తామని చెప్పారు. బ్యాంకర్స్ ఏమన్నారంటే మీరు ఇలా చేస్తే మాకు రైతులకు సంబంధం తెగిపోతుంది కదా అని అన్నారు. దయచేసి ఆ పని చేయకండని చెప్పారు. ఈ విషయాన్ని మేము ముఖ్యమంత్రి గారికి చెప్పాము. వారు సమాధానం ఏమి చెప్పారంటే నాలుగు శిస్తులు కడుతామంటున్నారు కదా కట్టండి. కట్టే శిస్తులలో ప్రభుత్వం వడ్డీని కడుతుంది. కాబట్టి ఉదాహరణకు చిన్నారెడ్డిగారు, లక్ష్మణ్ గారి దగ్గర నుంచి లక్ష రూపాయలు తీసుకున్నారనుకోండి. లక్ష్మణ్ గారికి మేము ఏమి చెబుతామంటే చిన్నారెడ్డి గారి డబ్బులు రూ.50,000లు ముట్టినాయి, మిగతా రూ.50,000లు వడ్డీసహాప్రభుత్వం కడుతుందని హామీ ఇస్తున్నాము. అంటే సగం రైతుల కడుతారు. మిగతా సగం ప్రభుత్వం కడుతుందని బ్యాంకర్లకు ప్రభుత్వం హామీ ఇస్తుంది. సభ్యులు చెప్పినట్లుగా కొన్ని

బ్యాంకులు రైతులను ఇబ్బంది పెట్టిన మాట వాస్తవం. ఈ సంవత్సరం ముందుగానే బ్యాంకర్లతో మీటింగ్ పెట్టి గత సంవత్సరం చాలా ఇబ్బంది పెట్టారు. ఈ సంవత్సరం నుంచి ఇబ్బంది పెట్టవద్దని మేము వారికి చెబుతాము. గత సంవత్సరం బ్యాంకర్లకు ప్రభుత్వం రూ.1800కోట్లు ఇచ్చింది. అంటే సుమారు 75శాతం వరకు అప్పును మాఫీ చేశాము. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడుతాయని వాతావరణ శాఖ చెబుతున్నది. దానికి అనుగుణంగా ముందుగానే మీటింగ్ పెట్టి ఈ బ్యాంకర్లను ఖరీఫ్‌లో రైతుల నుంచి వసూలు చేయకుండా ఫ్రీ గా రైతులకు అప్పులు ఇచ్చే విధంగా బ్యాంకర్లకు చెబుతాము.

7.50 రా. ఈ విధంగా గద్వాల్ ఫార్మర్స్ కూడా వచ్చారు. కంపెనీని పిలిపించి ఒక కమిటీ వేశాము. ఆ కంపెనీ వాళ్లు వచ్చి సార్ మేము రైతులతో మాట్లాడుకున్నాము వారికి ఇవ్వాల్సింది ఇచ్చేస్తున్నాము, మీ దగ్గరకు ఎవరు రారని అన్నారు. హైదరాబాద్‌కు ఎవరన్నా వస్తే చాలా సీరియస్ అవుతుందని చెప్పాను. ఇప్పటికీ మేము ఆ మాటకు కట్టుబడి ఉన్నాము. ఒకవేళ కంపెనీ వాళ్లు ఇచ్చిన విత్తనాల వల్ల రైతులు పంట నష్టపోయి బాధపడితే గనుక ప్రభుత్వం కంపెనీ వాళ్లను పిలిపించి చర్య తీసుకుంటుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

ఇన్‌పుట్ సబ్సిడీ గురించి చిన్నా రెడ్డి గారు చెప్పారు, బహుశా వారు ఏ లెక్క ప్రకారం చెప్పారో గాని, నా దగ్గర లెక్కలు ఉన్నాయి. వారు ఇచ్చినప్పుడు ఏమన్నా మిగిలి ఉందేమో, కాని ఆ సమయంలో టి.ఆర్.ఎస్. పార్టీలో మేమే ఎమ్.ఎల్.ఎ. గా ఉండి, మేము రఘువీరా రెడ్డి దగ్గరకు వెళ్లి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వమని అడిగాము. అనంతపూర్, కడపకు మీరు రూ.850 కోట్లు తీసుకున్నారు, తెలంగాణకు కూడా ఇవ్వండని అడిగితే సి.ఎమ్. గారిని అడగమన్నారు. ఇదే అసెంబ్లీకి వచ్చాము. కానీ మమల్ని లోపలకు రానివ్వలేదు. పది మంది శాసనసభ్యులం హరీష్ రావు గారు, గంప గోవర్ధన్ గారు, ఈటల రాజేందర్ గారు అందరం కలిసొచ్చి కింద కూర్చున్నాం. ఆయనకు ఏమైందో తెలీదు, డోర్ తీసుకుని వచ్చి ఎందుకు వచ్చారని కూడా అడగలేదు. డోర్ తీసుకొని బయటకు వచ్చి గంప గోవర్ధన్ తొడమీద ఒక కాలు హరీష్ రావు తొడ మీద ఒక కాలు పెట్టుకుంటూ వెళ్లిపోయాడు. వెళ్లి మళ్లీ గంటకు తిరిగి వచ్చాడు. లాభం లేదని తెలిసి దాని గురించి వదిలేశాము.

టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత 2009-10 నుంచి 2014-15 వరకు 13,45,000 మంది రైతులకు రూ.480 కోట్లు ఏకమొత్తంగా విడుదల చేశాము. దాని తరువాత జీవన్ రెడ్డి గారు ఒకటి చెప్పారు. ఎలా మిస్ అయిందో కాని, వాటి జి.ఒ. లు ఉన్నాయి వారు అడుగుతున్నారు, నేను చూశాను. హార్టికల్చర్ క్రాప్, అగ్రికల్చర్ క్రాప్ రెండు కూడా 2015 ఎండ కాలం వరకు మొత్తం ఇచ్చాము. ఎలా మిగిలిపోయిందో గాని ఆరు కోట్ల రూపాయలు ఇంకా ఉన్నాయి. దాని గురించే ఫైనాన్స్ మినిస్టర్ గారిని అడిగాను. ఇన్ని వందల కోట్లు ఇస్తున్నప్పుడు ఈ ఆరు కోట్లు పెద్ద లెక్క కాదు. దయచేసి అది కూడా క్లియర్ చేయమని వారిని అడిగాను. ఆ మొత్తాన్ని కూడా త్వరలోనే ఇప్పిస్తాము.

ఈ సంవత్సరం కూడా పంట నష్టం జరిగింది. 21,75,000 మంది రైతులకు 13,60,000 హెక్టార్లు పంట నష్టం జరిగింది. ఆ అంచనా వేశాము. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.989 కోట్ల 70 లక్షలు కావాలి. చీఫ్ సెక్రటరీకి, మా డిపార్ట్‌మెంట్‌కు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశం ఇచ్చారు. కేంద్రం నుంచి రావాల్సింది రూ.791 కోట్లు. మేము రూ.3,000 కోట్లకు పంపితే వారు ఆఖరికి ఆమోదించింది రూ.791 కోట్లు. రూ.56 కోట్లు వచ్చాయి. మిగిలినవి ఇస్తామన్నారు, కాని ఇంకా ఇవ్వలేదు. ఈ బడ్జెట్ అయిన తరువాత ఇస్తామన్నారు. బడ్జెట్ అయిన తరువాత ఇస్తారు. వారు ఒకవేళ ముందు ఇచ్చినా ఆలస్యంగా ఇచ్చినా గౌరవ ముఖ్యమంత్రి గారు ఏం చెప్పారంటే, ఈ ఖరీఫ్ పంట కంటే ముందు మే మాసంలో రాష్ట్రప్రభుత్వమే నూటికి నూరు శాతం రూ.9,800 కోట్లు రైతులకు ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చారు. అది అందరికీ క్లియర్ చేస్తాము. అందులో ఎలాంటి అనుమానం లేదు.

ఫామ్ మెకనైజేషన్ గురించి కొన్ని ఆరోపణలు వచ్చాయి. అది కూడా ఎక్కడన్నా ఒక శాతం రెండు శాతం ఉంటే ఒప్పుకుంటాము. అలాంటి ఆరోపణలు కూడా ఈ సంవత్సరం ఖచ్చితంగా లేకుండా చేస్తాము. ఫామ్ ఎకనైజేషన్ లో ముఖ్యమంత్రి గారు ఇంకో మాట కూడా చెప్పారు. 50 శాతం సబ్సిడీ పోగా దళితులకు, గిరిజనులకు నాన్ సబ్సిడీ పోర్షన్ బ్యాంకులు ఇవ్వడం లేదు. ఈ రోజు పోచారం శ్రీనివాస్ ఇంటి ముందు ట్రాక్టర్ ఉంటుంది. జూపల్లి క్రిష్ణారావు ఇంటి ముందు ట్రాక్టర్ ఉంటుంది. దళితులు ఏ పాపం చేశారు. బ్యాంకులు ఇవ్వడం లేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే దళిత బిడ్డల ఇంటి ముందు గిరిజనుల ఇంటి ముందు ట్రాక్టర్ కనపడాలి. వాళ్లు ట్రాక్టర్ దున్నుకొని బతకాలి. అవసరమైతే దాన్ని హైర్ చేసుకొని బతకాలి. బ్యాంకులు ఇవ్వడం లేదు కాబట్టి, ఎలాగైతే పాలి హౌజ్‌కు 95 శాతం సబ్సిడీ ఇప్పిస్తున్నామో ఈ ఫామ్ ఎకనైజేషన్‌లో దళిత రైతులకు కూడా

2016-17 నుంచి 95 శాతం సబ్సిడి ఇప్పిస్తాము. ఈ మిగతా 5 శాతం కూడా ఎస్.సి. కార్పొరేషన్ నుంచి ఎస్.టి. కార్పొరేషన్ నుంచి ఇస్తాము. రైతుల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్కడ కూడా రాజీ పడడం లేదు. అవసరమైతే కొంత ఎక్కువ మొత్తం తీసుకుందాము. అవసరం లేని పద్దులను కొన్నిటిని రద్దు చేద్దాము.

ఏదైనా పెట్టినదానికి పోయిన సారి రూ.10 ఇచ్చాము, ఇప్పుడు రూ. 11 తీసుకో. వంద ఇచ్చాము, వంద పది తీసుకో అని మూస పద్ధతిలో కాకుండా అవసరం మేరకే 4,5 గంటలు కూర్చొని ఈ బడ్జెట్ తయారు చేశాము.

చివరగా ఒక విషయం చెప్పి ముగిస్తాను సున్నం రాజయ్య గారు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ గురించి అడిగారు. ఆ డిపార్ట్‌మెంట్ మూల పడింది. 2013-14 బడ్జెట్‌లో రూ.19 కోట్లు కేటాయించారు. ఖర్చు అయింది రూ. 5 కోట్ల 50 లక్షలు. ఫిష్ సీడ్ గంగపుత్రులకు ఇవ్వాలి. ఇదివరకు ఒక చెరువుకు, చెరువు విస్తీర్ణం ఎంత ఉన్నా రెండు వందల ఎకరాలు ఉన్నా మూడు వందల ఎకరాలు ఉన్నా రూ.25,000 లకు 50 శాతం సబ్సిడీ ఇచ్చేవారం. ఈసారి అలా కాదు. చెరువు విస్తీర్ణం ఎంత ఉందో ఒక హెక్టారుకు 2,000 చేప పిల్లల చొప్పున లెక్కకట్టి ఎంత విస్తీర్ణం ఉంటే అన్ని వేల చేప పిల్లలు ఇస్తాము. రిజర్వాయర్లు కాని చిన్న నీటి వనరులు కాని చేప విత్తనం ఇచ్చిన దగ్గర ఇదివరకు రూ.25,000 లో సగం సబ్సిడీ ఇచ్చారు, అంటే రూ.12,500. ఇప్పుడు మొత్తం నూటికి నూరు శాతం చేప విత్తనానికి సబ్సిడీ ఇస్తాము.

సీడ్ కోసం ఈ సంవత్సరం రూ.48 కోట్ల 36 లక్షలు కేటాయించాము. ఇంతవరకు ఎప్పుడూ ఇంత మొత్తాన్ని కేటాయించలేదు. కంబైన్డ్ స్టేట్‌లో కూడా ఇంత మొత్తం ఇవ్వలేదు. అలాగే సీడ్ ఫామ్స్ ఉన్నాయి. చేప పిల్లల్ని ఉత్పత్తి చేసే 25 ఫామ్స్ ఉన్నాయి. వాటిని ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. తుమ్మచెట్లు మొలుస్తున్నాయి. వాటిని తిరిగి బలోపేతం చేయడం కోసం పోయిన సంవత్సరం రూ.11 కోట్లు కేటాయించాము. ఈ సంవత్సరం బడ్జెట్ లో రూ.29 కోట్లు కేటాయించాము.

అదేవిధంగా కేజ్ కల్చర్ గురించి చెప్పాలంటే, మేము గౌరవ మంత్రివ్యులు రాజేందర్ గారు, రవీందర్ రెడ్డిగారు జార్ఖాండ్ వెళ్లాము. దానికి సంబంధించి 6 ప్రాజెక్టులు అమలు చేశాము. ఉత్పత్తి బ్రాహ్మాండంగా ఉంది. బయట ఒక చేప పిల్ల సంవత్సరానికి సంవత్సరం ఆరు నెలలకు కిలో అయితే ఇక్కడ ఏడు మాసాలకే కిలో అయ్యింది. ఫీడింగ్ చేస్తున్నాము కాబట్టి, సక్సెస్ అయ్యింది. మత్స్యకారులు అంగీకరించారు, ఒప్పుకున్నారు. కాబట్టి ఈ 2015-16 సంవత్సరానికి గాను రూ.4 కోట్లు కేటాయించాము. అలాగే 2016-17 సంవత్సరానికి గాను రూ.16 కోట్ల 48 లక్షలు కేజ్ కల్చర్ కోసం కేటాయించాము.

రిటైల్ ఫిష్ మార్కెట్ గురించి కూడా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు స్థలం ఫ్రీగా ఇప్పించండి. మండల కేంద్రాలలో మున్సిపాలిటీలలో రూ.15 లక్షల తో ఫిష్ రిటైల్ మార్కెట్ కట్టిస్తాము. దాని కోసమని బడ్జెట్‌లో రూ.6 కోట్ల 70 లక్షలు ఈ సంవత్సరం కేటాయించాము. ఎవరు ముందు ఆ స్థలాన్ని ఇస్తే అక్కడ శ్యాంక్షన్ ఇచ్చి నిర్మాణం చేపడతాము.

హోల్‌సేల్ మార్కెట్ అటు వరంగల్ కార్పొరేషన్‌లో, అలాగే నిజామాబాద్ కార్పొరేషన్‌లో పెట్టాలనుకుంటున్నాము. ఇప్పుడు కరీంనగర్‌లో ఒకటి కట్టారు. హైదరాబాద్‌లో కూడా రెండు కడుతున్నారు. డబ్బులు ఇచ్చాము. ఇంకో హోల్‌సేల్ మార్కెట్ కోసం రూ. 2 కోట్లు ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. దయచేసి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు స్థలాన్ని చూపించినట్లైతే వెంటనే నిజామాబాద్‌లో ఒకటి వరంగల్‌లో ఒకటి రెండు చోట్ల కూడా హోల్‌సేల్ మార్కెట్లను ప్రారంభిస్తాము. వాటికి అయ్యే ఖర్చు రూ.2 కోట్లు.

ఫిష్ ల్యాండ్ సెంటర్స్ వెరైటీ చేపలు పట్టుకొచ్చి ఏరుకోవాలి. అక్కడ కూడా కొంత చేప నష్టం అవుతుంది. వాటి ప్లాట్‌ఫామ్ తయారి కోసం, పది ప్లాట్ ఫామ్స్‌ను తయారుచేయడం కోసం ఈ సంవత్సరం రూ.3 కోట్లు కేటాయించాము. ఈ విధంగా ఎన్నడూ లేని విధంగా ఎవ్వరూ ఊహించని విధంగా ఈ ఫిషరీ డిపార్ట్‌మెంట్‌ను బలోపేతం చేసి 40 లక్షల మంది మత్స్యకారులను ఆదుకొంటున్నాము.

గొర్రెలు బర్రెలు విషయానికి వస్తే ఎన్.సి.డి.సి. మొదటి విడత కింద మహబూబ్‌నగర్‌లో రూ.21 కోటి 28 లక్షలతో 43,470 గొర్రెలు కొనిచ్చాము. 60 శాతం లోన్ 20 శాతం బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ 20 శాతం సబ్సిడీ ఇస్తాము. రెండవ విడత క్రింద మహబూబ్‌నగర్‌కు మరొక రూ.42 కోట్లు ఇవ్వబోతున్నాము. అదే తరహాలో గౌరవ ముఖ్యమంత్రి గారి హామీ మేరకు రాష్ట్రంలో ప్రిన్సిపల్ బారోవర్ గా ఒప్పుకొని మిగతా 8 జిల్లాలకు రూ.400 కోట్లు ఇస్తున్నాము. ఇది శ్రీ ఇయర్స్ ప్రోగ్రామ్ అధ్యక్షా. ఒక్కొక్క జిల్లాకు రూ.50 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం రూ.10 కోట్లు, వచ్చే సంవత్సరం రూ.20 కోట్లు, ఆ పై సంవత్సరం మరో రూ.20 కోట్లు కేటాయిస్తాము. ఇప్పుడు రాష్ట్రంలో కోటి 28 లక్షల గొర్రెలు ఉన్నాయి. రూ.400 కోట్లతో

మరొక 8 లక్షల గొర్రెలు ఆడ్ అవుతాయి. కాబట్టి దీన్ని కూడా త్వరలోనే ఇంప్లిమెంట్ చేస్తాము.

స్త్రీ నిధి కింద గేదెలు ఇస్తున్నాము. గౌరవ శాసనసభ్యులకు ఒక విజ్ఞప్తి. స్త్రీ నిధి కింద నిధులు ఉన్నాయి. వడ్డీ ఉండదు, సబ్సిడీ ఉండదు. ఇప్పుడు నా నియోజక వర్గంలో ఐ.కె.పి. ద్వారా ఐ.కె.పి. ఏరియా కో-ఆర్డినేటర్, ఐ.కె.పి. పి.డి. ద్వారా స్త్రీ నిధి కోసం జిల్లాకు ఒక మేనేజర్ ఉంటాడు. వారు తీసుకొని ఎ.పి.ఎమ్. ద్వారా ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. ఏ మహిళైతే మన కండీషన్‌లు అంగీకరిస్తుందో వారి చేత దరఖాస్తులు తీసుకొని ముందు ఒక రూ.50,000 ఆరు మాసాలకు మరొక రూ.50,000 మొత్తం లక్ష రూపాయలు రెండు గేదెలకు గాను ఇవ్వడం జరుగుతుంది.

8.00 రా. నిజామాబాద్ జిల్లాలో కొన్ని గ్రామాల వారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మాకు గేదెలు ఇవ్వకపోతే మేమంతా వలస వెళ్లే వాళ్లమని, మాకు ఇన్సెంటివ్స్ లేకపోతే వలస పోయేవాళ్లమని, మాకు ఇచ్చిన గేదెల పాలు పిండుకొని, పని చేసుకుని బ్రతుకుతున్నామని ఆ గ్రామాల వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా 2016-17లో కొంచెం చొరవ తీసుకోవాలి. నా నియోజక వర్గంలో 1700 మందికి ఇచ్చాము.

శ్రీ ఎన్. భాస్కర రావుః ఎన్ని వేల యూనిట్స్ ఇస్తారు? మీరు ఇస్తానంటే నేను కొన్ని అప్లికేషన్స్ తీసుకువస్తాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః నా ఛాంబర్‌కు రండి, మీ అధికారులతో నేను మాట్లాడుతాను, మీకు ఏ అనుమానమూ వద్దు. అందరం కలిసి సాల్వ్ చేసుకోవాలి. భేషజాలకు పోవద్దు, మీరు రండి. తల మీద కిరీటం కింద పడేది ఏమీ లేదు.

పథకాలు అమలవుతున్నాయి. చాలా మంది పాలు పిండుకొని బ్రతుకుతున్నారు. అందరూ సహకరించాలని కోరుతున్నాను. ఇప్పటికే కాలాతీతం అయింది. ఇంకా కొన్ని ఉన్నాయి. కొన్ని వివరాలు మీకు చెప్పాను. కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని కోరుతూ, డిమాండ్సును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. జై తెలంగాణ.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి (విద్యుత్ శాఖ మంత్రి)ః సహకార శాఖకు సంబంధించి గౌరవ సభ్యులు రవీంద్ర కుమార్‌గారు, రాజయ్యగారు రెండు విషయాలు లేవనెత్తారు. రవీంద్ర కుమార్‌గారు దేవరకొండ బ్రాంచిలో అవినీతి జరిగిందన్నారు. అది వాస్తవం, గతంలోనే ప్రభుత్వం దృష్టికి వచ్చింది, దాని మీద ఎంక్వైరీకి ఆర్డర్ చేయడం జరిగింది. బ్రాంచ్ మేనేజర్, ఎసిఎస్ ఛైర్మన్‌లకు, సిఇఒలను బాధ్యులుగా గుర్తించడం జరిగింది. వారి మీద కేసు నమోదు చేయడం జరిగింది. సొమ్మును రికవరీ చేయడానికి, సర్‌ఛార్జ్ అధికారిని నియమించడం జరిగింది. ఆ మొత్తం సొమ్మును తిరిగి రాబట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియ చేస్తున్నాను. కోపరేటివ్ సొసైటీల ద్వారా రుణాలు ఇచ్చే దానిని పెంచాలని సభ్యులు అడిగారు. వాస్తవానికి ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తుంది.

2010-11లో రూ.2160 కోట్లు, 2011-12లో రూ.2603 కోట్లు, 2012-13లో రూ. 3299కోట్లు, 2013-14లో రూ.3316కోట్లు, 2014-15లో రూ.4208కోట్లు, 2015-16లో రూ. 4083కోట్లు ఈ రకంగా రుణాల పంపిణీ చేయడం జరిగింది. వారు ఆశించిన విధంగా ప్రగతి వస్తుంది. సహకార శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. వ్యవసాయ రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలని ఆశిస్తుందో, ఆ విధంగా వ్యవసాయ శాఖలో సహకార శాఖ మద్దతు తీసుకోవాలి. కార్యక్రమాలను సహకార శాఖ ద్వారా తీసుకొని వ్యవసాయ రంగాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

ఒక్కటి రెండు పద్దుల విషయంలో కోత విధిస్తూ గౌరవ సభ్యులు ప్రతిపాదన చేశారు. ఆ కోతలను ఉపసంహరించుకొని సహకార శాఖను పద్దు నెం .30ని ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

Madam Deputy Speaker: The question is

"That Cut Motions from 193-294 are before the House"

(PAUSE)

Motion was negatived and the Cut Motions were lost.

DEMAND NO. V- REVENUE REGISTRATION AND RELIEF

193. Smt. D.K. Aruna:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో పశులకు పశుగ్రాసంను చాలినంతగా సరఫరా చేయనందుకు నిరసనగా.

194.To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న అనేక ప్రాంతాలలో పునరావాస కార్యక్రమాలను చేపట్టనందుకు నిరసనగా.

195. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

నిరుపేద దళిత కుటుంబాలకు భూపంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో చేపట్టనందుకు నిరసనగా.

196. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ స్థలాలను ఆక్రమణ, నుండి రక్షించలేక పోతున్నందుకు నిరసనగా.

197. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న అనేక మండలాలను కరువు మండలాలుగా ప్రకటించనందుకు నిరసనగా.

198. Dr. K. Laxman:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

వరంగల్ జిల్లా Fort Warangal నందు భూ అక్రమాలను ఆపడానికి గోడ లేక కందకాలు నిర్మించనందుకు.

199. Sri R. Ravindra Kumar :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

రాష్ట్ర పెన్షన్ పొందుతున్న స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్ర పెన్షన్ దారులతో సమానంగా చెల్లించనందులకు నిరసనగా.

200. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు కనీసం 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించి, తెలంగాణా మృతవీరులతో సమానంగా డబుల్ బెడ్ రూమ్, పించన్ వంటి సౌకర్యాలను కల్పించనందుకు నిరసనగా.

201. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

జనన మరణ నమోదు ప్రక్రియలో అలసత్వం వహిస్తున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

202. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

ఆదిలాబాదు జిల్లా కళ్యాణ భూమి (K.K.II) ఓపెన్ కాస్టుకై రైతులనుండి బలవంతంగా సేకరించి ఆ భూమిని బొందల గడ్డగా (శ్మశానవాటికగా) మార్చుతున్న వైనం పట్ల.

203. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

మధ్యహ్న భోజన పథకం అమలుదారులకు చెల్లించవలసిన బకాయిలను ఇంకనూ చెల్లించనందులకు నిరసనగా.

204. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

రాష్ట్రం తీవ్ర కరువు కాటకాలతో ఆలమటిస్తున్న దేశంలో కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో ప్రభుత్వ అలసత్వానికి నిరసనగా.

205. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

రైతుల ఋణమాఫీ పథకంలో భాగంగా మూడు, నాలుగు కిస్తులను ఒకేసారి రద్దు చేసిన మొత్తం ఋణమాఫీ చేయనందులకు నిరసనగా.

206. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

భూమి క్రమీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్.) అదే విధంగా బిల్డింగ స్కీమ్ సర్టిఫికేట్ల జారీలో జరుగుతున్న జాప్యాలకు, నియమనిబంధనలకు నిరసనగా.

207. Sri Sunnam Rajaiah :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

వి.ఆర్. ఎ. (గ్రామసేవకులు)లకు 010 పద్దు కింద వేతనాలు యివ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హత కలవారికి వి.ఆర్.ఓ.లుగా, అటెండర్లు, వాచ్‌మెన్, చైన్‌మెన్, డ్రైవర్‌లుగా పదోన్నతి కల్పించాలని, 2015లో లాప్స్ అయిన బడ్జెట్ వేతనాలు యివ్వాలని, మహిళా వి.ఆర్.ఎ.లకు మెటర్నటీ లీవులు కల్పించాలని కోరినా పరిష్కరించనందుకు నిరసనగా.

208. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

రాష్ట్రంలో 1942 తర్వాత ఇప్పటి వరకు భూముల సర్వే చేయకుండా ప్రభుత్వ, ప్రైవేటు భూములు అన్యాక్రాంతమౌతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

209. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

కంప్యూటర్ అందుబాటులోకి వచ్చిన ఈ కాలంలోను భూముల రెవెన్యూ రికార్డులు సక్రమంగా నిర్వహించకుండా అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న దానికి నిరసనగా.

210. To reduce the allotment of Rs. 1384,14,37,000/- Revenue, Registration and Relief 100/-.

దశాబ్దాల కాలం నుండి కబ్జాలో వుండి సాగు చేసుకుంటున్న సాగుదారుల పేర్లు పహాణీల్లో వ్రాయకుండా యిబ్బందుల పెడుతున్న దానికి నిరసనగా.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

211. Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 228,28,10,000/- Excise Administration 100/-.

నిబంధనకు విరుద్ధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసినా మద్యం దుకాణదారులపై చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

212. To reduce the allotment of Rs. 228,28,10,000/- Excise Administration 100/-.

ఎక్సైజ్ శాఖలో ఉద్యోగాల ఖాళీలను పూర్తి చేయనందుకు నిరసనగా.

213. To reduce the allotment of Rs. 228,28,10,000/- Excise Administration 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో అక్రమ మద్యం తయారీని అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

214. Smt. D.K. Aruna :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 228,28,10,000/- Excise Administration 100/-.

రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో మతపరమైన ప్రార్థనా మందిరాలు మరియు పాఠశాలలు, కళాశాలల సమీపంలో మద్యం దుకాణాలను అనుమతించినందుకు నిరసనగా.

215. To reduce the allotment of Rs. 228,28,10,000/- Excise Administration 100/-.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో కల్తీకల్లు విక్రయాలను అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

216. Sri R. Ravindra Kumar :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 228,28,10,000/- Excise Administration 100/-.

ప్రమాదంలో మరణించిన కల్లుగీత కార్మికులకు చెల్లించే నష్టపరిహారం చెల్లింపులో కొనసాగుతున్న కఠిన నియమ నిబంధనలు, షరతులకు వ్యతిరేకంగా.

217. Sri Sunnam Rajaiah :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 228,28,10,000/- Excise Administration 100/-.

తెలంగాణ రాష్ట్రంలో టాడీ పాలసీని ప్రకటించనందుకు, ప్రమాదంలో మరణించిన, గాయపడిన గీత కార్మికులకు సకాలంలో ఎక్స్‌గ్రేషియా చెల్లించనందుకు, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా బకాయిలు వెంటనే యివ్వాలని కోరుతున్నా యివ్వనందుకు నిరసనగా.

DEMAND NO. VII - COMMERCIAL TAXES ADMINISTRATION

218. Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

షాపింగ్‌మాల్స్ మరియు హోటల్ వినియోగదారులపై అధికముగా సర్వీస్‌టాక్స్ మరియు Value Added Tax (VAT) ను అధికంగా విధిస్తున్నందుకు నిరసనగా.

219. To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

కొత్త సినిమాల రిలీజ్ సందర్భంగా నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరలకు టికెట్ అమ్మకాలకు అనుమతులను ఇస్తున్నందుకు నిరసనగా.

220. To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

వాణిజ్యశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీని చేపట్టనందుకు నిరసనగా.

221. To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

సరుకు రవాణాదారుల నుండి సక్రమంగా వాణిజ్య పన్నులను వసూలు చేయలేక పోతున్నందుకు నిరసనగా.

222. To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

కొత్త సినిమాల రిలీజ్ సందర్భంగా నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరలకు టికెట్ అమ్మకాలకు అనుమతులను ఇస్తున్నందుకు నిరసనగా.

223. To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

వాణిజ్యశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీని చేపట్టనందుకు నిరసనగా.

224. To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

సరుకు రవాణా దారుల నుండి సక్రమంగా వాణిజ్య పన్నులను వసూలు చేయలేక పోతున్నందుకు నిరసనగా.

225. To reduce the allotment of Rs. 366,03,70,000/- Commercial Taxes Administration 100/-.

రాష్ట్రంలో పెట్రోలు మరియు వ్యాట్ పై సుంకాన్ని తగినంతగా తగ్గించనందుకు నిరసనగా.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

226. Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 79,26,14,000/- Transport Administration 100/-.

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థకు వస్తున్న నష్టాలను అరికట్ట లేకపోతున్నందుకు నిరసనగా.

227. To reduce the allotment of Rs. 79,26,14,000/- Transport Administration 100/-.

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థలో ప్రయివేట్ బస్సుల వాడకాన్ని నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

228. To reduce the allotment of Rs. 79,26,14,000/- Transport Administration 100/-.

రవాణ చెక్ పోస్టులలో ఆవినీతి కార్యకలాపాలను నియంత్రించ లేక పోతున్నందుకు నిరసనగా.

229. To reduce the allotment of Rs. 79,26,14,000/- Transport Administration 100/-.

నిభంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేట్ స్టేజ్ క్యారాన్ బస్సులను అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

230. To reduce the allotment of Rs. 79,26,14,000/- Transport Administration 100/-.

రాష్ట్రంలోని అనేక మారుమూల గ్రామాలకు సరైన రీతిలో రవాణా సదుపాయాలను కల్పించలేనందుకు నిరసనగా.

231. Sri R. Ravindra Kumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 79,26,14,000/- Transport Administration 100/-.

హైదరాబాద్ నగరంలో వున్న బస్సు సర్వీసులు సరైన సమయంలో ప్రయాణీకులకు అందుబాటులో తేవడానికి విఫలమైనందుకు నిరసనగా.

232. Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 79,26,14,000/- Transport Administration 100/-.

ఆర్.టి.సి. లో ప్రైవేట్ బస్సులను అనుమతించి, ఆర్.టి.సి. ఆదాయానికి నష్టం కలిగిస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. X - HOME ADMINISTRATION

233. Sri T. Jeevan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

Regarding not taking any action on the foreigners who are staying in the state specially in Hyderabad, even after completing their VISA period.

234. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

For not taking any action on the culprits who are indulgers in Kidney Racket.

235. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

Regarding failure of the Police Department in controlling all atrocities on Women.

236. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

Regarding too much harassment by the DSP-Huzurabad and C.I. of Jammikunta of Karimnagar District, in dealing with the gang-rape Victim of Veenavanka.

237. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

Regarding brutal killing of Shruti and Vidyasagar by the Police in Warangal District.

238. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

Regarding failure of the Police in taking action against a dalit women Gang-rape victim in Challur Village, Veenavanka Mandal Karimnagar District.

239. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

Failure of the Police for not tracing the culprits in case of murder of Banothu Bhoomika and Banothu Priyanka in Warangal District.

240. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

Regarding non control of Chain snatching by the Police, which are Occurring daily.

241. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

The foreigners like Nigerians who are indulging in Drugs Sale Un-abbetedly, but the officials failed to control the sale of Drugs.

242. Sri R. Ravindra Kumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

హైదరాబాదు నగరంలో రోజురోజుకి పెరిగిపోతున్న ట్రాఫిక్‌ను నియంత్రించి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనలో విఫలమౌతున్న వైనం పట్ల.

243. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

పోటు వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం పొందుతున్న రైతులందరిపై మోపబడిన అన్ని రకాల కేసులను ఎత్తి వేయనందులకు నిరసనగా.

244. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

పట్టణాలు, నగరాలలో రోజు రోజుకి పెరిగిపోతున్న గొలుసు దొంగల (Chain Snatchers) ను అరికట్టడంలో విఫలమైన పోలీస్ యంత్రాంగం పట్ల.

245. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

మహిళల పట్ల పెరిగిపోతున్న అరాచకాలను నియంత్రించడంలో విఫలమౌతున్న పోలీస్ వ్యవస్థ పట్ల నిరసనగా.

246. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

రాష్ట్రంలో బాలికలు మరియు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రభుత్వం వారు అరికట్టనందుకు నిరసనగా.

247. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

నూతన పారిశ్రామిక విధానం ద్వారా వచ్చిన పరిశ్రమల గురించి, కల్పించిన ఉపాధి అవకాశాల గురించి వాటి వివరాల గురించి శ్వేత పత్రం ద్వారా తెలియజేయనందులకు నిరసనగా.

248. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

వరంగల్లు జిల్లా, మహబూబాబాద్ నుండి 6-3-2016న అంబేద్కర్ భవన్‌ను కూల్చివేసి, గాంధి విగ్రహాన్ని తగులబెట్టిన దుండగులపై చర్యలు చేపట్టని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

249. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

రాష్ట్రంలో విచ్చలవిడిగా నకిలీ మందులను తయారుచేసి, విక్రయిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న నకిలీ మందుల తయారీ దారులపై చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

250. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

సత్ప్రవర్తన కలిగిన 60 సంవత్సరాలు దాటిన, ఆనారోగ్యంతో బాధపడుతున్న జీవిత ఖైదీల విడుదలలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా.

251. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

రాష్ట్ర సాధన ఉద్యమ పోరాటాలలో పాల్గొన్న అనేకమంది ఉద్యమకారులపై కేంద్ర, రాష్ట్రాలు మోపిన కేసులు ఇంకను కొనసాగుతున్న వైనంకు నిరసనగా.

252. To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

జీవనోపాధికై గల్ఫ్ వంటి ఇతర దేశాలను వలసలు వెళ్ళిన కూలీల రక్షణకు తీసుకోవలసిన చర్యలలో విఫలమైన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

253. Sri Sunnam Rajaiah:- I, beg to move:

To reduce the allotment of Rs. 4817,80,37,000/- Home Administration 100/-.

భద్రాచలం నియోజకవర్గంలో వెంకటాపురం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి అనేక పర్యాయాలు కోరినప్పటికి, మంజూరు చేయలేదు. ఈ మండలం భద్రాచలం నుండి 100 కి. మీ. దూరంలో ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో అగ్నిమాపక బృందాలు అందుకోలేక పోతుండటంపట్ల నిరసనగా.

DEMAND NO. XXVII - AGRICULTURE

254. Sri T. Jeevan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు పెంపుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

255. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రాష్ట్రంలో రైతులందరికి సకాలములో ఎరువులు, విత్తన పంపిణీని చేయనందుకు నిరసనగా.

256. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రాష్ట్రంలోని కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులను జారీ చేయనందుకు నిరసనగా.

257. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రాష్ట్రంలో రైతాంగానికి సకాలములో పంట ఋణాలను మంజూరు చేయనందుకు నిరసనగా.

258. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రాష్ట్రంలో రైతాంగానికి ఋణమాఫీని పూర్తిస్థాయిలో చేయనందుకు నిరసనగా.

259. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను నియంత్రించ లేక పోతున్నందుకు నిరసనగా.

260. Dr. K. laxman:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వర నగర్ గొడకొండ్ల గ్రామం వ్యవసాయ మార్కెట్‌యార్డులో రైతులకు వసతి కల్పించనందుకు.

261. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

నల్లగొండ జిల్లా, దేవరకొండలోని కొండమల్లెపల్లి గ్రామంలోని మార్కెట్ యార్డులో రైతులకు క్యాంటిన్, వసతి ఏర్పాటు చేయనందుకు.

262. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు క్యాంటిన్, వసతి గృహం ఏర్పాటు చేయనందుకు.

263. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

వరంగల్ పట్టణంలో వ్యవసాయ మార్కెటోలో రూ. 51/- భోజన వసతి కల్పిస్తామన్న హామీ నిలుపుకోనందుకు.

264. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ (కరీంనగర్ జిల్లా) రైతులకు వసతి, క్యాంటిన్ ఏర్పాటు చేయనందుకు.

265. Sri Sunnam Rajaiah :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల ప్రాంత రైతులు పత్తి విత్తనాలు మేసి తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయినవారికి సంబంధిత కంపెనీల ద్వారా నష్టపరిహారం ప్రభుత్వం యిప్పిస్తామని హామీ యిచ్చి ఇప్పటివరకు యిప్పించలేదు. ఫలితంగా బాధిత రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వెంటనే పరిహారం యిప్పించనందుకు సదరు కంపెనీలపై చర్యలు తీసుకొనందుకు నిరసనగా.

266. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

వ్యవసాయ రంగంలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

267. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

వ్యవసాయ మార్కెట్లలో దోపిడిని నివారించకుండా, రైతులను నష్టపరుస్తున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

268. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

ప్రతి మండలానికి ఒక గోడౌన్ నిర్మిస్తామన్న మార్కెట్ శాఖా మంత్రి గారి హామీ నేటికి అమలు జరుగనందుకు నిరసనగా.

269. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రైతు రుణ మాఫీ ఏకకాలంలో మాఫీ చేయకుండా వడ్డీల భారం క్రమంగా పెరిగి పెనుభారం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు, తిరిగి పంటలు వేసుకునేందుకురుణాలు యివ్వకుండా యిబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా.

270. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు యివ్వకుండా రుణాలు పొందే అవకాశం కల్పించనందుకు, పంట నష్టపరిహారానికి నోచుకోనందుకు, యిచ్చిన కార్డులు సహితం రెన్యూవల్ చేయనందుకు నిరసనగా.

271. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

రాష్ట్రాన్ని విత్తన బాండాగారంగా అభివృద్ధి చేస్తామన్న ప్రకటన అమలుకు నోచుకోనందుకు, బ్లాక్ మార్కెట్‌లో విత్తనాల అమ్మకాలను నివారించనందుకు, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయనందుకు నిరసనగా.

272. To reduce the allotment of Rs. 6663,83,34,000/- Agriculture 100/-.

కర్నాటక, మహారాష్ట్ర తరహాలో తెలంగాణా రాష్ట్రంలో కూడా వ్యవసాయ కమీషన్‌ను నియమించాలని కోరుతూ.

DEMAND NO. XXVIII - ANIMAL HUSBANDRY AND FISHERIES

273. Sri Puvvada Ajay Kumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

రాష్ట్రంలో ప్రభుత్వరంగ డైరీలలో మరింతగా మౌలిక సదుపాయాలను పెంపొందించనందుకు నిరసనగా.

274.To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

రాష్ట్రంలో నిరుపేద మత్స్యకారులందరికి సొంత గృహాలను నిర్మించసందుకు నిరసనగా.

275.To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

రాష్ట్రంలో రైతులకు సబ్సిడిపై పాడి పశువులను ఇవ్వనందుకు నిరసనగా.

276.To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

రాష్ట్రంలో నకిలి విత్తనాల పంపిణిని, అమ్మకాలను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

277.To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

రాష్ట్రంలో ప్రభుత్వరంగ డైరీలను ప్రయివేట్ డైరీలకు ధీటుగా బలోపేతం చేయనందుకు నిరసనగా.

278. Sunnam Rajaiah : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

గొర్రెలు, మేకలు పెంపకం దారులకు ఎస్. ఎఫ్.డి.సి. రుణాలు యిప్పించనందుకు, పెంపకందారుల సంక్షేమానికి, వృత్తి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకొనందుకు నిరసనగా.

279.To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

ప్రమాదంలో గాయపడిన, మరణించిన గొర్రెలు, మేకలు పెంపకం దారులకు ఎక్స్‌గ్రేషియా యివ్వనందుకు నిరసనగా.

280.To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

పారంబోకు, చెరువులు, కుంట కట్టలు, రోడ్డు కిరువైపుల వున్న భూములలో గొర్రెలు, మేకల వృత్తిదారులు జీవాలను మేపుకోవడానికి ఉద్దేశించిన జి.ఓ.ను అమలు పర్చకుండా యిబ్బంది పెడుతున్నందుకు నిరసనగా.

281.To reduce the allotment of Rs. 647,63,70,000/- Animal Husbandry and Fisheries 100/-.

ప్రతి నియోజకవర్గ కేంద్రాన్ని ఎంచుకొని చేపల విత్తనాల ఉత్పత్తి కేంద్రాలను అభివృద్ధి పర్చాలని, మత్స్య సొసైటీలు ఏర్పాటు చేసి, మార్కెట్లను విస్తరింపజేయాలని, మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXX - CO-OPERATION

282. Smt. D.K. Aruna :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 148,89,47,000/- Co-operation 100/-.

రాష్ట్రంలోని సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులను సకాలంలో సరఫరా చేయనందుకు నిరసనగా.

283.To reduce the allotment of Rs. 148,89,47,000/- Co-operation 100/-.

రాష్ట్రంలోని సహకార సంస్థల ద్వారా రైతాంగానికి సరైన సమయానికి ఋణ పంపిణీని చేయనందుకు నిరసనగా.

284.To reduce the allotment of Rs. 148,89,47,000/- Co-operation 100/-.

రాష్ట్రంలోని సహకార సంస్థల ఆర్థిక పరిపుష్టికి తగిన చర్యలను తీసుకొనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

285. Sri Bhatti Vikramarka Mallu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

అర్హులైన అనేక మందికి రేషన్ కార్డులను తొలగించినందుకు నిరసనగా.

286.To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

రేషన్ షాపుల ద్వారా రేషనింగ్ పంపిణి విషయంలో రాష్ట్రంలో అనేక చోట్ల నిర్దిష్ట సమయ వేళలను పాటింపనందుకు నిరసనగా.

287.To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల కల్తీలను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

288.To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

289.To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికి రేషన్ కార్డులను జారీ చేయనందుకు నిరసనగా.

290.To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

రాష్ట్రంలో కల్తీ పెట్రోలు, డిజిల్ విక్రమాల ఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

291. Sri T. Jeevan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

Regarding failure of the Department (Vigilence) for not controlling the illegal Transportation of Ration Rice to the States.

292. To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

Regarding failure of the Department in eleminations the fack Ration Cards ?

293. To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

Regarding failure of the Department in controlling the Price Hike in all the essential commodities like Rice, Dal, Wheat, Vegetables, Gas, Oil etc.,

294. Sri R. Ravindra Kumar: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2365,90,12,000/- Civil Supplies Administration 100/-.

రాష్ట్రప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ డీలర్స్ అక్రమంగా, అధిక ధరకు ఇతరులకు అమ్ముతున్నా వారిపై చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

MADAM DEPUTY SPEAKER: I shall now put the demands for grants for voting. The question is: "That the Government be granted a sum not exceeding Rs.1,20,42,000/- under Demand No.XL (40) - Public Enterprises."

"That the Government be granted a sum not exceeding Rs.425,32,87,000/- under Demand No.XX (20) - Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs.84,36,72,000/- under Demand No.XXVI (26) - Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs.272,28,94,000/- under Demand No.XX IX (29) - Forest, Science , Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs.967,09,58,000/- under Demand No.XXXVI (36) - Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs.114,35,57,000/- under Demand No.XXXVII (37) - Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.253,70,96,000/- under Demand No.XXXIX (39) - Information Technology and Communications."

(PAUSE)

The motions were carried and the Demands were granted.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 10.00 AM tomorrow i.e., the 28th March, 2016.

(The House then adjourned at 8.06 PM., to meet again on Monday, the 28th day of March, 2016)

* * *

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."